*Reading Material*

PT-120

DR. MCR HUMAN RESOURCE DEVELOPMENT
INSTITUTE OF ANDHRA PRADESH HYDERABAD



# పోలీసుల ప్రవర్తన
మరియు
# వృత్తి నైపుణ్యం

# POLICE BEHAVIOUR & SKILLS

Dr. MCR
HRD
INSTITUTE
Of Andhra Pradesh

*Dear Reader,*

*As part of its endeavour to provide an accountable, responsive and transparent administration, the State Government of Andhra Pradesh has launched a major Human Resource Development and Training initiative, aimed at developing a large human resource base of well informed and responsive functionaries and officials.*

*The successful and effective implementation of any initiative or programme in government is largely the result of the involvement and efforts put in by its functionaries at all levels. Obviously, the most fruitful way in which to bring this about is to make individual functionaries aware of their role functions and responsibilities. To achieve this, the Human Resource Development Institute of AP, as the apex training institution of the State Government, responsible for the overall implementation and co ordination of the state training initiative, has proposed to bring out department wise Manuals in two parts, namely;*

**1. Departmental Manual**

**2. Functionary Manual**

*The Departmental Manual would indicate the role, responsibilities and functions of the department. The Functionary Manual will detail, as the nomentclature indicates, the functions and responsibilities of the functionaries within the department, at all levels. While doing so, the evolving role of governmental functionaries in being effective managers of change in a welfare state has been delineated. The Departmental Manual also details the department's organizational chart, the rules, regulations, legislations and enactments which govern its functioning and direct its activities and the various interdepartmental interactions it has to perform. The manual also facilitates a definition of the Department's role in serving the general public as customer while drawing up a vision for its future development in the coming decades.*

*The present volume is designed to serve as teaching material on a variety of subjects relating to Police Behaviour with social groups and professional skills. It gives a sociological background to various law and order issues in society and sensitizes policemen on the socio-psychological aspects.*

*Any suggestions for the improvement of these Manuals may be sent directly to the Director General, Dr. MCR HRD Institute of Andhra Pradesh, Road No.: 25, Jubilee Hills, Hyderabad-500 033, for consideration and incorporation in subsequent updations and revisions of the manuals.*

*Dt. 3-11-04,*
*Hyderabad.*

***– A.K. Parida*** I.A.S.
Director General
**Dr. MCR Human Resouce Development**
**Institute of Andhra Pradesh**

# ఈ సంకలనం గురించి....

పోలీస్ శిక్షణ కళాశాలల్లోని వివిధ పాఠ్యాంశాలను గురించి పోలీసు సిబ్బందికి సరైన అవగాహన ఇవ్వడానికి ఈ వ్యాసాలు తయారుచేయబడ్డాయి. సామాజిక సమస్యలపై అవగాహన లేనిదే పోలీసులు సరైన నిర్ణయాలు తీసుకోలేరు. ఈ అవగాహన కానిస్టేబుల్ మొదలుగా అందరికీ అవసరం.

పోలీసు కళాశాలలకే కాకుండ మిగత విభాగాల్లో ఉన్న అందరికీ, ముఖ్యంగా పోలీసుస్టేషన్‌లలో సిబ్బందికి కూడ వృత్తి నైపుణ్యాన్ని పెంచడానికై ఈ పుస్తకం ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.

ఎస్. ఆర్. సుకుమార

( ఎస్. ఆర్. సుకుమార )
డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్

# ముందుమాట

Bureau of Police Reserch and Development వారు చాలా అధ్యయనం చేసి దేశవ్యాప్తంగా పోలీసు శిక్షణలో ఎలాంటి అంశాలు ఉండాలి, సమాజంలో వివిధ వర్గాలతో పోలీసుల ప్రవర్తన గూర్చి ఏ విషయాలు బోధించాలి అని అనేక శీర్షికల క్రింద సిలబస్ నిర్ణయించారు. ఈ సిలబస్‌నే మనం అమలు చేస్తున్నాం. ఐ.పి.సి., సిఆర్‌పిసికి సంబంధించిన శీర్షికలపై మెటీరియల్ (బోధనాసామగ్రి) అందుబాటులో ఉంది. కానీ ప్రవర్తనకు సంబంధించిన విషయాలపై మెటీరియల్ అందుబాటులో లేదు. ఉదా:- పోలీసులు విద్యార్థులతో ఎలా ప్రవర్తించాలి, మీడియా గురించి ఎలాంటి అవగాహన ఉండాలి,బలహీన వర్గాల పట్ల దృక్పథం ఎలా ఉండాలి, మహిళలు, బాలల సమస్యల్ని ఎలా పరిష్కరించాలి మొదలైన శీర్షికలపై ఆంధ్రప్రదేశ్ పోలీస్ మ్యానువల్ లో గాని, పోలీసు వాచకంలో గాని వివరంగా లేవు. ఈ అంశాల పై ప్రతి పోలీస్ కానిస్టేబుల్‌కి సామాజిక శాస్త్రపరమైన అవగాహన అవసరం. ఈ శీర్షికలపై ఒక్కో పి.టి.సి.లో ఒక్కో విధంగా అధ్యాపకులు తమకు అవగాహన ఉన్న పరిధిలో కొన్ని విషయాలు చెపుతూ వచ్చారు. అలా కాకుండా నేషనల్ పోలీసు అకాడమీ లాంటి ఉత్తమ సంస్థల నుండి ట్రైనింగ్ మెటీరియల్ సేకరించి , కానిస్టేబుల్స్‌కు అర్థమయ్యేలా తెలుగులో వ్రాయడం అవసరమయింది. ఆ ప్రయత్నంలో భాగంగానే ఈ వ్యాసాల సంకలనం.

పి.టి.సి.లలోని అధ్యాపకులు పై వ్యాసాలలోని అంశాలకు తోడుగా తమ అనుభవాన్ని జోడిస్తూ పాఠ్యప్రణాళిక (lesson plans) తయారు చేసి బోధించాల్సి ఉంటుంది. పై పాఠ్యాంశాలన్నీ కంప్యూటరీకరణ చేయడం వలన కొత్త విషయాల్ని ఎప్పటికప్పుడు జోడిస్తూ బోధనాంశాల్ని తగునైన మార్పులు చేసే అవకాశం ఉంది. కావున అధ్యాపకులు తమకు అందుబాటులో ఉన్న నివేదికలు, అధ్యయనాలు మొదలైన వాటిని ట్రైనింగ్ విభాగానికి అందజేస్తే పై పాఠ్యాంశాల్ని మరింత మెరుగుపరిచే అవకాశం ఉంది.

కె. అరవిందరావ్

( కె.అరవిందరావు )

అడిషనల్ డి.జి.పి.(ట్రైనింగ్)

[illegible]

Bureau of Police Research and Development [illegible]

[illegible] (lesson plan) [illegible]

[illegible]

# పోలీసుల ప్రవర్తన

మరియు

# వృత్తి నైపుణ్యం

# POLICE BEHAVIOUR

# &

# SKILLS

# CONTENTS


**I. Inroduction Module ...** ... **1-21**

1. సంఘంలో పోలీసు స్థానం
   Place of Police in Society ... 1
2. చట్టం అంటే ఏమిటి ?
   What is Law ? ... 3
3. నేరమంటే ఏమిటి ?
   What is Crime? ... 9
4. న్యాయస్థానాలు వాటివ్యవస్థ
   Courts and their Constitution ... 13
5. పోలీసు విధులు - నైపుణ్యం
   Police Duties and Skills ... 16
6. పోలీసు స్టేషన్
   Police Station ... 19

**II. Investigation Module ...** **22-53**

1. నేరాల్ని నివారించడం
   Prevention of Crime ... 22
2. ఫిర్యాది - అతని ప్రాముఖ్యత
   Complainant and his importance ... 27
3. సాక్షుల ప్రాముఖ్యత
   Importance of witnesses ... 31
4. ఇంటి దొంగనాలు - విచారణ
   Investigation of house breaking and burglary ... 36
5. చోరి / దొంగతనం
   Investigation of Theft ... 38
6. మహిళలపై అత్యాచారాలు / మానభంగం
   Investigation of Atrocities on Women - Rape ... 41
7. శవ పరీక్ష
   Inquest ... 44

8. మరణ వాంగ్మూలము
Dying declaration ... 48
9. రోడ్డు, రైలు ప్రమాదాలు
Rail / Road Accident ... 51

**III. Interrogation Module ...** ... **54-66**

1. ఇంటరాగేషన్
Interrogation ... 54
2. విచారణ పద్ధతులు
Technicques of Interrogation ... 58
3. నిందితుడి విచారణ - వినడం కూడా ఒక కళే
Examination of Accused - Listening skills ... 63
4. ఇంటరాగేషన్ ప్రణాళిక
Plan of Interrogation ... 65

**IV. Law & Order Module ...** ... **67-168**

1. పోలీసు కంట్రోల్ రూమ్ (పి.సి.ఆర్)
Police Control Room ... 67
2. గుంపుల ప్రవర్తన
Understanding Group and crowd Behaviour ... 70
3. గుంపుల్ని అదుపు చేయడం
Crowd Control ... 75
4. పోలీసులు - బలప్రయోగం
Police - Use of Force ... 79
5. ఉద్యమాలు, ఆందోళనలు
Agitations & Struggles ... 81
6. బందోబస్తు ఏర్పాట్లు - బ్రిటిష్ నమూనా
Bandobust Arrangements - British Model ... 85
7. పండుగల సందర్భాలలో శాంతిభద్రతల బందోబస్తు
Festival Bandobust ... 90
8. మత ఘర్షణలు - పోలీసు పాత్ర
Communal Violence - Police Role ... 93
9. గ్రామ కక్షలు
Village Factions ... 97
10. ఎన్నికల విధులు
Election Duties ... 100

11. కార్మికుల ఆందోళనలు
Labour Agitations3 ... 104
12. పోలీసులు - విద్యార్థులు
Police and students ... 110
13. పోలీసులు - సంఘవ్యతిరేక శక్తులు
Police - Anti Social Elements ... 115
14. పోలీసులు మరియు వ్యవసాయకూలీలు
Police and Agricultural Labour ... 119
15. వివిధవర్గాల మధ్య ఘర్షణలు - పరిష్కారమార్గాలు
Managing Group Conflics ... 122
16. సమాజం - బలహీన వర్గాలు
Society & Weaker Sections ... 127
17. ఎస్.సి., ఎస్.టి.లపై దౌర్జన్యాలు, నివారణ
Atrocities on SCs, STs, Prevention ... 131
18. పోలీసులు - మీడియా
Police and Media ... 136
19. పోలీసులు - ప్రజా ప్రతినిధులు
Police and Public Representetives ... 141
20. పోలీసులు - ఇతర ప్రభుత్వ శాఖలతో సంబంధాలు
Police and other Govt. wings ... 146
21. పోలీసులు - రాజకీయ పార్టీలు
Police & Political parties ... 150
21. మహిళా సమవగాహన
Gender Sensitization - 1 ... 154
22. మహిళలపై హింస
Violence against Women ... 157
23. మహిళల రక్షణకు చట్టాలు
Law for protecting Women ... 161
24. మహిళలకు సాంఘిక భద్రత
Social Security for Women ... 164
25. కమ్యూనిటీ పోలిసింగ్ - మైత్రి
Community Policing - Mythri ... 166

**V. Naxalite Violence ...** ... **169-190**

1. ఉగ్రవాదం (టెర్రరిజం)
What is Terrorism? ... 169
2. మన రాష్ట్రంలో నక్సలిజం
Naxalism in our state ... 171
3. నక్సలైట్ ఉద్యమాలు / పోరాటాలు
Naxalites struggles in A.P. ... 174
4. గెరిల్లా ఎత్తుగడలు
Guerella Tactics ... 179
5. పోలీసుల ప్రతివ్యూహం
Police Counter Strategy ... 182
6. టెర్రరిజం - చట్టం
Law and Terrorism ... 185
7. నక్సలిజం - సంఘం
Naxalism and Society ... 188

**VI. Human Rights ...** ... **191-209**

1. మానవ హక్కులు అంటే ఏమిటి ?
What are Human Rights ... 191
2. మానవ హక్కుల చట్టాలు - నేపథ్యం
Law on Human Rights Background ... 194
3. మానవ హక్కులు - భారత రాజ్యంగం
Human Rights - Indian Constitution ... 196
4. కస్టడీలో మరణాలు
Custodial Deaths ... 202
5. మానవ హక్కులు - కస్టడీలో హింస
Human Rights & Custodial Violence ... 206

**VII. Minor Acts ...** ... **210-220**

1. బాలల గురించి చట్టాలు
Laws Relating to Children ... 210
2. బాలనేరస్థులు
Juvenile Delinquents ... 215
3. బాలల న్యాయవ్యవస్థ (బాలల రక్షణ చట్టం)
Juvenile Justice Act. 2000 ... 218

# సంఘంలో పోలీసు స్థానం
# ( PLACE OF POLICE IN SOCIETY )

సంఘంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడానికి వివిధ రకాలైన ఏర్పాట్లు లేక వ్యవస్థలుంటాయి. (Social Institutions)

ఉదా: 1. కుటుంబం : ఇది ఒక సామాజిక వ్యవస్థ . పిల్లల్ని కనడం, వారిని సంఘ జీవులుగా తీర్చిదిద్దడం, వారికి సరైన విలువల్ని నేర్పిచడం అన్నది కుటుంబం యొక్క బాధ్యత.

ఉదా : 2. విద్య : ఇది మరొక వ్యవస్థ. తల్లిదండ్రులందరూ తమ పిల్లల్ని సరిగా తీర్చిదిద్దలేరు. అందుకై మరొక ఏర్పాటు అవసరం. అదియే స్కూల్ లేక విద్యా విధానం. ఇందులో సమాజానికి సంబంధించిన విషయాలను మాత్రమే కాకుండా, ఒక వ్యక్తి తన జీవన నిర్వహణకై నేర్చుకోవలసిన విషయాల్ని కూడ నేర్పుతారు.

ఉదా : 3. మతం : మనిషికి మంచి, చెడు అనే వివేకం చాలా అవసరం. ఇది లేకుంటే, ఎలాంటి చెడు పనిని అయినా చేసే అవకాశం ఉంది. అందువల్ల సంఘంలోని వ్యక్తికి మంచి చెడుల గురించి అవగాహన కల్పించడానికి మతం అనే వ్యవస్థ ఏర్పడింది.

ఉదా : 4. ప్రభుత్వం : సంఘంలో నియమాల్ని , కట్టుబాటుల్ని అమలుపరచడానికి ఒక వ్యవస్థ ఉండాలి. అది లేకుంటే, సంఘంలో నియమాల్ని పాటించే వ్యక్తులే ఉండరు. అందువల్ల ఏ వ్యక్తీ నియమాలను ఉల్లంఘించకుండా చూడటానికి అధికారం ఉన్న వ్యవస్థ అవసరం. దీనినే ప్రభుత్వం అంటారు. పూర్వ కాలంలో రాజులు ఈ పనిని నిర్వహించే వాళ్లు. ఇప్పుడు ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ఈ పనిని నిర్వహిస్తున్నారు. ఈ ప్రభుత్వంలో అనేక శాఖలు . ఆ శాఖలో ఒకటి పోలీసు.

పై వ్యవస్థలన్నీ కూడా చేసే ముఖ్యమైన పని, ఒక వ్యక్తి పుట్టినప్పటి నుండి పెరిగి, పెద్దవాడై, ఆ తరువాత బ్రతికి ఉన్నంత వరకు కూడ అతని దైనందిన జీవితాన్ని ఒక పద్ధతిలో నడిపించడం. మనిషికి మంచి చెడుల గురించి అవగాహన కల్పించే బాధ్యత పై ప్రతి వ్యవస్థకు ఉంది.

ప్రభుత్వంలో అనేకమైన విభాగాలున్నాయి. ప్రజల జీవితానికి అవసరమయ్యే అన్ని కార్యక్రమాలను చేపట్టడానికి వివిధ విభాగాలున్నాయి. ఉదాహరణకు , విద్య, వైద్యం, రోడ్డు రవాణా సంస్థ, రైల్వేలు, వ్యవసాయ రంగం, పరిశ్రమ రంగం, పోలీసు, సైన్యం ఇలా ఎన్నెన్నో.ఈ అన్ని శాఖలకు కొన్ని నిబంధనలున్నాయి, వాటి ప్రకారం కార్య నిర్వహణ జరుగుతుంది.

సమాజంలో ప్రజలకు రక్షణ కల్పించడానికి ఏర్పడిన విభాగం పోలీసు శాఖ. దేశానికి ఏదైన ఇతర దేశాల నుండి ప్రమాదం వచ్చినపుడు, దానిని ఎదుర్కోవడానికి దేశ సరిహద్దు ప్రాంతాల్లో సైన్యం ఏర్పాటుచేయబడి ఉంటుంది. ఎలాంటి దురాక్రమణను అయినా తిప్పి కొట్టడం వీరి బాధ్యత. దేశ రక్షణకై శత్రువును చంపడం, తమ ప్రాణాల్ని త్యాగం చేయడం కూడ వీరి బాధ్యతల్లో భాగం.

దేశంలో అంతర్గత రక్షణ కల్పించవలసిన బాధ్యత పోలీసులదే. అంతర్గత రక్షణ అనే పదానికి చాలా విశాలమైన

అర్థం ఉంది. ఈ క్రింది విషయాలన్నీ అంతర్గత రక్షణ పరిధిలోకి వస్తాయి.

- దొంగతనాలు పెరగకుండా నివారించడం ( దొంగతనాలు జరిగితే ప్రజల్లో అభద్రతా భావం పెరుగుతుంది. అంటే రక్షణ లేనట్లుగా భావిస్తారు) ;
- బలవంతుడు బలహీనుడిపై దాడి చేయకుండా కాపాడటం, గుండాలు రౌడీలను నియంత్రించడం ;
- హత్యలు, దోపిడీలు మొదలైన వాటిని నివారించడం ;
- ఘరానా మోసగాళ్లు ప్రజల్ని మోసగించే దొంగ సంస్థలు ( బోగస్ కంపెనీలు మొదలైన వాటిని ) అరికట్టడం;
- నేరస్థులకు కోర్టుల్లో శిక్ష పడేటట్లు చేయడం ;

పై పనులు సరిగా నిర్వహించబడకపోతే, సమాజంలో అభద్రతా భావం వస్తుంది. (Sense of insecurity) ఎవరిది లాఠి అయితే వారిదే రాజ్యం అనే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లుతుంది. పెద్ద చేప చిన్న చేపను మింగినట్లు ( దీనినే మత్స్యన్యాయం అంటారు ) బలవంతుడు బలహీనుడిని ఇబ్బందులు పెడితే, సంఘంలో శాంతి భద్రతల పునాదులే పెకలింపబడతాయి.

Police is a visible symbol of state's authority' అంటారు. ప్రభుత్వం యొక్క అధికారానికి పోలీసు కంటికి కనిపించే చిహ్నము అని చెప్పవచ్చు. ఎవర్ని నియంత్రించాలన్నా పోలీసుల ద్వారానే జరగాలి.

సమాజంలోని వివిధ వ్యవస్థల గురించి పైన చెప్పుకున్నాం. వీటి అన్నింటి బాధ్యత కూడ ఒక వ్యక్తిని మంచిగా తీర్చిదిద్దడమే అని కూడ చెప్పుకున్నాం. ఈ అన్ని వ్యవస్థలు కూడ సక్రమంగా వాటి పనిని అవి చేస్తే , పోలీసులకు ఎక్కువ పని ఉండదు. వ్యక్తులందరూ నీతిమంతులుగా ఉంటే, పోలీసులకు పని తగ్గుతుంది. పై వ్యవస్థలన్నీ సరిగా పని చేయకపోవడమో, లేదా పై వ్యవస్థల ప్రభావాలన్నింటిని కూడ లెక్క చేయకుండా, ఒక వ్యక్తి సమాజం యొక్క కట్టుబాటుల్ని వ్యతిరేకించడమో చేస్తే, పోలీసులకు పని ఏర్పడుతుంది. సంఘం యొక్క కట్టుబాటుల్ని వ్యతిరేకించే వాళ్లనే సంఘ వ్యతిరేక శక్తులంటారు. వీరిని సరిగా నియంత్రించడం ( కంట్రోల్ ) పోలీసుల ముఖ్యమైన బాధ్యత.

సమాజంలో ఉన్న అనేక వ్యవస్థల్లో తాము కూడ ఒక వ్యవస్థ అని పోలీసులు గుర్తించాలి. మిగితా అన్ని వ్యవస్థల యొక్క సహకారం కూడ పోలీసులకు అవసరం.

### పోలీసు పాత్ర :-

సమాజంలో పోలీసులు కూడ పౌరులే. పౌరులకు కూడ నేరస్తుల్ని అదుపులో పెట్టే అధికారం ఉందని ముందు ముందు మనం తెలుసుకుంటాం. అనేక కారణాల వల్ల వారు ఆ పని చేయలేక పోవచ్చు. అందువల్ల మంచి శిక్షణ పొందిన శక్తిగా పోలీసు శాఖ ఏర్పడింది.

పౌరుడు యూనిఫారం లేని పోలీసు (A citizen in a police without uniform)
పోలీసు యూనిఫారం లేని పౌరుడు (A policeman is a citizen in uniform)

సమాజంలో వివిధరకాల జాతులు , భిన్న సంస్కృతులు, ఆచారవ్యవహారాలు సహజీవనం సాగిస్తాయి. వాటన్నిటికీ రక్షకుడు పోలీసు.

# చట్టం అంటే ఏమిటి ?
## ( What is Law ? )

### a) సాంఘిక నియమాలు -

- ఏదైనా సమాజము శాంతియుతంగా చక్కగా నడవాలంటే దానికి కొన్ని నియమాలు (Norms) అవసరము.
- Social Order ఉండాలంటే కొన్ని నియమాలు కట్టుబాట్లు , (Norms) ఉండాలి.
- ఏ సమాజమును తీసుకొన్నా చరిత్రలో ఏ యుగమును తీసుకున్నా ఆ దేశకాలపరిస్థితులను బట్టి కొన్ని చర్యలను సరియైన చర్యలుగాను, కొన్ని చర్యలు తప్పులుగాను పరిగణిస్తూ వచ్చారు.
- మారుతున్న విలువల్ని బట్టి ఒక కాలములో సరియైనది మరొక కాలములో తప్పు కావచ్చు.

ఉదా :-

1. అంటరాని తనము (Untouchability) ప్రాచీన కాలములో నేరము కాదు. ఇప్పుడు అది నేరము.
2. సతీసహగమనము పూర్వకాలములో నేరము కాదు. ఇప్పుడు అది నేరము.

ప్రస్తుతము సామాజిక విలువలు మారినవి కాబట్టి ఇప్పుడు పైన ఉదహరించినవి నేరములు.

- అమెరికాలో మొన్న మొన్నటి వరకు బానిస విధానము ఉండేది.
- అమెరికాలో దాదాపు 1950 సంవత్సరము వరకు నల్లజాతి వారికి ఓటు హక్కు లేదు.
- మన దేశంలో అస్పృశ్యత ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఉంది.

### b) నేరము - చట్టము

ఈ తప్పులలో కొన్ని / శిక్షించదగినవి / అమలు చేయగల్గినవి (Enforcible) , కొన్ని శిక్షించలేనివి / అమలు చేయలేనివి (Nonenforcible) గా ఉంటాయి.

ఉదా :-

1. గురువుకు నమస్కారము చేయకపోవడం . నమస్కారము చేయకుంటే పెద్దవాళ్ళు తప్పుపట్ట వచ్చుకాని చట్టం శిక్షించదు.
2. దొంగను పట్టుకోవడము (Enforcible Norm) దొంగతనము చేస్తే శిక్ష వేయాల్సిందే అలా లేకుంటే సమాజం నడవదు.

3. తల్లిదండ్రులను ధిక్కరించడము (Un enforcible Norm) చట్టప్రకారము శిక్షలేదు.

4. కోర్టు ధిక్కారము (Enforcible Norm) ఇది చట్టప్రకారము నేరం.

## నిర్వచనం

**ఏ నియమాల ఉల్లంఘనను సమాజం సహించలేదో, దేనిని శిక్షించకుంటే సమాజభద్రతకే ముప్పుకలుగుతుందో అలాంటి ఉల్లంఘనను నేరం అంటారు. సంఘవ్యతిరేక చర్య నేరం అని చెప్పవచ్చు.ఈ నేరాలకు తగిన శిక్ష సమాజం నిర్దేశిస్తుంది.**

- నేరానికి శిక్ష లేకుంటే ఆటవిక సమాజానికి దారితీస్తుంది.
- Might is Right బలమున్న వాడిదే రాజ్యం అనే వాదన ఉంటే అరాచకం ఏర్పడుతుంది. పెద్ద చేప చిన్నచేపను తిన్నట్లు బలవంతుడు బలహీనుణ్ణి పీడిస్తాడు. దోపిడిదారులు విజృంభించి ప్రజల్ని పీడిస్తారు.
- ఇలాంటి సంఘవ్యతిరేక చర్యలను / నేరాలను గుర్తించి వాటికి ఎలాంటి శిక్ష విధించాలి అని నిర్దేశిస్తూ అనేక గ్రంథాలు ఉన్నాయి.
- మన దేశంలో ఇలాంటి గ్రంథాలు సుమారు 3 వేల సంవత్సరాలనుండి ఉన్నాయి.

ఉదా:- మనుస్మృతి - పరాశరస్మృతి, యాజ్ఞవల్క్యస్మృతి - కౌటిల్యుని అర్ధశాస్త్రము మొదలగునవి.

- నేరస్థులను నియంత్రించడానికి సమాజములో పోలీసువ్యవస్థ ఏర్పడినది.
- సమాజములో నేరాలను నియంత్రించే వ్యవస్థ లేకుంటే విచక్షణారహితంగా నేరాలు జరుగుతాయి.

## c) చట్టము ఎవరు రూపొందిస్తారు ? (Who Make Law ?)

- ప్రజల ద్వారా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు పార్లమెంటులో చేసిన చట్టాలు దేశ మంతటికి వర్తిస్తాయి.
- రాష్ట్ర అసెంబ్లీలో తయారు చేసిన చట్టాలు రాష్ట్రమంతటా వర్తిస్తాయి. దేశ పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలను " చట్ట సభలు " అని కూడ అంటారు.

## d) రాజ్యాంగము – ఏ దేశంలో నైనా సర్వ ప్రధానమైన చట్టం ఇది.

- ప్రపంచంలో కొన్ని దేశాల్లో ప్రజాసామ్యం ఉంది. కొన్ని దేశాల్లో రాజరికవ్యవస్థ , కొన్ని దేశాల్లో నియంతృత్వ వ్యవస్థ ఉన్నాయి. ఆయా వ్యవస్థకు అనుగుణంగా సమాజంలోని వివిధ వ్యవస్థలను ఎలా పాలించాలి,వ్యక్తి స్వాతంత్ర్యం ఎంతవరకూ ఉండాలి, మిలటరీ యొక్క పాత్ర ఎంతవరకు ఉండాలి, ప్రజాప్రతినిధులను ఎలా ఎన్నుకోవాలి, ఇలాంటి ప్రాథమిక విషయాలు గురించి ఒక చట్టం ఉంటుంది. దీన్నే దేశం యొక్క రాజ్యాంగం అంటారు. (Constitution) అంటే ఎలా Constitute చేయబడింది. ఎలా తయారుచేయబడింది అని

అర్థం).

- రాజ్యాంగం - రాజ్యంలోని వివిధ అంగాలు / భాగాలు ఎలా ఒక దానితో ఒకటి తోడ్పడుతూ పనిచేయాలి అని చెపుతుంది.
- ఇలాంటి రాజ్యాంగం అన్నిటి కంటె ముఖ్యమైన చట్టం. అది basic law of the land అంటారు. మిగితా చట్టాలన్నీ దీనికి అనుగుణంగా దీనికి లోబడే ఉండాలి.

ఉదా:-

ఒక వ్యక్తిని 24 గంటలకు మించి పోలీసులు నిర్బంధంలో ఉంచకూడదు, అని భారత రాజ్యాంగం చెపుతుంది లేదా 36 గంటలు ఉంచవచ్చు అని మరొక చట్టం ఏదైనా చేస్తే, అది(unconstitutional) రాజ్యాంగవ్యతిరేకం అవుతుంది. అలాంటి చట్టాన్ని చేయడానికి వీలులేదు. రష్యా రాజ్యాంగం ప్రకారం 30 రోజులు ఉంచవచ్చు. జపాన్ రాజ్యాంగం ప్రకారం 72 గంటలు ఉంచవచ్చు.

- ఈ రాజ్యాంగంలో ఇంకాకొన్ని మౌలికమైన విలువలు చెప్పబడి ఉంటాయి.

ఉదా :-

1. వ్యక్తి స్వేచ్ఛ
2. మతానికి సంబంధించిన స్వేచ్ఛ
3. వాక్ స్వాతంత్ర్యము

సాంఘిక సమానత్వము, అంటే ఏ పదవికైన పోటీ పడటానికి అర్హత

- ఒక వ్యక్తి ఇంకొక వ్యక్తిని గౌరవముగా చూడటము( వ్యక్తి గౌరవానికి భంగం కలుగకుండ చూడటము )
- సమాజములో ఉన్న వివిధ వ్యవస్థల యొక్క అధికారాలు పరిమితులు. ( సైన్యం - అధికారాలతో పాటు పరిమితులు ) ఉన్నాయి.
- రాజకీయ వ్యవస్థ అధికారాలు, పరిమితులు ఉన్నాయి.

Ex : A Prime Minister cannot declare dictatorship

- కోర్టులు - వాటి పరిమితులు : ( వీటికి కూడా కొన్ని పరిమితులు, పరిధులు అధికారాలు ఉంటాయి. వీరి ఇష్టప్రకారము నడుచుకొనుటకు వీలు లేదు. వీరి పరిధిని బట్టి నడుచుకోవాలి.
- పోలీసులు - వారి పరిమితులు : చట్టము మన చేతిలో ఉన్నది గదాయని ఇష్టము వచ్చినట్లు ప్రవర్తించకూడదు.

## e) చట్టాలలో రకాలు

చట్టాలు ముఖ్యంగా రెండు రకాలుగ పై రాజ్యాంగానికి లోబడి రూపొందిచబడినవి.

**1. సివిల్ చట్టాలు :** ఉదా :- భూమితగాదాలు , ఆర్థిక పరమైన తగాదాలు, కంపెనీ వ్యవహారాలలో భాగపరిష్కార తగాదాలు మొదలగునవి.

**2. క్రిమినల్ చట్టాలు :** ఒక వ్యక్తికి శారీరకముగా , ఆర్థికంగా , మానసికముగా హాని కల్గించినపుడు ఈ చట్టం వర్తిస్తుంది.

క్రిమినల్ చట్టాలలో రకాలు

1) Penal Law
2) Procedual Law
3) చిన్న , చిన్న ప్రత్యేక చట్టాలు

Penal Law : ప్రతి సంఘములో ఏది తప్పు, ఏది ఒప్పు అనేది అనాదిగ నిర్ణయించబడియున్నది.

ఉదా:-

1. హత్య (Murder)
2. దొంగతనము (Theft)
3. మానభంగం (Rape)

కొన్ని వేల సంవత్సరములు వెనక్కి వెళ్లి చూసినా వీటిని తప్పుగానే భావించారు. ఇంకా ఎన్ని వేల సంవత్సరములు గడిచినా వీటిని తప్పుగానే భావిస్తారు

- ఆంగ్లేయుల కాలంలో భారతీయ శిక్షాస్మృతి (Indian Penal Code) 1861 సంవత్సరములో తయారు చేయబడినది.
- ఈ క్రింది విషయాలు IPC లో ముఖ్యముగా పొందుపరచబడినవి.

1. నేరాలను నిర్వచించి, వాటికి గల శిక్షలను , మినహాయింపులను తెలుపుతుంది.
2. శాంతి భద్రతలకు సంబంధించిన నేరములు
3. శారీరిక సంబంధమైన నేరాలు
4. ఆస్తికి సంబంధిచిన నేరాలు

**చట్టాలను అమలు పరిచే పద్ధతిని తెలియచేస్తుంది.** Procedural Law : Cr Pc & Evidence Act

ఉదా :- పోలీసులు దొంగను పట్టుకోవాలి.

1. ఎలా అరెస్టు చేయాలి
2. ఎంత బలం ఉపయోగించాలి
3. ఇంటి సోదాలో పాటించవలసిన సూత్రాలు ఏమిటి
4. ఎలా స్వాధీనము చేసుకోవాలి

## కేసు విచారణలో

1. సాక్ష్యము ఎలా సేకరించాలి
2. ఎలాంటి సాక్ష్యము సేకరించాలి
3. సాక్షులను ఎలా విచారించాలి
4. దర్యాప్తు ఎలా చేయాలి
5. నేరస్థుడు దేశాంతరం వెళ్లితే చేయవలసిన పద్ధతి :
6. సదరు నేరస్థున్ని కోర్టులో ఎలా ప్రవేశ పెట్టాలి.

## పోలీసులకు అతి ముఖ్యమైన చట్టాలు

1. Indian Penal Code (1861) ( భారతీయ శిక్షాస్మృతి )
2. Criminal Procedure (1973) ( నేర విచారణ స్మృతి )
3. Indian Evidence Act 1872 ( భారతీయ సాక్ష్య చట్టము )

వీటినే క్రిమినల్ మేజర్ అక్ట్స్ అని కూడ అంటారు.

## చిన్న, చిన్న ప్రత్యేక చట్టాలు :

- సామాన్యమైన నేరాల గురించి భారతీయ శిక్షాస్మృతి IPC లో ఉంటుంది.
- కొన్ని సందర్భాల్లో ప్రత్యేక చట్టాలు తయారు చేయబడతాయి.
- ప్రజల అవసరాల దృష్ట్యా మారుతున్న కాలానుగుణంగా నేరాలను అరికట్టడానికి కొన్ని చిన్న చిన్న ప్రత్యేక చట్టాలు రూపొందించినారు.

ఉదా :-

Dowry Prohibition Act (1961) : వరకట్న నిషేధ చట్టము : ఈ చట్టము సమాజములో వరకట్నము ఉండే వరకు ఉంటుంది.

Bonded Labour Act 1976 : వెట్టిచాకిరి పద్ధతి నిర్మూలన చట్టము ఈ పద్ధతి వున్నంతవరకు యీ

చట్టము ఉంటుంది.

- Untouchbility Act (1855) అస్పృశ్యతా నివారణ చట్టము. ఇది ప్రాచీన కాలములో నేరము కాదు. ఇప్పుడు నేరముగా పరిగణించి ప్రత్యేక చట్టముగా రూపొందించబడినది. (SC/ STs Prevention of Attrocities Act ,1989)
- మాదకద్రవ్యాల చట్టము (NDPS Act)
- మారణాయుధాల చట్టము (1959)
- ప్రేలుడు పదార్థాల చట్టము (1908)
- Ragging Act ఇది కాలేజీలలో సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేయడము.


సమాజములో మార్పు వచ్చే కొద్దీ ఆయా సందర్భాల్లో ఏది తప్పు అని అందరూ భావిస్తే అట్టి తప్పును అరికట్టడానికి కొత్త చట్టం రూపొందుతుంది.

# నేరమంటే ఏమిటి ?

## ( What is Crime ? )

- చట్టము అనేది పాలకులకూ పాలితులకు మధ్య ఉన్న ఒడంబడిక, ఒప్పందం. ( It is a sort of agreement between Govt. & People ) దీని స్వరూపం ఇదివరలో తెలుసుకున్నాం.
- నేరం అనేది వ్యక్తి యొక్క ఆశలకు, సమాజంలోని విలువలకూ ఏర్పడిన ఘర్షణ అని చెప్పవచ్చు.
- సమాజము కొన్ని పరిమితులలో వ్యక్తి యొక్క స్వేచ్ఛను, కోరికలను ఆ కోరికలను తీర్చుకొనే విధానాలను అనుమతిస్తుంది. ఆ విధానాలకు వ్యతిరేకముగా కోరికలు తీర్చుకోవాలనుకొన్నప్పుడు వ్యక్తికి సమాజమునకు ఘర్షణ ఏర్పడుతుంది.
- సాంఘిక కట్టుబాట్లకు కట్టుబడకుండ కొన్ని కోరికలను తీర్చుకొన్నప్పుడు అది నేరముగా పరిగణించబడుతుంది. ఉదా :- మానభంగము, దోపిడి, బందిపోటు.
- Socially accepted / permitted goals

  ఉదా - డబ్బున్న మనిషిని అందరూ గౌరవిస్తారు. డబ్బు న్యాయంగా సంపాదించడం సమాజం అనుమతిస్తుంది. అనగా Socially accepted method కష్టపడి సంపాదించడం.
- వ్యక్తి తన యొక్క కోరికలు సాధించడానికి అవలంబించే పద్ధతులకి, సమాజంలో ఇతర వ్యక్తుల హక్కులకు ఘర్షణ ఏర్పడే అవకాశము ఉంది. అటువంటి ఘర్షణను నేరంగా పరిగణించవచ్చు.
- సామాజిక శాస్త్రవేత్తలు, (Sociologists) దానినే Deviant behaviour అని అంటారు. (దుర్మార్గ ప్రవర్తన) ఉదా :- దొంగతనము (Theft) దోపిడి (Robbery) మొదలగునవి.



## నేరానికి కారణాలు :

- నేరప్రవృత్తికి శాస్త్రవేత్తలు రెండు ముఖ్యకారణాలు పరిశీలించారు.

    1) Heredity ( జన్మత: లేదా వారసత్వముగా రావడము )

    2) Environment ( పరిసరాల ప్రభావము )

- 20 వ శతాబ్దం ప్రారంభము వరకు మానసిక శాస్త్రవేత్తలు నేర ప్రవృత్తికి Heredity ( వారసత్వం ) ముఖ్యకారణము అని భావించారు. కొన్ని తెగల వారిని క్రిమినల్ తెగలుగా ముద్రవేయడము జరిగింది (Criminal tribes). యూరోపియన్ దేశాలలో జిప్సీలను నేరస్థులుగా పరిగణించేవారు. మనవద్ద కంజర్‌భట్, యానాది మొదలైన తెగలను నేరస్థులుగ చూచేవారు.

- అనేక ప్రయోగాలు చేసిన తర్వాత Heredity కంటే Environment ( పరిసరాల ప్రభావము ) బలవంతమైన కారణము అనే నిర్ణయానికి వచ్చినారు.

## పోలీసుల విధి

- ఒక నేరస్థున్ని విచారించేటప్పుడు ఏ పరిస్థితులలో ఎటువంటి ప్రభావాల వల్ల నేర ప్రవృత్తికి పాల్పడినారో దానిని విశ్లేషించాలి.

    ఉదా :- (1) తల్లి అనారోగ్యముతో బాధపడుచున్నప్పుడు కొడుకు మందుల షాపులో దొంగతనం చేయడము

    (2) ఒక అనాథ బాలుడు ఆకలితో బాధపడుతూ రొట్టెను దొంగతనం చేయడము.

- Heredity కి పరిసరాల ప్రభావం తోడయితే " కరుడు గట్టిన " నేరస్థులుగా మారుతారు.

## నేరానికి దారి తీసే పరిస్థితులు :-

- పేదరికము -
  ఉదా - ఒక అనాథ బాలుడు ఆకలితో అలమటిస్తూ రొట్టె ముక్కను దొంగతనము చేయడము

- తల్లిదండ్రులు పిల్లల పెంపకము పై సరియైన శ్రద్ధచూపకపోవడము

- సరియైన విలువలు నేర్పకపోవుట

- సులభముగా డబ్బులు సంపాదించటానికి ఆరాటపడటము

- నేరస్థులతో స్నేహము
  ఉదా : ఒక చిన్న నేరస్థుడు , నేరము చేసి జైలుకు వెళ్లి పెద్దనేరస్థుడుగా బయటకురావడం. నేరకళాశాలలో

ఒకటవతరగతిలో చేరి, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని , బయటకు వచ్చుట.

- విచ్ఛిన్నమైన కుటుంబాలలోని పిల్లలు
- సమాజములో మారుతున్న విలువలు

### ఉద్రేకాలకు లోనయ్యి చేసే నేరాలు :-

1. తన ఇంటి ఆడువారితో ఇతరుడు అక్రమసంబంధం ఏర్పరచుకొన్నప్పుడు (Sexual Jealousy)
2. తనవారిపై దాడి జరిగినప్పుడు , ఉద్రేకానికి గురిఅయి, ఎదురుదాడి చేయటము
3. Sudden provocation :- హటాత్తుగా జరిగిన కొట్లాటలలో , అతిగా స్పందించడం, హద్దు మీరి ప్రవర్తించటం.

### వైట్ కాలర్ క్రైం (White collar crime)

కాలర్ నలగకుండా చేసే నేరాలు ( లేదా తెల్లకాలర్ వేసుకొన్న పెద్దమనుషులు చేసే నేరాలు )

1. ఇవి తెలివైనవారు ఆలోచించి చేసే నేరాలు
2. దొంగతనములో బాధితుడు ఒక్కడే. ఆర్థికనేరాలలో బాధితులు వేలాదిమంది

ఉదాహరణకు C R B కేపిటలు మార్కెటు, హర్షద్ మెహతా, షేర్ల కుంభకోణము, కృషి బ్యాంకు వ్యవహారము

3. ఆర్థిక నేరాలు బాగా తెలిసి, ఒక పద్ధతి ప్రకారం నేరము చేయబడేనేరాలు

### వ్యవస్థీకృతనేరాలు (Organised crime)

- అనేక మంది - ఒక నెట్‌వర్క్ ఏర్పాటుచేసుకొని చేసేటటువంటి నేరాలు

  ఉదా :- (1) తుపాకుల దొంగరవాణా (Smuggling of weapons)
  (2) మత్తుమందుల రవాణా
  (3) బలవంతపు వసూళ్ళు (Extortion) రౌడీ మామూళ్ళు
  (4) హవాలా వ్యవహారములు

- పై నేరాల అదుపునకు ప్రత్యేకమైన చట్టాలు వచ్చినవి

### మత విద్వేషాలు వలన కలిగే నేరాలు :-

- తమ మతమే గొప్పది. ఇతర మతాలు తక్కువ అనే భావన ఉండుట వలన
- కొన్ని సందర్భాలలో ఇతరమతాల వారిపై శారీరకంగా దాడులు చేయటం
- కొంతమంది రాజకీయలబ్ధి కోసము - మత విద్వేషాలను రెచ్చగొట్టడం
- మత మౌఢ్యము, మిగత నేరముల కన్న ప్రమాదకరమైనది

## తీవ్ర నేరములు కాని చట్ట ఉల్లంఘనలు

1. ట్రాఫిక్ నేరములు

   1) పిలియన్ రైడింగు ( ఒక మోటారు సైకిలుపై - ముగ్గురు ప్రయాణించటం )
   2) లైసెన్సు లేకుండా బండి నడపటం
   3) రోడ్డుకు అడ్డముగా పశువులు కట్టేయటం
   4) రోడ్డుపైన ఇసుక కుప్పలు , రాళ్ల కుప్పలు వేయటము మొదలగునవి

2. గన్ లైసెన్సు రెన్యువలు చేసుకోకపోవటం
3. పబ్లిక్ స్థలాలలో పొగ త్రాగటం

## సామాజిక నేరములు

1. సాంప్రదాయక పద్ధతులు

   1) వరకట్నము ఇవ్వటము, పుచ్చుకోవటము నేరం
   2) వెట్టిచాకిరీ నిషేధము (Bonded labour)
   3) కొన్ని వర్గాల వారికి గుడిలోనికి ప్రవేశం కల్పించకపోవటం

సమాజంలోని విలువల్ని వ్యతిరేకించే ఏ చర్య అయినా నేరం . అందుకు సమాజం ఉమ్మడిగా నిర్మించుకున్న చట్టం ద్వారా దండన లభిస్తుంది.

# న్యాయస్థానాలు వాటివ్యవస్థ
## (Courts and their Constitution)

**ఉపోద్ఘాతము :**

న్యాయస్థానం అనగానే కళ్ళకు గంతలు కట్టుకొని ఎడమ చేతిలో త్రాసు కుడిచేతిలో కత్తిపట్టుకున్న దేవతామూర్తి మనకు గుర్తు వస్తుంది.

కళ్ళకు గంతలు కట్టుకోవడం. అంటే తనవాడు, ఇతరుడు పెద్ద, చిన్న, ధనికుడు, పేద అనే భేదం లేకుండ నిష్పక్షపాతంగా చట్టంప్రకారం ఒక వ్యక్తి చేసిన దోషాన్నిపరిశీలించడం.

త్రాసు : సాక్ష్యాధారాలను తూనిక చేయడం. ప్రాసిక్యూషన్ (అంటే దోషాన్ని నిరూపించేసాక్ష్యం) ఒక వైపు defence (నిర్దోషి అనివాదించే పక్షం) మరోవైపు, ఈ రెండువాదనల్లో ఏది బలవత్తరమైతే దాన్నికోర్టు నమ్ముతుంది.

కత్తి : దోషిని శిక్షిస్తుంది అని సూచించడానికి

చట్టానికి కళ్ళులేవు. 'చెవులేఉన్నాయి' అంటే న్యాయదేవత నిష్పక్షపాతంగా సాక్ష్యాన్నివింటుంది అని అర్థం.

నిర్వచనం :చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై తగు చర్య తీసుకోవడం ద్వారా సమాజంలో భద్రతనుకల్పించేవ్యవస్థ న్యాయస్థానం.

న్యాయస్థానాలు ముఖ్యంగా నాలుగు అంచెలుగా ఉన్నాయి.

సుప్రీం కోర్టు<br>(దేశానికంతటికీ పెద్ద కోర్టు)

|

రాష్ట్ర హైకోర్టు<br>(ప్రతి రాష్ట్రంలో ఒకటి. అతి పెద్ద రాష్ట్రాలలో రెండు)

|

జిల్లా కోర్టు<br>(సెషన్స్ - అసిస్టెంట్ సెషన్స్ కోర్టులు)<br>సివిల్ మరియు క్రిమినల్

|

JFCM ( Judicial First Class Magestrate ) courts<br>(మొదటి తరగతి కోర్టులు - రెండు విధాలు సివిల్ - క్రిమినల్ )

|

II Class Magestrate Courts

ప్రతిజిల్లాలో సుమారు 15 వరకు JFCM కోర్టులుంటాయి.

- చట్టము ప్రజల అభీష్టం మేరకు రూపొందిస్తారని తెలుసుకున్నాం.
- చట్టము రూపొందించడము ప్రజాప్రతి నిధుల యొక్క పని.
- న్యాయవ్యవస్థ స్వయం ప్రతిపత్తిగలది.
- నేరానికి నేరస్థునికి మధ్య గల సంబంధాన్ని నిరూపించుట.
- నేర నిరూపణ విషయములోకోర్టు సంతృప్తి చెందాలి.
- Offence has to be proved beyond reasonable doubt ఏ మాత్రం అనుమానానికితావు లేకుండ నిరూపణకావాలి.
- మన న్యాయవ్యవస్థలో మూలసూత్రాలు

1. A man is considered innocent - unless proved guilty
2. Let 100 criminals escape but let not one innocent person be punished.

(వంద మంది నేరస్థులు శిక్షనుండి తప్పించుకున్నప్పటికి ఒక నిరపరాధికి శిక్షపడకూడదు) కావున నేరారోపణ చేయువారికి (Prosecution) నిందితునిపైన సంశయానికి అతీతముగా న్యాయస్థానములో నిరూపించవలసిన బాధ్యతయున్నది.

## న్యాయ వ్యవస్థ ప్రధానవిధి :

తన దృష్టికి వచ్చిన నేరాలను సివిల్/ క్రిమినల్ విచారించి చట్ట ప్రకారము సత్వర న్యాయము చేయాల్సిన అధికారము, బాధ్యత కోర్టుది.

## జిల్లాస్థాయిలో న్యాయస్థానాలు : రెండు రకములు

1. సివిల్ కోర్టులు
2. క్రిమినల్ కోర్టులు

1) సివిల్ కోర్టు : ఇవి సాధారణముగ భూమితగాదాలు, ఆస్థికి సంబంధించిన వారసత్వ వివాదాలు, కంపెనీలకు సంబందించిన వ్యవహారాలను మొదలగునవి ఈ కోర్టులు పరిష్కరిస్తాయి.

2) క్రిమినల్ కోర్టు : రకాలు :-

1) సెషన్స్ కోర్టు - ఇది ప్రతిజిల్లాలో ఒకటి మరియు అదనముగా అడిషనల్ సెషన్స్ కోర్టులు యుంటాయి. ఈ కోర్టులు హత్య నేరములు, వరకట్న మరణాలు మరికొన్ని ముఖ్యమైన గొప్ప తరహా నేరములను విచారిస్తారు.

2) అసిస్టంట్ సెషన్స్ కోర్టు (Assistant Sessions Court) :-

ఈ కోర్టులు సాధారణముగా మానభంగం, హత్యా ప్రయత్నం, దోపిడి, బందిపోటు మొదలగు నేరాలను

విచారిస్తారు.

3) ఫస్ట్‌క్లాస్ జుడిషియల్ మెజిస్ట్రేట్ First-Class Judicial Magistrate :-
ఈ కోర్టులు సాధారణముగ దొంగతనాలు, ఘాతకేసులు, జగడము, చిన్న చిన్న నేరాలు మొదలగునవి విచారిస్తారు.

4. రెండవ తరగతి జుడిషియల్ మెజిస్ట్రేటు (Second Class Judicial Magistrate) :-

ఈ కోర్టులు పబ్లిక్ న్యూసెన్స్ కేసులను విచారించి వారికి జరిమానాలు విధిస్తారు.

ఇటీవల కాలంలో కోర్టులలో కేసులు ఎక్కువగా పేర్కొని పోయినందున వాటిని తగ్గించి సత్వర న్యాయం కోసం Fast Track Courts లను ఏర్పాటు చేయడం జరిగినది.

అభియోగ విచారణలు : పోలీసులు దర్యాప్తు చేసిన కేసులను న్యాయస్థానాలలో చట్ట ప్రకారము విచారణ పద్ధతి ప్రకారము నడిపించుటకు ప్రాసిక్యూటర్లను నియమిస్తారు . పోలీసులకు , కోర్టుకూ మధ్య ఉన్న వ్యక్తి ప్రాసిక్యూటర్ . సాక్ష్యాన్ని కోర్టు ఎదుట సమర్పించడం ఇతని పని.

- కేసును పోలీసులు ఎంత సమర్థవంతముగా దర్యాప్తు చేసి నప్పటికి ప్రాసిక్యూటరు ప్రతిభావంతముగా వ్యాజ్యాన్ని నడిపించక పోయినట్లయితే పోలీసులు చేసిన శ్రమ అంతయు వృథా అయిపోతుంది.
- కేసును గెలుపించటానికి ప్రాసిక్యూటరు అవసరమైన ప్రయత్నాలన్ని చేసి వ్యాజ్యాన్ని సమర్థవంతముగా నడిపించి శిక్ష పడేటట్లు చేయాలి.
- నేరస్థుణ్ణి శిక్షించే అధికారము కోర్టులకే ఉంది. పోలీసులకు లేదు. చట్టాన్ని మన చేతిలో తీసుకుని నేరస్థుణ్ణి శారీరకంగాగాని మానసికంగా గాని హింసిస్తే అది చట్టప్రకారం నేరం.

  నేరస్థుణ్ణి కోర్టులో హాజరు పెట్టడమే పోలీసులవిధి.

## దండనలు / శిక్షలు

శిక్షలను ముఖ్యముగా 5 రకములుగా విభజించారు (సెక్షన్ 53 I.P.C.)

1. మరణ దండన
2. జీవిత ఖైదు
3. ఖైదు
4. జరిమానా
5. నష్టపరిహారము

## దండన ఉద్దేశం :-

నేరానికి తగిన శిక్ష పడకపోతే బాధితునికి న్యాయవ్యవస్థపై నమ్మకం పోతుంది. అతను ప్రతీకారంగా తన ప్రత్యర్థిని దెబ్బ తీసి మరోనేరం చేస్తాడు. అందువల్ల ప్రజల్లో న్యాయవ్యవస్థ పట్ల నమ్మకం కల్గించడానికి, భద్రతా భావం కల్పించడానికి దండన కల్పించబడింది.

# పోలీసు విధులు - నైపుణ్యం
## ( Police duties and skills )

**ఉపోద్ఘాతము :-**

ఏ ఉద్యోగం చేయడానికైనా ఆ ఉద్యోగం యొక్క స్వరూపము, విధులు ఏమిటి అనేది మొదటి ప్రశ్న ? ఆ విధులు నిర్వర్తించడానికి ఎలాంటి నైపుణ్యం కావాలి; అనేది రెండోది.

**Job Profile (Job Profile of constable)**

- పోలీసు శాఖను ఒక మహావృక్షముగా ఊహించుకుంటే, చెట్టుకు వేర్లు ఏ విధముగా బలము చేకూర్చుతాయో అదే విధముగా పోలీసు కానిస్టేబుల్స్ పోలీసు వ్యవస్థ అనే మహావృక్షానికి బలం చేకూర్చువారు.
- పోలీసు అనేది ఆర్మీలాగ man power dependent పోలీసు వ్యవస్థ ఎక్కువగా man power మీద ఆధారపడియుంటుంది.

**పోలీసు విధులలో ముఖ్యమైనవి :-**

- నేరస్థుని గుర్తించి పట్టుకోవడము
- సమాచార సేకరణ
- నేరాలు జరుగకుండ నిరోధించడము
- నేరస్థుడు బలప్రయోగం చేసినా కూడ అతనిని పట్టుకోగలగడం.
- ప్రజలతో మంచి సంబధాలు నెలకొల్పుకోవడము
- క్రమశిక్షణతో అధికారుల ఆజ్ఞలు పాటించడము
- గూఢచారుల (Informant) ద్వారా సమాచారముయ సేకరించడము
- చట్టాన్ని సక్రమముగా, నిష్పక్షపాతముగా అమలుపర్చడము

పై విధులు మొదలగునవెన్నో నిర్వర్తించడానికి ఈ క్రింది తెలుపబడిన నైపుణ్యము ఎంతో అవసరము.

Skills < Body — 1. Physical Skills
Skills < Mind — 2. Psychological Skills

## 1. Physical Skills :-

- శారీరిక దారుఢ్యం కలిగియుండాలి
- అలా ఉండాలన్న మంచి ఆహారపు అలవాట్లు, నియమాలు ఉండాలి
- దుండగులను ఎదిరించునపుడు ఆత్మరక్షణ చేసుకునే శక్తి, వారిని నిగ్రహించే (Control) చేసే శక్తి, నేర్పరితనం కలిగి యుండాలి.
- చట్టము ప్రకారం నేరస్థులను నియంత్రించడములో అవసరమైన బలప్రయోగము చేయవచ్చు (Minimum use of Force)

## మానసిక నైపుణ్యం (Psychological Skills)

- ఎదుటి మనిషి సమస్యను అర్థంచేసుకోవడం
- ఎదుటి మనిషి చెప్పే విషయాలను ఓర్పుగా వినడము
- Putting oneself in the shoe of others అని ఆంగ్లంలో అంటారు. అంటే తను ఎదుటివాటి స్థానంలో ఉంటే ఎలాంటి (response) స్పందన పోలీసులనుండి కోరుకుంటాను, అని ఊహించుకోవాలి. భగవద్గీతలో దీన్నే ఆత్మోపమ్యము (తనను ఎదుటివాడి స్థానంలో ఉంచి చూచుకోవడం) అన్నాడు
- పోలీసులతో చాలమంది ప్రజలు స్నేహముగా ఉండాలని కోరుకుంటారు. కాని మంచి వారిని ఎంచుకొని వారితో స్నేహముచేయాలి. మంచి-చెడులను గుర్తించే శక్తి కలిగి యుండాలి
- (పోలీసు) POLICE అనే పదములో ప్రతి అక్షరమునకు ఒకసుగుణము నిచ్చే అర్థముయున్నది.

| | | |
|---|---|---|
| P | Politeness | మర్యాద |
| O | Obediance | విధేయత |
| L | Loyalty | నమ్రత |
| I | Impartiality | నిష్పక్షపాతము |
| C | Courage | ధైర్యము |
| E | Efficiency | సామర్థ్యము |

- అనవసరముగా ఉద్రేకపడటము ఉండకూడదు
- చట్టం పట్ల సరియైన అవగాహన యుండాలి
- సమయ స్ఫూర్తి యుండాలి
- అవసరమైనపుడు కఠినముగా (Firm) గా ఉండాలి
- Tact నేర్పరి తనము కలిగియుండాలి. దురుసుతనం వల్ల సమస్యలు కొనితెచ్చుకో కూడదు.

- We should not create Problems to the department
- అనుమానితుని విచారించడములో నేర్పరితనము కలిగి యుండాలి.
- నిశితమైన పరిశీలన దృష్టి (keen observation) యుండాలి.

  ఉదా :- ఒక నేరస్థలములో లభించు ప్రతి చిన్న వస్తువు ఆధారముతో ఎంత కేసునైన ఛేదించవచ్చు
- మానసిక చురుకుదనము (mental alertness) ఉండాలి.
- ప్రతివానిని అనుమానించకూడదు. కాని అమాయకముగా మోసపోకూడదు.

  అమెరికాలో F.B.I (Federal Bureau of Investigation) వారి సూక్తి : "We trust but Verify"
- కొన్ని సందర్భాలలో సలహాదారుడుగ ఉండాలి - Counseller

## టూకీగా చెప్పాలంటే

| | | |
|---|---|---|
| గూండాలతో | - | కండబలం, శరీరకౌశలం |
| మోసగాళ్ళతో | - | బుద్ధిబలం |
| కోర్టులో | - | చట్టంయొక్క పరిజ్ఞానం |
| బాధితులతో | - | దయ ఆత్మోపమ్యం (తనతో సమానముగ) |
| రెచ్చగొట్టే పరిస్థితిలో | - | ఓర్పు-సహనం |
| పై అధికారులతో | - | క్రమశిక్షణ |
| మంచి/ఉత్తమవ్యక్తులతో | - | వినయ ప్రవర్తన |
| సమస్య ఎదురైతే | - | సమయస్ఫూర్తి, నిర్ణయం తీసుకొనే శక్తి |
| సంకట పరిస్థితిలో | - | ధైర్యం |

ఈ గుణాలన్నీ ఒక మనిషిలో ఉండడానికి సాధ్యమా? కాకపోవచ్చు, కాని ఇవన్నీ పోలీసుపనిలో అవసరం. మిగత ఏ వృత్తికీ లేనన్ని అవసరాలు పోలీసు వృత్తికి ఉన్నాయి అదియే మన వ్యక్తిత్వ వికాసానికి ఛాలెంజ్.

# పోలీసు స్టేషన్
## (Police Station)

కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు పోలీసు శాఖలో కింది తరగతి ఉద్యోగస్తులైనా, వారు అతి ముఖ్యమైన విభాగం. రాష్ట్రంలో ఉన్న పోలీసు సిబ్బంది 85 వేలు. ఇందులో 75 వేల మందికి పైగా పి.సి.లు , హెచ్.సి.లున్నారు. నేరుగా ప్రజలతో వ్యవహరించే వ్యక్తులు వీరే.

పిసి/హెచ్.సి.ల యొక్క దిన చర్య యొత్తం పోలీసు స్టేషన్‌తోనే ముడిపడి ఉంటుంది. కావున, పోలీసు స్టేషన్ అంటే ఏమిటి, అది నిర్వహించే విధానం ఎలా ఉంటుంది ముందుగా తెలుసుకోవాలి.

మనకు అనేక చట్టాలున్నాయని తెలుసుకున్నాం . ఈ చట్టాల్ని అమల్లో పెట్టడానికి పోలీసులే బాధ్యులని కూడా మనం తెలుసుకున్నాం . ఈ బాధ్యతను నిర్వహించడానికి పోలీసు శాఖలో ఉన్న ప్రాథమిక వ్యవస్థ (Basic unit) పోలీసు స్టేషన్.

- పోలీసు స్టేషన్ , సిఆర్.పి.సి. ప్రకారం నిర్దేశించబడిన , గుర్తింపబడిన అధికారికమైన కార్యాలయం. మరి ఏ ఇతర కార్యాలయానికీ ఈ గుర్తింపు లేదు.
- ప్రతి స్టేషన్‌కు నిర్ణీతమైన Jurisdiction అనగా పరిధి ఉంటుంది.
- ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలందరి శాంతి భద్రతలను చూడవలసిన బాధ్యత ఈ పోలీసు స్టేషన్‌దే.
- స్టేషన్ పరిధిలో ఉన్న ఏ వ్యక్తులకైనా ఏ ఇబ్బంది కలిగినా, పోలీసు స్టేషన్‌కే వెళ్ళి, కంప్లయింట్ ఇచ్చుకోవాలి.
- ఒక ఫిర్యాది ఎస్.పి. దగ్గరకు వెళ్ళినా , డి.ఐ.జి. దగ్గరకు వెళ్ళినా , వాళ్ళు చివరకు కేసు నమోదు చేయవలసింది పోలీసు స్టేషన్‌లోనే . అందువల్లనే ఫిర్యాదిని మళ్ళీ పోలీసు స్టేషన్ వద్దకే పంపుతారు.
- పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని రకాలైన శాంతిభద్రతల సమస్యల్ని కూడా తీర్చడానికి పోలీసు స్టేషన్ బాధ్యత వహిస్తుంది.
- రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సుమారుగా 50 మొదలుకొని 100 వరకు పోలీసు స్టేషన్లు ఉన్నాయి.
- ఒక్కొక్క పోలీసు స్టేషన్ సుమారుగా 50 వేలు మొదలుకొని లక్ష వరకు జనాభాను నియంత్రిస్తుంది.
- ఈ జనాభా పట్టణ ప్రాంతంలో ఉండవచ్చు లేదా గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉండవచ్చు.

పోలీసు స్టేషన్లు ముఖ్యంగా మూడు రకాలు.

1. **జనరల్ పోలీసు స్టేషన్ :** దీనిలో శాంతి భద్రతలు , ట్రాఫిక్, క్రైమ్ మొదలైన అన్ని పనులు కూడానిర్వహింపబడతాయి.

2. **క్రైమ్ పోలీసు స్టేషన్** : ఇందులో ఆస్థి సంబంధమైన నేరాలు ఇతర పెద్ద కేసుల గురించి మాత్రమే దర్యాప్తు జరుగుతుంది.

3. **ట్రాఫిక్ పోలీసు స్టేషన్** : కేవలం ట్రాఫిక్ నియంత్రణకై ఉద్దేశించబడిన పోలీసు స్టేషన్. వీటన్నింటికి కూడా పైన చెప్పినట్లుగా నిర్ణీతమైన పరిధి ఉంటుంది. పోలీసు స్టేషన్లను మరో రెండు రకాలుగా కూడా విభజించవచ్చు.

| | | |
|---|---|---|
| (1) అర్బన్ పోలీసు స్టేషన్ (పట్టణ ప్రాంతం) | : | పట్టణ ప్రాంతంలో కొన్ని వార్డులను కలిపి ఒక పోలీసు స్టేషన్ పరిధి నిర్ణయింపబడుతుంది. |
| (2) రూరల్ పోలీస్ స్టేషన్ (గ్రామీణ ప్రాంతం) | : | సాధారణంగా మండల కేంద్రంగా ఉన్న గ్రామంతో పాటు చుట్టు ప్రక్కల ఉన్న 15,20 గ్రామాలు కలిపి గ్రామీణ స్టేషన్ పరిధిలో ఉంటాయి. |

అర్బన్ పోలీసు స్టేషన్లో సామాన్యంగా 40 మొదలుకొని 80 వరకు సిబ్బంది ఉంటారు. రూరల్ పోలీసు స్టేషన్లో సుమారు 20, 25 మంది మాత్రమే ఉంటారు.

పనులు - విధులు : పోలీసు స్టేషన్లో పనులకు అనుగుణంగా సిబ్బందికి విధుల్ని కేటాయిస్తారు. ఉదాహరణకు పోలీసు స్టేషన్ పరిధిలో చేయవలసిన ముఖ్య విధులను బట్టి సిబ్బంది ఎలా కేటాయిస్తారో నమూనా.

| విధులు (Allocation of Duties) | సిబ్బంది |
|---|---|
| 1. బీట్ డ్యూటీ చేయడం . అంటే గ్రామాల్లో కాని, పట్టణ ప్రాంతాల్లో కాని గస్తీ తిరగడం; | 4 |
| 2. నమోదైన కేసుల్ని దర్యాప్తు చేయడం అనగా విచారించడం; | 4 |
| 3. ట్రాఫిక్‌ను నియంత్రించడం; | 2 |
| 4. ఏదైన శాంతి భద్రతల సమస్య తలెత్తితే, దానిని పరిష్కరించడం; | 4 |
| 5. పోలీసు స్టేషన్ భద్రత అంటే , సెంట్రీ డ్యూటీ మొదలైనవి నిర్వహించడం; | 4 |
| 6. పిటిషన్‌దారులు వచ్చినపుడు ,వారిని స్టేషన్‌లో రిసీవ్ చేసుకొని జవాబు చెప్పడం; | 1 |
| 7. సమనుల డ్యూటి | 1 |
| 8. కోర్టు డ్యూటీ | 1 |
| 9. స్టేషన్ లేఖకుడు (రైటర్) | 1 |
| 10. ఎస్కార్టు డ్యూటీ | 1 |

ఇలా అనేకమైన డ్యూటీలుంటాయి. ఈ డ్యూటీలకు అనుగుణంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ తన వద్ద ఉన్న సిబ్బందికి డ్యూటీలు కేటాయిస్తాడు. దీనినే "Man power Planning" అంటారు . పోలీసు శాఖలో ఎస్.హెచ్.ఓ.ను మొట్టమొదటి స్థాయి మేనేజర్గా (First level Manager) చెప్పవచ్చు. తన వద్ద ఉన్న సిబ్బందితో తన పరిధిలో ఉన్న శాంతి భద్రతల సమస్యలన్నింటిని సరిగా ఎదుర్కోవడం, సిబ్బందిని అంతా ఒక టీమ్గా నడిపించడం ఎస్.హెచ్.ఓ. బాద్యత.

## పోలీసు స్టేషన్ మూడురకాల పనుల్ని నిర్వహిస్తుంది.

Regulate : సమస్యల్ని పరిష్కరించడం;
Record : నేరాల వివరాలను రికార్డు చేయడం;
Report : పై అధికారులకు నివేదికలు పంపడం;

పోలీసు స్టేషన్లో నేరస్థుల గురించి అనేక రికార్డులుంటాయి. పోలీసు స్టేషన్లో మనుష్యులు మారుతూ ఉంటారు కాబట్టి, రికార్డులు లేకుంటే , నేరస్థుల గురించి సమాచారమే ఉండదు. రికార్డునే "offcial memory" అంటారు. ఈ రికార్డు కూడా చాల వరకు పి.సి./హెచ్.సి. లే వ్రాస్తారు. తాము గ్రామంలో కాని , గస్తీ సందర్భంలో కాని గమనించిన విషయాల్ని రిపోర్టు ద్వారా ఎస్.హెచ్.ఓ.కు తెలుపుకుంటారు.


నేరస్థుల్ని విచారించే స్థానం కూడా పోలీసు స్టేషనే. ప్రతి పోలీసు స్టేషన్లో లాకప్ గది ఉంటుంది. మరెక్కడ కూడా ( డి.ఎస్.పి. ఆఫీసులో కాని, ఎస్.పి.ఆఫీసులో కాని ) ఉండదు. ఈ లాకప్ నిర్వహణ కూడ పి.సి./హెచ్.సి.ల పరిధిలోనే ఉంటుంది.

పోలీసు శాఖ యొక్క ప్రతిష్ట (Image) పోలీసు స్టేషన్ నిర్వహణపైనే ఆధారపడి ఉంటుంది. స్టేషన్ సిబ్బంది అంతా ఒక టీమ్గా ముందుకు నడిచినపుడే పోలీసు స్టేషన్ యొక్క లక్ష్యాలను మనం అనుకున్న విధంగా సాధించగలం.

# నేరాల్ని నివారించడం
# (Prevention of Crime)

నేరం జరిగిన తరువాత , నేర స్థలానికి వెళ్ళడం, దాని గురించి దర్యాప్తు చేయడం ఒక విధానం. నేరం జరగకుండా చర్యలు తీసుకుని, దానిని నివారించడం మరొక విధానం . మొదటి పద్ధతిని "రియాక్టివ్ అప్రోచ్" అంటే ఒక సంఘటన జరిగిన తరువాత, దానికి రియాక్ట్ కావడం లేదా స్పందించడం అంటారు. రెండవది , "యాంటిసిపేటివ్ అప్రోచ్" / "ప్రొయాక్టివ్ అప్రోచ్", అనగా నేరం జరిగే అవకాశాల్ని ముందుగానే గ్రహించి, వాటికి తగు చర్యలు తీసుకోవడం.

ఏ నేరంలోనైనా మూడు అంశాలు ఉన్నాయి.




ఒక నేరం జరగడానికి పై మూడు అంశాల కలయిక అవసరం. అంటే ఒక బాధితుడు ఉండాలి, ఒక నేరస్తుడు ఉండాలి, నేరం జరగడానికి తగు అవకాశం సమయం, స్థలం మొదలైన పరిస్థితులుండాలి.

ఉదా: (1) ఒక వ్యాపారస్తుడు రాత్రి తన వ్యాపారాన్ని ముగించి , కలెక్షన్స్ అన్నీ తీసుకుని రోజూ ఒకే మార్గం గుండా ఒక చీకటి గల్లీలో వెళుతున్నాడని ఊహిద్దాం. అతనిపై తప్పకుండా ఎప్పుడో ఒకప్పుడు దాడి జరిగి. దోపిడి జరిగే అవకాశం ఉంది. అట్లా కాకుండా , అదే వ్యాపారస్తుడు తగిన శ్రద్ధ తీసుకుని, తన వెంబడి ఒక వ్యక్తిని తీసుకుని వెళ్ళడమో, వెలుతురు,జనసమ్మర్దం ఉన్న ప్రాంతం గుండా ప్రయాణించడమో జరిగితే , దోపిడీ జరిగే అవకాశాలు తక్కువ. అంటే రిస్క్ తగ్గిందని చెప్పవచ్చు.

ఉదా (2) : భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తున్నప్పుడు , ముందు తలుపుకు తాళం వేసుకుని ప్రతి రోజూ బయటకు వెళ్లుతుంటారు. ఆ ఇంటిలో ఎప్పుడో ఒకప్పుడు దొంగతనం జరిగే అవకాశం ఉంది. అంటే ఇందులో నేరస్థుడికి (Opportunity) అవకాశం దొరికినట్లే.

ఉదా (3) : ఒక ఉద్యోగం చేసే అమ్మాయి రోజూ చీకటి పడిన తరువాత, ఒకే మార్గం గుండా ప్రతి రోజూ ఇంటికి ప్రయాణం చేస్తుంది. ఇక్కడ క్రైమ్ జరిగే అవకాశం ఉంది.

## నేరాల గురించి భయం (Fear of Crime)

ప్రజల్లో నేరాల గురించి భయం ఎక్కువుగా ఉంటే, అది వారి జీవన విధానంపై ప్రభావం చూపుతుంది. ప్రజల్లో ఉన్న అభద్రతా భావం తగ్గిచడం పోలీసుల ముఖ్య కర్తవ్యం. ఇందుకు సరైన ప్రణాళిక అవసరం. ప్రజల్లో నేరం గురించి సరైన అవగాహన కల్గించడం కూడ ముఖ్యం.

కొన్ని నేరాల్లో కరడుగట్టిన నేరస్థుల పాత్ర ఉంటుంది. వీరు అవకాశం ఉన్నా , లేక పోయినా, అవకాశాన్ని కల్గించుకొని నేరాలు చేసేవారు. కాని చాల నేరాల్లో సామాన్య నేరస్థులు అవకాశం చూసుకుని, నేరం చేసే వాళ్ళు ఉంటారు. వీరిలో మళ్ళీ రెండు రకాలుగా ఉండవచ్చు. (1) ఇదివరకు నేరస్థుడు కాని వాడు ఒక అవకాశం దొరికినందువల్ల నేరం చేయడం; (2) అవకాశం కోసం కాచుకొని ఉండి నేరం చేయడం.

నేరాల నివారణ ప్రణాళికలో వివిధ స్థాయిల్ని మనం గమనించవచ్చు.

నేరాల సమాచారం సేకరించడం

సమాచారాన్ని విశ్లేషించడం

నివారణకు ప్రణాళికలు

ఆచరణ

Evaluation /అంచనా

నేరం జరిగే అవకాశాన్ని గుర్తించడం (Anticipation) మరియు దానికి తగినట్లుగా చర్యలు తీసుకుని, తగ్గించడం పోలీసుల నైపుణ్యానికి నిదర్శనం.

**నేరాల విశ్లేషణ** : నేరాల మూల కారణం అర్థం చేసుకోవడానికి విశ్లేషణ చాల అవసరం. విశ్లేషణలో మూడు అంశాలున్నాయి.(A) నేరాల గురించి సమాచారం సేకరించటం, వర్గీకరించడం, (B) Mapping the data, వార్డు

పరిధిలో గాని , గ్రామ పరిధిలో గాని నేరం జరిగిన స్థలాన్ని , నేరానికి సహకరించే పరిస్థితులను గమనించడం. (ఉదాహరణకు ఘాట్ రోడ్‌లో వెళ్ళే బస్సులకు దోపిడీ ప్రమాదం ఎక్కువుగా ఉంటుంది ) .(C) సమాచారాన్ని అన్ని పోలీసు స్టేషన్లకు అందచేయడం (dissemination) :

నేరాల విశ్లేషణ వల్ల నేరం యొక్క పూర్తి స్వరూపం తెలుస్తుంది. (1) కొన్ని చైన్ స్నాచింగ్ కేసులు తీసుకుందాం. Place of occurance అంటే నేర స్థలం , భాధితురాలి వివరాలు, నేర సమయం, నేరస్థుడి ఆనవాళ్ళు మొదలైన వివరాలన్నీ తీసుకుని క్రైమ్ మ్యాపింగ్ చేస్తే , అందులో ఒక తీరు, పద్ధతి కనిపిస్తుంది. నేరస్థుడు చీకటి రహదారిలో వెళ్ళుతున్నప్పుడు ఆడ వాళ్లపై మాత్రమే దాడి చేసి , చైన్ లాక్కోవడం గమనించవచ్చు. నేరం జరగడంలో ఒక తీరు / ప్యాట్రన్ / పద్ధతి గమనించిన తరువాతనే జరిగిన నేరాన్ని విచారించగలము. (2) ఉదాహరణకు ఒక ప్రాంతలో అధికంగా స్కూటర్ల దొంగతనం జరుగుతున్నదని భావిద్దాం. అక్కడ బహుశా ఏదో ఒక అపార్టుమెంట్ / కాంప్లెక్స్ వద్ద రక్షణ లేని స్థలంలో స్కూటర్లను పార్క్ చేయడం ద్వారా నేరస్థుడికి మంచి అవకాశం లభించి, దొంగతనం చేస్తూ ఉండవచ్చు. ఇక్కడ మనం కొన్ని ప్రశ్నలు వేసుకోవాలి.

1. నేరం ఎక్కడ జరిగింది?
   (పార్కింగ్ స్థలంలో కొద్దిగా చీకటి ఉన్న స్థలం , కాంపౌండ్ వాల్ సరిగా లేదు)

2. ఏ సమయంలో జరిగింది?
   (ఇది కొన్ని సందర్భాల్లో తెలియకపోవచ్చు. పగలైనా, రాత్రి అయినా గాని రక్షణ లేని స్థలంలో లేదా మనుష్య సంచారం లేని స్థలంలో నేరం జరగవచ్చు.)

3. ఎలా జరిగింది ?
   నేరం చేయడానికి నేరస్థుడు అక్కడికి ఎలా ప్రవేశించాడు ?
   (కాంపౌండ్ వాల్ దూకి ఉండవచ్చు, నకిలీ తాళం చెవి ఉపయోగించి ఉండవచ్చు)

4. నేరస్థుడు వాహనం ఉపయోగించాడా ?

5. బాధితుడు ఎలాంటి వ్యక్తి ?
   (రోజూ ఒకే మార్గంలో షాప్ నుండి ఇంటికి వస్తున్నటువంటి వ్యాపారి , రోజూ సాయంకాలం చీకటి రాస్తా గుండా వాకింగ్‌కు వెళ్లతున్న మహిళ , రోజూ ఇంటికి తాళం వేసి ఉద్యోగానికి వెళ్లే దంపతులు)

6. ఎందుకు జరిగింది ?
   (నేరానికి ఎలా అవకాశం లభించింది, మిగతా స్కూటర్లన్నీ వదిలి , ఈ స్కూటర్‌నే ఎందుకు దొంగలించారు, లాక్ సరిగా వేశారా, కారు దొంగతనం జరిగి ఉంటే , కారు లాక్ చేయబడి ఉందా, లేదా, ఇంటి దొంగతనం అయితే, ఇంటిని లాక్ చేశారా, దొడ్డి తలుపు గొళ్ళెం వేశారా ?)

## అవకాశాన్ని గుర్తించడం :

పోలీసులు గతంలోని నేర స్థలాలను పరిశీలిస్తే పై ప్రశ్నలన్నింటికి చాలమటుకు సమాధానం లభిస్తుంది. కొన్ని ప్రాంతాల్లో ప్రజలకు నేరాల నివారణపై అవగాహన ఉండవచ్చు. కాని సామాన్యంగా ప్రజలు తమకు ఏదైనా జరిగే వరకు

కూడా అన్నీ బాగానే ఉన్నాయనే ధీమాతో ఉంటారు. నేరాన్ని నివారించడానికి తమ వంతు తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోరు. పదే పదే ఒకే ప్రాంతలో నేరాలు జరిగితే అది పోలీసుల వైఫల్యానికి నిదర్శనం.

పోలీసులు గస్తీ తిరుగుతున్నప్పుడు కేవలం యాంత్రికంగా బీటు చేయడమే కాకుండా , గస్తీ తిరుగుతున్నప్పుడు ఆ ప్రాంతాన్ని సరిగా గమనించాలి. ప్రజలకు ఎప్పటికప్పుడు సరైన సలహాలు ఇస్తూ , నేరాల్ని నివారించడానికి సూచనలు తెలియచేస్తూ ఉండాలి.

ఉదా (1) : ఒక పార్కింగ్ స్థలంలో స్కూటర్ల దొంగతనాలు జరుగుతున్నప్పుడు , అపార్టుమెంట్‌లోని వ్యక్తులతో మీటింగ్ నిర్వహించి , నిఘా ఏర్పాటు చేయడం.

ఉదా (2) : ఇంటిపై దొంగలు సులువుగా ఎక్కడానికి అవకాశం ఉన్న సందర్భంలో లేదా వెంటిలేటర్ గుండా సులభంగా దూరగలిగే పరిస్థితులు ఉన్నప్పుడు , అలాంటి వారికి ఆ ప్రమాదం గురించి హెచ్చరించడం;

ఉదా (3) ఒక బస్తీలోని ప్రజల్ని సమావేశపరిచి , తమ ప్రాంతంలోని కొత్త వ్యక్తుల్ని, అనుమానంగా తిరిగే వ్యక్తుల్ని గమనించవలసిందిగా ప్రోత్సహించాలి.

ఒకడిపై జరిగే నేరం సమాజం మొత్తంపై జరిగే నేరం అన్న సూత్రాన్ని తెలియచెప్పాలి. ఈ రోజు ఒక వ్యక్తి నేరానికి గురి కావచ్చు. రేపు మరో వ్యక్తి అదే బాధకు లోను కావచ్చు . అందువల్ల నేరాన్ని నివారించడం బస్తీ వాసులందరి బాధ్యత అని తెలియచెప్పాలి.

నేరానికి తోడ్పడే అవకాశాన్ని తగ్గించాలి. ఉదాహరణకు ఇంటి ముందు గుబురైన చెట్లు , గుబురైన ఫెన్సింగ్ ఉంటే, దొంగ దాక్కోవడానికి అవకాశం ఉంటుంది. ఫెన్సింగ్ సరిగా కత్తిరించి ఉంటే అలాంటి అవకాశమే ఉండదు. అలాగే నిఘా ఏర్పాటు చేసుకోవడం. ఇంటి పైకి ఎక్కడానికి నిచ్చెన ఉంటే , దొంగ అనుకూలంగా ఇంటి పైకి ఎక్కవచ్చు. అలా కాకుండా , దానిని తొలగించాలి , ఇంటి దొడ్డి తలుపు గొళ్ళాలు సాధారణంగా బలహీనంగా ఉంటాయి, వాటి గురించి సూచించాలి.

నేరానికి అనుకూల పడే పరిస్థితుల్ని తొలగించడాన్నే "Target hardening" అని అంటారు. దీనిని గురించి ప్రజలకు సరైన సూచనలు ఇవ్వాలి.

ఇంగ్లాండ్‌లాంటి దేశాల్లో Neighbourhood Watch/CommunityWatch అనే పథకాలు పోలీసు శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. నేరాలు నివారించడంలో ప్రజల్ని భాగస్వాములుగా చేయడం ఇందులో ముఖ్యోద్దేశం. పోలీసులు వివిధ రకాలైన ప్రజలతో కలిసి సమావేశమై, ఆ ప్రాంతాల్ని పరిశీలించి , ఆ ప్రాంతంలో నేరం జరిగే అవకాశాల్ని పరిశీలించి , తగు సూచనలు ఇస్తూ ఉంటారు. పైన చెప్పినట్లుగా , ఒకరిపై జరిగే నేరం అందరిపై జరిగే నేరంగా నొక్కి చెపుతూ ఉంటారు. ప్రజల్లో నేరం గురించి అవగాహన పెరిగితే, పోలీసుల పని కూడ సులభమవుతుంది.

సాంకేతిక అభివృద్ధి జరగడం వల్ల , నేరాల్ని నివారించే అనేక సాధనాలు ఇప్పుడు పట్టణాల్లో వాడుకలోకి వచ్చాయి. వాట్నింటి గురించి పోలీసులకు సరైన అవగాహన ఉంటే, తాము కూడ ప్రజలకు సరైన సూచనలు ఇవ్వగల్గుతారు. ఉదాహరణకు Burglar alarm/intruder alarm అంటే దొంగ ఏ వస్తువైనా ముట్టుకున్నా, దొంగ గదిలోకి ప్రవేశించగానే అతని కదలికలు గమనించి వెంటనే అలారం ఇచ్చే సాధనాలు వచ్చాయి. చాల ప్రాంతాల్లో సి.సి.టి.వి. అనగా నిఘా ఉంచే కెమెరాలు ఏర్పాటు చేయబడి ఉంటాయి. వీటి ద్వారా ఒక వ్యక్తి ఒక ఇంటిలో కాని , పార్కింగ్ ఏరియాలో కాని

ప్రవేశించినపుడు అతన్ని టి.వి. మానిటర్ ద్వారా గుర్తించవచ్చు.

ఇంగ్లాండ్‌లోని పోలీసు విభాగంలో Police Architectural Liaison Unit అనే విభాగం ఉంటుంది. ఒక ప్రాంతంలో ఎవరైనా ఇల్లు ˘ట్టుకుంటే, ఆ ఇంటికి ఎలాంటి రక్షణ అవసరమో ఈ విభాగాన్ని సలహా అడుగుతారు. ఎలాంటి భద్రతా సాధనాల్ని ఇంటిలో బిగించుకోవాలి, ఎలాంటి తాళాలు , గొళ్లాలు ఉపయోగించుకోవాలి అనే విషయాలపై కూడ పోలీసులు సలహాలిస్తూ ఉంటారు. పోలీసులకు , బిల్డింగ్‌లు నిర్మాణం చేసే వారికి మధ్య అనుసంధానం ఉండటం వల్ల పోలీసులు , బిల్డర్లకు సరైన సూచనలు ఇస్తూ ఉంటారు. ఇంటి చుట్టూ ఎలాంటి లైటింగ్ అంటే వెలుతురు అవసరం అన్న విషయంపై కూడ సలహాలిస్తూ ఉంటారు.

ఒక స్టేషన్ ఏరియాలో కాని , ఒక వార్డు ఏరియాలో గాని జరిగే నేరాల తీరుతెన్నులను ఆ ప్రాంతం మైత్రీ సంఘంతో సమావేశమై, విశ్లేషించడం ద్వారా వారందరికీ తమ బాధ్యతల గురించి తెలుస్తుంది. ఈ క్రింది విషయాలను వారితో చర్చించవచ్చు.

**క్రైమ్ ప్రొఫైల్** అంటే ఆ ప్రాంతంలో జరిగిన మొత్తం నేరాల వివరాలను , ఎప్పుడు , ఎలా, ఎందుకు జరిగింది అనే వివరాలతో సహా

**నేరస్థులు :** ఎలాంటి నేరస్థులు , ఏ ప్రాంతం నుండి వచ్చారు, ఎలాంటి పరిస్థితుల్లో నేరాలు చేశారు అని విచారించడం. ఒకవేళ నేరస్థులు ఆ ప్రాంతం వారే అయినచో, ఆ ప్రాంత మైత్రీ సంఘ సభ్యులు గాని , ప్రజలు గాని , వారిని జాగ్రత్తగా గమనించవచ్చు.

**బాధితులు :** ఏ కారణాల వల్ల బాధితులు నేరానికి గురి కావలసి వచ్చింది అని విచారించాలి.

నేరం చేసే అవకాశాల్ని తగ్గించి, నేరస్తుడి పనిని కష్ట సాధ్యం చేసినపుడే, పోలీసులు సరైన ఫలితాన్ని సాధించగల్గుతారు. ప్రజా సహకారంతో దీనిని చాల వరకు సాధించవచ్చు.

# ఫిర్యాది - అతని ప్రాముఖ్యత
## (Complainant and His Importance)

ఉపోద్ఘాతము :-

ఫిర్యాది : ఫిర్యాదు అనగా నోటి మాటలతో గాని లేక వ్రాతమూలకముగా గానీ , ఒక నేరాన్ని గురించి తెలుపుతూ దానిపై తగిన చర్య తీసుకొనే నిమిత్తము పోలీసు స్టేషనుకు చెప్పుకునే విన్నపము. ఫిర్యాదును సమర్పించే వ్యక్తిని "ఫిర్యాది " అంటారు.

ఫిర్యాది మానసిక స్థితి :-

- ఫిర్యాదిదారుడు తనకు ఇతరుల ద్వారా జరిగిన అన్యాయానికి న్యాయము చేయమని పోలీసులను ఆశ్రయిస్తాడు.
- ఫిర్యాదిదారుడు శారీరకముగానో, మానసికముగానో, ఆర్థికముగానో బాధితుడు.
- కొన్ని సందర్భాల్లో దోపిడీ, హత్య మొదలగు నేరములు జరిగినపుడు ఫిర్యాదిదారుడు, తీవ్రమైన మానసిక వత్తిడి, బాధ , షాక్ (Shock) లకు గురి అయి ఉంటాడు. జరిగిన విషయాన్ని చెప్పే స్థితిలో ఉండడు.
- అతను తొలిసారిగా పోలీసుస్టేషనుకి వచ్చి ఉండవచ్చు.
- ఫిర్యాదిదారునికి పోలీసుల పట్ల దురవగాహన (Prejudice) లేక భయము , సంకోచము ఉండవచ్చును.
- నిందితుల నుండి (Accused), ఫిర్యాదిదారునికి భయం ఉండే సందర్భాలు అనేకం ఉంటాయి.

ఉదా : - పేరుపడ్డ నేరస్తులు, రౌడీలు లేక నక్సలైట్లు ఇలాంటి వారిపై ఫిర్యాదు చేస్తే ప్రాణాపాయం కల్గుతుందని భయము.

- ముఖ్యంగా మహిళలపై అత్యాచారము జరిగినపుడు వారు చెప్పుకొనే స్థితిలో కూడా ఉండరు.

ఉదా:- దోపిడీ మరియు మానభంగం జరిగిన కేసులలో దోపిడీ గురించి మాత్రమే చెప్పి , మానభంగం గురించి చెప్పని సందర్భాలు అనేకం . సంఘంలో అవమానానికి భయపడి అలా చేయవచ్చు.

- సాధారణముగా ఫిర్యాదిదారునికి పోలీసులు ఎలా ప్రవర్తిస్తారో అనే సంశయం, భయం ఉండవచ్చు.

ఫిర్యాది పట్ల పోలీసుల ప్రవర్తన :

- సాధారణముగా నేరము గురించి, ప్రథమ సమాచారము ఇచ్చే వ్యక్తి ఫిర్యాది. న్యాయం చేయడానికి అవకాశం కల్గించే వ్యక్తి ఫిర్యాది.

- ఒక ఆసుపత్రికి ' రోగి ' ఎంత నిర్భయంగా; నిస్సంకోచంగా ; వెళ్ళి డాక్టర్‌గారికి ; తన బాధ చెప్పుకుంటాడో అదే విధంగా - పోలీసు స్టేషనుకు ' ఫిర్యాది ' రాగలగాలి; ఆ పరిస్థితుల్ని కల్పించ వలసిన అవసరం పోలీసుశాఖదే.

- ఫిర్యాదిని నిలబెట్టి ప్రశ్నించకూడదు. కుర్చీ లేక బెంచిపై కూర్చోమని చెప్పాలి. దీని వల్ల ఫిర్యాదికి పోలీసుల పట్ల విశ్వాసం ఏర్పడుతుంది.

- ఫిర్యాది, సమాచారాన్ని మౌఖికము (Oral) గా గానీ లేదా వ్రాతమూలకముగా గానీ ఇవ్వవచ్చు.

- దుష్టశిక్షణ, శిష్టరక్షణ అనేది చట్టప్రకారం పోలీసుల కర్తవ్యము.

- ఫిర్యాది చెప్పిన విషయాన్ని అతని స్వంతమాటలలోనే వ్రాయడం చాల ముఖ్యం.

- ఉదా:- విచారణ సమయంలో ప్రతివాది ఫిర్యాదిని , నీవు ఈ మాట చెప్పినావా అని అడిగినప్పుడు, చెప్పలేదని సమాధానము ఇస్తే ఆ కేసు వీగిపోతుంది.

- ఫిర్యాది, స్టేషనుకి వచ్చునపుడు అతనికి చదువు రాని పక్షములో, ఫిర్యాదును వ్రాయించుకొని రమ్మని వెనక్కి పంపరాదు.

- ఫిర్యాది స్టేషనుకి వచ్చినపుడు తెల్లకాగితములు, కార్బను పేపర్లు తెమ్మనిమని , జెరాక్సు తీయించమని పంపరాదు.

- ఫిర్యాది స్టేషనుకి వచ్చినపుడు ఆలస్యము లేకుండా వెంటనే విచారించాలి. పోలీసులు సత్వర చర్యలు తీసుకోగల్గినపుడు నేరస్థులను పట్టుకొనే అవకాశము గలదు.

ఉదా:- ఒక దొంగతనము కేసులో ఫిర్యాదు వచ్చిన వెంటనే పోలీసువారు, వైర్‌లెస్‌సెట్లలో ఇన్‌ఫర్మేషన్ చుట్టు ప్రక్కల గల P.S. లను అలెర్టు (alert) చేయడం ద్వారా, బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లలో నిఘా ఉంచటం ద్వారా, వాహనాల తనిఖీ (Vehicle Checking) ద్వారా నేరస్థులను పట్టుకోవచ్చును.

- కారణం ఉంటే తప్ప ఫిర్యాదిని అనుమానించకూడదు - ఉదా :- లక్ష రూపాయల విలువ గల నగలు దొంగతనం జరిగిందని ఫిర్యాదు వస్తే నీకంత డబ్బెక్కడిది,ఎప్పుడు కొన్నావు, రసీదులున్నవా? అని ఇంటరాగేషన్ చేయకూడదు. అవసరమైతే విచారణలో ఆ విషయం తెలివిగా రాబట్టాలి.

- ఫిర్యాదిని అవమానపరిచే విధముగా ప్రశ్నలు వేయరాదు. అతను ఇది వరకే బాధితుడు - పుండు పై కారం చల్లిన పద్ధతిలో ప్రవర్తించకూడదు.

- నేరము గురించి ఫిర్యాదినే కాకుండా , ఇంకా ఎవరికి తెలుసు అనే విషయాన్ని రాబట్టాలి.

- ఫిర్యాది గాయములతో స్టేషనుకి వచ్చినపుడు ఎలాంటి ఆలస్యము చేయకుండా హాస్పిటలుకి పంపి అక్కడే ఫిర్యాదును రాకార్డు చేయవచ్చును.

- ఫిర్యాదిదారుడు, స్టేషనుకి వచ్చినపుడు S.I. గారు లేరు అనే మిష తో, దర్యాప్తు ఆలస్యము చేయకూడదు. సత్వరము చర్య తీసుకోవాలి.

- రోగులు హాస్పిటలుకి వచ్చినపుడు, డాక్టర్లు ఏ విధముగా వారికి చికిత్స చేస్తారో అదే విధముగా ఒక ఫిర్యాది పోలీసుస్టేషనుకి వచ్చినపుడు అతని సమస్యలను ఓర్పుగా విని, సమస్యలను పరిష్కరించాలి.

- ఫిర్యాది స్థానములో మనము ఉంటే , ఏమి కోరుకుంటామో , అదే విధముగా స్పందించి, వారి సమస్యల పరిష్కారమార్గములో చర్యలు తీసుకోవాలి.

- ఫిర్యాదికి న్యాయము చేస్తామనే నమ్మకాన్ని / విశ్వాసాన్ని భద్రతాభావాన్ని కలిగించాలి.

- నేరము ఏ విధముగా ఉంటే, దానికి అనుగుణముగా కేసు వ్రాసుకోవాలే తప్ప , పెద్ద కేసు పెడతామని మభ్యపెట్టకూడదు. ఆ విధంగా అక్రమలాభంపొందే ప్రయత్నం చేయగూడదు.

- స్త్రీ ఫిర్యాది అయినపుడు ఆమె గౌరవమునకు భంగా కలుగకుండ విచారించాలి.

- ఫిర్యాది ఇచ్చిన ఫిర్యాదు మీద కేసు నమోదు పరిచినపుడు F.I.R. కాపీని ఉచితముగా ఇవ్వాలి.
- ఫిర్యాదుదారునికి సహనముతో , ఓర్పుతో, సానుభూతితో సమస్యను అర్థము చేసుకోవటం.

- మారుతున్న భద్రతా పరిస్థితిల (Security) దృష్ట్యా ఫిర్యాది స్టేషనుకు వచ్చినపుడు ఏదైనా వస్తువును (బ్యాగు,సూట్‌కేసు మొదలైన వాటిని) ఎక్కడైనా ఉంచి వెళుతున్నాడా అని గమనించాలి. ఉదా: నక్సలైటు సానుభూతి పరులు ప్రేలుడుపదార్థాల్ని ఉంచి వెళ్లవచ్చు. వచ్చిన వ్యక్తి S.I. రూమ్ ఎక్కడున్నది. తుపాకుల గది ఎక్కడ ఉన్నది పరిశీలించి వెళ్లే అవకాశం ఉంది అందువల్ల రైటరు గదిలో గాని S.I. గదిలో గాని ఫిర్యాదిని విచారించి పంపివేయాలి. అందర్నీ అన్ని పరిస్థితులలోనూ అనుమానించ కూడదు. కాని భద్రతా విషయమై జాగ్రత్తలు తీసుకోవాలి.

## పోలీసు నిర్లక్షవైఖరి పై సన్నివేశము (A Role Play on Police Callousness)


కావలసిన సమయం : 45 నిమిషములు :

ఉద్దేశ్యము :

పోలీసు స్టేషనులో విధినిర్వహణలో యున్న కొంతమంది S.H.O. లు సామాన్య ఫిర్యాదిదారులు పట్ల నిర్లక్షవైఖరి ప్రదర్శిస్తుంటారు. ఇందులో వాస్తవముగా పొందు అనుభవములను, ఊహాకల్పనలు ఏర్పాటుచేయుట వలన ఫిర్యాదిదారుని పట్ల మెలగవలసిన పద్ధతిని గూర్చి , ఈ అభ్యాసము అవకాశము కల్పించును. ఇది సిమ్యులేషన్ (Simulation) అయినప్పటికి పాత్రధారులు, తమకు కేటాయించిన పాత్రలలో లీనమైనపుడు, ఆ ప్రవర్తనను, ట్రైనీలు వాస్తవ జీవిత సంఘటనలకు, అన్వయించుకొన్నప్పుడు వారి మనసులో చెరిగిపోని ప్రగాఢ అనుభవము కలుగును.

ప్రక్రియ : ఇందులో ముగ్గురు పాల్గొనేటట్లుగా రూపొందించుకొనవచ్చును. ఒక్కొక్కరికి వారి పాత్ర వివరణ కలిగిన ప్రతిని అందజేయాలి. ఇందులో పాల్గొన్న వారిలో ఒకరు స్టేషన్‌హౌస్ అధికారి పాత్ర. ఒకరు కానిస్టేబుల్ పాత్ర , ఒకరు ఫిర్యాది పాత్ర పోషించాలి. పై పాత్రలు నిర్వహించేవారికి పేర్లను కేటాయించాలి. లేదా స్వంతపేర్లను ఉపయోగించవచ్చును.

## Lay Out ( లే అవుట్ )




పరిస్థితి : క్రిష్ణానగర్ కాలనీలో, శంకర్ అనే మధ్యతరగతి పారిశ్రామిక శ్రామికుడు , గత కొద్ది నెలలుగా అద్దెకు ఉంటున్నాడు. అతని ఇంట్లో దొంగలుపడి విలువైన వస్తువులు, ఆభరణములు దొంగలించినారు. పై విషయమును శంకర్ , క్రిష్ణానగర్ P.S.లో సబ్- ఇన్స్పెక్టర్ మహేష్ , కానిస్టేబుల్ యాదగిరి సమక్షములో ఫిర్యాదు చేసినాడు.

### సన్నివేశములో పోలీసుల నిర్లక్ష్యవైఖరి చూపుటకు కొన్ని ముఖ్యఘటనలు :

1. ఫిర్యాది పై విసుగు ప్రదర్శించటం
2. ఫిర్యాదిని వెయిటింగులో ఉంచటం
3. ఫిర్యాదిని అవమానపరిచే విధముగా పోలీసులు ప్రవర్తించుట. అంతడబ్బు నీకెక్కడిది రా ? ఎక్కడ ఎప్పుడు కొన్నావు అని అడగడం
4. ఫిర్యాదిని పట్టించుకోకుండా మిగిలిన పనులు చక్కబెట్టుకోవటము.
5. దొంగతనము జరుగలేదనే అనుమానముతో ఫిర్యాదిని ప్రశ్నించుట.
6. ఫిర్యాది పోలీసువారి ఎడల భయమును ప్రదర్శించి వెన్నుకి గురి అగుట.

# సాక్షుల ప్రాముఖ్యత
## ( Importance of Witnesses )

ఉపోద్ఘాతము :

- సాక్షి - ఒక సంఘటన గురించి స్వయంగా చూచిన దానిని గురించి లేదా విన్న దానిని గురించి అవసరమయినపుడు గుర్తు తెచ్చుకొని చెప్పే వ్యక్తిని సాక్షి అంటారు.
- చట్టానికి కళ్ళులేవు (అనినానుడి). న్యాయస్థానం నేరాన్ని చూడదు. దాన్ని (నేరాన్ని) గురించి సాక్షులు చెప్పే విషయాలను వింటుంది. సాక్షులు చెప్పే విషయాలు ప్రాధాన్యతను సంతరించుకుంటాయి. ఆ విషయాల్ని సరిగా నమోదు చేయటం అత్యంత అవశ్యకము. అందువల్ల సాక్షులు చెప్పేవిషయాన్ని సరిగా రికార్డుచేయాలి.

సాక్షి యొక్క మానసిక స్థితి :-

- పోలీస్ స్టేషన్‌కు పోవడమంటే చాలమందికి భయము. మాకుటుంబంలో ఎవరు పోలీసుస్టేషన్ గడపకూడ తొక్కలేదు అనే భావన, స్టేషన్‌కు వెళ్ళడమంటే సంకోచము, తప్పుచేసినట్లు భావన కొందరిలో ఉంటుంది. కొంత మంది పోలీసులు అంటే కూడ భయపడతారు. ఇప్పటికీ సమాజంలో ఫలాన వ్యక్తిని పోలీసులు పిలిపించినా లేదా తానే స్వయంగా వెళ్ళినా, ఒక రకమైన అనుమానంతో చూడ్డం జరుగుతుంది. సాక్ష్యము చెప్పాలంటే అనేక సార్లు కోర్టుకు వెళ్ళాలి, డబ్బులు, సమయము వృధాయని కొందరు వెనుకంజవేస్తారు.
- సాక్షికి న్యాయస్థానములో ప్రతివాది (డిఫెన్స్ లాయర్) అడ్డమైన ప్రశ్నలు వేసి వేధించడము వల్ల సాక్ష్యము చెప్పుటకు భయపడుతాడు.
- సాక్షికి నిందితుడి నుండి భయము. శిక్ష పడిన నిందితుడు సాక్షిపై ప్రతీకారం తీర్చుకోవచ్చును. ఉదా :- తీవ్రవాదులు, రౌడీలు, సంఘ - వ్యతిరేక శక్తులు చేసే నేరాలు.
- సాక్షులు మనకెందుకులే అని నిర్లిప్తత చూపడము.
- లేనిపోని విషయాల్లో - తలదూర్చి - నిత్యం పోలీసుస్టేషనుకెళ్ళడం ఎందుకు ? ఇదొక nuisance, అనే ఆలోచనలతో తాము ప్రత్యక్ష సాక్షులైనా; సాక్ష్యం చెప్పడానికి - ముందుకు రాకపోవడం - విద్యాధికుల్లో కూడా కన్పిస్తున్నది.

సాక్షుల యొక్క ప్రాముఖ్యత :

- ఏదైనా కేసును కోర్టులో విచారించాలంటే సాక్షుల సహాయముతోనే సాధ్యపడుతుంది
- సాక్షులే ప్రాసిక్యూషన్ వాదనకు పునాది.

- సాక్షి అవసరము పోలీసులకు ఉంది. కాని పోలీసుల అవసరము అతనికి లేదనే విషయము మరిచి పోకుండ పోలీసులు ప్రవర్తించాలి.

## సాక్షులు - రకాలు

- ఆసక్తి గల సాక్షులు (Interested witness)
- తటస్థ సాక్షులు (Neutral witnesses)
- అయిష్టపు సాక్షి (Reluctant witness)
- స్త్రీలు, బాలురు (women & children )
- నిపుణులు (Expert witness)
- వృత్తిపరమైన పంచ్‌సాక్షులు
- అబద్ధపు సాక్షి (False witness)
- ప్రతికూల సాక్షి (Hostile witness)
- చదవురాని సాక్షి (illiterate witness)
- మూగ చెవిటి సాక్షులు (Deaf, Dumb witness)
- వదరుబోతు సాక్షి (Talkative witness)
- సంకోచం, భయపడే (Shy and nervous witness)

## సాక్ష్యము - లోపాలు

- కళ్ళముందు జరిగినది వేరొక రకముగా అర్థము చేసుకొని పొరపాటు సాక్ష్యము ఇవ్వవచ్చును.
- చాలా రోజుల తర్వాత సాక్ష్యము ఇచ్చునపుడు మరిచిపోయి సాక్ష్యము సరిగా చెప్పలేక పోవచ్చును.
- చూచినది సరిగా చెప్పడమురాక పోవచ్చును
- ప్రాణభయముతో సాక్ష్యము చెప్పుటకు నిరాకరించవచ్చును.
- డబ్బులకు లోబడి తప్పుడు సాక్ష్యము ఇవ్వవచ్చును.
- ఒకసారి చెప్పినది తరువాత కాదని చెప్పవచ్చును.
- కళ్ళముందు జరిగినది వక్రీకరించి చెప్పవచ్చును
- అనేక ఇతర కారణాల వల్ల అబద్ధమాడవచ్చును.
- (మనిషి) సాక్షములోని పైలోపాలను సరిదిద్దాలంటే భౌతికసాక్ష్యాధారములే శరణ్యం.
- సాక్షి యొక్క సాక్ష్యము, భౌతిక ఆధారముల సాక్ష్యము ఏకమైనపుడు కేసుకు బలము చేకూరి కోర్టు నేరస్థులను శిక్షించుటకు వీలవుతుంది.

## సాక్షుల విచారణలో గుర్తుంచుకోవలసిన విషయాలు :-

- సాక్షులతో తగినంత సమయాన్ని కేటాయించాలి; తగినంత సేపు ఉండాలి.
- అత్యుత పడకుండా విచారించాలి.
- సాక్షిని విచారించేటప్పుడు అతడుసరిగా వినగలడా? దూరాన్ని సరిగా నిర్ణయించగలడా ? నేరం జరిగిన కాలం నిర్ణయించగలడా ? చెప్పిన విషయంలో అసంబద్ధమైన (self-contradictory) విషయాలేమైన ఉన్నాయా ?
- దిశలు తెలుస్తాయా ?
- అతని చూపు సక్రమముగా ఉందా ? అనే మొదలైన విషయాలు గమనించాలి.
  ఉదా :- తెల్లవారు జామున, మధ్యాహ్నము, భోజన సమయము, సాయంత్రము మసక చీకటి వేళ, పశువులు ఇంటికి వచ్చేటప్పుడు మొదలైనవి.
- నేరము జరిగిన తర్వాత వీలైనంత తర్వరలో సాక్షిని విచారించాలి.
- సాక్షి వయస్సు విద్య, పెరిగిన వాతావరణము, స్త్రీ లేక పురుషుడా, బాలుడా అన్నది గుర్తించుకొని దానికి అనువుగా ప్రశ్నించు పద్ధతిని మార్చుకోవాలి.
- పోలీసు ఆఫీసర్‌కు విచారణ సమయములో సాక్షి పై ఎలాంటి ద్వేషముగాని, వ్యతిరేకతగాని ఉండకూడదు.
- సాక్ష్యం చెప్పమని బలవంతంచేయకూడదు.
- దర్యాప్తుకు అనుగుణంగా చెప్పమని బలవంతం చేయకూడదు. అతడు చెప్పిన విషయాన్ని రికార్డు చేయాలి.
- సాక్షులను ఏ విధముగాగాని మభ్యపెట్టకూడదు. అతను ఏమి చెప్పదలచుకొన్నాడో అది చెప్పనివ్వండి. నిరోధించడానికి ప్రయత్నించరాదు.
- సెక్షన్ 164 సి.ఆర్.పిసి మేరకు ఒప్పుదల స్టేట్ మెంటు ఇవ్వదలచినప్పుడు సదరు వ్యక్తిని మెజిస్ట్రేటు ముందు హాజరుపర్చాలి.
- సెక్షన్ 171 సి.ఆర్.పిసి మేరకు ఇన్ ఫార్మర్లను గాని, సాక్షిని గాని దర్యాప్తులో భాగముగా బలవంతముగా నా వెంట ఉండాలని నిర్బంధించరాదు.
- సమాచారము ఇచ్చు వ్యక్తుల పేర్లను గోప్యముగా ఉంచాలి.
- సాక్షులను పోలీస్ స్టేషన్‌కు రమ్మని గంటల తరబడి బయట వేచివుండమనటము చేయరాదు. చాలావరకు క్రిమినల్ కేసులన్ని మౌఖిక సాక్ష్యము పైన ఆధారపడి వుంటాయి.
- లాభాపేక్ష, ఆసక్తిలేని సాక్షుల విషయములో పోలీసులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. కోర్టులో కేసు నిరూపించడానికివారి సాక్ష్యమే ముఖ్యం.
- సమాజములో నేర ప్రవృత్తిని అరి కట్టడానికి సాక్షుల అవసరము ఎంతో ఉందనే విషయాన్ని పోలీసులు

అతనికి నచ్చచెప్పాలి.

- పోలీసులంటే ఉన్న భయం పోగొట్టి న్యాయవ్యవస్థకు తోడ్పడు తున్నామనే భావన కలిగించాలి. తనకే ఇలాంటిది జరిగినపుడు ఎలా ఉంటుందో భావించుకొనేలా చేయాలి.
- ఒక సాక్షి చెప్పిన విషయానికి మరొక సాక్షి చెప్పిన విషయానికి పొంతన లేకుంటే మరల ఆ సాక్షులను విచారించాలి. ఎవరు చెప్పింది చాలా వరకు కరక్టుగా ఉందో అది గ్రహించి ఏదో ఒకనిర్ణయానికి రావాలి.
- ఒకరు చెప్పిన దానికి మరొకరు చెప్పిన దానికి corroborate సమర్థకంగా ఉండేటట్లు చూచుకోవాలి. తప్పుడు సాక్ష్యమును (కలుపకూడదు) పోత్సహించకూడదు.
- కేసు యొక్క జయాపజయములు ; సేకరించినసాక్ష్యాధారాలపైన అధారపడతాయి. నిష్పక్షపాతంగా సస్నేహంగా; సాక్షుల్లో పోలీసు శాఖపైన విశ్వసనీయతపెంచి తగిన సహాయసహకారాలు పొందటం, మన కర్తవ్యం
- విచారణలో అన్ని ముఖ్యమైన విషయాలు తెలుసుకోవాలి.
- ఒకరికంటె ఎక్కువ సాక్షులను విచారించాల్సినపుడు ఒక్కొక్క సాక్షిని వేరు చేసి విచారించాలి. అనగా ఒక సాక్షిని విచారించే టప్పుడు మిగతా సాక్షులను సాక్షి చెప్పే మాటలు వినబడనంత దూరంలో ఉంచాలి. అతనిని విచారించిన తర్వాత ఇంకొక సాక్షిని కూడ అదే విధముగా విచారించాలి. విచారింపబడినవాడు రాబోయే సాక్షులతో కలువకుండా తాను ఇదివరకే ఏమి చెప్పాను అని చెప్పకుండా జాగ్రత్త పడాలి.
- స్త్రీలను విచారించేటప్పుడు ఆ స్త్రీదగ్గర బంధువులను వారిదృష్టిలో ఉండేటట్లు వారి మాటలు వినబడనంత దూరంలో కూర్చుండ బెట్టాలి. స్త్రీ గౌరవానికి భంగం కలుగకుండ విచారించాలి.
- పూర్తిగా విచారించి అన్ని అంశాలు విపులంగా తెలుసుకున్న తర్వాతనే స్టేటుమెంటు వ్రాయాలి- తర్వాత చదివి వినిపించాలి.
- ప్రత్యక్షసాక్షులను నేరస్థలంలో నేరం జరిగినపుడు వారు నిలబడి చూచిన స్థలంలోనే నిలబెట్టి, గమనించి విచారించాలి.
- కేసులలో ఆసక్తి లేని సాక్షులను మొదట విచారించి, తర్వాత ఆసక్తిగల సాక్షులను చివరిలో మిగితా సాక్షులను విచారించాలి.

## సాక్షులనువిచారించుటలో ఏలాంటి ఆలస్యము చేయరాదు.

- నేరము జరిగిన వెంటనే విచారిస్తే చూసిన విషయాలు మనస్సులో హత్తుకోవడమువల్ల సంఘటనలను గుర్తు తెచ్చుకొని విపులంగా చెప్పుతారు.
- ఆలస్యమైతే సాక్షులు లేనివిషయాలు కల్పించిచెప్పి దర్యాప్తునుతప్పుకల్పించిచెప్పి దర్యాప్తును తప్పుదారులుపట్టించవచ్చు.
- సాక్షి ముద్దాయికి గాని, ఫిర్యాదికి గాని సహకరించవచ్చు.

- సాక్షి కూడా మనిషే అయినందున ఎవరు ముందు పోయి ప్రాధేయపడితే వారికే సహకరించవచ్చు.
- సాక్షి తన నివాస స్థావరము మార్చి విచారణకు లభించకపోవచ్చు.
- ఆలస్యమైన సాక్ష్యానికి తగువిలువ ఇవ్వలేదని తలిచి సాక్ష్యము చెప్పడానికి నిరాకరించవచ్చు.
- ఆలస్యముగా సేకరించిన సాక్ష్యానికి కోర్టులో విలువ తగ్గుతుంది లేక విలువ ఇవ్వక పోవచ్చును.
- సాక్షులను శ్రద్ధగా విచారించడం ; తగిన సమాచారాన్ని సేకరించడం ; కేసుకు దోహదపడేలా; సేకరించిన సాక్ష్యాధారాలను క్రోడీకరించడం; IO యొక్క చాకచక్యాన్ని ప్రతిభను సూచిస్తాయి.

# ఇంటి దొంగతనాలు - విచారణ

## ( Investigation of House breaking & burglary )

ఆస్తికి సంబంధించిన అన్ని నేరాల్లో ఎక్కువ శాతం ఇంటి దొంగతనాలే. మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు 23,000 ఆస్తి నేరాలు ఉండగా, అందులో ఇంటి నేరాలు 7,000 వరకు ఉంటాయి.

కేసు దర్యాప్తు అధికారి ఎస్.హెచ్.ఓ. అయినప్పటికీ , దర్యాప్తులో ముఖ్యంగా సహాయపడేది కానిస్టేబుళ్ళే. అందువల్ల పోలీసు శాఖలో అందరికీ ఈ దర్యాప్తు గురించి అవగాహన ఉండాలి.

### నేర విచారణలో ఈ క్రింది విషయాలను గుర్తించాలి.

- నేరానికి తోడ్పడే ఏవైన ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయా? ఉదా : పండుగ, జాతర, లేదా ఇంటిలో ఏదైనా వేడుక/ ఫంక్షన్ లాంటిది జరిగిందా?
- ఏలాంటి ప్రాంతం? కాపురం ఉన్న ఇల్లా, షాప్, హాస్పిటల్, స్కూలా, ఊరి చివర ఉన్న ప్రాంతమా? అని వర్గీకరించాలి.
- ఎలాంటి ప్రాపర్టీ దొంగలించబడింది?
- Place of entry and exit : అనగా నేరస్థుడు , వచ్చి, వెళ్ళిన దోవ.
- నేరస్థుడు ఏ యే గదుల్లో తిరిగాడు?
- ఎలాంటి క్లూ / సూచన నేరస్థుడు వదిలాడు?
- నేరస్థుడికి ఆ ప్రాంతం గురించి ఇదివరకే తెలిసినట్లుగా ఊహించడానికి అవకాశం ఉందా? ఉదాహరణకు , ఆ ఇంటిలోనే ఇదివరలో పనిచేసిన సర్వెంట్ కావచ్చు, లేదా ఆ ఇంటికి అప్పుడప్పుడు వచ్చే వ్యక్తి కావచ్చు.
- నేరస్థుడు తాకి వదిలి వెళ్ళిన వస్తువులు, వాటిని ముట్టకుండా జాగ్రత్తగా ఉంచడం;
- కొంతమంది నేరస్థులకు కొన్ని నమ్మకాలుంటాయి. వారు నేరస్థలం వద్ద మల విసర్జన చేస్తారు. మరికొంత మంది ఇంటిలో మిగిలి ఉన్న ఆహారాన్ని తింటారు.
- నేరస్థుడికి చెందిన చేతి గుడ్డ మొదలైని ఉన్నచో వాటిని Dog squad వచ్చేవరుకు తాకకూడదు.
- ఒక్కో సందర్భంలో చెప్పులు,కర్రలు వదిలి వెళ్ళి ఉండవచ్చు. వాటిని Dog squad వచ్చేవరకు తాకకూడదు
- నేర సమయంలో నేరస్థుడు ఏవైన జాగ్రత్తలు తీసుకున్నాడా? (మనుష్యులు నిద్రించిన గదికి గొళ్ళెం వేయడం, లేదా చుట్టు ప్రక్కల ఇళ్ళకు గొళ్ళెం పెట్టడం లాంటివి )
- వేలి ముద్రలు గాని కాలి ముద్రలు గాని ఉండే అవకాశం ఎక్కడ ఉంది? ఫింగర్స్ ప్రింట్ బ్యూరో వారు వచ్చే వరకు ఆ ప్రాంతాన్ని కదిలించకూడదు.
- నేరస్థులు బహుశా ఎంతమంది ఉండవచ్చు ? నేరం స్వరూపాన్ని బట్టి ఇది ఒక్కోసారి తెలుస్తుంది

ఉదా : బరువైన అల్మైరాను బయటకు తీసుకెళ్ళి పగులగొట్టడం.

నేరస్థుడికి ఎంత వయస్సు ఉండవచ్చు ? (ఉదాహరణకు షాప్ దొంగతనం కేసుల్లో షట్టర్స్ నుండి ముందుగా చిన్న పిల్లల్ని ప్రవేశపెట్టి, తరువాత పెద్ద వాళ్ళు ప్రవేశిస్తారు.)

### గోడకు కన్నం వేసి లోపలికి ప్రవేశించినపుడు గమనించవలసిన విషయాలు :

- కన్నం గోడకు కాని , తలుపు వద్ద కాని , వెంటిలేటర్ వద్ద కాని వేసినపుడు, ఆ కన్నం భూమి నుండి ఎంత ఎత్తు స్థలంలో వేయబడింది?
- గోడకు ఎటువైపు త్రవ్విన మట్టి వేయబడి ఉంది?
- ఏవైన పనిముట్ల గుర్తులు ఉన్నాయా?
- తాళం పగులగొట్టి ప్రవేశించినపుడు, తాళం ఎలాంటిది, ఎలాంటి " కీ " ఉపయోగించారు? దొంగ తాళం చెవి ఉపయోగించారా? లేదా, తాళం బద్దలు కొడితే , ఎలాంటి పనిముట్టుతో బద్దలు గొట్టారో గమనించాలి. ఆ పనిముట్టు ఆ ఇంటిలోనిదేనా లేక బయట నుండి తీసుకొని వచ్చినదా?
- ఇంటి పై కప్పుకు కన్నం వేసినపుడు, ఇంటి కప్పు టైల్స్‌తో చేయబడిందా, లేక మట్టితో చేయబడిందా? నేరస్థుడు ఎలా కప్పు పైకి ఎక్కగలిగాడు? కన్నంలో నుండి గదిలోకి ఎలా దూకాడు? పెంకుల్ని మొదలైన వాటిని ఎలా ప్రక్కకు కదిలించాడు లాంటి విషయాలన్ని గమనించాలి.
- కొన్ని సందర్భాల్లో నేరస్థులు ఐరెన్ సేఫ్ / ఇనుప పెట్టెలను కూడ ఎలక్ట్రిక్ మెషిన్స్ ద్వారా డ్రిల్ చేయడం, వాటిలోని వస్తువుల్ని దొంగలించడం జరుగవచ్చు. ఇక్కడ చాల నేర్పరితనం ఉన్న కరడు గట్టిన నేరస్థుడు ఆపరేట్ చేసినట్లు గమనించవచ్చు.
- కాంపౌండ్ గోడ దుమికి లోపలికి ప్రవేశించినచో ఆ గోడ ఎలా ఎక్కగలిగాడు? కిటికీలు, ఊచలు తొలగించినపుడు వాటిని ఎలా తొలగించాడో గమనించాలి.
- ఇంటికి సంబంధించిన నిచ్చెన , డ్రైనేజ్ పైపు లాంటి వాటిని పట్టుకుని నేరస్థుడు ఇంటిలోకి ప్రవేశించవచ్చు. అప్పుడు వాటిపై ఏర్పడే నేరస్థుల గుర్తులను జాగ్రత్తపరచాలి.
- నేరస్థల పరిశీలన వల్ల నేరస్థుడు Casual offender అనగా ఏదో అవకాశం చూసుకుని ప్రవేశించిన వాడా, లేక Professional offender అనగా వృత్తి రీత్యా నైపుణ్యం గల నేరస్తుడా అనే విషయం పోలీసులకు బోధపడుతుంది.

ఇంటి దొంగతనాల్లో నేరస్థుడికీ ,బాధితుడికీ ముఖాముఖి కలయిక ఉండదు. దొంగ అనవాళ్ళు ఏమిటి, ఎలాంటి భాష మాట్లాడతాడు? అనే విషయాలపై సమాచారం ఉండదు. కేవలం నేరస్థల పరిశీలన వల్ల, నేరస్థుడు ఉపయోగించిన విధానం (Modern operandi) వల్ల దొంగ ఎవరై ఉండవచ్చు అని ఊహించాల్సి వస్తుంది.

ఎంత తెలివిగల నేరస్థుడైనా తనను గురించి నేరస్థుడు ఏదో ఒక క్లూ వదిలి వెళ్ళి ఉంటాడు. దాన్ని గుర్తించడం లోనే పోలీసుల నైపుణ్యం,విజయం ఉంది.

# చోరి / దొంగతనం
## ( Investigation of the Theft )

ఇంటి దొంగతనాల గురించి ఇదివరలో తెలుసుకున్నాం . ఇంటిలోనే కాకుండా, బయట కూడ అనేక రకాలైన చోరీలు జరుగుతుంటాయి. వాటి గురించి కూడ టూకీగా తెలుసుకోవలసిన అవసరం ఉంది.

**1. స్నాచింగ్ / చైన్లు లాక్కోవడం:-** ఇవిముఖ్యంగాపట్టణాల్లోజరుగుతుంటాయి.బాధితులుచాలమటుకు మహిళలు. ఉదయం గాని, సాయంత్రం గాని వాకింగ్‌కు వెళ్లుతున్నప్పుడో , లేదా సినిమా హాళ్లకు స్కూటర్ల పైన సిద్ధంగా ఉండి, కాపలా కాస్తూ రెప్పపాటులో వారిపై దాడి చేసి, వారి మంగళసూత్రాలు, చైన్లు గుంజుకోవడం,తప్పించుకుని వెళ్ళడం జరుగుతుంటుంది. మహిళలు తమపై జరిగిన దాడి వల్ల షాక్ నుండి తేరుకునే లోపలనే నిందితుడు పరారవుతాడు. ఇలాంటి కేసుల్లో సాధారణంగా స్థానిక నేరస్థుల పాత్ర ప్రధానంగా ఉంటుంది. పోలీసులు ఎలా అయితే తమ పరిధిలో గస్తీ తిరుగుతూ ఉంటారో , నేరస్థులు కూడ తమ తమ పరిధిల్లో గస్తీలు తిరుగుతూ, తమ యొక్క టార్గెట్‌ను ఎన్నుకుంటూ నేరాలు చేస్తూ ఉంటారు.

ఇలాంటి వాటిని నిరోధించడానికి పోలీసులు "డెకాయ్ సిస్టమ్" (Decoy system) వాడుతూ ఉంటారు. అంటే మహిళా పోలీసుల్ని కాని, మరి ఎవరినైనా గాని నేరం జరగడానికి అవకాశం ఉన్న స్థానాల్లో నడిపిస్తూ వారిని దూరం నుండి గమనిస్తూ ఉంటారు. ఒకవేళ నేరస్థులు తారసపడితే , వారిని రెడ్ హ్యాండెడ్‌గా అనగా నేరం చేస్తూ ఉండగానే పట్టుకునే అవకాశం ఉంది. మరోక పద్ధతి , రోడ్ బ్లాక్స్ నిర్వహించడం ద్వారా అనుమానస్పద పరిస్థితుల్లో తిరుగుతున్న లేదా మోటారు సైకిళ్లపై ఉన్న యువకుల్ని చెక్ చేయడం ద్వారా అప్పుడప్పుడు ఈ నేరస్థులు పట్టుబడుతూ ఉంటారు.

**2. Diverting of attention / దృష్టి మరల్చి దొంగతనం చేయడం :** ఈ నేరాలు సామాన్యంగా బ్యాంకుల వద్ద జరుగుతుంటాయి. రోజా బ్యాంకుల్లో అనేక మంది తమ డబ్బుల్ని డిపాజిట్ చేయడం, డబ్బును తీసుకొని రావడం జరుగుతుంటుంది. కొన్ని సందర్భాల్లో మహిళలు ఒంటరిగా బ్యాంకులకు వెళ్ళి తమ అవసరాల నిమిత్తం డబ్బు కాని , నగల్ని కాని తీసుకొని రావడం జరుగుతుంటుంది. ఉదాహరణకు ఇళ్ళ వద్ద ఏదైన పండుగ ఉన్నప్పుడో , వివాహం లాంటి వేడుకలు ఉన్నప్పుడో సామాన్యంగా నగల్ని బ్యాంకు నుండి తీసుకుని వస్తూ ఉంటారు. ఇలాంటి వారి దృష్టి మరల్చి , వారి వద్ద ఉన్న క్యాష్ బ్యాగ్‌ను కాని, జ్యూయలరీ బ్యాగ్‌ను కాని లాక్కోవడంలో కొంత మంది నేరస్థులు నైపుణ్యం పొంది ఉంటారు. నేరస్థులు సాధారణంగా జంటగా ఉంటారు. ఒకరు బ్యాంకులో ఉన్న వ్యక్తుల్ని గమనిస్తూ, బయట ఉన్న వ్యక్తికి సిగ్నల్ ఇస్తూ ఉంటారు. బయట ఉన్న వ్యక్తి తన టార్గెట్ యొక్క దృష్టిని మరల్చడానికి ఏదైన పదార్థాన్ని (పేడ లాంటి పదార్థాన్ని) చల్లడం ద్వారా అతని దృష్టి మరలుస్తాడు. లేదా , ఒక పది రూపాయల నోటును క్రింద పడవేసి , మీ నోటు క్రింద పడిపోయింది అని తెలిపి , అతనిదృష్టిని మరలుస్తాడు. అదే సమయంలో స్కూటర్ వద్ద ఉన్న వ్యక్తి హ్యాండ్ బ్యాగ్‌ను లాక్కొని పరారవుతాడు.ఈ నేరాల్లో కూడ సామాన్యంగా స్థానిక నేరస్థులే ఉంటారు. కొన్ని సందర్భాల్లో కొన్ని గ్యాంగులు కూడ బయట నుండి వచ్చి నేరాలకు పాల్పడే అవకాశం ఉంది.

**3. వాహనాల దొంగతనాలు :-** ఇవి కూడ ముఖ్యంగా పట్టణాల్లో జరుగుతుంటాయి.నేరస్థులు అనేక విధాలుగా ఆపరేట్ చేస్తూ ఉంటారు.

(ఎ) నలుగురైదుగురు నేరస్థులు కలిసి ఒక కారును అద్దెకు తీసుకుని, టౌను బయటకు వెళ్ళిన తరువాత, కారు

డ్రైవరును తాడుతో కట్టివేసి గాని , బలత్కారంగా ప్రక్కకు లాగిపడవేసి కాని, లేదా త్రోవలో కాఫీ,టీ, లు త్రాగడానికి ఆపి, అతను దిగినపుడు వాహనంతో పరారవుతారు.

(బి) కొన్ని సందర్భాల్లో డ్రైవరును చంపి, శవాన్ని త్రోవలో పడివేసి, వాహనంతో పరారవుతారు. ఇలాంటి కేసులు, హైదరాబాద్, విజయవాడ నగరాల్లో ఇదివరకు చాల సంభవించాయి.

(సి) ఇళ్ల ముందు గాని , హోటల్స్ ముందు గాని పార్క్ చేసినటువంటి కార్లును , స్కూటర్లును దొంగలిస్తూ ఉంటారు.

(డి) షాపింగ్ కాంప్లెక్స్‌ల ఎదురుగా లేదా అపార్టుమెంట్ల కాంప్లెక్స్‌ల వద్ద పార్క్ చేయబడిన ద్విచక్ర వాహనాల్ని (స్కూటర్లు, మోటార్ సైకిల్స్) దొంగలించడం.

(ఇ) వాహనాల నుండి టేప్‌రికార్డర్ లాంటి విలువైన పరికరాలను దొంగలించడం.

(ఎఫ్) ఒక వాహనాన్ని దొంగలించిన తరువాత, ఆ వాహన సహాయంతో మరో నేరం చేసి, ఆ తరువాత మరి ఎక్కడైనా ఈ వాహనాన్ని వదలివేయవచ్చు. అంటే నేరం చేసి, తప్పించుకొవడానికి ఈ వాహనాన్ని వాడినట్లు.

ఇలాంటి నేరాల్లో సాధారణంగా స్థానిక గ్యాంగుల పాత్ర ఉంటుంది. నేరస్థుడు సాధారణంగా ఛాసిస్ మరియు ఇంజన్ నంబర్లు లాంటి వాటిని కూడ తొలగించి , నకిలీ నంబర్లు లతో రిజిస్ట్రేషన్ కూడ చేసుకుంటూ ఉంటారు.

పై విధమైన కేసుల్లో దర్యాప్తు కేవలం పోలీసు స్టేషన్ పరిధిలోనే కాకుండా, చుట్టు ప్రక్కల జిల్లాల్లో కూడ జరుగుతుంది.వాహనాలను కొనుగోలు, విక్రయం చేసే వారి వద్ద ముఖ్యంగా ఎంక్వయిరీలు చేయాలి.

వాహనాల రిపేర్లదార్లు, మెకానిక్‌లు నేరంలో భాగం పంచుకునే అవకాశం ఉంది. నేరం జరిగిన విషయాన్ని అతి త్వరగా చుట్టు ప్రక్కల పోలీసు స్టేషన్లకు , జిల్లాలకు అందించడం చాల అవసరం.ఒకవేళ నిందితులు వెహికల్ తీసుకుని పరారైనపుడు, రోడ్ బ్లాక్స్ ఏర్పాటు చేయడం ద్వారా దొంగల్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకునే అవకాశం కూడ ఉంటుంది. బీట్‌లో ఉన్న కానిస్టేబుళ్ళు కూడ వాహనాల్ని గమనించేటప్పుడు, అందులో ఉన్న వ్యక్తులు అనుమానం కల్గించే విధంగా ఉన్నారా, అతి వేగంగా పోలీసుల నుండి తప్పించుకుని తిరిగే ప్రయత్నం చేస్తున్నారా అనే విషయాల్ని కూడ గమనించాలి.అనుమానం వచ్చిన వాహనాల నంబర్లను వ్రాసుకొని వెంటనే Control room కు తెలపాలి. Control room వారు పెట్రోలింగ్‌లో ఉన్న వాహనాల ద్వారా నేరస్థుల వాహన్నాన్ని పట్టుకోగలరు.

**4. పిక్ పాకెటింగ్ / జేబు దొంగతనాలు** : ఇది చాల సాధారణ నేరం. అతి తక్కువ శ్రమతో కూడుకున్నది అయినప్పటికి , నేర్పరితనంతో కూడిన పని ఇది. వీటిలో నేరస్థుడు రెడ్ హ్యాండెడ్‌గా దొరికితే తప్ప, అతన్ని పట్టుకోవడం కష్టం. జేబు దొంతనాల్లో సాధారణంగా డబ్బు దొంగలించబడుదుంది. కాబట్టి మిగితా ప్రాపర్టీలాగా అనవాళ్ళు పట్టే అవకాశం లేదు. జేబు దొంగతనాలు సాధారణంగా జనసమ్మర్దం ఉన్న చోట జరుగుతాయి. ఉదాహరణకు, జాతర్లు , సంతలు, రైల్వే స్టేషన్లు, రైళ్ళు , బస్సులు, బస్ స్టేషన్లు , బ్యాంకులు, పోస్టాఫీసులు, సినిమా హాళ్ళు మొదలైన జన సమ్మర్దం గల ప్రాంతాల్లో ఇవి తరచుగా జరుగుతుంటాయి. అనేక రాజకీయ పార్టీల సమావేశాల్లో కూడ జేబు దొంగల స్వైర విహారం మనం చూస్తూ ఉంటాం. రాజకీయ నాయకులు ఉపన్యాసాలు ఇస్తున్నప్పుడు, జేబు దొంగలు తమ పని తాము చేసుకుంటూ పోతుంటారు.

జన సమ్మర్దం ఉన్న చోట సాధారణంగా పోలీసులు కూడ ఉంటారు. అలాంటప్పుడు వీరు అనుమానస్పద వ్యక్తుల్ని

గుర్తించడం చాల అవసరం. జేబు దొంగల ఫొటోలు సాధారణంగా ప్రతి పోలీసు స్టేషన్‌లో ఉంటాయి. వాటన్నింటిని జాగ్రత్తగా పరిశీలించి, మనస్సులో గుర్తుంచుకోవడం అవసరం. జేబు దొంగలు కూడ ఒక్కొక్కసారి దృష్టి మరల్చి గాని , ఒక వ్యక్తికి ఢీ కొట్టి కాని దొంగతనం చేస్తూ ఉంటారు. కొన్ని సందర్భాల్లో ఒంటరిగా గాని , జంటగా గాని నేరాలు చేస్తూ ఉంటారు. జంటగా పనిచేసే సందర్భంలో ఒకడు జేబు కొట్టి , అందులోని పర్స్‌ను మరొకడికి అందిస్తాడు. ఒకవేళ దొంగతనం చేసిన వాడు పట్టుబడినా, అతని వద్ద ఏమి ఉండదు. తరువాత వారిద్దరూ ఒక నిర్ణీత స్థలంలో కలుసుకొని దొంగ సొమ్ము పంచుకుంటారు.

# మహిళలపై అత్యాచారాలు /మానభంగం

## ( ATROCITIES ON WOMEN - RAPE )

అత్యాచారం అతి తీవ్రమైన నేరం. ఇది స్త్రీ జీవితంపై తీవ్ర ప్రభావాన్ని కలుగచేస్తుంది. అత్యాచారానికి గురైన మహిళను సమాజం , నీచంగా చూస్తుంది. ఈ సంఘటన ప్రభావం ఆమె వైవాహిక జీవితంపై కూడ ఉంటుంది. కొన్ని సందర్భాల్లో భర్త, బాధితురాలు అయిన తన భార్యను కూడ వదిలివేయచ్చు. కుటుంబంలోని వ్యక్తులు కూడ బాధితురాలిని చూసి ఏవగించుకుంటారు. ఈ కారణాల వల్ల అత్యాచారానికి పాల్పడుతున్న వ్యక్తి అతి హేయమైన నేరానికి పాల్పడుతున్నట్లుగా మనం గ్రహించాలి. అందువల్లే చట్టం కూడ అతనికి కఠినమైన శిక్ష విధిస్తుంది.

### అత్యాచారానికి కారణాలు :

1. పాశవిక ప్రవృత్తి, ఆత్మ నిగ్రహం లేకపోవడం;

2. మహిళ ఒంటరిగా దొరకడం, నేరస్థుడికి అవకాశం కల్గడం;

3. ఒక మహిళను అవమానానికి గురి చేయడం ద్వారా పగతీర్చుకోవడం.

4. సంఘంలో విశృంఖలంగా వస్తున్న చెడు సంస్కృతి, సినిమాలు, నగ్న దృశ్యాలు మనిషిలో పాశవికత పెంచుతాయి.

కొన్ని సందర్భాల్లో అత్యాచారం గురించి తప్పుడు ఫిర్యాదులు కూడ వచ్చే అవకాశాలున్నాయి. ఇటీవల ఒకానొక రాష్ట్రంలో రిపోర్టు అయిన కేసుల్లో 75 శాతం అబద్ధపు కేసులే అని స్వయంగా ఆ రాష్ట్ర హోమ్ మినిస్టర్ స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అత్యాచారానికి గురైన మహిళలకు కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వడం వల్ల కూడ ఇలాంటి తప్పుడు ఫిర్యాదులు ఇచ్చే అవకాశం ఉంది. అలాగే ఒక వ్యక్తిపై పగ తీర్చుకోవడానికి మరొక వ్యక్తి ఒక మహిళ ద్వారా ఇలాంటి తప్పుడు ఫిర్యాదులు ఇప్పించవచ్చు. కాని ఈ నెపంతో పోలీసులు ప్రతి అత్యాచార కేసులోని ఫిర్యాదిని అనుమానించకూడదు. దరాప్తు అయిన తరువాతనే , అన్ని సాక్ష్యాధారాల్ని చూసిన తరువాతనే ఒక నిర్ధారణకు రావాలి.

అత్యాచార కేసుల్లో దర్యాప్తు : అత్యాచారాలు జనసంచారం లేని చోట , ఎక్కడో రహస్య ప్రదేశాల్లో జరుగుతాయి కాబట్టి , సాక్షులు ఎవరూ ఉండకపోవచ్చు. అలాంటి సందర్భాల్లో బాధితురాలి సాక్ష్యం నమ్మకుంటే, ఆమెకు చట్ట రీత్యా న్యాయం జరగదు. అందువల్ల పోలీసులు మహిళలు ఇచ్చిన స్టేట్‌మెంట్‌కు

తోడ్పడే మిగతా సాక్ష్యాన్ని అంటే నేర పరిస్థితులను (Circumstantial evidence) చక్కగా పరిశీలించి, సేకరించాలి. Scientific evidence / శాస్త్రీయ సాక్ష్యం ఈ కేసుల్లో చాల ప్రాముఖ్యత సంతరించుకుంటుంది.

## అత్యాచార కేసుల్లో పోలీసులు గమనించవలసిన విషయాలు :

### బాధితురాలి గురించి :

(1) నేరం జరిగిన సమయం;

(2) బాధితురాలి వయస్సు, ఆమె ప్రవర్తన / నడవడిక;

(3) బాధితురాలికి ఏదైన మత్తు మందు ఇవ్వబడిందా;

(4) బాధితురాలి కేకలు విన్న సాక్షులు ఎవరైనా ఉన్నారా;

(5) బాధితురాలి శరీరంపై గాయాలు , ముఖ్యంగా పంటి కొరుకుడు గుర్తులు, గోళ్ళ గుర్తులు, గాజులు పగలడం వల్ల కల్గిన గాయాలు;

(6) బాధితురాలు ధరించిన బట్టలపై చిరిగిన గుర్తులు లేక మరేదైనా గుర్తులు ;

(7) వీర్యం మరకలు శరీరంపైన, బట్టల పైన;

(8) పాశవికంగా బలాత్కారం జరిగిన కేసు అయితే, రక్తస్రావం లాంటివి ఉండవచ్చు. అలాంటివి ఏవైనా ఉన్నాయా;

### నిందితుడి గురించి :

(1) నిందితుడి వయస్సు, శారీరిక పరిస్థితి;

(2) నిందితుడికి ఆ మహిళను బలాత్కరించే శక్తి ఉందా;

(3) నిందితుడి ముఖం , మెడ లేదా పురుషాంగం చుట్టూ ఏమైన గాయాలున్నాయా;

(4) గుడ్డలు చినిగి ఉన్నాయా;

(5) రక్తం లేదా వీర్యం మరకలు అతని శరీరంపైన గాని, గుడ్డలపైన గాని ఉన్నాయా;

(6) బాధితురాలి వెంట్రుకలు శరీరంపై లేదా గుడ్డలపై ఉన్నాయా;

### నేరస్థలానికి సంబంధించి :

(1) నేర స్థలంలో పెనుగులాట గుర్తులు ఉన్నవా;

(2) పగిలిన గాజు ముక్కలున్నవా;

(3) నేర స్థలం బహిరంగ స్థలమా లేదా నేరానికి అనుకూలమైన స్థలమా;

(4) నేరం జరిగినట్లు చెప్పబడిన సమయంలో ఆ ప్రాంతంలో జనసమర్థం ఉండే అవకాశం ఉందా;

(5) నేర స్థలంలో బాధితురాలికి సంబంధించి గాని , నేరస్థుడికి సంబంధించి గాని వస్తువులేమైనా ఉన్నవా;

(6) రక్తం లేక వీర్యం మరకలున్నవా;

(7) వెంట్రుకల్లాంటి సూక్ష్మమైన సాక్ష్య విశేషాలు ఏమైన ఉన్నవా.

**బాధితురాలి పట్ల పోలీసు వైఖరి :**

బాధితురాలి స్టేట్‌మెంట్‌ను లేక సాక్ష్యాన్ని ప్రారంభంలోనే ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమానించకూడదు. చెప్పింది చెప్పినట్లుగా స్వీకరించి సాక్షుల ద్వారా నిజాన్ని తెలుసుకోవాలి.

ఇబ్బంది కల్గించే ప్రశ్నలు/ మనస్సును నొప్పించే ప్రశ్నలు, అవమానకరమైన ప్రశ్నలు వేయకూడదు. అవసరమైనమటుకే ప్రశ్నించాలి.

బాధితురాలి సాక్ష్యాన్ని ఒక మహిళా సహచరి సమక్షంలో తీసుకోవాలి.

బాధితురాలితో నేరస్థుడికి పూర్వపు పరిచయం ఉన్నదా లేదా అనే విషయాన్ని రహస్య విచారణ ద్వారా తెలుసుకున్న తరువాతనే , ఆమెను ప్రశ్నించాలి.

బాధితురాలి వివరాలు అనవసరంగా మీడియాకు తెలుపకూడదు. దీని వల్ల ఆమెకు మరింత మానసిక ఆందోళన కల్గుతుంది.

ఆభరణాలు ధరించిన అందమైన స్త్రీ అర్ధరాత్రి ఒంటరిగా తిరగ గల్గితే అది రాజ్యంలో సురక్షకు దర్పణం అని మహాత్మాగాంధీ అన్నారు. ప్రజలకు భద్రతా భావం కలగాలంటే ఈలాంటి హేయమైన నేరాల్లో పోలీసుల పటిమ చాల అవసరం.

# శవపరీక్ష
## ( Inquest )

మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం దాదాపు రెండు వేల హత్యలు జరుగుతుంటాయి. సుమారు 20,000 మంది అనుమానాస్పద పరిస్థితుల్లో మరణిస్తూ ఉంటారు. ఎనిమిది వేల మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తూ ఉంటారు.

మరణ కారణము :- మరణం యొక్క కారణాన్ని తెలుసుకోవడం పోలీసుల ముఖ్య కర్తవ్యం. మరణ కారణాన్ని తెలుసుకోవడానికి చేసే విచారణను ఎ.దీవితిలిరీశిఎ అంటారు. (1) దీన్నే శవపంచాయితి, లేదా మరణవిచారణ అని కూడ అంటారు. ఈ విచారణలో వ్రాసే రిపోర్టును .దీవితిలిరీశి జీలిచీళిజీశి లేదా శవపంచనామా అంటారు. హత్యల కేసుల్లో అయినా, రోడ్డు ప్రమాద కేసుల్లో అయినా మరి ఈలాంటి కేసుల్లో అయినా ఈ ఇంక్వెస్టుకు అతి ప్రాముఖ్యం ఉంది.

### ఇంక్వెస్ట్ ఎవరు చేయాలి ?

| | | |
|---|---|---|
| సాధారణ కేసుల్లో (హత్య, రోడ్డు ప్రమాదం, అనుమాన మరణాలు) | - | పోలీసు అధికార్లు |
| కస్టడీ మరణంలో | - | ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ |
| వరకట్నం మరణంలో | - | ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ |
| సమాధి నుండి శవాన్ని తవ్వి తీసిన కేసులో | - | ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ |
| పోలీసు కాల్పుల్లో వ్యక్తి మరణించినపుడు | - | ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ |

శవపరీక్ష సాధారణంగా S.H.O. లేదా హెచ్.సి. చేస్తారు. అయినా , నేర స్థలాన్ని రక్షించడంలో , సాక్ష్యాన్ని సేకరించడంలో కానిస్టేబుళ్లకు ముఖ్య పాత్ర ఉంటుంది. మరణ విచారణలో గమనించవలసిన విషయాలు:-

- సంఘటన స్థలం వద్దకు వెళ్ళిన వెంటనే పోలీసులు శవం యొక్క పొజిషన్ / భంగిమ మారకుండా చూడాలి.
- ఎవరినీ ఆ ప్రాంతానికి రానీయకూడదు. సాక్ష్యాల్ని మాయం లేదా నాశనం చేసే ఎలాంటి అవకాశం ఎవరికీ ఇవ్వకూడదు.
- ఆ ప్రాంతంలోని ముగ్గురు, నల్గురు పెద్ద మనుష్యులను శవపంచాయతికి పిలవాలి.

- కేసు విషయమై వివరాలు ఎవరికి తెలిసే అవకాశం ఉందో గమనించి , వారిని పిలిపించాలి.

## శవపరీక్షలో ఈ క్రింది విషయాలను గమనించాలి :-

- శవం ఏ పొజిషన్ / భంగిమలో ఉంది ?
- ఏ రకమైన గాయాలు ఎక్కడెక్కడ ఉన్నాయి ? ( ఉదాహరణకు కత్తి గాయాలు , కొరుకుడు గాయాలు, కముకు (Bruises) గాయాలు మరియు, వాటి పొడవు,వెడల్పు నోట్ చేసుకోవాలి )
- ఎముకలు విరిగి ఉంటే, దాని పరిస్థితి ;
- శవం చుట్టూ పడి ఉన్న మిగతా వస్తువులు, బట్టలు, నేరానికి సంబంధించిన ఆయుధాలు మొదలైనవి ;శవం ఉన్న చోటనే శవపంచాయతి చేయాలి. శవాన్ని మరోచోటికి / మార్చురీకి మార్చ కూడదు.
- రాత్రి సమయంలో శవపంచనామా చేయకూడదు. పగలు వెలుతురు ఉన్నప్పుడే చేయాలి.
- రాత్రి సమయంలో శవం వద్ద సరైన గార్డును వేసి శవాన్ని మనుష్యులు కాని , జంతువులు కాని దగ్గరకు రాకుండా చూడాలి.
- పెనుగులాటను సూచించే మరి ఏ ఇతర సాక్ష్యం అయినా (ఉదాహరణకు ఒక్కొక్కసారి మృతుని చేతిలో దాడి చేసిన వాని వెంట్రుకలు) దొరకవచ్చు.
- నేరస్థలం యొక్క భౌతిక సరిహద్దుల (ఫిజికల్ బౌండరీస్) ను గుర్తించి , ఎలాంటి వ్యక్తులు అందులో ప్రవేశించకుండా చూడాలి.
- మిగతా కేసుల్లాగానే, నేరస్థుడు వచ్చి, వెళ్ళిన తోవ, కాలి, వేలి ముద్రల్లాంటివి గమనించాలి.
- జిల్లాలో క్లూస్ టీమ్ ఉంటే వారిని వెంటనే పిలిపించాలి (ముఖ్యమైన కేసుల్లో)
- ఫొటో గ్రాఫర్ / వీడియో గ్రాఫర్లను వెటనే పిలిపించి , ఆ ప్రాంతాన్ని అంతా ఫొటో తీయించాలి.
- ప్రతి గాయాన్ని కూడ ఫొటో తీయించాలి.
- ఒక్కసారి హత్యతోబాటు, దొంగతనం , దోపిడీ కూడ జరిగి ఉండవచ్చు. ఒంటరి వ్యక్తులున్న ఇళ్లల్లో ఇలాంటివి తరచుగా చూస్తూ ఉంటాం. ఎలాంటి దోపిడి జరిగిందో గమనించాలి.
- బంధువులు వచ్చేవరకు ఇంట్లో ఉన్న వస్తువుల్ని , అన్నిని ఎవరూ దొంగలించకుండా రక్షణ ఇవ్వాలి.
- శరీరంపై ఉన్న ఆభరణాలు, జేబులో ఉన్న పర్సులాంటి వాటిని ఎస్.హెచ్.ఓ. వ్రాసుకొని సీజ్ చేసే వరుకు ఎవరూ తాకకుండా చూడాలి.
- సమాధి నుండి తవ్వి తీసిన కేసుల్లో శవం చాల కుళ్ళి పోయి ఉండవచ్చు. డాక్టర్‌ను, Executive Magestrate ను సమాధి వద్దకే పిలిపించాలి.

- పెళ్ళయిన ఏడేళ్లలోపుగల యువతి ఆత్మహత్య చేస్కుకున్నా శవపరీక్ష Executive Magestrate చే జరిపించాలి.

## లాకప్ మరణాలు :-

- ఒకవేళ లాకప్‌లో మరణం సంభవిస్తే , వెంటనే నాడి, శ్వాస గమనించాలి. ఒకవేళ నిజంగా నిందితుడు మరణించి ఉంటే , నేరస్థలాన్ని కదిలించకుండా భద్రపరచాలి.

- ఉరితాడుకు ఉన్న ముడిలాంటివి విప్పకూడదు. ఇది కోర్టులో ముఖ్యమైన సాక్ష్యంగా ఉంటుంది.

- కస్టడీ మరణాల్లో మృతుడిపై ఉన్న ప్రతి చిన్న గాయాన్ని కూడ ఫోటో తీయించాలి . అవి మరణాంతరం శరీరంలో జరిగే సహజమైన మార్పులు కావచ్చు. ఉదాహరణకు శవం వెల్లకిలా ఉంటే, వీపుపై ఎర్రని గుర్తులు ఏర్పడతాయి. రక్తం గూడు కట్టడం వల్ల ఎర్రగా ఉంటుంది. దీనిని ప్రెస్ వారు కాని, బంధువులు కాని దెబ్బలుగా భావించవచ్చు. కావున , పోలీసులపై అపవాదు లేకుండా చూడాలంటే ప్రతి చిన్న గాయాన్ని / మరకను కూడ వివరించాలి.

- శవాన్ని మార్చురీకి మార్చవలసివస్తే హాస్పిటల్‌లో లభించు స్ట్రెచర్ పై తరలించాలి. కర్రలు మొదలైన వాటితో పాడె కట్టి తరలిస్తే కర్రగాయాలు వీపుపై కనపడవచ్చు. పోలీసులు హింసించారని వాదించే అవకాశం ఉంది.

## గుర్తు తెలియని శవాలు :-

- ఇలాంటి కేసుల్లో శవాలు సామాన్యంగా బస్‌స్టాండ్‌ల్లో, రైల్వే స్టేషన్లో, ఫుట్ పాత్‌ల మీద, పంట పొలాలు మొదలైన చోట దొరుకుతుంటాయి. శవాన్ని పరిశీలించేటప్పుడు పైన చెప్పిన జాగ్రత్తలు అన్నీ తీసుకోవాలి. ముఖ్యంగా శవాన్ని అన్ని వైపుల నుండి ఫోటోగ్రాఫ్ తీయించాలి.

- శవంపై ఎలాంటి గాయాలు , రక్తపు మరకలున్నాయి గమనించాలి.

- శవానికి కొద్ది దూరంలో ఏదైన వాహనం యొక్క టైర్ గుర్తులు కాని ఉన్నవా అని గమనించాలి. శవాన్ని మరొక చోటు నుండి తెచ్చి , అక్కడ పడి వేసి ఉండవచ్చు.

- మృతుడి గుర్తింపు కొరకు ఎస్.హెచ్.ఓ. అతని వేలి ముద్రలు కూడ తీసుకుంటాడు. ఒకవేళ శవం కుళ్ళి ఉండినచో (Putrify) మెడికల్ ఆఫీసర్‌ను , మృతుడి వేలి చివరలను / మెనల్ని రిజర్వు చేయమని కోరాలి.

విష ప్రయోగం వల్ల మరణం జరిగిందని అనుమానిస్తే , మృతుడు చివరగా తిన్న ఆహారాన్ని స్వాధీనం చేసుకోవాలి. ఒక్కొక్కసారి మృతుడి ప్రక్కన ఏవైన లిక్విడ్ బాటిల్స్ ఉండవచ్చు. లేదా మృతుడు వాంతి చేసుకొని ఉండవచ్చు. అటువంటి వాటిని కూడ భద్రపరచాలి. మృతుడు చివరగా ఎప్పుడు ఆహారం తీసుకున్నాడో విచారించాలి. పై విధమైన ఆహార పదార్థాన్ని ప్రయోగాలకు పంపుతారు.

ఉరి వల్ల మరణం సంభవించిన కేసుల్లో , ఆ ఉరి తాడుకు ఉన్న ముడులను విప్పకూడదు. ఉరితాడును మాత్రం మధ్యలో కట్ చేసి, ముడిని అలాగే ఉంచాలి. మెడపై ఏర్పడిన గాయాల్ని గమనించి , డాక్టర్స్ మాత్రమే, మృతుడు స్వయంగా ఉరి వేసుకున్నాడా లేదా ఎవరైన తాడుతో మెడ బిగించి , చంపిన తరువాత ఉరి వేశారా అనేది చెప్పగలరు.

తుపాకి గాయాల వల్ల మరణం సంభవించిన కేసుల్లో , తుపాకి గుండు శరీరంలోకి ఎలా ప్రవేశించింది, ఎలా బయటకు వచ్చింది అన్న గుర్తులు గమనించాలి. నేర స్థలంలో తుపాకి గుళ్ళ కోసం వెతకాలి. లేక పేలుడు పదార్థాలు ఏమైన వాడి ఉంటే, వాటి శేష పదార్థాలకై గాలించాలి.

రోడ్డు ప్రమాద కేసుల్లో మృతుడి శరీరంపై నిందితుడి వాహనంకు సంబంధించిన గుర్తులేమైన ఉన్నవా గమనించాలి. (ఉదాహరణకు వాహనానికి చెందిన పెయింట్ మొదలగునవి మృతుడికి అంటి ఉండవచ్చు. లేదా మృతుడి రక్తపు మరకలు వాహనానికి అంటి ఉండవచ్చు, టైరుకు సంబంధించిన దుమ్ము మొదలైనవి మృతుడి శరీరానికి అంటి ఉండవచ్చు. టైరు మార్కులు కూడ శరీరంపై కనబడవచ్చు) .

మరణానికి గల కారణం కేవలం పోలీసు పరిశీలన వల్ల నిర్ధారణ కాదు. పోలీసులు, డాక్టర్లు, ఫోరెన్సిక్ సైన్స్ నిపుణులు , అందురూ కలిసి నేర స్థలం వద్ద ఉన్న సాక్ష్యాన్ని పూర్తిగా ఎవాల్యూయేట్ / అంచనా, వేసినపుడే మరణానికి గల కారణం తెలియవచ్చు. అందువల్ల నేర స్థలం వద్ద ఉన్న ప్రతి చిన్న సాక్ష్యాన్ని కూడ భద్రపరచడం కేసు దర్యాప్తునకు చాల ముఖ్యం.

# మరణ వాంగ్మూలము
## ( Dying Declaration )

శారీరక దాడులకు సంబంధించిన కొన్ని కేసుల్లో , గాయపడిన వ్యక్తి కొంతసేపు బ్రతికి , తరువాత హాస్పిటల్‌లో గాని, మరో చోట గాని మరణించడం జరుగుతుంది. ఇలాంటి కేసుల్లో దర్యాప్తు అధికారి, లేదా నేర స్థలానికి వెళ్ళిన పోలీసు అధికారులు గాయబడిన వ్యక్తితో మాట్లాడే అవకాశం ఉంది. మాట్లాడలేని స్థితిలో ఉన్నప్పుడు పోలీసులు ఏమీ చేయలేరు. మాట్లాడగల్గిన స్థితిలో ఉన్నప్పుడు , అతని వాంగ్మూలం తప్పనిసరిగా వెనువెంటనే రికార్డు చేయాలి.

దర్యాప్తు అధికారి అన్ని సందర్భాల్లో ఉండకపోవచ్చు. కొన్ని సందర్భాల్లో కానిస్టేబుళ్ళు మాత్రమే నేరస్థలంలో ఉండవచ్చు. అందువల్ల మరణ వాంగ్మూలం అంటే ఏమిటి, దాని ప్రాముఖ్యత ఏమిటి, దానిని ఏ విధంగా రికార్డు చేయాలి అన్న విషయాల్ని కానిస్టేబుళ్లు తెలుసుకోవాలి.

### మరణ వాంగ్మూలానికి కోర్టు ఎలాంటి విలువ ఇస్తుంది ?

మరణ వాంగ్మూలానికి కోర్టులో చాల విశ్వసనీయత (Credibility) ఉంది. మృత్యుముఖంలో ఉన్న మనిషి నిజమే చెపుతాడు అని న్యాయశాస్త్ర విశ్వాసం. (Truth sits on the lips of a dying man) గాయపడిన వ్యక్తి జీవించి ఉన్నట్లయితే, అతని వాంగ్మూలం మిగతా సాక్షుల సాక్ష్యంలాగానే లెక్కింపబడుతుంది. ఒకవేళ అతను మరణిస్తే, దానికి ప్రాముఖ్యత పెరుగుతుంది. కోర్టులో దీనిని "Admissiable evidence" అంటారు.

### ఎవరు రికార్డు చేయవచ్చు ?

మరణ వాంగ్మూలాన్ని ఏ ర్యాంక్ పోలీసు అధికారి అయినా రికార్డు చేయవచ్చు. లేదా , డాక్టర్, మేజిస్ట్రేట్ లాంటి వారు కూడ రికార్డు చేయవచ్చు. సాధారణ పౌరుడు కూడ రికార్డు చేయవచ్చు. మేజిస్ట్రేట్ రికార్డు చేసిన మరణ వాంగ్మూలానికి అధిక విశ్వసనీయత ఉంటుంది. కావున, మేజిస్ట్రేట్‌ను వెంటనే పిలవడానికి అవకాశం ఉంటే అతనితో రికార్డు చేయించడం మంచిది.

### వ్యక్తిని బ్రతికించడం ముఖ్యం :

గాయబడిన వ్యక్తిని చికిత్సకు పంపి , అతను బ్రతికేలా చేయడం ప్రథమ కర్తవ్యం. తీవ్రమైన గాయాలతో బాధపడుతున్న వ్యక్తిని ప్రశ్నిస్తూ కూర్చోడం సరి కాదు. అతన్ని వెంటనే హాస్పిటల్‌లో చేర్పించి, తగిన చికిత్స పొందిన అనంతరం, మెడికల్ ఆఫీసర్ సలహాపై మెడికల్ ఆఫీసర్ సమక్షంలోనే రికార్డు చేయడం సరైన పద్ధతి.

## మరణ వాంగ్మూలాన్ని ఎలా రికార్డు చేయాలి ?

◆ మరణ వాంగ్మూలాన్ని ప్రశ్నలు, జవాబుల రూపంలో రికార్డు చేయాలి.

◆ పోలీసు అధికారి గాని , మేజిస్ట్రేట్ గాని , నేరానికి సంబంధించిన ప్రశ్నలు వేసి, నేరస్థుడు ఎవరైంది తెలుసుకోవడం ఇందులో ముఖ్యం.

◆ సాధ్యమైనంతవరకు స్టేట్‌మెంట్‌ను అతని మాటల్లోనే నమోదు చేయాలి.

◆ సంజ్ఞల రూపంలో జవాబులు ఉన్నప్పుడు వాటిని అలాగే నమోదు చేయాలి. ఉదాహరణకు గాయపడ్డ వ్యక్తి ప్రశ్నలు అర్థం చేసుకునే స్థితిలో ఉండవచ్చు. అర్థం చేసుకున్నట్లుగా సైగలు కూడ చేయవచ్చు. " నీపై దాడి చేసింది ఫలానా వ్యక్తా " అన్న ప్రశ్నకు అవునని తల ఆడిస్తే , ఆ విషయం అలాగే వ్రాయాలి. బొటన వేలితో డబ్బు కోసం అన్నట్లుగా సైగలు చేస్తే, ఆ విషయాన్ని అలాగే వ్రాయాలి. కట్నం కోసమా అని మేజిస్ట్రేట్ అడిగితే, అవునన్నట్లుగా వ్యక్తి తల ఊపితే, ఆ విషయాన్ని కూడ అలాగే నమోదు చేయాలి.

◆ నమోదు చేసిన స్టేట్‌మెంట్‌ను ఆ వ్యక్తికి చదివి వినిపించి, అతని సంతకం తీసుకోవాలి. సంతకం చేసే స్థితిలో లేకుంటే, సాక్షి / డాక్టర్ ఎదురుగా అతని వేలి ముద్ర తీసుకోవాలి.

◆ స్టేట్‌మెంట్ ఇచ్చిన వ్యక్తి యొక్క మానసిక స్థితి సరిగా ఉందని వ్రాయాలి.

◆ సాక్షి సంతకం కూడ తీసుకుంటే మంచిది.

◆ మరణ వాంగ్మూలం ఆత్మహత్య కేసులకు కూడ వర్తిస్తుంది.

◆ మరణ వాంగ్మూలం సివిల్ కేసులకు కూడ వర్తిస్తుంది. ఉదాహరణకు వ్యాపార విషయంలో ఉన్న లావాదేవీలకు సంబంధించి మరణించే వ్యక్తి చెపితే, అది కోర్టులో "Admissiable" గా ఉంటుంది.

◆ అసంపూర్ణమైన మరణ వాంగ్మూలం కూడ కోర్టులో అంగీకరింపబడుతుంది. తీవ్ర గాయాలతో ఉన్న వ్యక్తి మధ్యలోనే ఆగిపోయి, సమాధానం చెప్పలేకపోవచ్చు.

◆ సంఘటన జరిగిన వెంటనే మరణ వాంగ్మూలం రికార్డు చేయాలి. లేకున్నచో, ఇతర వ్యక్తుల ప్రభావం వల్ల తప్పుడు సాక్ష్యం ఇచ్చే అవకాశం ఉంది.

◆ మరణ వాంగ్మూలాన్ని రికార్డు చేయునపుడు, సంఘటనను సరిగా గుర్తించగలిగాడా అన్న విషయాన్ని నిరూపించాలి. ఉదాహరణకు సంఘటన స్థలంలో తగిన వెలుతురు ఉందా, సాక్షి నిందితుడిని గమనించాడా లాంటి విషయాన్ని నిర్ధారణ చేయాలి.

◆ మరణిస్తున్న వ్యక్తి కొత్తగా పెళ్ళైన మహిళ (పెళ్ళి అయిన ఏడు సంవత్సరాల లోపు) అయితే, ఎస్.ఐ.లేదా అంతకన్నా పై ర్యాంక్ పోలీసు అధికారి మరణ వాంగ్మూలాన్ని రికార్డు చేయాలి.

◆ ఒకవేళ మరణ వాంగ్మూలాన్ని పోలీసు ఆఫీసర్ రికార్డు చేసి ఉంటే, ఆ తరువాత వచ్చిన మేజిస్ట్రేట్ మరొక్కసారి

మరణ వాంగ్మూలాన్ని రికార్డు చేయవచ్చు.

- ఒక వ్యక్తి తీవ్ర గాయాలతో వచ్చినపుడు , ఎలాంటి సందర్భంలో మరణ వాంగ్మూలం అవసరం అన్నది పోలీసు ఆఫీసర్‌కు అనుభవం మీద తెలుస్తుంది.
- కొన్ని సందర్భాల్లో మరణ వాంగ్మూలం " ప్రథమ సమాచార నివేదిక " (First Information Report) గా కూడ మారుతుంది. అందువల్ల నేరస్థుల పేర్లు, వివరాలు సరిగా ఉండటం అవసరం.
- మరణ వాంగ్మూలాన్ని నమోదు చేసిన వెంటనే మేజిస్ట్రేట్‌కు పంపాలి. ఇది దర్యాప్తు అధికారి పని.

# రోడ్డు, రైలు ప్రమాదాలు
## ( ROAD AND RAIL ACCIDENTS )

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలలో ఏటా ఎనిమిది వేల మంది పైగా మృతులవుతున్నారు. ఇరవై వేల మంది పైగా తీవ్ర గాయాలకు గురవుతున్నారు. అలాగే రైలు ప్రమాదాల్లో సుమారు 500 మంది మృతి చెందుతుండగా, 2000 కు పైగా గాయపడుతున్నారు.

రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి పోలీసు శాఖతో పాటు, రవాణా శాఖ మరియు ఆర్ అండ్ బి శాఖకు చెందిన ఇంజనీరింగ్ విభాగం వారు కూడ ముఖ్యులు. ట్రాఫిక్ నియంత్రణలో మూడు " E " లు ప్రస్తావిస్తారు.

- Engineering
- Education
- Enforcement

ఇంజనీరింగ్ : రోడ్డు ప్రమాణాలు సరిగా ఉండి, సరైన రోడ్డు మార్జిన్లు , పేవ్‌మెంట్‌లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సిగ్నల్స్ , హైవేస్‌ల్లో రోడ్డు సూచనలు లాంటివి సరిగా ఉంటే ప్రమాదాలు తక్కువగా జరుగుతాయి.

ఎడ్యుకేషన్ : ఇది రవాణా మరియు పోలీసు శాఖల సమష్టి బాధ్యత . ట్రాఫిక్ నియంత్రణలపై ప్రజలకు సరైన అవగాహన కల్పించడం ఇందులో ముఖ్యమైన అంశం.

ఎన్‌ఫోర్స్‌మెంట్ : అనగా అమలుపరచడం. ట్రాఫిక్‌కు సంబంధించిన చట్టాల్ని, వాటిలో ఉన్న రూల్స్‌ను అమలుపరచడం రవాణా మరియు పోలీసు శాఖల సమష్టి బాధ్యత. ట్రాన్స్‌పోర్ట్ చట్టం కింద రెండు శాఖలకూ అధికారాలున్నప్పటికీ, ప్రజలకు రోజూ ఎదురుగా కనబడే వ్యక్తి పోలీసే. కావున రోడ్డు ప్రమాదాలు పోలీసు నిర్లక్ష్యం వల్లనే అంటూ ప్రజలు, పత్రికలు వ్యాఖ్యలు చేస్తాయి. అందువల్ల పోలీసులు ఎక్కువ బాధ్యతను తీసుకోవాలి.

రోడ్డు ప్రమాదాలకు అనేక కారణాలు . (1) అతి వేగం (2) అజాగ్రత్త (3) మత్తుపానీయాలు సేవించి వాహనాలు నడపడం (4) నిద్ర మత్తులో వాహనాల్ని నడపడం (5) రోడ్డు పరిస్థితి బాగులేకపోవడం (6) వాహన పరిస్థితి బాగు లేకపోవడం. మోటారు వాహనాల చట్టం క్రింద పైన చెప్పిన (అయిదవ కారణం తప్ప ) కారణాలన్నింటికి శిక్షలు విధించబడ్డాయి.

### రోడ్డు ప్రమాదం సంభవించినపుడు పోలీసుల విధులు :-

- ప్రమాద సమాచారం అందిన వెంటనే అతి త్వరగా సంఘటన స్థలానికి వెళ్లాలి.

◆ గాయపడిన వ్యక్తుల్ని వెంటనే చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు పంపాలి. పోలీసుల వద్ద వాహనం లేకున్నచో, పబ్లిక్ వాహనం ద్వారా గాని, ఇతర వ్యక్తుల సహాయం తీసుకుని గాని హాస్పిటల్‌కు పంపాలి. అందుకయ్యే ఖర్చును ఇన్వెస్టిగేషన్ ఛార్జ్‌స్ ద్వారా క్లెయిమ్ చేసుకోవచ్చు.

◆ నేరస్థలాన్ని వీలైతే ఫోటో తీయించాలి. సంఘటనా స్థలానికి బయల్దేరినపుడే స్టేషన్ నుండి కెమెరాలను తీసుకొని వెళ్లడం మంచిది.

◆ దర్యాప్తు అధికారికి వెంటనే తెలియపరచాలి.

◆ సంఘటనా స్థలాన్ని " కార్డనింగ్ " పద్ధతి ద్వారా భద్రపరచి ఉంచాలి. అందువల్ల భౌతిక సాక్ష్యాన్ని భద్రపరచడం ద్వారా సంఘటనకు ఎవరు బాధ్యులు అని గమనించవచ్చు.

◆ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా మరొక మార్గం సూచించాలి. సాధ్యమైనంత వరకు ట్రాఫిక్ డైవర్షన్ చేయాలి.

◆ హిట్ అండ్ రన్ అనగా గాయపరచి, పారిపోయిన కేసుల్లో సమాచారాన్ని చుట్టుప్రక్కల ఉన్న పోలీసు స్టేషన్లకు వైర్‌లెస్‌లో సమాచారం పంపాలి. ఇలాంటి కేసులు సామాన్యంగా హైవేల్లో జరుగుతుంటాయి. కొంత మంది వ్యక్తులు స్పీడ్‌గా లారీలు, కార్లు వంటి వాహనాలు నడుపుతూ , రోడ్ల మీద నడిచి వెళ్లే వాళ్లని ఢీ కొట్టి , కేసు నుండి తప్పించుకోవడానికి పోలీసులకు తెలపకుండా పరారీ అవుతుంటారు. వీరిని వెంటనే పట్టుకోవడం ముఖ్యం. వెంటనే వైర్‌లెస్ సమాచారం అందించడం ద్వారానే ఇది వీలవుతుంది.

◆ పరారీ అయిన వాహనాల్ని వెంటాడి పట్టుకోవడానికి ప్రయత్నించాలి. పబ్లిక్ లేదా ప్రయివేట్ వాహనం ఏదైన తీసుకుని, వాటి సహకారంతో వెంటాడటానికి ప్రయత్నించాలి.

◆ పెట్రోలింగ్ వాహనాలకు వెనువెంటనే తెలియపరచాలి.

◆ సంఘటనా స్థలానికి వెళ్లిన అధికారి వెనువెంటనే అక్కడ ఉన్న సాక్ష్యాల వివరాలను నోట్ చేసుకోవాలి. వారిని వీలైతే వెంటనే విచారించాలి.

◆ ప్రమాదంలో చాల మంది మరణించిన సందర్భంలోనూ , లేదా వాహనాలు తిరగబడి, వ్యక్తులు మరణించిన సందర్భంలోనూ చుట్టుప్రక్కల వారు కొన్ని సందర్భాల్లో మృతుల వద్ద ఉన్న విలువైన వస్తువుల్ని , పర్స్, వాచీలు, బంగారు గొలుసులు మొదలగు వాటిని దొంగలించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అందువల్ల వీలైనంత త్వరాలో సంఘటనా స్థలాన్ని చేరుకుని , దానికి తగిన " గార్డ్ " ఉంచడం అవసరం.

◆ సంఘటనా స్థలం వద్ద ఉన్న భౌతిక సాక్ష్యం , ట్రాక్ గుర్తులు , పేయింట్ గుర్తులు , రక్తపు మరకలు, నుగ్గు అయిన వాహనాలు మొదలైన వాటిని జాగ్రత్తగా కాపాడాలి. పంచనామా చేసిన వెంటనే వాటిని రోడ్డు నుండి తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధించాలి.

◆ ప్రమాదాల్లో వ్యక్తులు మరణించి ఉండి, వారి చిరునామా తెలియకపోతే, శవాల్ని గుర్తించడానికి సరైన దర్యాప్తు చేయాలి.

# రైలు ప్రమాదాలు

రైలు ప్రమాదాలు రైలు పట్టాల పరిసరాల్లో జరుగుతాయి. కావున అవి రైల్వే పోలీసు పరిధిలోకి వస్తాయి. అయినా, ప్రమాదం యొక్క తీవ్రతను బట్టి స్థానిక పోలీసులు వెనువెంటనే సరైన చర్యలు చేపట్టవలసి ఉంటుంది. కేవలం రైలు, పట్టాలు తప్పడం , మనుష్యులకు ఎలాంటి గాయాలు కాకపోవడం జరిగితే , అలాంటి కేసుల్ని రైల్వే పోలీసు వారే చూసుకుంటారు. తీవ్రమైన కేసుల్లో మాత్రం స్థానికి పోలీసు వారు కూడ అనేక సహాయక చర్యల్లో పాలుపంచుకోవలసి ఉంటుంది. రైలు ప్రమాదాల విషయంలో పోలీసుల విధులు ఈ క్రింది విధంగా ఉంటాయి.

- రైలు ప్రమాదం గురించి వెంటనే సీనియర్ పోలీసు అధికారులు అనగా జిల్లా ఎస్.పి., రైల్వే ఎస్.పి.కి తెలపాలి. అలాగే రెవన్యూ విభాగానికి చెందిన జిల్లా కలెక్టరుకు, సంబంధిత మండల రెవన్యూ అధికారికి కూడ తెలపాలి.
- గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసి, వైద్య చికిత్స కొరకు సమీపంలో ఉన్న ఆసుపత్రికి పంపాలి.
- సీనియర్ పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని , పరిస్థితి తీవ్రతను అంచనా వేసి, సహాయక చర్యలు చేపట్టడానికి కావలసిన సామగ్రి, పరికరాల గురించి వెంటనే ఆలోచించుకొని సంబంధిత అధికారుల సహాయంతో ఆ సామగ్రిని సమకూర్చుకోవాలి. ఉదాహరణకు, గాయపడిన వారిని హాస్పిటల్‌కు పంపడానికి అంబులెన్స్ వాహనాలు, భోజనం, నీళ్లు అందించడానికి కావలసిన ఏర్పాట్లు (ఈ పనిని ఎం.ఆర్.ఓ. చేస్తారు) చేయాలి.
- ప్రమాదంలో గాయపడిన వారిని జాగ్రత్తగా బయటకు తీయాలి. లేకున్నచో, వారు అక్కడే మరణించే అవకాశం ఉంది.
- మరణించిన వారి శవాల్ని జాగ్రత్తగా బయటకు తీసి ఉంచాలి. దర్యాప్తు పూర్తి అయిన తరువాత, శవ పరీక్ష నిమిత్తం, హాస్పిటల్‌కు పంపి, బంధువులకు అప్పగించాలి.
- రైల్వే , రెవిన్యూ అధికారులకు సహాయ సహకారాలందించాలి.
- పరిసరాల్లోని గ్రామాధికారుల సహాయం తీసుకుని సహాయ చర్యలు చేపట్టాలి.
- రైల్వే ఆస్తులకు నష్టం కలుగకుండా రక్షణ కల్పించాలి. అలాగే ప్రయాణికుల ఆస్తుల్ని ఎవరూ దొంగలించుకొని పోకుండా కాపాడాలి. రాత్రి సమయాల్లో " గార్డ్ " కూడ ఏర్పాటు చేసి రక్షణ ఇవ్వాలి.
- స్వచ్ఛంద సేవా సంస్థలు చేసే పునరావాస కార్యక్రమాల్ని సమన్వయం (కో ఆర్డినేట్) చేయాలి.
- రైల్వే అధికారులు విచారణ ప్రారంభించే వరకు పోలీసులు సంఘటనా స్థలాన్ని భద్రపరచి, ముద్దాయిల్ని అక్కడే ఉంచి, దర్యాప్తుకు సహకరించాలి.
- సంఘటనకు బాధ్యులెవరు అన్న విషయాన్ని కేవలం పోలీసులే తేల్చలేరు. యాంత్రికమైన లోపాలు ఉన్నప్పుడు, వాటి గురించి రైల్వే అధికారులకే తెలుస్తాయి.
- ప్రమాద స్థలంలో ఉన్న సిబ్బంది ఓర్పుగా, ఎంతో శ్రద్ధతో ప్రమాదానికి గురైన వ్యక్తుల ప్రాణ రక్షణకు తోడ్పడాలి.
- పోలీసుల ప్రతిష్టను భంగపరిచే ఏలాంటి పని చేయకూడదు.

# ఇంటరాగేషన్
## ( INTERROGATION )

ఒక వ్యక్తిని ప్రశ్నించడం ద్వారా లేక మాట్లాడటం ద్వారా నిజాన్ని తెలుసుకునే కళనే ఇంటరాగేషన్ అంటారు.

ఒక కేసు రిజిస్టర్ అయినప్పటి నుండి , పోలీసులు మూడు రకాల వ్యక్తులతో వ్యవహరిస్తారు. (1) ఫిర్యాదుదారు (2) సాక్షులు (3) నిందితులు/ అనుమానితులు. ఈ మూడు రకాల వ్యక్తుల నుండి రాబట్టుకొనే విషయాల్ని క్రోడీకరించి కేసు డైరీ రూపంలో కోర్టులో హాజరుపరచడం పోలీసు వారి విధి.

ఇంటరాగేషన్ అంటే ఎదుటి వ్యక్తిపై దురుసుగా ప్రవర్తించడం అనే అర్థం రూఢీగా రావడం వల్ల ఈ పదాన్ని మానివేసి, " ఎగ్జామినేషన్ "లేదా Interview అనే పదాల్ని పాశ్చాత్య దేశాల్లో వాడుతున్నారు.

ఫిర్యాదుదారుని కూడ ఒక విధంగా సాక్షి అనవచ్చు. అతను బాధితుడు కూడా కాబట్టి, అతన్ని ఫిర్యాదుదారు అంటున్నాం. ఈ ఫిర్యాదుదారులు , సాక్ష్యుల నుండి నిజం తెలుసుకోవలసిన అవసరం పోలీసులకు ఉంది.

### సాక్షుల విచారణ;

ఒక విషయాన్ని స్వయంగా చూసినవారు , దానిని గురించి ఇతరుల ద్వారా తెలుసుకున్న వారు సాక్షులుగా పరిగణింపబడతారు . కేసు నిరూపించడానికి వీరి సాక్ష్యం చాల అవసరం. ఫిర్యాదు ప్రాముఖ్యత గురించి, సాక్షి ప్రాముఖ్యత గురించి ఇదివరలో తెలుసుకున్నాం.

సాక్షుల వయస్సు, మానసిక స్థితి, విషయాలను అర్థం చేసుకునే శక్తి, వారు చెప్పే సాక్ష్యంపై ప్రభావం చూపుతుంది.

సాక్షులను విచారించేటప్పుడు ఈ క్రింది విషయాల్ని గుర్తుంచుకోవాలి.

1 సాక్షి యొక్క మానసిక స్థితి, వయస్సును బట్టి, అతను ఒక విషయాన్ని సరిగా గ్రహించాడా లేదా అన్న విషయం తెలుసుకోవాలి.

2 సాక్షి యొక్క అవగాహన శక్తి. ఉదాహరణకు, ఇద్దరు మాట్లాడుకుంటున్నప్పుడు అతనికి , వారి మాటల్ని అర్థం చేసుకునే శక్తి ఉందా లేదా గమనించాలి.

3 ఫిర్యాదితో ఉన్న సన్నిహిత బంధుత్వం వల్ల విషయాన్ని వక్రీకరించి చెపుతున్నాడా అనే విషయం కూడ తెలుసుకోవాలి.

4 సాక్షి యొక్క విశ్వసనీయత అంటే నమ్మవచ్చా లేదా అన్న విషయం, దీనిని ఇంగ్లీష్‌లో క్రెడిబిలిటీ అంటారు.

5 నేరం జరిగిన సమయంలో సాక్షి తాను చెప్పినట్లుగా ఆ స్థలంలో ఉండే అవకాశం ఉందా లేదా చూడాలి. తాను చెప్పిన స్థలం నుండి విషయాన్ని చూసే అవకాశం ఉన్నదా లేదా కూడా గమనించాలి. ఉదాహరణకు, చీకటిలో ఏదైనా నేరం జరిగినపుడు, తాను పలానా చోటు నుండి చూశానని సాక్షి చెప్పినచో, తాను చెప్పిన చోటు నుండి ఆ విషయాన్ని గమనించే అవకాశం ఉన్నదా లేదా అనే విషయాన్ని కూడా తెలుసుకోవాలి.

6 సాక్షి యొక్క మానసిక స్థితి. ఉదాహరణకు, తాగిన మత్తులో గాని మరి ఇంకేదైనా షాక్‌లో గాని ఉన్నచో, అతను సరిగా గమనించే అవకాశం ఉందా లేదా గమనించాలి.

7 అతను ఫిర్యాది యొక్క శత్రువు అయితే కూడా విషయాల్ని వక్రీకరించి చెప్పే అవకాశం ఉంది.

8 సాక్షి యొక్క జ్ఞాపక శక్తి సరిగా ఉందా లేదా? అతను మిగితా సాధారణ విషయాల్ని సరిగా జ్ఞాపకం చేసుకొని చెప్పగలిగాడా?

9 సాక్షి నిస్సంకోచంగా, భయం లేకుండా చెప్పే వాతావరణాన్ని కల్పించి, విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకోవడానికి తోడ్పడాలి.

10 లీడింగ్ సమాచారం అందించకూడదు. ఉదాహరణకు, ఇంటరాగేటర్ తనకు తెలిసిన విషయాన్ని సాక్షికి అందించడం ద్వారా, సాక్షి అదే విషయాన్ని చిలవలు, పలవలుగా సృష్టించి చెప్పే అవకాశం ఉంది.

11 కొంత మంది సాక్షులు మాటకారులుగా, విషయాన్ని కల్పించి చెప్పే వారుగా ఉంటారు.

12 ఒక సాక్షి చెప్పిన విషయానికి, మరొక సాక్షి చెప్పిన విషయానికి తేడా ఉన్నప్పుడు, ఎవరి సాక్ష్యం ఎక్కువ నమ్మదగినదో గమనించాలి.

13 అనేక మంది సాక్షులు ఒకే విషయాన్ని ఒకే రకంగా చెపుతున్నప్పుడు దాని విశ్వనీయతను గమనించడం అవసరం. ఉదాహరణకు, గ్రామ కక్షలు ఉన్న ప్రాంతంలో ఒక ముఠా వారు మరొక ముఠా వారిపై తప్పుడు కేసు పెట్టడానికై సాక్ష్యాన్ని కల్పించే సందర్భాలుంటాయి. అలాంటప్పుడు ప్రతి ఒక్క సాక్షిని వేర్వేరుగా విచారించి, విషయాల్ని రాబట్టాలి. వారు ఎక్కడ కలుసుకున్నదీ, నేర స్థలం దగ్గర వారు ఉండటానికి కారణం ఏమిటి, ఆ సమయంలో ఎవరు ఎలాంటి డ్రస్ వేసుకున్నారు, ఎవరెవరు ఎక్కడెక్కడ నుండి వచ్చారు అనే సూక్ష్మమైన విషయాల్ని ప్రశ్నించడం ద్వారా వారు చెప్పే మాటల్లోని అవకతవకలు బయటపడతాయి.

14 వారు నేరం జరిగిన సమయంలో అక్కడ ఉండటానికి కారణం ఏమిటని విచారించాలి.

15 సాక్షులను విచారిస్తున్నప్పుడు, వారిని అనుమానిస్తున్నారనే భావన రానీయకూడదు.

16 కేసును బలపరచడానికి సాక్షి అవసరం పోలీసులకు ఉంది

17 ఫిర్యాదితో సంబంధం లేనటువంటి గౌరవప్రదమైన "న్యూట్రల్ విట్‌నెస్" అంటే తటస్థమైన వ్యక్తి సాక్ష్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవచ్చు.

18 సాక్షులతో నేర స్థలం యొక్క వివరాలు సరిగా తెలుసుకోవాలి. అవసరం అయితే నేర స్థలం దగ్గరకు తీసుకుని వెళ్ళాలి. వారు అక్కడ ఏమి చేశారనే విషయాన్ని విచారించాలి. అయితే ప్రతి సాక్షినీ నేర స్థలం దగ్గరకు తీసుకొని వెళ్లడం వల్ల వారికి, అంతకు ముందు నేరం గురించి తెలియకపోయినా, అప్పుడు ఏదో కల్పించి చెప్పే అవకాశం ఉంది.

19 కొన్ని కేసుల్లో "Tutored Witnesses" అంటే ఇదివరకే భోధింప పడి, పంపబడిన సాక్షులుంటారు. వీరు చెప్పేప్రతి విషయాన్ని జాగ్రత్తగా క్రాస్ చెక్ చేసుకోవాలి.

20 సాక్షి మొదటి నుండి అబద్ధం చెపుతున్నాడని తెలిసిన పక్షంలో , అతని సాక్ష్యంలోని అబద్ధాల గురించి ప్రశ్నించి,

అతను అబద్ధం చెపుతున్నట్లుగా నిరూపించాలి.

21 తప్పుడు కేసు లేదా ఫాక్షన్ హత్యలు మొదలైన వాటిలో చాలా మంది తటస్థ వ్యక్తులు సాక్ష్యం చెప్పడానికి ముందుకు రాకపోవచ్చు. వారికి తగిన ధైర్యాన్ని కల్గించాలి. చట్టం ద్వారా వారికి రక్షణ ఉంటుందనే విషయం తెలియచేయాలి.

22 కొన్ని చోట్ల చిన్న పిల్లల సాక్ష్యం అతి ప్రాముఖ్యత సంతరించుకుంటుంది. అమాయకంగా ఉండటం వల్ల వారు జరిగిన విషయాన్ని జరిగినట్లుగా చెప్పగలరు. దానిని సపోర్టు చేయడానికి కావలసిన మిగితా సాక్ష్యాన్ని సేకరించాలి.

23 మానభంగం కేసుల్లో ఫిర్యాది తప్ప మరొక సాక్షి ఉండకపోవచ్చు.అలాంటి సందర్భాల్లో ఆమె సాక్ష్యాన్ని అనవసరంగా అనుమానించకూడదు.

24 సాక్షి పట్ల మనకు ఎలాంటి దురవగాహన (Prejudice) ఉండకూడదు. ఓపెన్ మైండ్‌తో విచారించిన తరువాతనే నిర్ధారణ చేసుకోవాలి.

25 సాక్షిని విచారించేటప్పుడు అతన్ని గౌరవంగా విచారించాలి. దురుసుగా ప్రవర్తించకూడదు.

26 తాను చెప్పే సాక్ష్యం వల్ల నేరస్థునికి శిక్ష పడి, సమాజానికి మేలు జరుగుతుందని కొన్ని సందర్భాల్లో చెప్పవలస ఉంటుంది.

27 సాక్షులు భయపడి ఉన్నప్పుడు, వారిని విడి విడిగా కాకుండా , ఒక సమూహంగా విచారిస్తే వారు కొంత ధైర్యం వహించి విషయాన్ని తెలియచేయవచ్చు. సంధర్భాన్ని బట్టీ ఈ పద్ధతిని వాడాలి. ఒక్కోసారి విడిగా విచారించినపుడే సాక్షులు విషయాన్ని వెల్లడిస్తారు.

## ఇంటరాగేటర్‌కు ఉండవలసిన లక్షణాలు;

1 ఎదుటి మనిషి మనస్తత్వం తెలుసుకోగల్గిన శక్తి ఉండాలి.

2 మనిషి జ్ఞాపక శక్తి. సాక్షి / నిందితుడు చెప్పే ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా గుర్తు పెట్టుకుని, తరువాత చెప్పబోయే విషయాలతో సంబంధం గమనిస్తూ ఉండాలి.

3 సమయస్ఫూర్తి.

4 సాక్షి/ నిందితునికి విశ్వాసం కల్గించడం. తాను చట్ట ప్రకారం అతనికి న్యాయం చేస్తానని నమ్మకం కల్గించాలి.

5 ఓర్పు,సహనం . ఎప్పుడు కూడా ఉద్రేకానికి లోను కాకూడదు. ఇంటరాగేటర్ ఉద్రేకానికి లోను కావడం, లేక విసుగు అయినట్లుగా కనబడటం చేస్తే, నిందితుడిదే పై చేయి అవుతుంది.

6 ఇంటరాగేటర్‌కు అసభ్యకరమైన అలవాట్లు, తొందరపడటం, కుర్చీలో అసహనంగా కదులుతూ ఉండటం, నత్తిగా మాట్లాడటం, దుర్భాషలాడటం, ఇవన్నీ అతనికే నష్టాన్ని కలుగచేస్తాయి. నిందితుడికి ఇంటరాగేటర్ మీద సదభిప్రాయాన్ని కల్గించలేవు.

7 ఇంటరాగేటర్ ప్రవర్తన, మాటల్లో విశ్వాసం, దయా గుణం, నైతిక బలం ప్రదర్శించాలి. ఇవి లేనప్పుడు నిందితుడికి

అతనిపై గౌరవం కలుగదు.

8 పరిశీలన శక్తి. నేర స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత సాక్షి/ నిందితుడు చెప్పే ప్రతి విషయాన్ని సరిగా పరిశీలించాలి.

9 నిందితుడి బాడీ ల్యాంగ్వేజ్, ముఖ కవళికలను గమనించి, ప్రతిస్పందన గమనించాలి.

10 నిందితుడు మాట్లాడే భాషతో పూర్తిగా పరిచయం ఉండాలి. భాష తెలియకపోతే అది పెద్ద అవరోధం. భాషను తప్పులుగా గాని, అసమర్థతతోగాని మాట్లడితే,నిందితుడికి అది హాస్యాస్పదంగా కనపడవచ్చు.

11 సమాజంలోని వివిధ వర్గాల యొక్క మనస్తత్వాన్ని తెలుసుకొని ఉండాలి. దీని వల్ల ఇంటరాగేషన్‌లో వాస్తవాల్ని తెలుసుకోవడం సులభమవుతుంది.

# విచారణ పద్ధతులు

## ( Techniques of Interrogation )

ఫిర్యాదిని సాక్షిని విచారించడం ఇదివరలో తెలుసుకున్నాం. ఇప్పుడు అనుమానితుణ్ణి/నిందితుణ్ణి ఎలా విచారించాలో తెలుసుకుందాం;

**ఇంటరాగేషన్ ఉద్దేశాలు :**

- నిజం ఏమిటో నిర్ధారించడం;
- అనుమానితుడితో నేరం ఒప్పిచడం ఉద్దేశ్యం కాదు, అనుమానితుడు నిజంగా నేరం చేశాడా లేదా అని తెలుసుకోవడం ముఖ్యం ;
- అనుమానితుడికి సహచరులెవరైనా ఉన్నారా లేదా తెలుసుకొని, వాళ్ళ వివరాలను తెలుసుకోవడం;
- ప్రతి నేరస్థుడి యొక్క పాత్ర ఏమిటో తెలుసుకోవడం (ఉదాహరణకు , ఒకడు గొడ్డలితో నరికి ఉండవచ్చు,మరొకడు రేప్ చేసి ఉండవచ్చు);
- దోచుకున్న సొమ్మును రాబట్టుకోవడం;
- నేరంతో సంబంధం లేని వారిని విచారణ నుండి తొలగించడం;
- నేరానికి సంబంధించిన అన్ని వివరాల్ని క్షుణ్ణంగా తెలుసుకొని , నేరస్థలంలో తాను ఇదివరకే గమనించిన విషయాలతో పోల్చుకోవడం;
- దొంగ సొత్తు ఎక్కడైనా దాచినా గాని, ఎవరి వద్దనైనా ఉంచినా, ఆ వివరాలు తెలుసుకోవడం;
- నిందితులు మరేమైనా నేరాలు చేసి ఉంటే, వాటి గురించి విచారించడం;
- ఇదివరకు జరిగిన నేరాల్లో ఆలాంటి నిందితుల ఊహా చిత్రాలు చెప్పబడి ఉంటే, ఆ నేరాల గురించి వీరిని ప్రశ్నించడం, ఆ నేరం చేసే అవకాశం వీరికి ఉందా అని విచారించడం;
- నేరస్థుని యొక్క Modus operandi (నేరం చేసే విధానం)ని గుర్తించడం;
- దొంగసొత్తు కొనే వారెవరైనా ఉంటే, వారి గురించి సమాచారాన్ని సేకరించడం;
- నేరం చేయడానికి Motive (ఉద్దేశ్యం) ఏమైనా ఉందా అని తెలుసుకోవడం;
- నిందితుడి స్టేట్‌మెంట్ ఆధారంగా నేరానికి సంబంధించిన సాక్ష్యాలు సేకరించడం;

## సిఆర్.పి.సి.ఏమి చెపుతుంది?

సిఆర్పిసి, సెక్షన్ 161 ప్రకారం సాక్షుల్ని, బాధితుల్ని, అనుమానితుల్ని విచారించే అధికారం పోలీసులకు ఉంది. అలా విచారించబడిన వ్యక్తులు తప్పనిసరిగా తమకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు చెప్పాలి. కాని భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కు ప్రకారం తననుతాను దోషిగా నిరూపించుకునే స్టేట్మెంట్ను బలవంతంగా తీసుకోడానికి వీల్లేదు.

సెక్షన్ 163(2) ప్రకారం సాక్షులుగాని, నిందితులుగాని స్వేచ్ఛగా ఇచ్చిన స్టేట్మెంట్ను పోలీసులు నిరాకరించకూడదు.

**ఇంటరాగేషన్‌కి తయారుకావడం:-** కేసు దర్యాప్తు చేసే అధికారి మరియు అతని టీమ్‌లోని సభ్యులు కేసు వివరాలను క్షుణ్ణంగా తెలుసుకొని ఉండాలి.

- నేర స్థలంలో ఎలాంటి భౌతిక సాక్ష్యం లభించినదో తెలిసి ఉండాలి. సాక్ష్యులు ఇదివరకే నేరస్థుల గురించి ఏమైనా ఆచూకీ ఇచ్చారా గమనించాలి. (ఉదాహరణకు, నేరస్తుడు ఎర్రగా, పొడుగ్గా ఉన్నాడనో, శరీరంపై ఫలానా చోట గాయాలు కాని మచ్చలు కాని ఉన్నాయనో కాని చెప్పినపుడు, ఆ వివరాలు నిందితుడిని పోలి ఉన్నాయా లేదా అని గమనించాలి)
- నిందితుడిని ఎలాంటి ప్రశ్నలు వేయాలి  అనే దానిని ముందుగానే ప్రణాళిక తయారుచేసుకోవాలి;
- ఏదో పిచ్చాపాటీగా ప్రశ్నలు వేస్తే, నేరస్థుడు దానిని వెంటనే పసిగట్టి, అవసరమైన సమాచారాన్ని దాచిపెట్టే అవకాశం ఉంది;
- నిందితుడు కూడా తెలివైన వాడే అనే విషయాన్ని మరిచిపోకూడదు;
- Interrogation is a battle of two minds అంటే విచారణ అనేది ఇద్దరు వ్యక్తుల తెలివికి మధ్య పరీక్ష అన్నది మూల సూత్రం. అందు వల్ల ఇంటరాగేషన్‌కు సరైన విధంగా తయారుకావడం చాల ముఖ్యం. లేకుంటే, నిందితుడు, పోలీసును చూసి నవ్వుకునే పరిస్థితి రావచ్చు;
- నేరస్థలంలో నిందితుడు వాడిన భాషను , మాండలిక శైలిలాంటి విషయాల్ని కూడా తెలుసుకుని ఉండాలి.

## ఇంటరాగేషన్‌లో ముఖ్య సూత్రాలు:-

- నిందితుడు / అనుమానితుడు కూడా ఒక మనిషే అన్న విషయాన్ని మరువకూడదు. అతనికి ఉన్న మానవ హక్కుల్ని గౌరవించాలి.
- ఓర్పు , ఆత్మ స్థైర్యాన్ని ఎప్పుడు పోగొట్టుకోకూడదు.
- నిందితునికి అర్థమయ్యే భాషలో విచారిస్తే అతను త్వరగా అర్థం చేసుకుని, సరిగా సమాధానం చెప్పే అవకాశం ఉంది.
- ప్రశ్నలు నిందితునికి అర్థమయ్యేలాగా ఉండాలి. అతని  పరిజ్ఞాన స్థాయికి తగినట్లుగా ఉండాలి.
- I.O. తక్కువగా మాట్లాడాలి, నిందితుడితో ఎక్కువ మాట్లాడించాలి.

- I.O. ఉద్రేకానికి లోను కాకూడదు. శారీరక బెదిరింపులు చేస్తే, ఒక్కొక్కసారి ఫలితాలు శూన్యమయ్యే అవకాశం ఉంటుంది.
- I.O. కు తనను గురించి అన్ని విషయాలు తెలుసు అని, అతనిని తాను నమ్మవచ్చుననే విశ్వాసం కల్గించేలా ప్రవర్తించాలి. ఆ విశ్వాసం కల్గితే, నేరస్థుడు అన్ని విషయాల్ని విశదీకరిస్తాడు.
- కొంత మంది I.O. లు నిందితుణ్ణి బ్లఫ్ చేసి "నిజం చెప్పు, నీ పైన కేసు ఉండదు, సొమ్ము ఎక్కడ దాచావో చెప్పు, అసలు కేసు రిజిస్టర్ చేయలేదు" అని చెప్పి నిజాన్ని రాబడుతుంటారు. ఇది సరైన విధానం కాకున్నా చట్టసమ్మతమే. భారతీయ సాక్ష్య చట్టం సెక్షన్ -29 ప్రకారం నిందితుణ్ణి మభ్యపెట్టి నిజం రాబట్టినా, దాని అంగీకార్యత (admissibility) దెబ్బతినదు.
- నిందితుడి వైఖరి / ధోరణి ఎలా ఉంది తొందరగా పసిగట్టాలి. దానికనుగుణంగా, విచారణ సాగించాలి. (ఉదాహరణకు కొంత మంది నిందితులు అణకువగా ఉండవచ్చు. మరికొంత మంది నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించవచ్చు)
- నిజాన్ని మాత్రమే రాబట్టాలి అనే విషయం మరిచిపోకూడదు.
- ప్రశ్నలు అడిగేటప్పుడు సాధారణమైన మాటతీరు ఉపయోగించాలి. ఉద్రేకంగా హడావుడిగా అడగకూడదు. ఆ ప్రశ్నకు ఏదో ప్రాముఖ్యత ఇచ్చినట్లుగా నిందితుడికి తెలియకూడదు.
- మనకు కావలసిన విషయాన్ని నిందితుడు చెప్పనప్పుడు, రెండు, మూడు విధాలుగా ప్రశ్నలు మార్చి అడగాలి.
- ఉద్రేకంలో చేసిన నేరాల్ని నిందితులు సాధారణంగా తొందరగా అంగీకరిస్తారు. అలాంటి కేసుల్లో ఐ.ఓ. సానుభూతి చూపిస్తూ" అలాంటి పరిస్థితిలో ఎవరైనా అలా చేసే అవకాశం ఉంది, వాడికి ఆ విధమైన శాస్తి కావలసిందే " అని చెప్పడం ద్వారా త్వరగా నిజాన్ని రాబట్టగలరు.
- నేరాన్ని గురించి అనేక వివరాలు అడగాలి. అలా చేసినపుడు , నిందితుడు తనకు తానుగా పరస్పర విరుద్ధమైన మాటలు చెప్పే అవకాశం ఉంది. అప్పుడు నిజాన్ని నిగ్గదీసి అడగవచ్చు.
- ప్రశ్నలు అడిగే సమయంలో నిందితుడికి మనమే సమాచారం అందిచకూడదు. (ఉదాహరణకు ఆ ఇంటో కుక్క కూడా ఉంది కదా , లేదా ఫలానా వ్యక్తిని ఎవరు పొడిచారు అని అడిగితే, ఫలానా ఇంట్లో కుక్క ఉందనీ , ఒక వ్యక్తిని పొడిచారని అనుమానితుడికి తెలుస్తుంది. ఒకవేళ అతడు నిజంగా నిందితుడు కాకపోయినా ,పోలీసు భయానికి ఏదో సమాధానం చెప్పవచ్చు) పై విధమైన ప్రశ్నల్నే లీడింగ్ క్వశ్చన్స్ అంటారు.
- ఇంటరాగేషన్‌లో అనవసరమైన దురుసుతనం చూపకూడదు.
- నిందితుని ఆరోగ్య పరిస్థితి గమనించాలి. ఇంటరాగేషన్ ఒత్తిడిని భరించగలడా లేదా అని తెలుసుకోవడానికై ఏదైన డాక్టర్‌చే పరీక్ష చేయించవచ్చును. గుండెజబ్బులు మొదలైన రోగాలున్నట్లు అనుమానమున్నచో ఇంటరాగేషన్ ఒత్తిడికి మరణించే అవకాశం ఉంది.
- నిందితుడిని అడుగడుగునా అనుమానిస్తున్నామో అనే భావన రానీయకూడదు. అతను చెప్పే విషయాల్లో పరస్పర విరుద్ధాలను గమనించి , దాని ద్వారా అతన్ని ఎదుర్కోవాలి.
- నిందితుడి యొక్క హావభావాల్ని (body language) గమనించాలి.

- నిందితుడికి కేసు విషయమై వైద్య పరీక్ష జరిపి ఉంటే , ఆ పరీక్షా నివేదికను కూడా పరిశీలించి , దానికనుగుణంగా ప్రశ్నించాలి.
- ఇంటరాగేటర్ సాధారణమైన దుస్తులు ధరించి ఉండాలి.
- నిందితుడు ఏదైనా విషయం చెప్పినపుడు, అందులోని నిజానిజాల్ని వెరిఫై చేయడానికి మరొక టీమ్ సభ్యుడు ఉండాలి. (ఉదాహరణకు నేను నేరం జరిగిన రోజున పలానా చోటు ఉన్నాను అని అన్నప్పుడు, ఆ విషయాన్ని నిందితుడికి తెలియకుండా వెరిఫై చేసే ఏర్పాటు ఉండాలి.
- ఒక్కొక్కసారి నిందితుడి సెంటిమెంట్‌ను గుర్తించి మాట్లాడవచ్చు. (ఉదాహరణకు, నువ్వు ఎన్ని నైతిక సూత్రాలు ఉల్లంఘించావు? లేదా, నీకు జైలు శిక్ష పడితే నీ భార్యా, పిల్లలకు పట్టే గతి ఏమిటో ఆలోచించు లాంటి ప్రశ్నలను ఇంటరాగేషన్‌లో ఉపయోగించవచ్చు.
- నిందితుడు గతంలో ఏ నేరమూ చేయలేదని చెప్పవచ్చు. నిందితుడికి నేరచరిత్ర ఇదివరకే ఉన్నదని అనుమానం వస్తే అతని వేలిముద్రలను వెంటనే పరీక్షించాలి. వేలిముద్రలు కంప్యూటీకరణ కావడం వల్ల ఈ పని త్వరగా చేయవచ్చు. ఒక్కొక్కసారి ఐ.ఓ. “నేరస్థలంలోని వేలిముద్ర నీ వేలిముద్రతో సరిపోయింది (match)” అని చెప్పడం ద్వారా నిజాన్ని రాబట్టగలడు.
- కొన్ని సందర్భాల్లో ఇంటరాగేటర్ చాల సూటిగా తనకు అంతా తెలుసునని, తగిన సాక్ష్యాలు లభించాయని చెప్పడం ద్వారా నిజాన్ని రాబట్టవచ్చు.
- ఒక్కొక్కసారి నిందితుడికి ఇష్టమైన భోజనం పెట్టించి , నువ్వు ఇలాంటి పని చేసి ఉండవలసింది కాదు అని చెప్పడం ద్వారా కూడా నిజాన్ని రాబట్టవచ్చు.
- ఇంటరాగేషన్ గదిలో మంచి గాలి, వెలుతురు ఉండాలి. నిందితుడి ముఖకవళికలు మరియు బాడీ ల్యాంగ్వేజ్‌ను గమనించగలిగి ఉండాలి.
- టెలిఫోన్, టి.వి. లాంటి అవరోధాలు ఉండకూడదు.
- ఇద్దరు,ముగ్గురుఇంటరాగేటర్స్ ఉన్నప్పుడు,నేరస్థుడు చెప్పిన వివరాలనుతెలుసుకొని, అదేపద్ధతిలో ఇంటరాగేట్ చేయాలి.
- నిందితుడు నేరం ఒప్పుకున్న పక్షంలో , నేరస్థలం యొక్క వివరాలను అడిగి తెలుసుకుని , అవసరమైతే , నేరస్థలం దగ్గరకు తీసుకొని వెళ్లి ఎలా నేరం చేయబడిందో నిర్ధారించుకోవాలి. నేరస్థలం దగ్గరకు నిందితుడే తీసుకొని వెళ్లాలి. అంతేకాని ఇంటరాగేటర్ లీడ్ చేయకూడదు.
- seasoned criminals, అనగా చేయితిరిగిన నేరగాళ్లు ఐ.ఓ.లను తప్పుదోవ పట్టించగలరు. ఒక్కోసారి నేరం చేయకున్నా అమాయకులైన వ్యాపారస్థులను రిసీవర్‌లుగా చూపించిన సందర్భాలున్నాయి. ఐ.ఓ.లు అమాయకులైన వారిపై వత్తిడి చేయకుండ జాగ్రత్తపడాలి.
- ఇంటరాగేషన్ అనగా హింసించడం కాదు. ఇంటరాగేషన్ అన్నది ఒక కళ. ఇది తెలియని వాళ్లు హింసించడం చేస్తారు.

- బాల నేరస్థుల్ని విచారించేటప్పుడు దయ, జాలి చూపించి, సరైన ఆహార , పానీయాలు ఇవ్వాలి.
- మహిళా నిందితుల్ని విచారించేటప్పుడు, మహిళా పోలీసు ద్వారానే విచారణ జరగాలి.
- ఇంటరాగేటర్ అలసిపోయినట్లు , ఉత్సాహం కోల్పోయినట్లు అపరాధి గ్రహిస్తే , అతనిదే పై చేయి అవుతుంది. అందువల్ల నిరుత్సాహం మన మాటల్లో , పవర్తనలో తెలియకూడదు.
- ఇంటరాగేటర్ మతపరమైన , రాజకీయ పరమైన లేదా వర్గ సంబంధమైన ఎటువంటి అపోహలు ఉంచుకోకూడదు. (ఉదాహరణకు , వీడు ఫలానా వర్గానికి చెందిన వాడు కాబట్టి, తప్పకుండా చేసే ఉంటాడు అనే నిర్ధారణకు రాకూడదు) నిష్పక్షపాత బుద్ధితో ఆలోచించాలి.
- ఇంటరాగేటర్‌కు మంచి జ్ఞాపక శక్తి ఉండాలి. విచారణ సందర్భంలో నిందితుడుచెప్పిన ప్రతి విషయాన్ని కూడా గుర్తుంచుకొని , దానికి తగినట్లుగా ప్రశ్నలు అడుగుతూ ఉండాలి. అవసరమైతే , నిందితుడికి తెలియకుండా టేప్ రికార్డ్ చేసి , దానిని మరీ వినడం ద్వారా అన్ని విషయాలు గమనించవచ్చు.
- నిందితుడికి ఎదురుగా పెద్దగా నోట్స్ తీసుకుంటే , అది సరైన అభిప్రాయాన్ని కల్గించదు. నిందితుడికి మనపై తక్కువ అభిప్రాయం ఏర్పడుతుంది. ఒకవేళ నోట్ చేసుకున్నా టూకీగా నోట్ చేసుకోవాలి. లేదా ఒకరు ఎదురుగా కూర్చొని ప్రశ్నిస్తూ ఉంటే , మరొకరు ప్రక్కన ఉండి టూకీగా నోట్ చేసుకోవాలి.
- ఒక్కొక్కసారి నిందితుడికి భరోసా ఇవ్వవలసి ఉంటుంది. ఈ నిజం ఒప్పుకున్నా కూడా కోర్టులో ఉరిశిక్ష, యావజ్జీవ శిక్ష పడదు అని తెలియచేయాలి. కాని అబద్ధపు హామీలు ఇవ్వకూడదు.
- నలుగురైదుగురు నిందితుల్ని విచారించేటప్పుడు , వాళ్ళు ఒకరినొకరు కలువకుండా, వేర్వేరుగా ఉంచాలి.లేకుంటే , ఇన్వెస్టింగ్ బృందం ఎలా తమ ప్రణాళికను చర్చించుకుంటారో, అలాగే నిందితులు కూడా తాము ఏమి చెప్పాలి లనే విషయాన్ని చర్చించుకోవచ్చు. ఒకడు చెప్పిన విషయాన్ని మరొకడికి అనవసరంగా లీడింగ్ క్వెశ్చన్ ద్వారా అందించకూడదు.
- మానసికంగా బలహీనులైన నిందితుల్ని విచారించేటప్పుడు వారి స్నేహితుల, బంధువుల యొక్క సహకారాన్ని తీసుకోవచ్చు. వారి సమక్షంలో నిందితుడు తన తప్పును గ్రహించి ఒప్పుకునే అవకాశం ఉంటుంది.
- ఇంటరాగేటర్లు ఒక టీమ్‌గా ఉన్నపుడు వారు నిందితుని ముందు పరస్పరం మాట్లాడుకోకూడదు. నిందితుడు చెప్పిన విషయాన్ని చర్చించకూడదు. ప్రక్కగదిలోకి వెళ్ళి మాట్లాడుకోవాలి. ఏఏ ప్రశ్నలు వేయాలి అనే విషయం కూడా బయట చర్చించుకోవాలి.

# నిందితుడి విచారణ - వినడం కూడా ఒక కళే
## (Examination of Accused - Listening Skills)

వినడంలో మామూలుగా మూడు విధాలు:

1. **ఖండించడం కోసం వినడం** : ఎదుటి వాడిని తన వాద పటిమతో ఓడించాలనే ఉద్దేశ్యంతో ముందుగా అతడు చెప్పింది విని, దానిని ఖండించడం. తమ ప్రాధాన్యతను నిలబెట్టుకోవడానికి, తమ మాటను నెగ్గించుకోవడానికి వినే పద్ధతి ఇది. మనం విన్నట్లుగా భావిస్తూ ఉంటాం కాని , ఎదుటి వాడి మాటల్లో తప్పులు వెతకడం, వెంటనే మన మాట నిరూపించుకోవడం ముఖ్యోద్దేశంగా ఉంటుంది.

2. **శ్రద్ధగా వినడం** :- దీనిలో ఎదుటి వాడిని అర్థం చేసుకోవడానికి నిజమైన శ్రద్ధతోవింటాం. ఎదుటి వాడు చెప్పిన విషయాన్ని వినడం వరకు సరే, కాని అతను చెప్పిన దానిలో నిజానిజాలు విచారించం (Verify).

3. **Active or Reflective listening** :- పోలీసులకు కావలసిన నైపుణ్యం ఇదే. ఈ ప్రక్రియలో మనం ఎదుటి వాడు చెప్పిన విషయాన్ని శ్రద్ధగా వినడమే కాకుండా , ఎదుటి వాడి మనస్సులో నిజంగా ఉన్న విషయాన్ని గమనిస్తాం. అతను చెప్పిన మాటల్లో నిజానిజాల్ని తెలుసుకొని , దానికి అనుగుణంగా మనం వాదన చేస్తాం. ఎదుటి వాడు చెప్పిన మాటల్ని సరిగా అవగాహన చేసుకున్నామా లేదా అని కూడా మనలో మనమే తర్కించుకొని , ఎదుటి వాడికి రెస్పాండ్ కావడం ఇందులో ముఖ్యమైన విషయం.

### వినడంలో చిట్కాలు :-

1 వినాలనే ఆసక్తి పెంచుకోవడం. వినడం ఒక గొప్ప కళ. శ్రద్ధగా వింటూ, మనకు కావలసిన విషయం అంతా ఎదుటి వాడే చెప్పేటట్లుగా చేయడం.

2 మన మాట నిలిపివేయాలి;

3 మనం జాగ్రత్తగా వింటున్నాం అనే అభిప్రాయాన్ని ఎదుటి వాడికి కల్గించాలి. ఒక విషయం సరిగ్గా అర్థం కానప్పుడు, మరీ ప్రశ్నించి విషయం తెలుసుకోవాలి;

4 ఎలాంటి అవరోధాలు లేకుండా చూసుకోవాలి. విచారణ సమయంలో టి.వి. శబ్దాలు, మనుష్యుల రాకపోకలు, మెసేజస్ చదవడం, టెలిఫోన్ కాల్స్ లాంటి అవరోధాలు లేకుండా చూసుకోవాలి;

5 ఎదుటి వాడి దృష్టి కోణాన్ని కూడా పరిగణించడం అలవాటు చేసుకోవాలి. నిందితడు ముఖ్యంగా ఏదైన బాధాకరమైన విషయం చెపుతున్నప్పుడు, నేరాన్ని అతని దృష్టి కోణం నుండి కూడా గమనించాలి;

6 ఎక్కువ భాగము మాట్లాడే అవకాశం ఎదుటి వాడికి ఇవ్వాలి. ప్రశ్నలకే ఎక్కువ కాలం కేటాయించకూడదు. 70 శాతం వినడం, 30 శాతం మాట్లాడటం చేయాలి;

7 ఎదుటి వాడు ఏదైనా చెపుతున్నప్పుడు మధ్యలో ఆపవలసిన అవసరం లేదు . ఎదుటి వాడు చెప్పిన విషయం పూర్తయిన తరువాత, అడగవచ్చు;

8 Active listening చాల అవసరం. మనం విని అర్థం చేసుకోవడమే కాకుండా, విని అర్థం చేసుకునేట్లుగా ఎదుటి వాడికి కూడ తెలియాలి. ఎదుటి వాడు చెప్పే ప్రతి మాటను మనం గమనించి, అర్థం చేసుకుంటున్నట్లుగా అతనికి తెలియాలి;

9 ఎదుటి వ్యక్తి హావభావాలు, ముఖ కవళికలు అర్థం చేసుకోవడం నేర్చుకోవాలి. దీనినే ఇంగ్లీష్‌లో "Body Language" అని అంటారు. ఒక వ్యక్తి మాట్లాడుతూ ఎంత విషయం అయితే తెలియచేస్తాడో, తన హావభావాలతో కూడా అంతే విషయాన్ని వ్యక్తపరుస్తాడు. ఉదాహరణకు , నోటితో నవ్వి, నొసటితో వెక్కిరించడం అనే సామెత.

10 నీ స్వంత ఎమోషన్స్‌ను గమనిస్తూ ఉండాలి. ఎదుటి వాడు చెప్పే విషయం మనలో అనేక భావాల్ని రేకెత్తించవచ్చు,

11 మన భావాలు ఎదుటి వాడికి తెలియకుండా జాగ్రత్త పడాలి. కోపం, ఉద్రేకంలాంటి పరిస్థితులకు లోనైతే, ఎదుటి వాడు చెప్పే విషయాన్ని మనం కొంత గమనించకుండా పోవచ్చు;

12 వివిధ రకాల ప్రశ్నల్ని తయారుచేసుకొని అడగాలి. అనుమానం నివృత్తి చేయమని, ఇంకా సరిగా వివరించమని అడగటం ద్వారా ఎదుటి వాడితో ఎక్కువుగా మాట్లాడించవచ్చు. చెప్పిన విషయాన్ని సరిగా అర్థం చేసుకోవచ్చు;


13 Ask open ended questions అవును, కాదు అనే జవాబులు ఇవ్వగలిగే ప్రశ్నల్ని అడగకూడదు. అడిగే ప్రశ్నలకు అవును, కాదు అనే పద్ధతి ద్వారా కాకుండా, ఏదో ఒక వివరణ ఇవ్వవలసిన ప్రశ్నల్ని అడగాలి. ఉదాహరణకు , నువ్వు అక్కడకు వెళ్ళావా, లేదా అని అడిగితే అవునో, కాదో అనే సమాధానం వస్తుంది. అయితే ఈ పని నువ్వు ఎలా చేశావో వివరించు అంటే, అతను ఏదో ఒకటి వివరించవలసిన పని వస్తుంది. ఎదుటి వాడితో ఎక్కువ మాట్లాడించడం ఇందులోని ముఖ్యోద్దేశ్యం.

# ఇంటరాగేషన్ ప్రణాళిక

## ( The plan of interrogation )

నేరస్థుల విచారణలో గుర్తుంచుకోవలసిన విషయాల్ని ఇది వరకు తెలుసుకున్నాం. ఇంటరాగేషన్ ఇద్దరి వ్యక్తుల తెలివికి జరిగే పోటీ అని కూడ తెలుసుకున్నాం. ఈ ఇంటరాగేషన్ ఒక పద్ధతి ప్రకారం నిర్మించుకోవడం చాల అవసరం. ఇంటరాగేషన్ ప్రణాళిక బాగా ఉంటే , సరైనటువంటి ఫలితాలు వస్తాయి.

**ఇంటరాగేషన్ ప్రణాళిక** : ఇంటరాగేషన్‌లో ఉన్న అయిదు ముఖ్య భాగాల్ని ఈ క్రింది మోడల్‌లో తెలుసుకోవచ్చు.




ఇంటరాగేషన్‌లో ఉన్న వివిధ స్థాయిల్ని పై చిత్రం వివరిస్తుంది.

మొదటి మెట్టు: Preparation & Planning : ఇంటరాగేషన్‌కు తయారు కావడం. ఇంటరాగేషన్‌కు ముందు కేసుకు సంబంధించిన విషయాల్ని నిందితుడికి సంబంధించిన వ్యక్తిగత విషయాల్ని ఎలా తెలుసుకోవాలి అనే విషయం ఇంతకు ముందు తెలుసుకున్నాం. ఆ సూత్రాలన్నీ ఇక్కడ గుర్తుంచుకోవాలి. ఇంటరాగేషన్ యొక్క ఫలితం అంతా ప్రిపరేషన్ పై ఆధారపడి ఉంటుంది. ఇంటరాగేషన్ యొక్క లక్ష్యాల్ని, ఉద్దేశ్యాల్ని (Aims and Objectives) సరిగా నోట్ చేసుకోవాలి.

ఇంటరాగేషన్ స్థలం, సమయం ఎంచుకోవాలి. ఎలాంటి అవరోధాలు లేకుండా చూసుకోవాలి. ఇంటరాగేషన్‌ను ఒక టీమ్ వారు చేస్తూ ఉంటే, ఎవరెవరి పాత్ర ఏమిటని ముందుగా నిర్ధారించుకోవాలి. ఎవరెవరు ఎలాంటి వైఖరి పాటించాలి అన్న దానిని కూడా ముందే ఆలోచించాలి. ఉదా :- ఒకరు దురుసుగా భయపెట్టినట్లుగ ఉండవచ్చు. ఇంకొకరు సానుభూతి చూపవచ్చు.

రెండవ మెట్టు: Engage & Explain : ముక్కు, మొఖం తెలియని ఒక వ్యక్తిని మాటల్లోకి దింపడం, అతని చేత మాట్లాడించడం సులభమైన పనేమి కాదు. అందువల్ల విషయాన్ని ఏ విధంగా ప్రస్తావించాలి, ఎలాంటి ప్రశ్నల ద్వారా

మాటల్లోకి దింపాలి అని ముందుగానే ఆలోచించుకోవాలి. ఇంటరాగేటర్ మాట్లాడిన మొట్టమొదటి మాటలే నిందితుడిపై ప్రభావాన్ని కలుగచేస్తాయి. ఇంటరాగేటర్ గురించి మంచి అభిప్రాయమో, చెడు అభిప్రాయమో కలిగేటట్లుగా చేస్తాయి. గౌరవ భావం, అగౌరవ భావం కలిగేటట్లు చేస్తాయి. అలాగే విశ్వాసం కల్గించడం లేదా దూరంగా ఉంచడం కూడా జరుగవచ్చు. కాబట్టి ఇది వరకు చెప్పిన ఇంటర్వ్యూ సూత్రాలను గుర్తు పెట్టుకుని, వ్యక్తికి అనుగుణంగా కఠినంగా వ్యవహరించడమో, సానుభూతి చూపడమో లాంటి వైఖరి అవలంభించాలి.

**మూడవ మెట్టు** : Account, Clarification & Challenge : ఈ దశలో ఇంటరాగేటర్ కేసుకు సంబంధించిన అన్ని విషయాలను కూడా రాబట్టగలిగి ఉండాలి. అతను చెప్పే విషయాలపై, తనకు కల్గిన సందేహాల్ని మళ్ళీ ప్రశ్నలు అడగటం ద్వారా నివృత్తి చేసుకోవాలి. అవసరమైతే మరొక టీమ్ మెంబరు నేరస్థుడు చెప్పిన విషయాల్ని ఫీల్డ్‌లో వెరిఫై చేసి, నిజానిజాల్ని తెలుసుకోవాలి. నేరస్థుడు బుద్ధిపూర్వకంగా అబద్ధం చెపుతున్నప్పుడు, విషయాల్ని సరిగా జ్ఞాపకం చేసుకునేటట్లు ప్రోత్సాహం కల్గించాలి. మొట్టమొదటగా నేరస్థుడు తాను చెప్పదలచుకున్న దానిని నిరాటంకంగా (Un-interrupted) చెప్పేటట్లుగా చూసుకోవాలి. అతను చెప్పిన విషయాలపై సందేహ నివృత్తి (Clarification) చేసుకోవాలి. నిందితుడు అబద్ధం చెపుతున్నట్లుగా తెలిసినపుడు, అతని అబద్ధాన్ని ఎత్తి చూపడంలో దూషించడం మొదలైనవి పని చేయకపోవచ్చు. Problem solving approach (అంటే సమస్యను పరిష్కరించే వైఖరిని) అలవాటు చేసుకోవాలి. అంటే నిందితుడు నిజం చెప్పడం ద్వారా అతనికే మేలు జరుగుతుందని అతనికి వివరించి, అతను ఏ కారణం వల్ల అబద్ధం చెపుతున్నాడో, ఆ కారణాన్ని కూడ అర్థం చేసుకుని, అతని ద్వారా నిజం రాబట్టాలి.

**నాలుగవ మెట్టు**: Closure : ఈ దశలో నిదితుడి వాంగ్మూలం మొత్తాన్ని అతనికి వివరించి, అతనితో నిర్ధారణ చేసుకోవాలి. నిందితుడి నుండి మరి ఏ సమాచారం అవసరం లేదనుకొన్నప్పుడు ఇంటరాగేషన్‌ను ముగించవచ్చును. ఇంటరాగేషన్ అయిపోయిన తరువాత కూడా కొంత సమయాన్ని నిందితుడితో గడపడం ద్వారా మంచి భావం ఏర్పడే అవకాశం ఉంది. వ్యక్తిగతంగా కూడా అతనికి భరోసా ఇవ్వడం ద్వారా, వ్యక్తిగత సలహాలివ్వడం ద్వారా కూడా అతనిలో మంచి భావం కలుగచేయవచ్చు.

**అయిదవ మెట్టు**: Evaluation : మన లక్ష్యాలు, ఉద్దేశ్యాలను (Aims and objectives) సాధించామా, లేదా అని ఇందులో టీమ్ సభ్యులందరూ విచారించుకోవాలి. నిందితుడు చెప్పిన సమాధానం ఆధారంగా, తరువాతి కార్యక్రమం ఏమిటి అన్న విషయాన్ని కూడా నిర్ధారించుకోవాలి. నిందితుడు చెప్పిన సమాచారం, అతని హావభావాలు (Body language) మొదలైన అన్నింటిని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

# పోలీసు కంట్రోల్ రూమ్ (పి.సి.ఆర్)

## ( Police Control Room )

పోలీసు కంట్రోల్ రూమ్ ( పి.సి.ఆర్.) అన్ని ముఖ్య పట్టణాల్లో ఉంటుంది. ఇది పౌరులకు ఒక ముఖ్య సదుపాయం. 100 నంబరు అంటే తెలియని వారు ఉండరు. ఎలాంటి విషయాన్ని అయినా, ఎప్పుడైనా పోలీసులకు తెలియచేయడానికి ఈ నంబరు ఉపయోగపడుతుంది. పోలీసు కంట్రోల్ రూమ్ వ్యవస్థ ఎలా ఉంటుందో తెలుసుకుందాం.

పోలీసు కంట్రోల్ రూమ్‌లో ముఖ్యంగా మూడు విధాల పనులు జరుగుతాయి.

- ప్రజల నుండి టెలిఫోన్ల ద్వారా కంప్లయింట్లు స్వీకరించడం
- సంబంధిత పోలీసు స్టేషన్‌ల అధికారులకు తెలియచేయడం
- దానిపై తీసుకుంటున్న చర్యను సమీక్షించడం

ఇదీ ప్రాథమిక స్థాయిలో కంట్రోల్ రూమ్‌లో జరిగే పని. ఎవరైన ఒక వ్యక్తి తన ఇంట్లో దొంగతనం జరిగిందని గాని లేదా, తాను ఉన్న ప్రాంతంలో ఎవరో దొంగసారా కాస్తున్నారని కాని పి.సి.ఆర్.కు చెప్పినపుడు, ఆ వివరాలను నోట్ చేసుకుని, సంబంధిత పోలీసు స్టేషన్‌కు లేదా అధికారులకు తెలియచేయడం జరుగుతుంది. ఇది సామాన్యంగా కంట్రోల్ రూమ్ ఇన్‌ఛార్జ్ ఆఫీసర్ నిర్వహిస్తాడు. ఒక నేర సమాచారం పోలీసు స్టేషన్‌కు అందిన తరువాత, దానిపై ఎలాంటి స్పందన పోలీసు స్టేషన్ నుంచి లభించిందీ, సంఘటన స్థలానికి వెంటనే వెళ్ళారా లేదా అని మానిటర్ చేస్తారు. స్టేషన్ వారు వెళ్ళి పరిస్థితిని అదుపులో పెట్టిన తర్వాత పి.సి.ఆర్. పాత్ర ముగుస్తుంది.

పి.సి.ఆర్. ఆధీనంలో కొన్ని పెట్రోలింగ్ వెహికల్స్ అంటే గస్తీ వాహనాలుంటాయి. ఏదైన ప్రాంతంలో చిన్న, చిన్న తగాదాలు జరుగుతున్నప్పుడు కాని, ఉదాహరణకు తాగి కొట్టుకొంటున్న సందర్భాల్లో, సినిమా హాళ్ళ దగ్గర అల్లర్లు జరిగే సందర్భాల్లో, పి.సి.ఆర్.లో ఉన్న పెట్రోలింగ్ వాహనాలను ఆ ప్రాంతానికి పంపి, ఆ సంఘటనను అదుపులోకి తెస్తారు.

### రెడ్ అలర్ట్ :

కొన్ని సందర్భాల్లో గస్తీ వాహనాల్ని డైరక్టు చేయడం ద్వారా నగర పరిధిలో తిరిగే అనుమానాస్పదంగా తిరిగే వాహనాల్ని ఆపడం, అనుమానితుల్ని చెక్ చేయడం లాంటివి పి.సి.ఆర్. నిర్వహిస్తుంది. నగర పరిధుల్లో తిరుగుతున్న వాహనాల్ని ఆపి సోదా చేయడం "రోడ్ బ్లాక్ మరియు చెకింగ్" అంటారు. ఒక నేరస్థుడు ఏదైన తీవ్రమైన నేరం చేసి, వాహనం పై పరారవుతున్నాడని సమాచారం వచ్చినపుడు, కంట్రోల్ రూమ్ వారు అన్ని పోలీసు స్టేషన్లకు రెడ్ అలర్ట్ అనే సిగ్నల్ ఇస్తారు. అంటే అన్ని స్టేషన్లలో ఉన్న వారందరూ అదే పనిపై ఉద్యుక్తులై, నేరస్థుడిని పట్టుకోవాలి అని అర్థం. రెడ్ అలర్ట్ సిగ్నల్ వచ్చిన వెంటనే ఆయా పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఉన్న అధికారులు రోడ్లపైకి వెళ్ళి తమకు వచ్చిన సమాచారం మేరకు గస్తీ తిరిగి, వాహనాలు ఆపడం ద్వారా నిందితుడిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తారు. చాల సందర్భాల్లో రెడ్ అలర్ట్ మంచి ఫలితాలను ఇస్తుంది. దీనివల్ల నేరస్థులు అప్పటికప్పుడు పట్టుబడే అవకాశం ఉంది.

### శాంతి భద్రతల సంఘటన (Law and -order event) :

పట్టణ ప్రాంతాల్లో అనేక రాజకీయ సమావేశాలు, ఆందోళనలు, బంద్, హర్తాళ్లు మొదలైనవి నిర్వహింపబడుతూ ఉంటాయి. ఇలాంటి సందర్భాల్లో కంట్రోల్ రూమ్ పాత్ర చాల ముఖ్యం. కంట్రోల్ రూమ్‌కు సంబంధించిన గస్తీ వాహనం సాధారణంగా ఈ సభల వద్ద నిఘా కొరకై ఉంచబడుతుంది. ర్యాలీలు, ఆందోళనలు ఉంటే, వాటి వెంబడి గస్తీ వాహనం తప్పకుండా ఉంటుంది. గుంపులో ఉన్న వ్యక్తులను, వారి కదలికలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ ఇన్‌ఛార్జ్ ఆఫీసర్‌కు సమాచారాన్ని అందిస్తూ ఉంటుంది.

గస్తీ వాహనాల్లో కానిస్టేబుళ్ళు కూర్చొని తిరిగినంత మాత్రాన అన్ని విధాల శాంతి భద్రతల నిర్వహణ సాధ్యపడదు. గస్తీ వాహనాల్లో కేవలం ఇద్దరు, ముగ్గురు కానిస్టేబుళ్ళు మాత్రమే ఉంటారు. వారు విషయాన్ని గమనించడం, విషయ తీవ్రతను అంచనా వేసి, కంట్రోల్ రూమ్‌కు తెలపడం చేస్తారు. కంట్రోల్ రూమ్ అధికారి వెంటనే సీనియర్ ఆఫీసర్లకు తెలియపరిచి, అవసరమైన అదనపు బలగాల్ని ఆ స్థానానికి పంపడం చేస్తారు.

శాంతి భద్రతల సమస్యలు వచ్చినపుడు ప్రతి క్షణం ఏదో ఒక కొత్త సమస్య తలెత్తుతూ ఉంటుంది. వాటన్నింటిని పోలీసులు ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్‌కు తెలియచేస్తూ ఉంటారు. కంట్రోల్ రూమ్, సీనియర్ అధికారులకు తెలియచేయడంతోపాటు ఆ సంఘటన మొత్తాన్ని మానిటర్ చేస్తూ అవసరమైన సూచనల్ని అందచేస్తూ ఉంటుంది.

### సాధారణ సమయాలు :

సాధారణ సమయాల్లో ప్రజల నుండి వచ్చే అనేక విధాలైన ప్రశ్నలకు కంట్రోల్ రూమ్ సమాధానం చెపుతూ ఉంటుంది. ప్రజలు చాల విషయాల్లో పి.సి.ఆర్.కు ఫోన్లు చేస్తూ ఉంటారు. ఉదాహరణకు ఒక నేరాన్ని ఏ పోలీసు స్టేషన్‌లో రిపోర్టు చేయాలి అని అడగటం, ఇంటి నుండి పిల్లలు కాని, ఇతర వ్యక్తులు గాని తప్పిపోయిన కేసుల్లాంటివి పి.సి.ఆర్.కు తెలుపుతూ ఉంటారు. ఫలాన ప్రాంతంలో ఈవ్‌టీజింగ్ జరుగుతుందనో, నాటుసారా అమ్ముతున్నారనో ఫోన్లు కోకొల్లలుగా పి.సి.ఆర్.కు వస్తూంటాయి.

### స్టేషన్ల మధ్య సమన్వయం :

పి.సి.ఆర్., వివిధ పోలీసు స్టేషన్ల నుండి వచ్చే మెసేజ్‌లను కూడ స్వీకరిస్తుంది. ఉదాహరణకు ఒక స్టేషన్ ప్రాంతంలో బాయ్ మిస్సింగ్ / ఛైల్డ్ మిస్సింగ్ / స్నాచింగ్‌లాంటి ఫిర్యాదులు వస్తే , ఆ వివరాలన్నింటిని స్వీకరించి, అన్ని పోలీసు స్టేషన్లకు వైర్‌లెస్ మెసేజ్ ద్వారా వార్త పంపుతుంది. వైర్‌లెస్ మెసేజ్ అంటే వ్రాతపూర్వకంగానే కాదు. అన్ని స్టేషన్లకు వినపడేటట్లుగా మౌఖికంగా సమాచారాన్ని పంపుతుంది. దీని వల్ల స్టేషన్ పరిధిలోని అందరి పి.సి.లకు కూడ విషయం యొక్క తీవ్రత తెలిసి, వారు వెంటనే తగు చర్య తీసుకోవడానికి వీలవుతుంది.

### స్పందనా సమయం (Response time) :

సమాచారం వచ్చిన వెంటనే ఎంత కాలవ్యవధిలో పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకుంటారో ఆ కాలవ్యవధిని

స్పందనా సమయం అంటారు. ఈ సమయం మనకున్న వనరులపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు స్టేషన్‌లో జీపు, మరేదైనా వాహనం, ఉన్నప్పుడు త్వరగా వెళ్ళవచ్చు. ఇవి లేనపుడు పోలీసులు చొరవతీసుకొని పబ్లిక్ వాహనాల ద్వారా వీలైనంత త్వరలో సంఘటనా స్థలాన్ని చేరుకోవాలి, అంతేకాని వాహనం లేదని ఊరక కూర్చోకూడదు.

సమాచారం అందిన తర్వాత పోలీసులు ఎంత త్వరగా నేరస్థలానికి చేరుతున్నారు అన్నది పోలీసుల పని తీరుకు, నిబద్ధతకు (Commitment) కొలబద్దలాంటిది. ఎంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్ళితే అంత మంచి ఫలితాలు వస్తాయి. నేరస్థుల ఆచూకీ తెలియడం, లేదా సంఘటనను సకాలంలో శాంతింప చేయడం. చిన్న సమస్యలు పెద్ద సమస్యలుగా మారకుండ నివారించడం వీలవుతుంది.

(తీవ్రవాద సమస్య ఉన్న అటవీప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం సంఘటనా స్థలానికి వెళ్ళే ముందు సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇవి పట్టణ పి.సి.ఆర్. పరిధిలోకి రావు . కావున పి.సి.ఆర్. నియమాలు అక్కడ వర్తించవు.)

పట్టణంలో జరిగే ప్రతి చర్యను తెలుసుకోవడానికి పి.సి.ఆర్. అన్నది గుండెకాయలాంటిది. కంట్రోల్ రూమ్ పని మెత్తం సారాంశాన్ని ఈ విధంగా చెప్పవచ్చు:

| Information collection | Dissemination | Monitor | Directing Operations |
|---|---|---|---|
| సమాచార స్వీకరణ | సమాచారం విస్తరింపచేయడం అంటే అన్ని పోలీసు స్టేషన్లకు తెలియచేయడం | చర్యల్ని సమీక్షించడం | తగిన ఉత్తర్వులు జారీ చేయడం |

# గుంపుల ప్రవర్తన

## ( Understanding Group and Crowd Behaviour )

### ఉపోద్ఘాతము :

(Man is a gregarious / social animal) మనిషి సంఘ జీవి. అందువల్లే సాధారణంగా మనుషులు వివిధ సందర్భాలలో గుమికూడుతూ ఉంటారు. (ఉదా : మార్కెట్లలోను, రోడ్డుజంక్షనులలోను, బస్టాండులలోను, ఉత్సవములలోను, క్రీడోత్సవాలలో). ఇటువంటి గుంపుల వలన పోలీసువారికి సామాన్యంగా శాంతిభద్రతల సమస్య ఉండదు.

### శాంతి భద్రతలకు ముప్పువాటిల్లే గుంపు:

కార్మికులు, ప్రతిపక్ష పార్టీలు, విద్యార్థులు, రైతు కూలీలు, కమ్యూనిస్టు పార్టీలు, వాటి అనుబంధ సంస్థలు వారి సమస్యలపై గుమికూడి ఆందోళన జరుపుతున్నప్పుడు , రాజకీయ సమావేశాలు జరుగుతున్నప్పుడు , శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లులాగున ప్రవర్తించవచ్చు. ఇటువంటి సమయములలో పోలీసువారి జోక్యం అవసరము.

### నిర్వచనము :

గుంపు Group : అనగా గుమికూడిన జనం . వీరికి ఒక నాయకుడు అంటూ ఉండడు. ఎవరు ఇష్టం వచ్చినట్లు వారు వ్యక్తిగతంగా ఆలోచిస్తూ వుంటారే తప్ప కలసికట్టుగా ఆలోచించరు.

క్రౌడు Crowd : అనగా జనసమూహము అనేక మంది జనము ఒకే చోట గుమికూడటం అందరి దృష్టి ఒకే ఉద్దేశ్యం పై కేంద్రీకరింపబడి వుంటుంది. దీనికి సాధారణంగా నాయకులు ఉంటారు.

మూక Mob : అనగా జన సమూహం అదుపు తప్పినప్పుడు మూకగా ఏర్పడుతుంది . వీరు సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడే అవకాశం ఉంది.

"A Disorderly Crowd will become a mob"

ఉదా :-

బహిరంగ సమావేశములో పాల్గొన్న జనము లేదా ఒక ఫుట్‌బాల్ మ్యాచ్‌లో లేదా ఒక వూరేగింపులో పాల్గొన్న జనము. ఓ గుంపుగా మారే అవకాశము వుంది. ఉదా : రోడ్డు ఆక్సిడెంటు జరగగానే బస్సుపై లేక లారిపై దాడి చేయడం.

ప్రజలకు భారత రాజ్యాంగము ప్రకారము సమావేశమయ్యే హక్కు :-

భారత రాజ్యాంగములోని ఆర్టికల్ - 19 (1) (బి) ప్రకారము పౌరులందరికి శాంతియుతంగా , ఆయుధాలు లేకుండ సమావేశమయ్యే హక్కుంది. సమావేశమయ్యే హక్కులోనే సభలు, ఊరేగింపులు జరుపుకొనే హక్కు కూడ వుంది.

పై ఆర్టికల్ ప్రకారము సమావేశమయ్యే హక్కు సంపూర్ణముగా ఇవ్వబడలేదు.

అందులో రెండు షరతులున్నాయి.

(1) సమావేశము శాంతియుతముగా ఉండాలి.
(2) ఆయుధాలు ధరించి సమావేశమవ్వకూడదు.

ఈ షరతులు పాటించక పోయినట్లయితే రాజ్యాంగము ప్రకారం సమావేశమయ్యే హక్కు పొందలేదు.

క్రౌడ్ మూడు రకాలు :-

(1) Casual Crowd యాదృచ్ఛికంగా, అనగా Casual గా ఏర్పడిన జన సమూహము : - అనుకోకుండా జనము అనేక మంది ఒకే చోట గుమికూడి వారందరు తాత్కాలికంగా ఒకే విషయం పై దృష్టి కేంద్రీకరించడము.
ఉదా :- రోడ్డు ప్రమాదము, అగ్ని ప్రమాదము వద్ద గుమి కూడిన జనము - ఈ కోవలోకి చెందుతారు.

(2) Conventional Crowd : అనవాయితీగా గుమికూడటం :- ఈ కోవకు చెందిన గుంపు యొక్క దృష్టి అంతా ఒకే విషయంపై కేంద్రీకరింపబడి, ఒకే ఉద్దేశ్యం కలిగి ఉంటుంది.
ఉదా :- క్రీడా మైదానంలో గుమికూడిన ప్రేక్షకులు, రాజకీయ ఊరేగింపులు , మతపరమైన, సామాజిక, ఊరేగింపులు ఈ కోవలోకి వస్తాయి.

(3) Aggressive Crowd : దౌర్జన్య పూరిత గుంపు :- ఈ గుంపులో గుమికూడిన జనము అందరు ఒకే ఉద్దేశ్యముతో హింసాత్మకముగా ప్రవర్తించడము.
ఉదా :- కస్టడీ మరణం జరిగినపుడు, కార్మిక ప్రదర్శనలు మతపరమైన ఊరేగింపులు.

(4) Organised Crowd : సమీకరించబడిన జనసమూహం :- ఏదైన ఒక సమస్యమీద పరిష్కారము కోసము, లేదా ప్రభుత్వ దృష్టికి, లేదా ప్రజల దృష్టికి తీసేకెళ్ళడం కోసం సాధారణముగా కమ్యునిష్టు పార్టీలు వాటి అనుబంధ సంస్థలు మరియు ప్రతిపక్ష పార్టీలు శ్రామిక సంఘాలయొక్క ఆధ్వర్యములో జనాన్ని సమీకరిస్తారు.

వీరి ఆధ్వర్యములో ప్రజలను వాహనాల ద్వారా సమీకరిస్తారు.
సాధారణంగా వీరు పేద ప్రజలకు డబ్బులు ఇచ్చి మభ్యపెట్టి జన సమీకరణలో పాల్గోనేటట్లు చేస్తారు. సమీకరించిన జనంతో పాటు పార్టీలకు సంబంధించిన సంఘ విద్రోహులు ఇందులో పాల్గొని అల్లర్లను సృష్టించవచ్చు.
**ఉదా** :- విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా కమ్యునిష్టు పార్టీలు, మరియు ప్రతిపక్ష పార్టీలు అసెంబ్లీని ముట్టడించిన సందర్భముగా ఏర్పడిన ఘర్షణలు - పోలీసు చర్య దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు.

## గుంపు మనస్తత్వం - వారి లక్షణాలు :

1 గుంపులో ఉమ్మడి వ్యక్తిత్వము ఏర్పడుతుంది. దీనివల్ల ప్రతి సభ్యుడు తాను ఒంటరిగా ఉన్నప్పటికంటే భిన్నముగా ప్రవర్తిస్తాడు. ఆలోచిస్తాడు.

2 సాధారణంగా ఒక వ్యక్తి కొన్ని పరిమితులకు కట్టుబడి ఉంటాడు. సమాజానికి భయపడి సమాజ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఏదైన చేయడానికి వెనకడుగు వేస్తాడు. గుంపులో ఇలాంటి భయం ,బిడియం తొలగిపోతుంది.

ఉదా :- ఒక చిన్న పట్టణం లేదా గ్రామములో అందరికీ తెలిసిన వ్యక్తి ఇతరులకు హాని కల్గించడానికి ధైర్యం చేయడు.

పెద్ద పట్టణాలలో ఒక వ్యక్తి తన గుర్తింపు Identity ను సులభముగా దాచుకోవచ్చు. అతను ఎవరో గుర్తించలేరు. అతని ప్రవర్తనపై అడ్డు , అపు ఉండదు. ఇష్టము వచ్చినట్లు ప్రవర్తించవచ్చు.

3 జన సమూహములోని సభ్యులు తొందరగా ఉద్రేకానికి లోను కావడం జరుగుతుంది. నిర్దేశించేవారు లేకుంటే చట్ట విరుద్ధమైన అల్లరి మూకగా మారుతుంది.

4 మూకలో ఒక సభ్యుడు ఆవేశానికి , ఉద్రేకానికి లోనై అరవడము, గోల పెట్టడము, కేకలు వేయడము చేస్తే సమీపమున ఉన్నవారు కూడ ప్రభావితులు అవుతారు.

5 జనసమూహములోని వ్యక్తి స్పృహ లేకుండా ప్రవర్తిస్తాడు. చెడు విజృంభిస్తుంది. నాగరికుడు, బుద్ధిమంతుడు అయిన వ్యక్తి క్రూరమైన స్థాయికి దిగజారవచ్చు.

6 జన సమూహము విమర్శనాత్మకంగా ఆలోచించకుండా వదంతులను సులభంగా నమ్ముతుంది. వదంతుల ద్వారా ఉద్రిక్తత పెరుగుతుంది.

7 సరైన వ్యూహం తెలియని పోలీసు అధికారి ఉంటే జనసమూహం వెర్రి ఆవేశంలో మునిగి పోయి తమకే కాకుండా ఇతరులకు కూడ హానికర పరిస్థితికి దారితీయవచ్చు.

8 అల్లరి మూక తమ ఉద్రేకాన్ని బహిర్గతపరచాలని కోరుకుంటుంది. తమ ఉద్రేకాన్ని చల్లబరచుకోవడము కోసము ఎవరు కనబడితే వారి పై దాడి చేయడమో లేదా ఏ వస్తువు కనబడితే దాన్ని నాశనం చేయడం చేస్తూంటారు. ఏ పని ఎందుకు చేస్తుంటారో ఆలోచించరు. ఆ వ్యవహారంలో సంబంధములేని వ్యక్తుల పై కూడ దాడి చేయవచ్చు.

9 జన సమూహములో కొంతమంది వ్యక్తిగత కారణాలవల్ల జనాన్ని దోచుకోవాలని , వినాశానికి పాల్పడాలని కోరుకొంటారు.

10 గుంపులోని వ్యక్తులు వారి వ్యక్తిగత కక్షలను తీర్చుకోవడం కోసం అల్లర్లు జరుగునపుడు విధ్వంసము సృష్టించి ఆస్థులను దోచుకోవచ్చు.

ఉదా :- విజయవాడలో వంగవీడు మోహనరంగా హత్య సందర్భముగా జరిగిన విధ్వంసములో షాపులను దోచుకోవడము, తగులపెట్టడము, కొందరి ఇండ్లపైన వారి ఆస్తులపైన అల్లరి మూకలు దాడి చేసి అపారమైన ఆస్తిని దోచుకోవడము, అగ్నికి ఆహుతి చేయడము జరిగినది. ఇటువంటి సంఘటనలలో ఎటువంటి సంబంధము లేని అమాయకుల ఆస్తులు నష్టమవుతాయి.

:- ఇరాక్‌లో ఇటీవల సద్దాం హుస్సేన్ ప్రభుత్వపతనం తర్వాత బాగ్దాద్ నగరం లో ప్రైవేటు ఆస్తులు, బ్యాంకుల లూటీలు జరిగాయి.

11 గుంపు నాయకత్వము కొంతమంది సంఘ వ్యతిరేక శక్తుల చేతులలోనికి మారుతుంది. లేదా జన సమూహాన్ని సమకూర్చిన అసలు వ్యక్తుల చేతులలోంచి తప్పిపోయి మరొకరి చేతిలో పడుతుంది.ఎవరు ఎక్కువ రెచ్చగొడితే వారు నాయకులవుతారు.

12 వ్యక్తిగత గుర్తింపు ఉండదు. కావున పోలీసులు గుర్తించలేరు కదా అనే భావనలో ప్రోత్సాహము తెచ్చుకొంటారు.

13 గుంపులోని సభ్యుడు ఒకరు ఏది చేస్తే అందరూ అదే గొర్రెదాటువలె చేస్తారు. గుంపులో నాయకుడు ఏది చెబితే అది చేయడం జరుగుతుంది.

14 గుంపును సమీకరించిన నాయకులు మామూలు సందర్భంలో నెమ్మది కలవారైనా గుంపులో ఉద్రేకానికి లోనుకావడం, ఇతరుల్ని రెచ్చగొట్టడం జరగవచ్చు. లేదా వారి అనుచరులకు గాయాలయితే వారు కూడ ఉద్రేకపూరితంగా పోలీసులపై దాడికి దిగవచ్చు.

పోలీసు చర్య (Police Response) :

1 పోలీసులు ముందుగా సమాచారం సేకరించి సమస్యతీవ్రత, దాని పరిణామాలను ఆలోచించి ప్రణాళిక రూపొందించాలి.

2 ఈపని సక్రమముగా జరగటానికి ఇంటలిజెన్స్ అదికారులను అప్రమత్తం చేసి నిర్వాహకుల కార్యకలాపాల గురించి సమాచారము సేకరించాలి.

3 ఈ వ్యవహారములో సంబంధము కల్గిన నాయకులపై నిఘా ఉంచి ,వారు ఏ విధంగా జనాన్ని సమీకరిస్తున్నారో, ఎవరి సహాయం తీసుకుంటున్నారో గమనించాలి.

4 హింసను ఎదుర్కొనడానికి తగు సిబ్బందిని సమీకరించి ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా సరిఅయిన చర్య తీసుకొనుటకు సిద్ధంగా ఉండాలి.

5 అత్యవసర సిబ్బందిని కూడ సమీకరించి ముందు దానిని సిద్ధం చేసి ఉంచాలి.

6 పోలీసు హెడ్ క్వార్టర్సుకు బందోబస్తు రంగములో ఉన్న అధికారులకు మద్య కమ్యూనికేషన్ సంబంధాలు ఉండాలి.

7 జన సమూహము చేసే హింసను ఫోటోలు, వీడియోలు తీయించుట ఏర్పాటు చేయించాలి.

8 ఆందోళనకారులకు హెచ్చరికలు చేయుటకు లౌడ్ స్పీకర్లు వాడాలి.

9 మూకలోని వ్యక్తులను గుర్తించడము ద్వారాను , నాయకత్వాన్ని గుర్తించడము ద్వారాను నాయకులతో చర్చల ద్వారాను, పరిస్థితులను అదుపు చేయవచ్చును.

10 పోలీసులు గుంపు మనస్తత్వానికి లోను కాకూడదు. కోపం నటించినా కోపానికి లోను కాకూడదు.

11 సమావేశానికి ఎలాంటి షరతులతో పర్మిషన్ ఇవ్వాలి అన్న విషయం సీనియర్ అధికారులు నిర్ణయిస్తారు.

## కానిస్టేబుల్ పాత్ర :

1 అధికారుల ఆజ్ఞానుసారం నడుచుకోవాలి.

2 జన సమూహములో లాఠీ ఝులిపించడం, అసభ్య పదజాలము ఉపయోగించడం చేయరాదు.

3 ఉద్రేకానికి లోనుకాకుండా సహనం, ఓర్పు, నేర్పు, ధైర్యం కావాలి.

4 సమస్యను తగ్గించాలి కాని మనమే సమస్య కాకూడదు.

5 Chain of Command అనగా ఎవరి ఆజ్ఞలు తీసుకోవాలో వారి ఆజ్ఞలని తీసుకొని పని చేయాలి. మధ్యలో ఎవరైన ఆఫీసర్లు పని చేస్తున్న చోటు నుండి మరియొక్క చోటుకు వెళ్లమంటే వారికి మీరు చేస్తున్న పనిని గురించి వివరించాలి.

6 Section Formation లేక ఒక నిర్ణీతమైన పద్ధతిలో డ్యూటీ నిర్వహించుచున్నప్పుడు దానినుండి వైదొలగకూడదు. గుంపులోని మనుషుల వలె ఇష్టము వచ్చినట్లు పరుగెత్త కూడదు.

వివిధ రకాల గుంపుల మనస్తత్వం ఎలా ఉంటుంది అన్న విషయం ముందు తరగతుల్లో తెలుసుకుందాం.

# గుంపుల్ని అదుపు చేయడం
## (Crowd Control)

గుంపు అనగా ఏమి , గుంపుల ప్రవర్తన ఎలా ఉంటుంది, వివిధ రకాల గుంపుల్లోని వ్యక్తులు ఏ విధంగా ప్రవర్తిస్తారు అన్న విషయాల్ని ఇదివరకే మనం తెలుసుకున్నాం. గుంపుల్ని అదుపు చేయడానికి ఎలాంటి వ్యూహం అవలంబించాలో ఇప్పుడు తెలుసుకుందాం.

లాకప్ మరణాల్లోనో లేదా పోలీసుల అత్యాచారాలకు వ్యతిరేకంగా చేసే నిరసన ప్రదర్శనల్లోనో తప్ప, మిగతా అన్ని రకాలైన గుంపులకు, పోలీసులకు మధ్య ఎలాంటి ద్వేష భావం ఉండదు. ప్రజలు అనేక కారణాల వల్ల ఆందోళనలు చేపట్టవచ్చు. వివిధ ప్రభుత్వ శాఖల చర్యలకు నిరసనగా ఈ ఆందోళనలు చేపట్టవచ్చు. వీరు తమ ప్రజాస్వామ్య హక్కుని వినియోగించుకుంటున్నారన్న విషయం మరచిపోకూడదు. వీరికి, పోలీసులకు ఎలాంటి శత్రుత్వం లేదన్న విషయాన్ని కూడ మరచిపోకూడదు. కేవలం పరిస్థితి విషమించడం వల్ల పోలీసులకు, గుంపులకు మధ్య ఘర్షణ జరుగుతుంది. అంతేగాని, వారికి వ్యక్తిగతమైన ఎలాంటి కారణాలుండవు. కావున, గుంపుల్లోని వ్యక్తులను నియంత్రించేటప్పుడు పోలీసులు ఉద్రేకానికి, కోపానికి లోను కాకుండా, కేవలం శాంతి భద్రతలను కాపాడటం మాత్రమే తమ లక్ష్యంగా పెట్టుకుని వ్యవహరించాలి.

### గుంపుల్ని ఎదుర్కోవలసినపుడు పోలీసుల వ్యూహం :

◆ గుంపులోని ఆందోళనకారుల యొక్క పరిమాణం (సైజ్) ఎంత ఉన్నది గమనించాలి. వారిని చెదరగొట్టడానికి చాలినంత బలగం, ఆయుధ సామగ్రి ఉన్నదా గమనించాలి. తక్కువ మంది పోలీసులు ఉన్నచోట, విధి లేని పరిస్థితుల్లో గుంపును ఎదుర్కోవలసి వచ్చినపుడు , వారి ఆత్మ రక్షణ గురించి కాల్పులు కూడ జరపవలసి వస్తుంది. అలాంటి పరిస్థితిని సాధ్యమైనంతవరకు నివారించాలి.

◆ ఆందోళనకారుల సంఖ్యకు అనుగుణంగా తగిన ఫోర్స్‌ను రప్పించుకోవాలి. ఇది సీనియర్ ఆఫీసర్ల బాధ్యత.సంఖ్యను అనుసరించి, ఎంతవరకు బల ప్రయోగం చేయాలి, అందుకు కావలసిన Riot Equipment ఎంత అవసరం అని సరిగా ఊహించి, సమీకరించుకోవాలి. Riot Equipment అనగా, లాఠీలు, టియర్ గ్యాస్ షెల్స్, రైయట్ షీల్డ్స్, రైయట్ గన్స్, రబ్బర్ బుల్లెట్స్, హెల్మట్స్, knee guards, గ్యాస్ మాస్క్, వాటర్ క్యానన్ లాంటివి. ప్రతి జిల్లాకు ఈ సామగ్రి సరఫరా చేయబడి ఉంటుంది. కావున సీనియర్ ఆఫీసర్లు ముందుగానే పరిస్థితిని గమనించి, కావలసిన సామగ్రిని, వాహనాల్ని తెప్పించాలి.

◆ ఆందోళన సమయంలో పోలీసు వీడియోగ్రఫీ ద్వారాను, ప్రెస్ వీడియోగ్రాఫీ ద్వారాను సంఘటనను పూర్తిగా వీడియోగ్రఫీ తీయించాలి. వీడియోగ్రఫీ వల్ల మనకు చాల బలం చేకూరుతుంది. సాధారణంగా పోలీసులు అనవసర బల ప్రయోగం చేశారనే ఆరోపణలను రాజకీయ ప్రతిపక్ష పార్టీలు చేస్తూంటాయి. అలాంటి సందర్భాల్లో వీడియోగ్రఫీ ద్వారా ఆందోళన స్థలంలో జరిగిన సంఘటనల్ని కోర్టుకు తెలియచేయడానికి చాల ఉపయోగపడుతుంది. ఉదాహరణకు, 2001 వ

సంవత్సరంలో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ వద్ద జరిగిన అల్లర్లను వీడియోగ్రఫీ చేయడం ద్వారా ఆందోళనకారుల హింసాకాండను ప్రజలు టి.వి. ఛానెల్లు ద్వారా ప్రత్యక్షంగా చేడగలిగారు. అలాగే, కోర్టులో కూడ పోలీసుల చర్యను సమర్థించడానికి అది ఉపయోగపడింది.

- ఆందోళన స్థలాన్ని సరిగా గమనించి, ఆందోళనకారులు పారిపోవడానికి సరైన అవకాశం ఇవ్వాలి. రింగ్ లీడర్లను అరెస్టు చేయడం ఉద్దేశ్యంగా ఉన్నట్లయితే, వారిని మాత్రం అరెస్టు చేసి, మిగతా వారు పరిగెత్తిపోవడానికి అవకాశం ఇవ్వాలి. అన్ని వైపుల నుండి జనాన్ని నిర్బంధించకూడదు. దానివల్ల ప్రజలు తప్పించుకోవడానికి అవకాశం లేక, లాఠీ ఛార్జీలో కాని , పోలీసు ఫైరింగ్‌లో కాని తొక్కిసలాటలో కాని అధిక ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది. దాంతో పోలీసు శాఖకు అప్రతిష్ట కల్గుతుంది. జలియన్ వాలాబాగ్‌లో ఇలాంటిదే జరిగిందని చరిత్ర చెపుతుంది.

- గుంపుల్ని చెదరగొట్టే విధానం గురించి పోలీసు డ్రిల్ మాన్యువల్‌లోని 18వ అధ్యాయంలో పూర్తిగా వివరించబడింది. అదే విధంగా సిఆర్‌పిసిలోని 129 నుండి 132 సెక్షన్ల్లో ఇందుకు అవసరమైన చట్టం గురించి వివరించబడింది.

- గుంపుల్ని చెదరగొట్టడానికి ముందు సీనియర్ పోలీసు ఆఫీసర్ హెచ్చరిక జారీ చేయాలి. అందుకు అవసరమైన పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్‌ను తమ వద్ద సిద్ధంగా ఉంచుకోవాలి. అలాంటి ఆజ్ఞలను ఉల్లంఘించినపుడే, పోలీసులు తదుపరి చర్యలు తీసుకోవాలి.

- ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌కు ముందుగానే సమాచారం అందించి, వారిని రప్పించుకోవాలి. ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఆర్డర్ల మేరకే బలప్రయోగం చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో అనగా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌ను పిలిపించే అవకాశం లేని సమయంలో పోలీసులు ఆత్మరక్షణ నిమిత్తం లేదా ఆస్తుల, ప్రాణ రక్షణ నిమిత్తం బల ప్రయోగం చేయవచ్చు.

- Principle of Minimum Force అంటే కనిష్ట బల ప్రయోగం అనే సిద్ధాంతాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. అందుకు మొదటగా, బాష్పవాయు ప్రయోగం, దాని వల్ల ఉపయోగం లేనప్పుడు, లాఠీ ఛార్జ్ , అది కూడ నిష్ఫలం అయినపుడు, ఫైరింగ్‌ను చేపట్టాలి.

- పోలీసు ఫైరింగు సాధ్యమైనంతవరకు రబ్బరు బుల్లెట్లతోనే జరగాలి, రబ్బరు బుల్లెట్లు లేకున్నచో, మస్కట్‌లు, బక్ షాట్ ద్వారా జరగాలి. బక్ షాట్‌ల వల్ల గుంపు అడ్డగింపబడుతుంది, ప్రాణ నష్టం తక్కువుగా ఉంటుంది.

- రైఫిల్ అతి శక్తివంతమైన ఆయుధం. దీని బుల్లెట్ సెకండుకు 2500 అడుగులు ప్రయాణం చేస్తుంది. వరుసగా నిలబడే ఇద్దరు వ్యక్తుల శరీరం గుండా బుల్లెట్ దూసుకొని వెళ్లవచ్చు. అందువల్ల రైఫిల్ ప్రయోగం సాధ్యమైనంతవరకు చేయకూడదు.

- గుంపుల్ని చెదరగొట్టడానికి పోలీసులు ఇష్టం వచ్చినట్లు పరుగెత్తకూడదు. పోలీసు కమాండర్ చెప్పిన విధంగా లైన్ ఫార్మేషన్‌లో కాని యారో హెడ్ (Arrow Head) ఫార్మేషన్‌లో కాని ముందుకు సాగుతూ, తమ వ్యూహం చెదిరిపోకుండా చూసుకోవాలి. పూర్వ కాలంలో జరిగిన యుద్ధాల్లో కూడ పద్మవ్యూహం, డేగ వ్యూహం వంటి పదాలు మనం వింటూ ఉంటాం. వ్యూహం ఏమాత్రం చెదిరినా, ఎదుటి వారు మనల్ని దెబ్బ తీసే అవకాశం ఉంది.

- పరిగెడుతున్న మూకల వెంబడి సందుల్లోకి, ఇళ్లల్లోకి పోలీసులు పరుగెత్తకూడదు. అలా చేసినందువల్ల ఫార్మేషన్ (వ్యూహం) చెదిరిపోతుంది.

- పోలీసులు మాబ్ ఆపరేషన్స్ విషయాల్లో శిక్షణ పొందిన వ్యక్తులు. శిక్షణ సమయంలో రాళ్ళు, సోడా బుడ్డీలు మొదలైన వాటి నుండి ఎలా తప్పించుకోవాలి, రైయట్ షీల్డ్ ఎట్లా ఉపయోగించాలి అనే శిక్షణ కూడ ఇవ్వబడి ఉంటుంది. అందువల్ల రాళ్ళ దెబ్బలు తగిలిన వెంటనే పోలీసులు భయభ్రాంతులు కావడం లేదా తమ స్థైర్యాన్ని కోల్పోయి, ఫైరింగ్ చేయకూడదు. పోలీసులు స్వల్పంగా గాయపడినప్పటికీ కూడ, ప్రజలపై బల ప్రయోగం చేయకుండా, పరిస్థితిని అదుపులోకి తీసుకొని వస్తే, పోలీసులకు ప్రశంస లభిస్తుంది. కోర్టుల్లో కూడ కేసును సరిగా సమర్థించుకోవడానికి అవకాశం లభిస్తుంది.

- గుంపుల్లో ఉన్న అసాంఘిక శక్తులు హింసకు పాల్పడటం, ప్రాణ, ఆస్తి నష్టం చేయకుండా నివారించాలి. ఇందుకు అతి కఠినమైన చర్యలు కూడ అవసరం.

- సీనియర్ అధికారి ఆర్డర్ లేనిదే జూనియర్ ఆఫీసర్లు బల ప్రయోగం చేయకూడదు. తమ ఆత్మ రక్షణ విషయంలో తప్ప, తమంత తాముగా ఫైరింగ్ చేయకూడదు.

- ఫైరింగ్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ కూడ, సీనియర్ ఆఫీసర్, గుంపులో ఏ వ్యక్తులపై ఫైరింగ్ చేయాలి, ఎన్ని రౌండ్లు ఫైర్ చేయాలి అనేది ఆదేశిస్తాడు. ఆ ఆదేశం ప్రకారమే నడుచుకోవాలి.

- కంట్రోల్ ఫైరింగ్ చాల అవసరం. అంటే ఫైరింగ్‌లో ఆత్మ నియంత్రణ చాల అవసరం. సిబ్బంది తక్కువుగా ఉన్నప్పుడు, స్థైర్యం కోల్పోయి, ఉన్న రౌండ్లు అన్నీ జనంపైకి ఫైర్ చేసినపుడు, మందుగుండు సామగ్రి పూర్తయిన వెంటనే, గుంపులోని వ్యక్తులు పోలీసులపై ఎలాంటి దౌర్జన్యం అయినా చేయవచ్చు. అలాంటి పరిస్థితి తలెత్తకుండా చూడాలి.

- ప్యానిక్ ఫైరింగ్ ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు. ఆటోమ్యాటిక్ వెపన్లను ఉపయోగించేటప్పుడు కూడ ఆటోమ్యాటిక్ మోడ్‌లో ఉంచకుండా, సింగిల్ మోడ్‌లో ఉంచాలి.

- గుంపులో అతి హింసాత్మకమైన భాగం వైపు ఫైరింగ్ చేయాలి. (The most threatening part of the crowd) క్రింది వైపుకు గురి పెట్టి ఫైర్ చేయాలి. గాలిలో కాల్పులు జరిపితే, ఎక్కడో దూరంగా ఉన్న అమాయకుల్ని చంపే ప్రమాదం ఉంది.

పోలీసు కాల్పుల్లో మరణం :-

పోలీసుల కాల్పుల్లో మరణం సంభవిస్తే , అది ప్రతి పక్షాల చేతుల్లో ఒక మంచి ఆయుధంగా మారుతుంది. ప్రారంభ దశలో ప్రతిపక్షాలు ఆందోళన చేయడం, తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లడమే ఉద్దేశ్యంగా పెట్టుకొని ఉంటాయి. కొన్ని సందర్భాల్లో కొన్ని రాజకీయ పార్టీలు ఏదో ఒక విధంగా హింసను ప్రేరేపించి, పోలీసుల్ని రెచ్చగొట్టి, తద్వారా కాల్పులు జరిపే స్థాయికి తీసుకొని వెళ్లి , ఆతరువాత ప్రభుత్వ చర్యలను నిందించడం, రాజకీయ లబ్ధి పొందడం, ప్రణాళికలో భాగంగా పెట్టుకుంటాయి. పోలీసుల కాల్పుల్లో వ్యక్తులు మరణించిన తరువాత , సమస్య అసలు స్వరూపం మారిపోతుంది. ఉదాహరణకు రైతులు ఆందోళన జరుపుతున్నట్లయితే, రైతులకు ప్రభుత్వంలోని సంబంధిత శాఖకు మధ్య ఉన్న ఘర్షణ మరచిపోయి, అది చివరకు పోలీసులకు , రైతులకు మధ్య సంఘర్షణగా రూపాంతరం చెందుతుంది. ఇలాంటి అవకాశాన్ని నిరోధించడం పోలీసు సీనియర్ అధికారుల నైపుణ్యంపై, అవగాహనపై ఆధారపడి ఉంటుంది.

పోలీసు కాల్పుల్లో వ్యక్తులు మరణించినపుడు, దాని విషయమై రాష్ట్ర శాసనసభలో విస్తృతంగా చర్చ జరిగిన సందర్భాలు అనేకం చూశాం. ఉదాహరణకు, 2000 వ సంవత్సరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తమ వేతనాలు పెంచాలంటూ సెక్రటేరియట్ వైపు చొచ్చుకొని పోవడానికి ప్రయత్నించినపుడు పోలీసులు కాల్పులు జరిపారు. ఆ సందర్భంలో పోలీసులు ముఖ్య విలన్లుగా చిత్రీకరించబడ్డారు. దాంతో సమస్య పక్కదోవ పట్టి, పోలీసుల చర్య పాశవికం, అమానుషం అంటూ ఆనాటి అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్షాలు విమర్శలను గుప్పించడం జరిగింది. పోలీసు అధికార్లపై శాఖాపరమైన చర్యలు (disciplinary action) తీసుకోవడం జరుగవచ్చు.

గుంపుల్ని చెదరగొట్టే విషయంలో పోలీసులు సాధారణంగా ఒక (dilemme) సందిగ్ధతను ఎదుర్కొంటారు. పోలీసుల్లో కొంత మంది ఒక Masculine image / tough image కోసం ప్రయత్నిస్తారు. ' కొండవీటి సింహం ' 'నిప్పులాంటి మనిషి' అనిపించుకోవాలని ఆశిస్తారు. అవసరానికి మించి దురుసుగ ఉండటం ద్వారా వారు ఇలాంటి ఇమేజ్ పొందాలని చూస్తారు. కొన్ని సందర్భాల్లో ఇది సత్ఫలితాలివచ్చు.

ఉదా : కేసుల్లో అక్రమమైన ఒత్తిడిని నిరోధించి బదిలీకి కూడ సిద్ధమయినపుడు - తన ఆత్మాభిమానం దెబ్బ తినకుండ ప్రవర్తించడం మొదలగునవి. కాని గుంపుల్ని ఎదుర్కొనేటపుడు గుంపులోని వ్యక్తుల , నాయకుల స్వభావం గమనించడం అవసరం. నేర చరిత్ర ఉన్న నాయకులు గుంపుల్ని తీసుకు వచ్చినపుడు వారు హింసకు పాల్పడే అవకాశం ఉంది. కావున వారికి ఆ అవకాశం ఇవ్వకుండా మొదట్లోనే కఠిన చర్య తీసుకోవచ్చు. అలా కాకుండా రైతులు మొదలగు వారి ఆందోళనల్లో వారికి కొంత అవకాశం ఇవ్వవచ్చు.

Larger safety for larger number of people with minimum possible force - అనగా సాధ్యమైనంత తక్కువ బలప్రయోగం ద్వారా ఎక్కువ మంది ఆస్తులకు, ప్రాణాలకు భద్రత కల్గించడం పోలీసుల నియమంగా ఉండాలి. హింసను అవసరమైనంత మేరకు బలప్రయోగంతో అడ్డుకొని అటు సామాన్య ప్రజల ప్రాణాలు, ఆందోళనకారుల ప్రాణాలు కూడ రక్షించడం ద్వారా చట్టాన్ని రక్షించినట్లవుతుంది.

ఆందోళనకారులందరూ మన దేశ పౌరులే, తమ దేశంలో గత 40 సంవత్సరాల్లో పోలీసు కాల్పులు చోటు చేసుకోలేదని బ్రిటీష్ పోలీసు సగర్వంగా చెప్పుకుంటుంది. బ్రిటన్‌లో పోలీసు ఫైరింగ్ అంటే కేవలం రబ్బరు బుల్లెట్లతోనే జరుగుతుంది. మన దేశ కాల పరిస్థితులను బట్టి అన్ని సందర్భాల్లో అది వీలు పడకపోవచ్చు. అయినా, ఆందోళనకారులంతా మన దేశంలోని పౌరులే అన్న విషయం మరచిపోకూడదు. పరిస్థితుల ప్రభావం లేదా రాజకీయ చదరంగంలోని భాగంగానే వారు అక్రమ సంఘంగా మారి ఉండవచ్చు. ఈ విషయం గుర్తుంచుకుంటే పోలీసు చర్య ఎప్పటికీ సమర్థనీయంగా ఉంటుంది.

# పోలీసులు - బలప్రయోగం
## ( Police - use of Force )

### నిందితులకు బేడీలు వేయవచ్చా? (Use of handcuffs) :

సుప్రీంకోర్టు రూలింగ్ ప్రకారం నిందితులకు బేడీలు వేయరాదు. కేసు విచారణలో ఉన్నప్పుడు నిందితుడికి , శిక్ష విధింపబడిన నిందితుడికి కూడ ఇది వర్తిస్తుంది. ఒక జైలు నుండి మరొక జైలుకో, కోర్టుకో తరలించే సమయంలో కూడ బేడీలు వేయకూడదు. నిందితుడు పారిపోవడానికి గాని లేక పోలీసులపై బల ప్రయోగం చేయవచ్చు అని గాని అనుమానం ఉన్నప్పుడు , మేజిస్ట్రేట్ ఉత్తర్వు పొందిన తరువాత బేడీలు వేయవచ్చు. నిందితుడు " డేంజరస్ క్రిమినల్ " ( ప్రమాదకారి ) అని కోర్టుకు తోచినపుడు, కోర్టు వారు బేడీలు వేయడానికి అనుమతిస్తారు.

### తీవ్రమైన నేరాల్లో బేడీలు వేయవచ్చా ?

లేదు. పెద్ద కేసుల్లో నిందితుడైనా, మనిషి స్వతహాగా మంచి వాడు, సాధారణ పౌరుడు కావచ్చు. ఉద్రేకములో పెద్ద తప్పు చేసి ఉన్నా , అతను భయంకరమైన వ్యక్తి కాకపోవచ్చు.

### కాగ్నిజబుల్ అఫెన్స్ (పట్టుకోదగిన నేరం) లో నిందితుడిని అరెస్టు చేసేటప్పుడు బేడీలు వేయవచ్చా ?

నిందితుడు ప్రమాదకారి అని తెలిసినపుడు , వారెంట్ లేకయే, లేదా మేజిస్ట్రేట్ అనుమతి లేకయే బేడీలు వేసి, స్టేషన్‌కు తీసుకొని వెళ్ళవచ్చు. ఆ పిమ్మట , మేజిస్ట్రేట్ అనుమతి లేకుండా బేడీలు వేయకూడదు. పోలీసు రిమాండ్‌లో ఉన్నప్పుడు కాని , జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నప్పుడు కాని బేడీలు వేయరాదు.

పై నియమాలు ఉల్లంఘిస్తే, సీనియర్ పోలీసు ఆఫీసర్లను కూడ మేజిస్ట్రేట్ గారు తప్పు పట్టవచ్చు. బాధితుడికి ( సంకెళ్ళు వేయబడిన వాడికి ) నష్టపరిహారం ఇవ్వవలసిందిగా పోలీసు వారిని ఆదేశించవచ్చు కూడ.

### పోలీసులు ఎట్టి పరిస్థితుల్లో బల ప్రయోగం చేయవచ్చు ?

ఈ విషయం సిఆర్‌పిసి లోని సెక్షన్ 46లో చెప్పబడింది.

- నిందితుడు పోలీసును ఎదిరించి పరిగెత్తడానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు
- నిందితుడు తప్పించుకొని పారిపోవడానికి ప్రయత్నించినపుడు
- నిందితుడు ఏదైన ఆయుధంతో పోలీసులపై దాడికి దిగినపుడు
- నిందితుడు మరణ శిక్షకు అర్హుడైనప్పుడో , యావజ్జీవ శిక్షకు అర్హుడైనప్పుడో తప్ప నిందితుడిపై చేసిన బల ప్రయోగం మరణానికి దారి తీయకూడదు. Princi ple of minimum force అంటే కనీస బల ప్రయోగం అనే సిద్ధాంతాన్ని మరువకూడదు. వ్యక్తిని నిగ్రహించడానికి , అంటే పట్టుకోవడానికి ఎంత బలం అవసరమో, అంతే బలాన్ని ఉపయోగించాలి.

నిందితుడు కరాటే లాంటి యుద్ధవిద్య తెలిసినపుడు, అలాంటి యుద్ధ విద్యను ఉపయోగించి అతన్ని లొంగదీయవచ్చు.

## ఇంటి సోదా చేయునపుడు ఎంత బలం ఉపయోగించవచ్చు ?

సెక్షన్ 47, సిఆర్‌పిసి ప్రకారం నిందితుల్ని అరెస్టు చేయడం, నిందితులు ఉన్న ప్రదేశాన్ని సోదా చేసే అధికారం, పోలీసులకు ఉంది. అలాంటి ఇళ్ళల్లోకి ప్రవేశించి, వెదికే హక్కు వారికి ఉంది, పోలీసు ఆఫీసరు ఆదేశించినపుడు, ఆ ఇంటి యజమాని సోదాకు అనుమతించాలి. సోదాకు అనువైన వాతావరణాన్ని కలగచేయాలి.

సెక్షన్ 47 (2) ప్రకారం, అవసరమైన సందర్భాల్లో తలుపులు గాని , కిటికీలు గాని బద్దలు కొట్టి, లోపలికి, ప్రవేశించి, నిందితుల్ని పట్టుకునే అధికారం పోలీసులకు ఉంది.

అక్రమ సంఘం : అక్రమ సంఘం పోలీసు ఆజ్ఞలు ధిక్కరించి, ప్రజా శాంతికి భంగం కల్గించినపుడు, అలాంటి మూక పై బలప్రయోగం చేయవచ్చు. బల ప్రయోగం ఎలా చేయాలి అన్న విషయంపై ప్రభుత్వం వివరంగా ఆర్డరు జారీ చేసింది. అది మరొక పాఠంలో చెప్పబడింది.

## ఆత్మరక్షణ హక్కు (Right of private defence) :

ఐ.పి.సి.లో 96 నుండి 106 నిబంధనల వరకు ఆత్మరక్షణ హక్కు గురించి చెప్పబడింది.

తమ ప్రాణాన్ని గాని , ఆస్తిని గాని దుండగుల నుండి రక్షించుకోవడానికి సంఘంలో ఏ వ్యక్తికి అయినా అధికారం ఉంది.

ఈ అధికారం పోలీసులకు కూడ ఉంది.

తీవ్రవాదులు కాని , ఇతర సంఘ వ్యతిరేక శక్తులు గాని పోలీసులపై దాడి చేసినపుడు, తమ ఆత్మరక్షణార్థమై, కాల్పులు జరపడానికి హక్కు ఉంది.

ఆత్మరక్షణ కాకుండా మరి ఏ సందర్భంలో కూడ ఇలాంటి హక్కు లేదు.

అక్రమ సంఘాలు (Unlawaful assembly) ప్రజల్ని, ఆస్తుల్ని కొల్లగొడుతున్నప్పుడు కూడ ఆస్తుల రక్షణార్థమై కాల్పులు జరపవచ్చు.

## ఎట్టి పరిస్థితుల్లో బల ప్రయోగం చేయాలి?

పరిస్థితి విషమించిన చోట బలప్రయోగం జరుపకుంటే అరాచకశక్తులు , గూండాలు విజృంభిస్తారు. ప్రజల ఆస్తుల్ని దోచుకొని, తమ పూర్వ శత్రువులపై పగ తీర్చుకొని , చంపిన సందర్భాలెన్నో ఉన్నాయి.

ఉదా: హైదరాబాదులో మతపరమైన అల్లర్లు. విజయవాడలో రంగా హత్య తర్వాత అల్లర్లు, దోపిడీలు. పై సందర్భాల్లో పోలీసులు అన్ని విధాల , అనగా లాఠి చార్జి, తుపాకి కాల్పులు చేసి పరిస్థితిని అదుపులోకి తేవాలి. లేకున్నచో అది వారి (Ineficiency) చేతకానితనంగా భావించబడి వారిపై శాఖాపరమైన చర్య (Departmental action) కూడ తీసుకుంటారు.

# ఉద్యమాలు , ఆందోళనలు
## ( AGITATIONS AND STRUGGLES )

ప్రజాస్వామ్య దేశాల్లో వ్యక్తి స్వాతంత్ర్యం గుర్తింపబడింది. ప్రజలు తమ హక్కుల్ని కాపాడుకోవడానికి, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి శాంతియుతంగా ఉద్యమాలు చేసే హక్కు ఉంది. భారత రాజ్యాంగంలోని 19(1) (బి) అధికరణం ప్రకారం ప్రతి వ్యక్తి సమావేశం కావడానికి హక్కు ఉంది. అయితే అలాంటి సమావేశానికి రెండు ముఖ్యమైన షరతులున్నాయి. (1) సమావేశమైన ప్రజలు ఎలాంటి ఆయుధాలు ధరించకూడదు (2) సమావేశం శాంతియుతంగా ఉండాలి. ఈ రెండు షరతులు పాటించకుండా సమావేశమైన వ్యక్తులపై చట్టబద్ధంగా చర్య తీసుకోవలసిన అవసరం పోలీసులకు ఉంది.

ఆందోళనలకు ముఖ్య కారణం ఆర్థికపరమైన డిమాండ్లు. కేవలం ఒకవ్యక్తికి డిమాండులు ఉన్నప్పుడు, ఆ వ్యక్తి సంబంధిత ప్రభుత్వ శాఖలో అర్జీ పెట్టుకోవడమో, విన్నవించుకోవడమో జరుగుతుంది. అనేక మంది వ్యక్తులకు ఒకే రకం డిమాండ్లు ఉన్నప్పుడు, వారు సంఘటితంగా ఒక ఉద్యమ రూపంలో తమ డిమాండ్లను తీర్చుకోవడానికి ప్రయత్నిస్తారు. ఇలాంటి ఆందోళనలు అనేక విధాలు.

1. సమ్మె (స్ట్రైక్) : ఇది ప్రభుత్వము మరియు పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులకు వర్తిస్తుంది. తాము చేయవలసిన విధుల్ని నిర్వర్తించకుండా మొండికేయడం, విధుల్ని బహిష్కరించడాన్ని సమ్మె లేదా స్ట్రైక్ అంటారు. ఉదాహరణకు టీచర్లు తమ వేతనాలు పెంచాలని కోరుతూ పాఠశాలల్ని బహిష్కరించవచ్చు లేదా ఎలక్షన్ సమయంలో ప్రభుత్వోద్యోగులు వేతనాలు పెంచవలసిందిగా డిమాండ్ చేస్తూ, విధుల్ని బహిష్కరించవచ్చు. 1) బొగ్గు గనుల్లో కార్మికులు పనులు బహిష్కరించవచ్చు. ఇలాంటి సమ్మెల్లో పోలీసు వారి జోక్యం తక్కువగా ఉంటుంది. శాంతియుతంగా విధుల్ని బహిష్కరిస్తే పోలీసుల పాత్ర ఏమీ లేదు. అయితే కొన్ని అత్యవసర విభాగాల్లో మాత్రం ఇలా సమ్మె చేసే హక్కు ఉద్యోగులకు లేదు. దీని గురించి అత్యవసర సర్వీసుల నిర్వహణ చట్టం (Essential Services Maintenance Act) అనే చట్టంలో చెప్పబడింది. (ఉదాహరణకు ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, నర్సులు, టెలిఫోన్ శాఖాధికారులు, రోడ్డు రవాణ సంస్థ అధికారులు, పోలీసు శాఖకు చెందిన అధికారులు, ఉద్యోగులు మొదలైన వారు). వీరు సమ్మెకు దిగితే ప్రభుత్వ యంత్రాంగమే స్తంభించి ప్రజా జీవితం అస్తవ్యస్తం అవుతుంది. అందువల్ల, వీటిని ఏదో విధంగా నిరోధించి తీరాలి. అత్యవసర సర్వీసులు కాని చోట్ల సమ్మె చేయడానికి ఉద్యోగులకు వీలు ఉంది. ప్రభుత్వానికీ, ఉద్యోగులకు మధ్య సంప్రదింపుల ద్వారా సమ్మెలు పరిష్కరింపబడతాయి.

2. బంద్ : తమ విధుల్ని తాము నిర్వర్తించకుండా ఉండటమే కాకుండా, ఇతరులు విధుల్ని కూడ నిర్వర్తించకుండా ఆపడాన్ని "బంద్" అంటారు. ఉదాహరణకు ఏదైన ఒక టౌన్ ఏరియాలో కాని, ఒక జిల్లా ఏరియాలో కాని బంద్‌కు పిలుపు ఇచ్చినపుడు తమ విధుల్ని బహిష్కరించడమే కాకుండా, ఆ ప్రాంతంలోని వ్యాపార సంస్థలను, మిగతా కార్యాలయాలను మూసివేయవలసిందిగా కోరుతుంటారు. ఇది చట్టరీత్యా నేరం.

ప్రభుత్వోద్యోగులు సామాన్యంగా సమ్మెలు చేస్తారు కాని, బంద్ పిలుపు ఇవ్వరు. విద్యార్థులు, ప్రజా పోరాటాలు చేసే వామపక్ష పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు మొదలైన వారు ముఖ్యంగా బంద్‌కు పిలుపు ఇవ్వరు. విద్యార్థులు, ప్రజా పోరాటాలు

చేసే వామపక్ష పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు మొదలైన వారు ముఖ్యంగా బంద్‌కు పిలుపు ఇస్తుంటారు. వీరికి ప్రభుత్వోద్యోగుల లాగా ఎలాంటి సర్వీసు నియమాలు ఉండవు. బంద్‌కు కొన్ని రాజకీయపరమైన కారణాలు గాని , ఆర్థికపరమైన కారణాలు కాని, మతపరమైన కారణాలు కాని ఉండవచ్చు. ఉదాహరణకు, ఒక పోలీస్ స్టేషన్‌లో కస్టడీ మరణం సంభవిస్తే, స్థానిక నాయకులు బంద్‌కు పిలుపు ఇచ్చే అవకాశం ఉంది. బంద్ పిలుపు అన్నది ప్రభుత్వంపై నిరసన తెలిపే ఒక పద్ధతి. మత కలహాల్లో ఏదైన ఒక వర్గానికి అన్యాయం జరిగినపుడో లేదా ఒక వ్యక్తి మరణించినపుడో ఆ వర్గ పెద్దలు / నాయకులు బంద్ పిలుపు ఇస్తూంటారు. ఇది కూడ ఒక నిరసన చర్య. బంద్‌కు రాజకీయ కారణాలు కూడ ఉండవచ్చు. ఉదాహరణకు, ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచిందనో, లేదా ఎరువుల ధరలను పెంచిందనో ప్రతిపక్ష పార్టీలు బంద్‌కు పిలుపు ఇస్తూంటారు.

## బంద్ సందర్భంగా గుర్తుంచుకోవలసిన విషయాలు :-

- బంద్ ప్రజా జీవితాన్ని స్తంభింప చేస్తుంది. జీవితాలతో చెలగాటమాడుతుంది. అత్యవసరంగా పరీక్షకు వెళ్లే విద్యార్థి పరీక్ష వ్రాయలేకపోవచ్చు, అత్యవసర వైద్య సహాయం పొందవలసిన వ్యక్తికి అది అందకపోవచ్చు, రవాణా సౌకర్యాలు లేనందున నిత్యావసర వస్తువుల సరఫరాకు భంగం కలుగవచ్చు.

- బంద్ పిలుపు సామాన్యంగా సంఘటితమైన రాజకీయ పక్షాలు లేదా సంఘటితమైన వర్గాలు ఇస్తుంటాయి. కావున వాటిలో నాయకుల్ని గుర్తించగలం. నాయకులు , వారి అనుచరులు ఎలాంటి చర్యలకు పాల్పడుతున్నారు అనే విషయాన్ని పోలీసులు గమనించాలి.

- బంద్ నిర్వాహకులు ఒక్కొక్కసారి వాహనాల్లో తిరుగుతూ, వ్యాపారస్థులను భయభ్రాంతులను చేస్తూ దుకాణాలు మూయిస్తూ ఉంటారు. ఇది చట్ట రీత్యా నేరం.

- బంద్ బలవంతంగా నిర్వహించడానికి గాను ఆర్.టి.సి.బస్సులపై రాళ్లు రువ్వడం లాంటివి చేస్తూ ఉంటారు. ఇది చట్టం ప్రకారం నేరం. పోలీసులు, ఆర్‌టిసి బస్సులు, హాస్పిటల్స్, బ్యాంకుల్లాంటి పబ్లిక్ సర్వీస్ సంస్థలకు తగు రక్షణ కల్పించాలి. Prevention of Damage to Public Property Act అనే చట్టం క్రింద చర్య తీసుకోవచ్చు.

- బంద్ సందర్భంగా హింసను నివారించడానికి అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.

- అసాంఘిక శక్తుల్ని అదుపులోకి తీసుకొని , సిఆర్‌పిసిలోని 151 సెక్షన్ ద్వారా గాని లేదా నిర్దిష్టమైన కేసుల్లో కాని వారిని అరెస్టు చేయాలి.

- వ్యాపార సంస్థలు మొదలైన వాటికి సరైన రక్షణ కల్పించాలి.

- బంద్‌లు ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో జరుగుతాయి, కావున , పోలీసు గస్తీ ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలి.

- బంద్‌లు సాధారణంగా ఉదయం నుండి సాయంత్రం వరకు ఉంటాయి. కావున, ఆ సమయంలో పోలీసులు అప్రమత్తతతో ఉండి, తగు పెట్రోలింగ్ చేయడం, హింసకు పాల్పడిన వారిని అరెస్టు చేయడం వెనువెంటనే చేయాలి.

నక్సలైటు గ్రూపుల బందులు :-

3. ఘెరావ్ : ఇది ఒక హిందీ పదం. ఘెరావ్ అంటే చుట్టుముట్టడం అని అర్థం. ఒక యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ నియంతలాగా వ్యవహరిస్తున్నాడనో , కాలేజీలో ప్రిన్సిపాల్ కఠినంగా వ్యవహరిస్తున్నాడనో , లేదా ఆఫీసులో ఒక బాస్ తన కింద ఉద్యోగస్తులతో కఠినంగా వ్యవహరిస్తున్నాడనో ఈ ఘెరావ్ చేయవచ్చు. కొన్ని సందర్భాల్లో రైతులు కూడ ప్రభుత్వ కార్యాలయాలను ఘెరావ్ చేస్తూ ఉంటారు. సకాలానికి పంటలకు నీరు అందలేదనే కారణంతో కలెక్టరు ఆఫీసును లేదా ఇరిగేషన్ కార్యాలయాన్ని కూడ ఘెరావ్ చేస్తుంటారు. లేదా పొలాలకు కరెంట్ సరఫరా కావడం లేదనే కారణంతో ట్రాన్స్‌కో కార్యాలయాన్ని ఘెరావ్ చేస్తుంటారు. ఘెరావ్‌ను సరిగా విశ్లేషిస్తే, అది ఒక " అక్రమ సంఘం ". ఒక ఉమ్మడి ఉద్దేశ్యంతో ఒక కార్యాలయాన్ని కాని, ఆఫీసర్‌ని గాని చుట్టుముట్టి వారి విధుల్ని చేయనీయకుండా అడ్డుపడటం. ఇది ఐపిసిలోని అనేక సెక్షన్ల క్రింద నేరం. వ్యక్తుల రాకపోకల్ని కూడ ఇది అడ్డగిస్తుంది. కావున , అనేక ఐపిసి సెక్షన్ల ద్వారా దీనిపై చర్య తీసుకోవచ్చు.

కొన్ని సందర్భాల్లో పోలీసులు / రెవెన్యూ అధికారులు సంయమనం పాటిస్తూఉంటారు.ఉదాహరణకు,

రైతులు ఏవైన ఆందోళనలు చేపట్టినపుడు, వారి సమస్యలు చాల నిజమైన సమస్యలు అయి ఉండవచ్చు. ప్రతిపక్ష పార్టీలు రైతుల్ని ప్రేరేపించడం ద్వారా రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తూ ఉండవచ్చు. అమాయక రైతులపై పోలీసులు విచక్షణారహితంగా దాడి చేస్తే, దానిని అవకాశంగా తీసుకొని, రాజకీయ పార్టీలు ప్రభుత్వాన్ని దుయ్యబట్టవచ్చు. ఈ నేపథ్యాన్ని సరిగా అర్థం చేసుకుని పోలీసు అధికారులు ,జిల్లా కలెక్టరు మరియు సంబంధిత అధికారుల సలహా మేరకు "Principle of Minimum Force" ను గుర్తు పెట్టుకుని, చర్యలు చేపట్టాలి. పరిస్థితి చేయిజారిపోకుండా చూడటంలోనే పోలీసుల నైపుణ్యం నిగూఢమై ఉంటుంది.

4. నిరాహారదీక్షలు :- నిరాహార దీక్షను ఒక వ్యక్తి గాని , సామూహికంగా గాని చేపట్టవచ్చు. ఒక్కొక్కసారి నిరవధిక నిరాహారదీక్ష అంటే ఎడతెరిపి లేకుండా నిరాహార దీక్ష కొన్ని రోజులపాటు సాగవచ్చు. మరొక పద్ధతిలో సామాన్యంగా ప్రాణ హాని ఉండదు. మొదటి పద్ధతిలో ఒక వ్యక్తి నిజంగా నిరాహారదీక్ష చేస్తే, అతని ప్రాణానికి హాని కలిగే అవకాశం ఉంది. మన రాష్ట్ర అవతరణకు మూల కారణమైన శ్రీ పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష ద్వారానే ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని సాధించిన విషయాన్ని గుర్తుంచుకోవాలి. నిరాహారదీక్ష ద్వారా వ్యక్తిపై ప్రజలకు సానుభూతి పెరుగుతుంది. అతను గొప్ప నాయకుడిగా మారే అవకాశం ఉంది. గాంధీజీ అనుసరించినది అహింసాయుత పద్ధతి. కావున, వ్యక్తిగత త్యాగం అనే విషయం ఇందులో ఇమిడి ఉంది.

నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న వ్యక్తి మరణిస్తే , శాంతిభద్రతల సమస్యలు ఏర్పడవచ్చు. అతని అనుచరులు, హింసకు, దౌర్జన్యానికి దిగవచ్చు. లేదా ప్రభుత్వానికి అప్రతిష్ట రావచ్చు. ఈ సందర్భాల్లో సాధారణంగా జిల్లా కలెక్టరు / జిల్లా మేజిస్ట్రేట్ పరిస్థితులను సమీక్షిస్తూ ఉంటారు. జిల్లా మేజిస్ట్రేట్ మరియు వైద్య నిపుణుల సలహా మేరకు, నిరాహారదీక్ష చేస్తున్న వ్యక్తుల ఆరోగ్య పరిస్థితి విషమించక ముందే నిరాహార దీక్ష నుండి వారిని విరమింపచేసేటట్లుగా చట్ట పరంగా చర్యలు తీసుకుంటుంటారు. ఐపిసి లోని సెక్షన్ 309 కింద కేసులు రిజిస్టర్ చేయడం కూడ జరుగుతుంది.

నిరాహార దీక్ష శిబిరం వద్ద సామాన్యంగా నాయకులు ప్రసంగాలు చేస్తుంటారు. వారు ఉద్రేకపరమైన ప్రసంగాలు, హింసను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకుండా పోలీసులు నిరోధించాలి. అసాంఘిక శక్తులు వారితో కలవకుండా కూడ నిరోధించాలి. నిరాహారదీక్ష చేస్తున్న వ్యక్తిని పోలీసులు హాస్పిటల్‌కు తరలించే సమయంలో ఆ పార్టీ సానుభూతిపరులు

పోలీసులతో ఘర్షణకు దిగవచ్చు. అందువల్ల బలప్రయోగం లేకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ముందే వ్యూహం రూపొందించుకోవాలి.

**5. రాస్తా మరియు రైల్ రోకోలు :-** ఆందోళనకారులు ఒక్కొక్కసారి బందులో భాగంగా రాస్తా మరియు రైల్ రోకోలు నిర్వహిస్తుంటారు. లేదా బంద్ పిలుపు లేకుండానే రాస్తా, రైల్ రోకోలు చేస్తుంటారు దీని వల్ల ప్రజా జీవితానికి ఇబ్బంది కల్గించడం, ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించడం, తద్వారా ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడం ఇందులో ముఖ్యమైన అంశాలు. ఇలాంటి సందర్భాల్లో కూడ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సలహా ప్రకారం పోలీసులు చర్య తీసుకుంటారు. బల ప్రయోగం ఏ మేరకు ఉండాలన్నది ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సలహా ఇస్తాడు. ఆందోళనకారుల్లో రౌడీలు, గుండాలు మొదలైన వారిని పోలీసులు ముందుగానే తొలగిస్తే , హింసాకాండ చెలరేగదు.

రాస్తా మరియు రైల్ రోకోలు చట్ట ప్రకారం నేరం . ప్రజలు అక్రమ సంఘంగా ఏర్పడి వ్యక్తి స్వాతంత్ర్యానికి భంగం కలిగిస్తారు కాబట్టి , ఐపిసి లోని 147,149,541 సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేయవచ్చు. శాంతియుతంగా రాస్తా రోకో చేసినా, అది పై సెక్షన్ల క్రింద నేరమే. పోలీసు-ప్రజా సంబంధాల్ని గుర్తుంచుకొని లేదా విషయం యొక్క తీవ్రతను బట్టి కేసులు కొనసాగించాలా లేదా అన్న విషయాన్ని సీనియర్ అధికారులు నిర్ధారిస్తారు.

**6. లాకౌట్ మరియు లే ఆఫ్ :-** పరిశ్రమల యాజమాన్యం కొన్ని సందర్భాల్లో లాకౌట్‌ను ప్రకటిస్తుంటారు. కార్మికులు ఏ విధంగా అయితే సమ్మె చేస్తారో, అదే విధంగా యాజమాన్యం కూడ తమ పరిశ్రమలను మూసివేసే చర్యను లాకౌట్ అంటారు. అంటే తాళాలు బిగించి కూర్చోవడం, పనిలోకి వస్తున్న కార్మికులకు పని అప్పగించకపోవడం. ఇది కొన్ని సందర్భాల్లో యాజమాన్యానికి , వర్కర్స్‌కు మధ్య ఉన్న ఆర్థికపరమైన డిమాండ్ల వల్ల ఈ చర్యకు పాల్పడుతుంటారు. దీని వల్ల కార్మికులు రెచ్చిపోయి హింసకు పాల్పడే అవకాశం ఉంది. సీనియర్ పోలీసు అధికారులు పరిస్థితి తీవ్రతను గమనించి, లేబర్ డిపార్టుమెంట్ యొక్క సహకారాన్ని తీసుకొని చర్యలు చేపడతారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హింసను నివారించడం ముఖ్యం.

అదే విధంగా కొన్ని సందర్భాల్లో పరిశ్రమల యాజమాన్యాలు తమకు వస్తున్న నష్టాల బారి నుండి తప్పించుకోవడానికి లేదా మరే ఇతర కారణాల వల్ల కాని లే ఆఫ్ ప్రకటించి, కార్మికులను ఉద్యోగాల నుండి తొలగిస్తూ ఉంటారు. ఈ సందర్భంలో కూడ కార్మికులు అశాంతికి గురై , ఆందోళనను చేపట్టవచ్చు.

పై అన్ని విధాల ఆందోళనల్లో పోలీసులకు ముందుగానే సమాచారం ఉంటుంది. కావున, తగు వ్యూహాన్ని రూపొందిచుకోవడానికి సీనియర్ పోలీసు అధికారులకు చాలినంత సమయం ఉంటుంది. అక్రమ సంఘాల్ని నియంత్రించడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలో ఇదివరకే తెలుసుకున్నాం. వాటి ప్రకారం ఈ ఆందోళన సందర్భాల్లో కూడ చర్యలు చేపట్టాలి.

# బందోబస్తు ఏర్పాట్లు - బ్రిటిష్ నమూనా
## ( Bundobust Arrangements - British Model )

బంద్-ఒ-బస్త్ - (bund-o-bust) అన్నది ఉర్దూపదం. ఏదైన ఒక విషయంలో చేసే ఏర్పాట్లను బందోబస్తు అంటారు. వి.ఐ.పి. రాక, ప్రజాసమావేశాలు, ధర్నాలు, బంద్‌లు , పండుగలు, మొదలైన అనేక సందర్భాల్లో మనం పోలీసు బలగాల్ని అనేక ప్రాంతాల నుండి రప్పించుకొని భద్రతా ఏర్పాట్లు చేస్తూ ఉంటారు. ఇంగ్లీషులో దీనినే operation అంటారు. ప్రతి బందోబస్తులోను సీనియర్ అధికార్లు ఒక ప్రణాళిక తయారు చేస్తారు. దీన్ని బందోబస్త్ స్కీమ్ (operation order) అంటారు. బ్రిటిష్ పోలీసులు దీన్ని చక్కగా విశ్లేషించి IIMAC - Model. అని ఒక నమూనా తయారు చేశారు. ఈ నమూనాను సందర్భానుసారం మనం అన్ని రకాల బందోబస్తులకూ వాడుకోవచ్చు.
ఈ నమూనాలో 5 అంశాలున్నాయి.

| | | |
|---|---|---|
| Information & Intelligence | : | అంటే సంఘటన గురించి వివరాలు ,అన్ని విషయాలపై బహిరంగ మరియు రహస్య సమాచారం. |
| Intention | : | సంఘటన సందర్భంగా పోలీసుల పాత్ర ఏమిటి అని సరిగా నిర్వచించుకోవాలి. |
| Method | : | ఏ విధంగా పోలీసు ఏర్పాట్లు చేయాలన్న విషయం. |
| Administration | : | పోలీసు బలగాల్ని ఏ విధంగా టీమ్స్‌లాగా ఏర్పాటు చేయాలి. |
| Communications | : | వివిధ పోలీసు దళాల మధ్య సమన్వయం, కమ్యూనికేషన్స్ ఎలా ఉండాలి. |

పై అయిదు విషయాలనూ ' ప్రజా సమావేశాలు ' అనే సంఘటనకు అన్వయించి చూద్దాం.

### Information & Intelligence :

- సమావేశం ఏ కోవకు చెందినది, రాజకీయ సమావేశమా, ధార్మిక సమావేశమా తెలుసుకోవాలి.
- ఏయే నేతలు అందులో పాల్గొంటున్నారో తెలుసుకోవాలి.
- సమావేశపు తేది, సమయం,ప్రదేశం తెలుసుకోవాలి.
- సమావేశం యొక్క ఉద్దేశ్యం, సమావేశంలోని అజెండాను తెలుసుకోవాలి.
- పోలీసు ప్రణాలిక అంతా ఇంటిలిజెన్స్‌పైనే ఆధారపడి ఉంటుంది.
- సభలో పాల్గొంటున్న నేతల బ్యాక్‌గ్రౌండ్ అంటే గత చరిత్ర / నేపథ్యం కొంత తెలుసుకోవాలి. వారు మిత వాద

రాజకీయ వాదులా లేదా ప్రజల్ని రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తారా తెలుసుకోవాలి.

- మీటింగ్ జరగడానికి ఉన్న నేపథ్యం ఏమిటి, స్థానికంగా కారణాలేమైన ఉన్నాయా లేదా, ప్రత్యేక కారణాలున్నాయా తెలుసుకోవాలి.
- మీటింగ్ సందర్భంగా అల్లర్లు జరిగే అవకాశం ఉందా , అల్లర్లు జరిగితే , లబ్ధి పొందే వారు ఎవరైనా ఉన్నారా గమనించాలి.
- మీటింగ్ సందర్భంగా సంఘ విద్రోహ వక్తులు ఎలాంటి చర్యలకు పాల్పడుతున్నారు గమనించాలి.
- జన సమీకరణ ఏ విధంగా జరుగుతున్నది , స్వచ్ఛందంగా వస్తున్నారా, లారీలలో తీసుకువస్తున్నారా తెలుసుకోవాలి.
- జన సమీకరణలో ఎవరు ఎటువంటి పాత్ర వహిస్తున్నారు, ఉదాహరణకు లోకల్ కాంట్రాక్టర్లు, సారా వ్యాపారులు, వ్యాపారవేత్తలు వంటి వారి నిధులతో లారీలను వివిధ గ్రామాలకు పంపి, వారికి దినభత్యం (50 రూపాయిలు లేదా, 100 రూపాయిలు) ఇచ్చి వారిని రప్పిస్తూ ఉండవచ్చు. ఎన్ని గ్రామాలకు ఎన్ని లారీలు వెళ్లాయనే విషయాన్ని సేకరించాలి.
- అక్రమ సారా పంపిణీ ఏమైన జరుగుతున్నదా గమనించాలి.
- జనాన్ని ప్రలోభ పెట్టి భయపెట్టి రప్పించే చర్యలు మరేమైనా జరుగుతున్నవా గమనించాలి.
- (నక్సలైటు సానుభూతి పరుల సమావేశాల్లో గ్రామ పెద్దలని భయపెట్టి జనాన్ని సమీకరించిన సంఘటనలున్నాయి.)
- రాజకీయ నాయకుల రాక సందర్భంగా వారికి ప్రత్యర్థులైన స్థానికులు ఏమి చేస్తున్నారో గమనించాలి.
- వస్తున్న విఐపిలకు రాజకీయ ప్రత్యర్థుల నుండి ఏదైన ప్రమాదం ఉన్నదా విచారించాలి.
- ప్రత్యర్థి వర్గంలో ఉన్న అసాంఘిక శక్తులపై నిఘా వేసి ఉంచాలి.
- సమావేశ స్థలానికి అసాంఘిక శక్తులు చొచ్చుకుని రావడానికి ప్రయత్నాలు ఏమైనా చేస్తున్నాయా గమనించాలి. అలాంటి సమాచారం ఏమైన ఉంటే , దానిని నిరోధించడానికి చర్యలు తీసుకోవాలి.

## Intention :

- అనుమతింపబడిన అన్ని సమావేశాల్లో కూడ సమావేశాన్ని శాంతియుతంగా జరపడానికి ఏర్పాట్లు చేయడమే పోలీసు శాఖ ఉద్దేశ్యం .
- నాయకులకు ప్రభుత్వం నిర్ణయించిన ప్రోటోకాల్ ప్రకారంగా రక్షణ ఇవ్వబడుతుంది. హింసను నివారించడం కూడ పోలీసు వారి ఉద్దేశ్యం.
- పరిస్థితి చేయిదాటి, అల్లర్లు, హింస జరిగితే తగు బల ప్రయోగం చేయడానికి కూడ సిద్ధంగా ఉండాలి.
- బలప్రయోగానికి నిర్ణయించినపుడు, దానిని ఏ స్థాయి వరకు ప్రయోగించవచ్చు అన్నది ముందే నిర్ధారణ చేసుకోవాలి. (ఉదాహరణకు రైతులు మొదలైన వారు ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలు చేస్తున్నప్పుడు , వారిపై కాల్పులు

జరరపడం ప్రభుత్వానికి అప్రతిష్ఠ తెచ్చే పని . కావున తొంభై తొమ్మిది శాతం అలాంటి పని జరగకుండా నివారించాలి.)

- విధి లేని పరిస్థితుల్లోనే అనగా ఆత్మరక్షణ కొరకై లేదా ప్రాణాలు, ఆస్తుల రక్షణ కొరకై కాల్పులు జరపవచ్చు. అంతే కాదు, బల ప్రయోగం ఎంత మోతాదులో చేయాలన్న దానిని కూడ సందర్భాన్ని బట్టి ముందుగానే ఊహించి ఉండాలి.

## Method:

- మనకందిన సమాచారం ప్రకారం ఎలాంటి ఏర్పాట్లు అవపరం, ఏయే శాఖలతో సమన్వయం అవసరం,అని వ్రాసుకోవాలి.
- ఏయే సెక్టార్లు ముఖ్యమైనవి, భద్రతా దృష్టి కోణంలో ఏవి ముఖ్యమైనవో వర్గీకరించాలి.
- ఊహించిన జన సమూహానికి అనుగుణంగా రిజర్వు బలగాల్ని ఏర్పాటు చేసుకోవాలి. ఆ రిజర్వు బలగాలు ఏయే సెక్టార్లో ఏయే డ్యూటీలు చేయాలో నిర్ణయించుకోవాలి.

## Administration :

- బందోబస్తు డ్యూటీలకు కావలసిన పోలీసు బలగాలు ఏయే ప్రాంతాల నుండి సేకరించాలి ర్యాంకుల వారీగా వ్రాసుకోవాలి.
- ముఖ్యమైన బందోబస్తులలో ఒకటి,రెండుసార్లు రిహార్సల్సు కూడ ఉంటాయి. ఇందువల్ల ప్రతి అధికారికీ తమ బాధ్యతలు సరిగా అర్థమవుతాయి.
- రిహార్సలు లేని సందర్భాల్లో సీనియర్ ఆఫీసర్లు సిబ్బందినందరినీ సమావేశపరిచి వారివారి డ్యూటీల గురించి వివరించాలి. బందోబస్తు ప్లానును పటంలో చూపించి వివరించాలి. దీనినే Briefing అంటారు.
- Right man for the right place అనే సూత్రాన్ని పాటిస్తూ, ముఖ్యమైన సెక్టార్లకు చురుకైన ఆఫీసర్లను నియమిస్తారు. ముఖ్యంగా భద్రతా దృష్టి కోణం నుండి ప్రమాదం ఉన్న చురుకైన ఆఫీసర్లను కేటాయించాలి.
- సిబ్బందికి కావలసిన వాహనాలు, పి.ఓ.ఎల్., వాటిని ఎలా సేకరించాలి అని ప్లాన్ చేయబడుతుంది.
- సిబ్బందికి ఇవ్వవలసిన అడ్వాన్సులు లేదా ప్రయాణం / దిన భత్యం ఏర్పాట్లు చేయాలి.
- డ్యూటీలో ఉన్న వారికి కొన్ని సందర్భాల్లో తమకు కేటాయించిన స్థలాన్ని వదలి వెళ్లడానికి వీలు పడదు. అలాంటి చోట్ల ఫుడ్ ప్యాకెట్లు కూడ ఏర్పాటు చేయాలి
- మిగతా శాఖలతో సమన్వయం ఎలా ఉండాలి ? ఉదాహరణకు ఆర్ అండ్ బి శాఖ,. సభాస్థలి వద్దకు కావలసిన ఏర్పాట్లు చేస్తుంది. సౌండ్ ఇంజనీర్లు మైక్రోఫోన్ లాంటి వాటిని ఏర్పాటు చేస్తారు. టెలిఫోన్ ఇంజనీర్లు , కమ్యూనికేషన్ ఇంజనీర్లు , మెడికల్ ఆఫీసర్లు, ఆరోగ్య శాఖాధికారులు, వాటర్ సప్లయ్ అధికారులు ఇలా చాల ప్రభుత్వ శాఖలకు చెందిన వారు రాజకీయ సమావేశాల దగ్గర వారి వారి పనులు చేస్తూ ఉంటారు. లక్షలాది ప్రజలు వచ్చినపుడు వారికి నీటిసరఫరా, తాత్కాలిక మరుగు దొడ్లను ఏర్పాటు చేయడం, తగిన విద్యుత్ సరఫరా లాంటివి

అన్నీ కూడ చేస్తూ ఉంటారు. సమావేశం రాత్రి వేళలో జరిగితే , విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా జనరేటర్ ఏర్పాటు వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడ చేస్తారు.

సభా నిర్వాహకుల నుండి ఎలాంటి సహకారాన్ని పొందాలో కూడ ఇందులో నిర్దేశించబడి ఉంటుంది.

సమావేశం నిర్వాహకుల తరపున వాలంటీర్లు ఉంటే , వారికి ఎలాంటి పనులు కేటాయించాలో నిర్ధారణ చేయాలి.

## Communications :

- పోలీసు శాఖలో "Chain of Command" అన్నది చాల ముఖ్యం. Chain of Command అంటే ఎవరి మాట ఎవరు వినాలి, ఎవరి నుండి ఎవరు ఆదేశాలు తీసుకోవాలి అని స్పష్టంగా ముందుగానే ప్లాన్ చేసుకోవాలి.
- సెక్టార్ ఇన్‌ఛార్జ్ ఆఫీసర్లు ఎవరు, వారి కింది ఏయే ఆఫీసర్లు పనిచేస్తున్నారు అని డ్యూటీ ఛార్ట్ స్పష్టంగా వ్రాసుకోవాలి.
- వివిధ శాఖల మధ్య ఎటువంటి కమ్యూనికేషన్ సదుపాయాలుండాలి, అనగా ఎలాంటి వైర్‌లెస్ సెట్లు ఇవ్వాలి, ఏయే స్థాయిలో వైర్‌లెస్ సెట్లు ఇవ్వాలి అన్నది నిర్ధారణ చేయాలి.
- సమావేశాన్ని మొత్తం కమాండ్ చేసే ఆఫీసర్ ఎవరు, అతనికి వివిధ సెక్టార్ ఇన్‌ఛార్జ్ ఆఫీసర్లతో ఎలాంటి కమ్యూనికేషన్ ఉండాలి, సెల్‌ఫోన్,విహెచ్ఎఫ్ సెట్ వగైరాలు నిర్ణయించాలి.
- మొబైల్ సెట్స్ అనగా వాహనాల్లో అమర్చవలసిన కమ్యూనికేషన్ సామగ్రి ఎలాంటివై ఉండాలి, వాటి ఫ్రీక్వెన్సీ, రేంజ్ ఎలా ఉండాలి అన్న దానిని ముందుగానే ప్లాన్ చేయాలి.
- ఊహించని సమస్య తలెత్తిన సమయంలో కమ్యూనికేషన్ సిస్టమ్‌ను అందరూ వాడితే, అయోమయ (కన్ఫ్యూజన్) పరిస్థితికి దారితీయవచ్చు. కావున అలాంటి సందర్భాల్లో ఎవరు మాత్రమే మాట్లాడాలి అనే ప్రయార్టీ కూడ నిర్దేశించబడి ఉంటుంది. ఉదాహరణకు తీవ్రమైన అల్లర్లు రేకెత్తినపుడు, కమాడింగ్ ఆఫీసర్ మాట్లాడటానికి ప్రయార్టీ ఉంటుంది.
- సెక్టార్ ఆఫీసర్ అతి తక్కువ మాటల్లో తాను చెప్పదలచుకున్న విషయాన్ని టూకీగా చెప్పాలి. ఇలాంటి విషయాల్ని ముందుగానే నిర్ధారించాలి.
- బందోబస్తు నిర్వహణకు అవసరమైన ప్రభుత్వ శాఖల టెలిఫోన్ నంబర్లు అన్నీ వారి వద్ద ఉండాలి. (ఉదాహరణకు ఫైర్ స్టేషన్, హాస్పిటల్ లాంటి శాఖల ఫోన్ నంబర్లు)
- అంబులెన్స్ అవసరమని భావిస్తే, దానిని ఏర్పాటు చేసుకోవాలి.

ఏ శాంతి భద్రతల సంఘటనలోనైనా పోలీసులు ఒక టీమ్, సమావేశ నిర్వాహకులు / ఊరేగింపు/ఆందోళన నిర్వాహకులు ఒక టీమ్ . రెండు వర్గాల మధ్య ఫుట్‌బాల్ పోటీ జరిగితే ఎదుటి వర్గం వారు గోల్ చేయకుండా ఒక వర్గం వారు ప్రతిఘటిస్తూ ఉంటారు. అలాగే ఆందోళనకారులు ఎలాంటి అక్రమచర్యలు చేయకుండా ప్రతిఘటించడం పోలీసుల పని. ఫుట్‌బాల్, లేదా క్రికెట్‌లో ఎలాంటి ఫీల్డింగ్ అవసరమో అలాగే పోలీసుల్ని సరైన వారిని సరైన స్థానాలలో ఫీల్డింగ్ చేయడం చాల ముఖ్యం. ఎదుటివారు గోల్ చేయకుండా చూడటం మన బాధ్యత . ఒకటీమ్ లీడర్ ఆధ్వర్యంలో పోలీసులు ఒక టీమ్‌గా పని చేస్తే ఇది సాధ్యమవుతుంది.

పెద్ద పెద్ద సంఘటల్ని శాంతియుతంగా నిర్వహించడం పోలీసు శాఖకు ఒక పెద్ద సవాలు వంటిది. పరిస్థితిని ముందుగానే ఊహించి, అంచనా వేసి, దానికి కావలసిన కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తే, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి అవకాశం ఉండదు. దాని వల్ల అటు సామాన్య ప్రజల్లోనూ, ఇటు సమావేశపు నిర్వాహకుల్లోనూ పోలీసు శాఖ ఎంతో గౌరవాన్ని పొందుతుంది.

# పండుగల సందర్భాల్లో శాంతిభద్రతల బందోబస్తు

## ( Law and order Bandobust in Festivals )

సాధారణంగా పండుగలు, తిరునాళ్ళల్లో ప్రజలు సామూహికంగా ఉత్సవం చేసుకుంటారు. భక్తులందరూ ఒక చోట గుమికూడి, ఆనవాయితీ ప్రకారం పూజలను నిర్వహించడం ఇందులో ముఖ్యమైన అంశం. హిందువులు, క్రిస్టియన్ల పండుగల్లో ముఖ్యంగా స్త్రీలు, పిల్లలు కూడ చాల సందర్భాల్లో పాల్గుంటారు. ముస్లిం పండుగల్లో స్త్రీలు ఉండకపోవచ్చు.

పండుగలు నిర్ణీత తేదీల్లో మాత్రమే జరుగుతాయి. అంటే ఏ సమయంలో ఏ రోజున ఏ పండుగ ఉందో పోలీసులకు ముందే తెలుస్తుంది. దీని ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవడానికి, తమ ప్రణాలికను తయారుచేసుకోవడానికి చాల సమయం ఉంటుంది. పండుగల గురించి, వాటి బందోబస్తు గురించి స్టేషన్ క్రైమ్ హిస్టరీ పార్ట్ IV లో వివరంగా వ్రాయబడి ఉంటుంది. ఇది ఒక పర్మినెంట్ రికార్డు. ప్రతి సంవత్సరం ఎంత మంది ప్రజలు వచ్చారు, ఎలాంటి ఏర్పాట్లు చేయబడ్డాయి, పోలీసులు ఎలాంటి ఏర్పాట్లు చేశారనే విషయాలన్నీ అందులో నోట్ చేయబడి ఉంటాయి.

ఉత్సవానికి వచ్చే జన సంఖ్యను బట్టి పోలీసు ఏర్పాట్లను ఎస్.ఐ.స్థాయిలో గాని, డి.ఎస్.పి.స్థాయిలో కాని లేక ఎస్.పి.స్థాయిలో కాని నిర్వహిస్తారు. ఒక్కొక్కసారి డి.జి.పి.స్థాయిలో కూడ పర్యవేక్షణ జరుగుతుంటుంది. ఉదాహరణకు హైదరాబాద్ నగరంలో జరిగే గణేష్ నిమజ్జనం.

కొన్ని పండుగలు ఒకటి రెండు రోజుల్లో ముగిసేవి ఉంటాయి. మరి కొన్ని పండుగలు వారం,పది రోజుల వరకూ జరిగేవి ఉంటాయి. ఉదాహరణకు బక్రీద్, క్రిస్టమస్, శ్రీరామ నవమి లాంటివి ఒక రోజులో పూర్తవుతాయి. వరంగల్ జిల్లాలో జరిగే సమ్మక్క,సారక్కల జాతర మూడు రోజులు, గణేష్ చతుర్థి మహోత్సవాలు పది రోజులు, పుష్కరాలు 12 రోజులుంటాయి. రంజాన్ పండుగ నెలరోజుల పాటు ఉంటుంది.

### పోలీసులు ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన అంశాలు :

- ఆ స్టేషన్ పరిధిలో ఇది వరకు ఆ ఉత్సవం శాంతియుతంగా జరిగిందా, శాంతిభద్రతల సమస్యలు ఏమైన వచ్చాయా ?
- పండుగల్లో పాల్గొనే వ్యక్తులు నూటికి తొంభై తొమ్మిది శాతం భక్తిపూర్వకంగా, చట్టం మాట వినే ప్రజలే పాల్గొంటారు. కొంత మంది సంఘ వ్యతిరేక శక్తులు కూడ ఉండవచ్చు. ఈ అంశాన్ని పోలీసులు జాగ్రత్తగా గమనించాలి.
- నిర్ణీత ఉత్సవానికి ముందే ప్రజల్లో వదంతులు, భయాందోళనలు ఉన్నాయా అని ముఖ్యంగా కానిస్టేబుళ్ళు ప్రజల్లో తిరుగుతూ గమనించాలి. అలాంటి అపోహలు, భయం ఉన్నప్పుడు వెంటనే పై అధికారులకు తెలియచేయాలి.
- అవసరాన్ని బట్టి సీనియర్ అధికారులు ఉత్సవ స్థలం వద్ద తాత్కాలిక పోలీసు స్టేషన్ / కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అవసరమైన మేరకు రిజర్వు ఫోర్సును ఉంచుతారు.

- ఉత్సవాల్లో ఏర్పాట్లు కేవలం పోలీసు శాఖ ఒకటే కాదు, రెవిన్యూ, నీటిసరఫరా శాఖ, విద్యుత్, అగ్నిమాపక విభాగం, వైద్య, ఆరోగ్య శాఖ ఇలా అనేక ప్రభుత్వ శాఖలు వాటి పనిని అవి చేస్తుంటాయి. ప్రజలకు సరైన సౌకర్యాన్ని కల్గించడం వీటన్నింటి పని. అందువల్ల మిగతా శాఖలతో సమన్వయం సరిగా అర్థం చేసుకోవాలి.
- బందోబస్తుకు పోలీసు అధికారులు కాని, కానిస్టేబుళ్ళు కాని తమ భార్యా, పిల్లల్ని తీసుకుని వెళ్లకూడదు. ఒకవేళ తీసుకొని వెళ్లినా వారి కొరకు, విధి నిర్వహణ మానకూడదు.
- కొన్ని గ్రామాల్లో ముఠా కక్షలు ఉండటం వల్ల అవి ఉత్సవాల్లో కూడ వాటి ప్రభావాన్ని చూపుతాయి. ఉదాహరణకు ఒక గ్రామంలో ఎవరి బండి/రథం ముందు నడవాలి, ఎవరి ప్రభలు ముందు వెళ్ళాలి వంటి విషయంపై కొట్లాటలు జరగవచ్చు. అందువల్ల ఆనవాయితీగా వస్తున్న విధానాన్నే సాధ్యమైనంతవరకు పాటించాలి.
- ఆ ప్రాంతంలో వివిధ వర్గాల మధ్య మత సామరస్యం ఉన్నదా లేదా గమనించాలి. ఉదాహరణకు గణేష్ ఉత్సవాలపై రాళ్ళు విసరడంలాంటివి అనేక చోట్ల చూస్తూ ఉంటాం. అట్టి చోట ముందుగానే దుండగుల్ని గమనించి, వారికి సరైన హెచ్చరిక ఇవ్వడం ద్వారా, శాంతి సంఘాలను ఏర్పాటు చేయడం ద్వారా ఇలాంటి సమస్యలు రాకుండా చూడాలి.
- మత సామరస్యం దెబ్బతినే ప్రాంతాల్లో చాల జాగ్రత్తపడాలి . శాంతి సంఘాల్ని, మైత్రీ సంఘాల్ని ముందు ఉంచుకొని, ఉత్సవం యొక్క గౌరవానికి భంగం కలగకుండా చాల నేర్పరితనంగా నిర్వహించాలి. కానిస్టేబుళ్లకు శాంతి సంఘ సభ్యులతో వ్యక్తిగతంగా పరిచయం ఉండాలి.
- ఉత్సవాల సందర్భాల్లో అసాంఘిక కార్యకలాపాలు కొన్ని జరగవచ్చు. ఉదాహరణకు జూదం, వ్యభిచారం, పాకెట్ పికింగ్ లాంటివి జరగవచ్చు. వాటన్నింటిపై కానిస్టేబుళ్లు నిఘా వేసి, నివారించాలి.
- ఉత్సవాల్లో తేరు / రథం లాగడం ఉన్నప్పుడు, జనసమర్దం లేకుండా, ప్రాణాపాయం జరగకుండా నియంత్రించాలి.
- రథం లేక తేరు ఉన్న ప్రాంతంలో రథం మంచి స్థితిలో ఉందా లేదా అని నిపుణులతో ధృవీకరించుకోవాలి. ఒక ధృవీకరణ పత్రాన్ని (సర్టిఫికెట్) కూడ పొందాలి. రథం మంచి స్థితిలో లేకుంటే నిలుపుదల చేయడానికి సీనియర్ పోలీసులకు అధికారం ఉంది.
- మత కలహాలు ఉన్న ప్రాంతాల్లో కొంత మంది అసాంఘిక శక్తులు జొక్యం చేసుకుని, ఏదో విఘాతం కల్గించడానికి ప్రయత్నించవచ్చు. ఉదాహరణకు హైదరాబాద్‌లో బయల్పడిన దీన్‌దార్ అంజుమన్, ఐ.ఎస్.ఐ. అనుబంధ సంస్థలు ఏదో విధంగా మత కలహాల్ని సృష్టించాలనే ఉద్దేశ్యంతో ప్రార్థనా మందిరాలను అపవిత్రం చేయడం, పేలుడు పదార్థాలను ఉంచడం లాంటివి చేయవచ్చు. కావున సెక్యూరిటీకి సంబంధించిన జాగ్రత్తలన్నీ తీసుకోవాలి.
- ఉత్సవ నిర్వాహకుల్లోనే కొంతమందిని వాలంటీర్లుగా ముందుగానే ఎన్నుకొని, వారికి సెక్యూరిటీ గురించి సూచనలు ఇవ్వాలి. ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలో వారికి తెలపాలి.
- ఆడవారిని, పిల్లల్ని నియంత్రించే పనిని వాలంటీర్ల ద్వారా చేయించడం మంచిది.
- పోలీసు సీనియర్ అధికారులు వాలంటీర్లతో ముందుగానే సమావేశాలు జరిపి, వారికి సరిగా సూచనలు ఇవ్వడం ద్వారా పోలీసుల పని తేలికవుతుంది.

- తప్పిపోయిన పిల్లల్ని, వ్యక్తుల్ని వారి వారి బంధువులకు అప్పగించడానికి ఒక కౌంటర్ ఏర్పాటు చేయబడి ఉంటుంది. దాని ద్వారా ఎప్పటికప్పుడు ప్రకటనలు చేస్తూ ప్రజలు తప్పిపోకుండా గమనిస్తూ ఉండాలి.
- జేబు దొంగల్ని, అనుమానితుల్ని ఎప్పటికప్పుడు స్టేషన్‌కు తీసుకుని వచ్చి చెక్ చేస్తూ ఉండాలి.
- ప్రయివేట్ వాహనాలు, ట్యాక్సీలు వాటికి నిర్దేశించిన పార్కింగ్ స్థలంలోనే నిలుపుదల చేసేటట్లుగా చూడాలి.
- పోలీసులు తమ అధికార దర్పాన్ని ప్రజలపై చూపకూడదు. ప్రజలకు సౌకర్యం కల్గించడానికే పోలీసు ఏర్పాట్లు అంతేగాని, దర్పం చూపడానికి కాదు అని గ్రహించాలి. బందోబస్తు పేరిట అనవసరమైన జోక్యం చేసుకోకూడదు.
- చిల్లర వ్యాపారస్థులను అనవసరంగా వేధించడం ద్వారా పోలీసులకు చెడ్డ పేరు లభిస్తుంది. ఉదాహరణకు శనక్కాయలు అమ్ముకునే వారు, బఠాణీలు అమ్ముకునే వారు, బెలూన్లు అమ్ముకునే వారు ట్రాఫిక్‌కు గాని ప్రజలకు గాని అడ్డంగా ఉన్నప్పుడే తొలగించాలి.
- బందోబస్తు సందర్భాల్లో ప్రతి కానిస్టేబులుకు నిర్దిష్ట డ్యూటీ నిర్ణయించబడి ఉంటుంది. ఉదాహరణకు ఒకరు ట్రాఫిక్ డ్యూటీ, ఇంకొకరు క్రైమ్ డ్యూటీ, మరొకరు స్నాన ఘట్టాల వద్ద డ్యూటీ, మరొకరు దేవస్థానం వద్ద డ్యూటీలుంటాయి. నిర్ణీత డ్యూటీని వదిలిపెట్టి ఎక్కడకూ వెళ్లకూడదు. తన డ్యూటీ పరిధిని సరిగా అర్థం చేసుకొని, నిర్వర్తించాలి.

పోలీసులు తమ విధులకు మాత్రమే పరిమితం కాకుండా beyond the call of duty అనగా తమ పరిధికి మించి సేవలు చేస్తే, ప్రజాభిమానానికి పాత్రులవుతారు. తమ డ్యూటీలు సక్రమంగా చేయలేకపోవడం ద్వారా కాని, అనవసరంగా ప్రజలకు అవరోధాలు కల్పించడం కాని చేస్తే, ప్రజల విమర్శకు గురికావలసి ఉంటుంది.

ఉత్సవాలను సరిగా నిర్వహించడం పోలీసు ప్రజా సంబంధాల్ని మెరుగుచేయడానికి ఒక ముఖ్యమైన అవకాశం.

# మత ఘర్షణలు - పోలీసు పాత్ర

## (Communal Violence - Police Role)

ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే మతపరమైన విభేదాల వల్ల అనేక యుద్ధాలు జరగడం చూడగల్గుతాము. మత ప్రారంభకులైన దార్శనికులు (Philosophers & Prophets) సంఘాన్ని మంచిగా నడిపించడం కోసం, సంఘంలో శాంతి భద్రతలు నెలకొల్పేందుకు, ప్రతి వ్యక్తి పవిత్ర జీవనం గడపడానికి కొన్ని నియమాల్ని విధించి వాటిని దైవ నిర్ణయాలుగా బోధించారు. ప్రతి మతం కూడ శాంతి,సహనం, మానవత్వం అనే మూల సిద్ధాంతాలపైనే ఆధారపడి ఉన్నాయి. ఏ మతం కూడ ఎదుటి వానిని హింసించడం, అమానుషంగా ప్రవర్తించడం ఒప్పుకోదు. అయినా, అన్ని మతాల అనుయాయులు మతం పేరిట రకరకాలైన ఘర్షణలను రెచ్చగొడుతూ ఉంటారు.

పోలీసులు భారత రాజ్యాంగానికి మాత్రమే బద్ధులు. అంటే, కుల ,మత,జాతి,పరమైన విశ్వాసాలకు అతీతంగా ఉండటమే వారి ధర్మం. వ్యక్తిగత జీవితంలో, అంటే తాము ఇంట్లో ఉన్నప్పుడు ఎలాంటి విశ్వాసాన్ని కలిగి ఉన్నా, డ్యూటీకి వెళ్లిన వెంటనే రాజ్యాంగంలో చెప్పిన ఆదేశాల్ని పాటించాలి. తమ వ్యక్తిగత విశ్వాసాల్ని ప్రక్కన పెట్టి, న్యాయ సమ్మతమైన నిర్ణయాలు మాత్రమే తీసుకోవాలి. ఇలాంటి దృక్పథం కానిస్టేబులు మొదలుగా పై అధికారుల వరకు చాల అవసరం. ఎక్కడ ఏ అధికారికి సంకుచిత భావాలున్నా, అది పోలీసు శాఖనే అప్రతిష్టపాలు చేస్తుంది.

### మత ఘర్షణలకు సాధారణ కారణాలు :-

- ఒక మతానికి చెందిన వ్యక్తి మరొక మతం వారిని కించపరచడం, దూషించడం, వారి విశ్వాసాలను నిందించడం;
- వారి విశ్వాసాలకు దెబ్బ కలిగేలా ఏదైన చర్యలకు పూనుకోవడం (ఉదాహరణకు, దేవాలయాల్లో విగ్రహాల్ని పడగొట్టడం లేక ఖురాన్ ప్రతిని చింపడం లేదా జంతు మాంసాన్ని దేవాలయాల్లో కాని, మసీదుల్లో గాని వేయడం లాంటివి);
- పండుగలు, ఉత్సవాల సందర్భాల్లో ఇతర మతం అనుయాయుల పై దౌర్జన్యం చేయడం;
- ఒక మతానికి చెందిన ఆడవారిని ఇంకొక మతం వారు ఎత్తుకొని వెళ్లడం, లేదా వంచించి పెళ్లి చేసుకోవడం, లేదా అవమానించడం;
- రోడ్డు ప్రమాదాలు మొదలైన కేసుల్లో కూడ మత ఘర్షణలు తలెత్తే అవకాశం ఉంది. వాహనాన్ని ఒక మతానికి చెందిన వ్యక్తి నడుపుతూ ఉండి, మరొక మతానికి చెందిన వ్యక్తి ప్రమాదానికి గురైనపుడు కూడ ఆ ప్రాంతంలో ఇదివరకే ఉన్న మనస్పర్థలను బట్టి ఈ తీవ్రత ఉంటుంది;
- కొంత మంది అసాంఘిక శక్తులు మతకలహాల వల్ల లాభపడుతూ ఉంటారు.మత కలహాలు చోటు చేసుకున్న సమయంలో వీరు ప్రజలపై దౌర్జన్యం చేయడం, లూటీ చేయడం వల్ల లాభపడుతూ ఉంటారు;
- ఒక వర్గం వారిని ఒక ప్రాంతం నుండి భయపెట్టి వెళ్లగొట్టడం ద్వారా వాళ్ల ఆస్తులను చౌకగా స్వాధీనం చేసుకునే విధానాన్ని కూడ అక్కడక్కడ చూడవచ్చు;
- ఇతర రాష్ట్రాల్లో కాని, ఇతర దేశాల్లో కాని ఒక వర్గానికి జరిగిన దాడిపై, ఆ వర్గం వారు, ఎదుటి వర్గంపై ప్రతీకారం

తీర్చుకోవడానికి ప్రయత్నించవచ్చు. ఉదాహరణకు ఒక రాష్ట్రంలో మతపరమైన అల్లర్లు జరిగితే మరొక రాష్ట్రంలో దాని ప్రభావం ఉండవచ్చు.

- మతకల్లోలాల వల్ల రాజకీయ లబ్ధి పొందే వారు కూడ ఉంటారు. మత కల్లోలాలు ఉన్నప్పుడే వాళ్ల నాయకత్వానికి ఎదురు లేకుండా ఉంటుంది. ఒక వర్గం వారు పూర్తిగా తమ గుప్పిట్లో ఉండాలంటే, ఏదో ఒక విధమైన ఘర్షణ ఉన్నప్పుడే అది వీలవుతుంది.

## పొరుగు దేశాల పాత్ర :-

1947వ సంవత్సరంలో మన దేశ విభజన జరిగినప్పటి నుండి పాకిస్థాన్ మన దేశానికి శత్రువుగానే పనిచేస్తూ ఉంది. పెద్ద ఎత్తున యుద్ధాలు కూడ జరిగాయి. బంగ్లాదేశ్ విభజన తరువాత పాకిస్థాన్ గూఢచారి సంస్థలు మరింతగా రెచ్చిపోయి, మన దేశంలో అంతర్గత కలహాల్ని సృష్టించడమే విధానంగా పెట్టుకుంది. యుద్ధం అన్నది అధిక వ్యయ ప్రయాసలతో కూడుకున్న పని. అధిక ఆర్థిక భారంతో కూడుకున్న పని. కావున "అల్ప తీవ్రత యుద్ధం" (Low intensity War) అనే పద్ధతిని చాల దేశాలు తమ శత్రు దేశాలపై అమలుపరుస్తూ ఉంటాయి. శత్రు దేశంలో పెడదోవ (మిస్ గైడెడ్) పట్టిన కొద్ది మంది వ్యక్తులకు శిక్షణ ఇవ్వడం ద్వారా, లేదా ఒక దేశం నుండి శత్రు దేశంలోకి వాలంటీర్లను పంపి, వారి ద్వారా శత్రు దేశంలో విధ్వంసక చర్యలను కొనసాగిస్తూ, కల్లోలాలు రేపడం "అల్ప తీవ్రత యుద్ధం" యొక్క ముఖ్య లక్షణం. దీనిని "పరోక్ష యుద్ధం" (Proxy War) అని కూడ అంటారు. అంటే ఎదురుగా నిలబడి శత్రువుతో యుద్ధం చేసే శక్తి ఒక దేశానికి లేనప్పుడు, లేదా తనకు ఆర్థికపరమైన ఇబ్బందులు ఉండటం వల్లనో, శత్రు దేశాలపై ఇటువంటి అల్ప తీవ్రత యుద్ధాలను కొనసాగిస్తూ ఉంటాయి.

పాకిస్థాన్‌కు సంబంధించిన ఇంటిలిజెన్స్ విభాగం "Inter Services Intelligence Wing"(ISI) మన దేశంలోకి అనేక చొరబాటుదార్లను పంపిస్తున్నది. తమ మతానికి భారతదేశంలో ప్రమాదం ఉందని దుష్ప్రచారం చేయడం ద్వారా కొంత మంది యువకుల మనస్సుల్లో విషబీజాలు నాటి, వాళ్లను మానవత్వం నుండి దృష్టి మరల్చి పైశాచిక హత్యాకాండల్ని చేయడానికి పురికొల్పడంలో ఈ ఐఎస్ఐ కొన్నిచోట్ల విజయాల్ని సాధించింది. అనేకమైన విధ్వంసక చర్యలను మన దేశంలో చేయగల్గింది. డిసెంబరు, 13,2001న మన దేశ పార్లమెంట్ మీద దాడి జరిగింది. అదే విధంగా గుజరాత్‌లోని అక్షరధామం మీద ఆత్మాహుతి దాడులు వంటి ఎన్నో చర్యలను ఈ ఐఎస్ఐ నిర్వహించింది. దీని వల్ల దేశంలో అంతర్గత రక్షణ కొరకు ఏర్పాటు చేయబడిన సి.ఆర్.పి.ఎఫ్., బి.ఎస్.ఎఫ్. వంటి ఎన్నో రక్షణ దళాలు జాతీయ భద్రతలోనే నిమగ్నం అయిపోయాయి. ఇందువల్ల ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయిలు వెచ్చించవలసి వస్తున్నది. అతి తక్కువ ఖర్చుతో మన దేశానికి అతి ఎక్కువ ఆర్థికపరమైన నష్టాన్ని కల్గించడం అభివృద్ధిని అడ్డుకొనడం ఐఎస్ఐ ఉద్దేశ్యం.

హైదరాబాద్‌లో 2001 వ సంవత్సరంలో దీన్‌దార్‌అంజుమన్ అనే సంస్థ బయటబడింది. వీరు మామూలు సమయాల్లో కొన్ని మత మార్పిడులు చేస్తూ వచ్చారు. ఈ సంస్థ అధ్యక్షుడు పాకిస్థాన్ దేశీయుడు. ఐఎస్ఐ కనుసన్నలలో మెలిగేవాడు. ఈ దీన్‌దార్ అంజుమన్ అనుచరులు కొందరు చర్చిల్లో బాంబులు పెట్టి, ఆ పనిని హిందు తీవ్రవాదులు చేస్తున్నారని చాల కాలం నమ్మించగలిగారు. గుంటూరులో ఒక మసీదులో కూడ బాంబు పెట్టడం ద్వారా గుంటురులో హిందు, ముస్లింల మధ్య మత కలహాలు జరిగాయి. బెంగుళూరు నగరంలో ప్రమాదవశాత్తు వ్యానులో జరిగిన పేలుడులో ఒక వ్యక్తి మరణించడం, మరో వ్యక్తి గాయాలతో బయటపడటం ద్వారా ఈ సంస్థ గుట్టు రట్టు అయింది. ఈ కేసులోని

నిందితులందరూ ఐఎస్ఐ నుండి ప్రేరణ పొందిన వారే.

## మత ఘర్షణలు ఉన్న సున్నిత ప్రాంతాల్లో పోలీసుల పాత్ర :

మన రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో మతపరమైన విభేదాలు ఉన్నప్పటికీ, పోలీసు శాఖ సమర్థవంతంగా ఈ మతకలహాల్ని నివారిస్తూ వచ్చింది. మత ఘర్షణల గురించి ముఖ్య సమాచారం సేకరించాల్సింది కానిస్టేబుళ్లే.

- ప్రజలతో సన్నిహితంగా తిరిగే వ్యక్తి కానిస్టేబులు/ హెడ్ కానిస్టేబులు. కావున వీరు తమ ప్రాంతంలోని అందరు వ్యక్తుల చర్యలను గమనిస్తూ ఉండాలి. ఎప్పటికప్పుడు సీనియర్ ఆఫీసర్లకు తెలియచేయాలి.
- సంఘ విద్రోహక శక్తులు, రౌడీలు మొదలగు వారు మత ఘర్షణల సమయంలో విజృంభిస్తారు. మామూలు సమయాల్లో సాధారణ దాదాగా చెలామణి అయ్యే వ్యక్తి, మత ఘర్షణ సమయంలో ఒక నాయకుడిగా మార్పు చెందుతాడు. అలాంటి వారిపై నిఘా ఉంచి, వారు అలాంటి నాయకత్వం సంపాదించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- మత సంబంధమైన పూజలు, ప్రార్థనలు జరిగే స్థలాల్లో నిఘా ఉంచాలి. వాటిల్లో తీవ్రవాద భావాలున్న వ్యక్తులు అప్పుడప్పుడు తల దాచుకొని, కొంత మంది వ్యక్తుల్ని హింసామార్గంలో ప్రేరేపిస్తూ ఉండవచ్చు.
- చిన్న చిన్న వివాదాలు తలెత్తినపుడు, ఉభయ వర్గాలతో మాట్లాడి, నిష్పక్షపాతంగా సమస్యని పరిష్కరించాలి.
- ప్రతి స్టేషన్ ప్రాంతంలో కూడ సామాన్యంగా శాంతి సంఘాలు (Peace Committees) ఉంటాయి. మత కలహాలు ఉన్నా, లేకున్నా, మామూలు పరిస్థితుల్లో కూడ ఈ శాంతి సంఘాల్ని చురుకుగా పనిచేయించి, మత సామరస్యం నెలకొనేటట్లుగా చేయాలి. పండుగలు, ఉత్సవాలు ఉన్నప్పుడు సరైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలి.
- ఇతర ప్రాంతాల నుండి వచ్చి స్థానిక మతపెద్దల్ని కలుస్తున్న వారిపై నిఘా ఉంచాలి.
- ప్రార్థనా స్థలాల వద్ద సరైన రక్షణ కల్పించాలి.
- ఉద్రిక్తత ఉన్నట్లయితే, రౌడీలను ముందుగానే నియంత్రించి, స్టేషన్‌లో ఉంచాలి. అవసరమైతే, వారిని అరెస్టు చేసి, కోర్టు ముందు హాజరుపరచాలి.
- ఊరేగింపులు, మీటింగులు,ఉత్సవాల సందర్భాల్లో ప్రతి చోట ఫోటోలు, వీడియోల ఏర్పాటు చేయించడం ముఖ్యం. దీని వల్ల రౌడీయిజం చేసే వారిని గుర్తించవచ్చు.
- ఒక ఊరేగింపు సామాన్యంగా శాంతియుతంగానే వెళ్లుతున్నా, అందులో ఇతరులచే ప్రేరేపింపబడిన దుష్టశక్తులు చేరవచ్చు, వీరు ఏదో ఒక విధంగా మత కలహాలను రేకెత్తించడమే ఉద్దేశంగా కలిగి ఉండవచ్చు. డ్యూటీలో ఉన్న పోలీసులు అటువంటి వారిని గమనించడం, వాళ్లను త్వరగా అరెస్టు చేయడం ముఖ్యం.
- సమావేశాలు, ఊరేగింపులు జరుగుతున్నపుడు, వారు అయుధాలతో సమావేశం కాకుండా చూడాలి. కొన్ని సందర్భాల్లో జేబులో రాళ్లు లాంటివి కూడ తీసుకుని వస్తూ ఉంటారు.
- కానిస్టేబుళ్లకు మైనార్టీ వర్గాల భాష కూడ తెలిసి ఉండాలి. వారి భాష సరిగా తెలిసినపుడే, సత్సంబంధాలను ఏర్పాటు చేసుకొనే అవకాశం ఉంటుంది. మామూలు సమయాల్లో కూడ ఒక మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తి స్టేషన్‌కు వచ్చి, తన భాషలో ఫిర్యాదు చేసినపుడు, కానిస్టేబులు అర్థం చేసుకొని, దానిపై తగు చర్య తీసుకునే స్థితిలో ఉండాలి. అది ఒక ఆత్మీయత, భద్రతా భావాన్ని కలిగిస్తుంది.

- పరిస్థితి తీవ్రతను బట్టి సీనియర్ ఆఫీసర్లు బందోబస్తు ప్రణాళికను రూపొందిస్తారు. పోలీసు దళాలను ఎక్కడెక్కడ మొహరించాలో అందులో స్పష్టంగా ఉంటుంది. కానిస్టేబుళ్లు వాటి ప్రకారం నడుచుకోవాలి.
- వదంతులను నమ్మవద్దని ప్రజలకు స్పష్టంగా తెలియచేయాలి. ఒకవేళ వదంతులు ఉన్నప్పటికీ, ఆ వదంతులపై వెంటనే చర్య తీసుకోవాలి. అంతేగాని ఆ వదంతులకు బలం చేకూర్చకూడదు. ప్రచారం చేయకూడదు. వదంతుల్ని ప్రచారం చేయడం ద్వారా పరిస్థితి విషమించే అవకాశం ఉంది.
- పోలీసు శాఖలో అన్ని ర్యాంకుల అధికారులకు లోకల్ నాలెడ్జ్ అంటే ఆ ప్రాంత వాసుల యొక్క పూర్వాపరాలు బాగా తెలిసి ఉండాలి. వారి దైనందిన కార్యకలాపాలు అన్నీ తెలిసినపుడే, వారితో సరైనటువంటి అవగాహన ఏర్పడుతుంది. అవసరమైనపుడు నియంత్రించే శక్తి కూడ ఉంటుంది. సమాచారం లేకుంటే రౌడీ కూడ పెద్ద మనిషిగా చెలామణి కావచ్చు.
- స్థానికులతో అవసరమైనంతమేరకు మైత్రి ఉండాలి. ఎక్కువ సన్నిహితంగా ఉంటే వారిని నియంత్రించడం కష్టమవుతుంది
- అవసరాన్ని బట్టి రోడ్ చెకింగ్, పికెట్స్, నిఘా కెమెరాలు, ఫైర్ ఇంజన్‌ను పిలిపించడం, గ్యాస్ స్క్వాడ్ మరియు ఫైరింగ్ పార్టీని సిద్ధం చేయడం లాంటి ఏర్పాట్లు సీనియర్ ఆఫీసర్లు చేస్తారు.
- రౌడీలను శారీరకంగా ఎదుర్కోవడానికి కూడ కానిస్టేబుళ్లు తగిన ధైర్యసాహసాలు కలిగి ఉండాలి.

నిష్పాక్షిక వ్యవహారమే పోలీసులకు విశ్వసనీయత ఇస్తుంది. విశ్వసనీయత ఉన్నపుడే పోలీసులు ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉంటారు. అవసరమైనపుడు పోలీసులు బలప్రయోగం చేసినా దానిపై విమర్శ ఉండదు. కావున అన్ని సందర్భాల్లోనూ దృఢమైన, నిష్పాక్షికమైన ప్రవర్తన పోలీసులకు విజయాన్నిస్తుంది.

# గ్రామ కక్షలు
## ( Village Factions )

మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో గ్రామ కక్షల వల్ల హత్యలు, దొమ్మీలు, ఆస్తుల లూటీ, దహనాలు, మొదలైన సంఘటనలు తరుచుగా జరుగుతున్నాయి. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లోనూ, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోనూ ఈ గ్రామ కక్షలు ఉంటూ వచ్చాయి. ఈ కక్షల వల్ల అనేక మంది తమ భర్తలను, తండ్రులను, బంధువుల్ని ఆస్తుల్ని కోల్పోవుచున్నారు. అనేక మంది గ్రామాలు వదిలి పట్టణ ప్రాంతాలకు రక్షణ కోసం వలస వెళ్ళుతున్నారు.

ముఠా కక్షలకు కారణాలు :

- ఏళ్ల తరబడి అనగా వంశపారపర్యంగా వస్తున్న కుటుంబ కక్షలు ;
- గ్రామంలో ఉన్న ఇద్దరు పెద్ద మనుష్యులు లేదా రెండు వర్గాలు గ్రామ ఆధిపత్యం కోసం పోరాడటం;
- గతంలో జరిగిన కేసుల్లో నిందితులకు దండన లభించకపోవడం. బాధితుడు తనకు న్యాయం జరగలేదనే ఉద్దేశంతో వ్యక్తిగతంగా చర్యకు పూనుకోవడం;
- పోలీసులు నిష్పాక్షికంగా విచారించకపోవడం. ముఠాల ప్రభావానికి లోనై తప్పుడు కేసులు బనాయించడం, నిజాన్ని నిర్ధారించలేకపోవడం;
- గ్రామల్లో నిరుద్యోగ యువకులు ఏదో ఒక ముఠాలో ఉంటే, తమకు ఏదో కొంత ఆశ్రయం దొరుకుతుందనే భావన;
- బాంబులు మొదలగు పేలుడు పదార్థాల తయారుచేసే వారికి ఒక ఉపాధి లభించడం;
- ముఠా నాయకులు స్థానిక కాంట్రాక్టర్లుగా తయారవడంతో, అనేక ప్రభుత్వ శాఖలకు చెందిన కాంట్రాక్టులను చేజిక్కించుకోవడానికి తమ వర్గాన్ని పటిష్ఠం చేసుకుంటూ, హింసకు పాల్పడుతూ ఉంటారు.ఎంత హింసాయుతంగా ఉంటే ప్రజలు అంత భయభ్రాంతులవుతారు;
- ఎన్నికల సందర్భంగా ఒక ముఠా ఒక పార్టీ తరపున ఉంటే, మరొక ముఠా అనివార్యంగా ఇంకొక పార్టీకి మద్దతు ఇవ్వడం జరుగుతుంది. వీటి వల్ల ముఠా కక్షలు, పార్టీలు రెండూ ముడిపడి ఉంటాయి. గెలిచిన వారికి గ్రామంలో ఆధిపత్యం, ఆర్థిక ప్రయోజనాలు ఉంటాయి.

పోలీసు వ్యూహ్యం:

పోలీసులు సాధారణంగా గ్రామాల్ని సెన్సిటివ్ మరియు హైపర్ సెన్సిటివ్ అని వర్గీకరిస్తారు. పరిస్థితి తీవ్రతను బట్టి ఆ గ్రామాల్లో పోలీసు పికెట్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. కేసుల్ని సమర్థవంతంగా దర్యాప్తు చేయడం ద్వారానూ, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం వల్లనూ, పరిస్థితి తీవ్రతను తగ్గించవచ్చు.

## పోలీసులు గుర్తుంచుకోవలసిన విషయాలు :-

- ఫ్యాక్షన్‌కు సంబంధించిన కేసుల్లో చాలమటుకు ఎఫ్.ఐ.ఆర్.దశలోనే శత్రు వర్గంలోని అనేక మంది వ్యక్తుల్ని ఇరికించడానికి ప్రయత్నాలు జరుగుతుంటాయి. చాల సందర్భాల్లో చదువుకుంటున్న విద్యార్థులను, దూర ప్రాంతాల్లో ఉన్న బంధువుల్ని కూడ కేసుల్లో ముద్దాయిలుగా పేర్కొనడం జరుగుతుంది. దీనిని పోలీసు వారు సరిగా ఛేదించకుంటే, ఎదుటి వర్గం వారు కూడ ఇలాంటి తప్పుడు కేసుల్ని బనాయించే అవకాశం ఉంటుంది. అందువల్ల, ఎఫ్.ఐ.ఆర్.దశలోనే పోలీసులు నిజాన్ని తెలుసుకుని , దాని`నుగుణంగా కేసును దర్యాప్తు చేయడం అలవాటు చేసుకోవాలి.
- బాంబు తయారీదారులు సామాన్యంగా ముఠా నాయకుల చేతుల్లో ఉంటారు . వీరి గురించి సమాచారం సేకరించి , బాంబు తయారుచేయుటకు కావలసిన సామగ్రిని స్వాధీనపరచుకోవాలి.
- పొటాషియం క్లోరైడ్ , అమ్మోనియా నైట్రేట్ వంటి పేలుడు పదార్థాలు అమ్మే వ్యాపారస్తులపై నిఘా ఉంచాలి.
- అధికార పార్టీ వారు కూడ గ్రామస్థాయిలో ఒక ముఠాకు చెందిన వారే. అందువల్ల తమ ముఠావారు చేసిన దౌర్జన్య చర్యలపై సానుభూతి చూపాల్సిందిగా పోలీసులపై వత్తిడి కలుగచేస్తారు. అలాంటి వత్తిళ్ళకు లొంగకుండ నిష్పక్షపాతంగా నిజం నిరూపించాలి.
- రాజకీయ నాయకుల గన్‌మెన్‌లు కూడ కొన్ని సందర్భాల్లో బాంబు తయారీకి తోడ్పడిన సంఘటనలున్నాయి. ఇలాంటి ప్రవర్తనపై తీవ్రమైన చర్య తీసుకోబడుతుంది. ఈ విధమైన పనులకు పాల్పడటం పోలీసు శాఖకు ద్రోహం చేసినట్లే అని భావించాలి.
- మామూలు సమయాల్లో కూడ ముఠా నాయకుల అనుచరులు మారణాయుధాలు ధరించి, జీపుల్లో తిరుగుతూ గ్రామాల్లో భయానక వాతావరణం సృష్టిస్తూ ఉంటారు. ఇలాంటి వారిని ఎప్పటికప్పుడు అరెస్టు చేసి కేసులు నడపాలి.
- ఎన్నికల సందర్భాల్లో ఫాక్షన్ నాయకులు సాధారణంగా బాంబుల తయారీకి కూడ కొంత బడ్జెట్ కేటాయిస్తారు . ఆ సమయంలో విరివిగా బాంబుల తయారీ జరుగుతుంది. హిస్టరీ షీటర్స్‌పై సరైన నిఘా ఉంచి , బాంబు తయారీని నివారించాలి.
- పికెట్ డ్యూటీలో ఉన్న పోలీసు వారిని తమ వైపు ఆకర్షించుకోవడానికి ఫాక్షన్ నాయకులు అన్ని విధాల ప్రయత్నిస్తూ ఉంటారు. వారికి విందు భోజనాలు ఏర్పాటు చేయడం, ఇతర ప్రలోభాలకు గురి చేయడంలాంటివి చేస్తూ ఉంటారు. వీటికి లొంగి, ఒక వర్గం వారితో లాలూచీ పడటం వల్ల పోలీసులు అప్రతిష్టపాలవుతారు. హింసకు కూడ కారకులవుతారు.
- గ్రామంలో జరిగిన ప్రతి చిన్న సంఘటనపై సత్వరంగా చర్య తీసుకోవాలి. లేకున్నచో, అది అతి పెద్ద సమస్యగా మారే ప్రమాదం ఉంది.
- పండుగలు, జాతర్లు మొదలగు సమయాల్లో ఆనవాయితీ ప్రకారం ఎవరు ముందు వెళ్లాలి, ఎవరు తరువాత వెళ్లాలి మొదలగు విషయాల్ని పరిష్కరించాలి. పోలీసులు గట్టి బందోబస్తు చేసి, హింసను నివారించాలి.

- నాటు తుపాకుల తయారీదార్ల యొక్క సమాచారం సేకరించి, వారిని అరెస్టు చేయాలి.
- తుపాకులు, మందుగుండ్ల స్మగ్లర్లపై నిఘా ఉంచి, వారి అక్రమ చర్యలను అడ్డుకోవాలి.
- మందుగుండు అమ్మడానికి లైసెన్సు ఉన్న షాపుల వారు కూడ ఫ్యాక్షనిస్టులతో కుమ్మక్కై, మందుగుండు సామగ్రిని వారికి అందచేస్తూ ఉంటారు. దీనిపైన సరైన నిఘా ఉంచాలి.
- సమాచార సేకరణ చాల ముఖ్యం.
- ఎన్నికల సమయాల్లో ముఠా కక్షలు మరింతగా ప్రజ్వలించి, హింసకు దారితీస్తాయి. ఆ సమయంలో పోలీసులు మరింత కఠినంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.
- ముఠా నాయకుల అనుచరులకు సరిగా కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడం ద్వారా కొంత వరకు నాయకుల ప్రాబల్యం తగ్గించవచ్చు.
- కేసు ట్రయల్‌లో ఉన్నప్పుడు పోలీసు వారు చాల శ్రద్ధ తీసుకుని , సాక్షుల్ని హాజరుసరచడం ద్వారా , నిందితుల్ని హాజరుపరచడం ద్వారా నిందితులకు శిక్ష పడేటట్లు చూడాలి. అలా జరగకపోతే, బాధితులైన పార్టీ వారు కక్ష సాధింపుకు, హింసకు పాల్పడే అవకాశం ఉంది.

సిఆర్.పి.సి.లోని 106 మరియు 107 ల కింద ముఠా నాయకులపై ఎస్.హెచ్.ఓ,గారు చర్యలు తీసుకుంటారు. ముఠా నాయకుల్ని ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడం ద్వారా , వాళ్లను బైండోవర్ చేయడం ద్వారా కొంత వరకు కక్షలను నివారించవచ్చు. నిష్పాక్షికమైన, శాస్త్రీయమైన పరిశోధన ద్వారా నిజాన్ని బయటకు తీసినపుడే ఎవరు దురాక్రమణదారులు అన్న విషయం తెలుస్తుంది.

ముఠా కేసులు సాధారణంగా "Case and Counter" అని రెండు కేసులుంటాయి. రెండువర్గాల వారు ఎదురెదురుగా నిల్చి, యుద్ధానికి సన్నద్ధులై, హింసకు పాల్పడవచ్చు. లేదా , ఒక వర్గం వారు ఏమరుపాటుగా ఉన్నప్పుడు , మరొక వర్గం వారు, వారిపై దాడి చేయవచ్చు . అలాంటప్పుడు ఎవరిపై ముందుగా దాడి చేశారు, హింసాకాండలో ఎవరి పాత్ర అధికంగా ఉంది అన్న విషయాన్ని నిష్పక్షపాతంగా, శాస్త్రీయంగా పరిశోధన చేసి నిర్ణయించాలి. నిష్పాక్షికంగా నిజాన్ని నిరూపించకపోతే, ఒక వర్గం వారు అసంతృప్తితో , ఉండి, తరువాత అవకాశం దొరికినపుడు హింసకు పాల్పడుతూ ఒక విషవలయం (Vicious Circle) లాగ హింస కొనసాగుతుంది. అందువల్ల దాడి చేసిన వారిపై పోలీసులు ఎక్కువ కఠినంగా వ్యవహరించాలి. బాధితులకు సరైన న్యాయం చేయాలి. కిరాయి హంతకులు, కిరాయి గూండాల చర్యలను గమనిస్తూ, వారిని కట్టుదిట్టం (బైండోవర్) చేయాలి.

లైసెన్సు ఉన్న ఆయుధాలు కలిగి ఉన్న వారిని అప్పుడప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలి. లేకుంటే వారి వద్ద ఉన్న లైసెన్స్‌డ్ ఆయుధాలను ముఠా నాయకులు వాడుకోవచ్చు.

ఉద్రిక్తత ఉన్న సమయాల్లో ముఖ్యమైన ప్రాంతాల్లో నాకా బందీ నిర్వహించి వ్యక్తులను తనిఖీ చేయడం ద్వారా మారణాయుధాలను, వాహనాలను స్వాధీనపరుచుకోవచ్చు.

ముఠా నాయకులకు గన్‌మెన్‌గా ఉన్న వ్యక్తులు తాము పోలీసు శాఖకు చెందిన వారం అనే విషయం మరిచిపోకూడదు. ముఠా నాయకుల అనుచరులుగా పనిచేస్తే అది చాల హేయమైన చర్య. అటువంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయి.

# ఎన్నికల విధులు
## ( Election Duties )

ప్రజాసామ్యంలో అన్నిటి కన్నా ముఖ్యమైన ప్రక్రియ ప్రజా ప్రతినిధుల్ని ప్రజలు ఎన్నుకోవడం. సాధారణ ఎన్నికలు / సార్వత్రిక ఎన్నికలు ఐదేళ్ళకొకసారి రాష్ట్ర శాసనసభకు, కేంద్ర పార్లమెంట్‌కు జరుగుతాయి. వీటి ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏర్పడతాయి. ఇవి గాక, స్థానిక సంస్థలైన జిల్లా పరిషత్, మండల ప్రజా పరిషత్ ఎన్నికల్లో జిల్లా పరిషత్ ఛైర్మన్లు, మండలాధ్యక్షులు కూడ ఎన్నుకోబడతారు. ఎన్నికల్లో నెగ్గిన వారిదే పాలన కాబట్టి, అన్ని పార్టీల వాళ్ళు తమ శక్తినంతా కూడగట్టుకొని, పటిష్టమైన ప్రణాళికతో ఎన్నికల రంగంలోకి దిగుతారు. గెలుపు, ఓటమి వారి రాజకీయ భవిష్యత్‌పై ప్రభావం చూపిస్తుంది. అందువల్ల కొన్ని సందర్భాల్లో వీళ్ళు చట్టాన్ని ఉల్లంఘించడానికి కూడ వెనుకాడకపోవచ్చు. అప్పుడు పోలీసుల విధి నిర్వహణ అతి కష్టసాధ్యమవుతుంది.

### పోలీసు పాత్ర :-

- పోలీసు వ్యవస్థ కేవలం అంపైర్‌లాగా పనిచేస్తుంది. ఏ పార్టీకి మద్దతు ఇవ్వదు.
- పోలీసుల విశ్వసనీయత వాళ్ల నిష్పక్షపాత ధోరణిపై ఆధారపడి ఉంటుంది.
- శాంతిభద్రతలు కాపాడటం ముఖ్య విధి.
- అన్ని వర్గాల ఓటర్లు ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకునేటట్లుగా భద్రతా భావం కల్గించడం.
- అసాంఘిక శక్తులపై సరైన సమయంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం.
- స్వేచ్ఛాయుత మరియు నిష్పక్షపాతమైన (Free and Fair) ఎన్నికలు జరిగేటట్లు చూడటం.

### ఎన్నికల్లో సాధారణంగా జరిగే అక్రమాలు/శాంతి భద్రతల సమస్యలు :-

- పార్టీకి బలం ఉన్న ప్రాంతంలో రిగ్గింగ్ చేయడం,అనగా దొంగ ఓటర్లు ముందుగానే క్యూలో నిల్చుకొని అసలు ఓటర్ల ఓట్లు వేయడం.
- బ్యాలెట్ బాక్స్‌ల్లో ఇంక్ , యాసిడ్ , నీళ్ళు మొదలైనవి పోయడం;
- బ్యాలెట్ బాక్స్‌లను ఎత్తుకొనిపోవడం;
- పోలింగ్ అధికార్లను భయపెట్టి ఒక వర్గం వారు ఓట్లు గుద్దుకోవడం,
- ఓటర్లను పోలింగ్ బూతుల దగ్గరకు రానీయకుండా ఉండటం;
- యస్.సి.,మరియు బలహీన వర్గాల వారిని ఓట్లు వేయకుండా భయపెట్టడం;

- మారణాయుధాలు , నాటు బాంబులతో ఎదుటి పార్టీపై దాడి చేసి భయపెట్టడం,
- పోలీసులపై దాడి చేయడం;
- పోలీసుల్ని ప్రలోభ పెట్టి రిగ్గింగ్‌కు పాల్పడటం;
- పోలింగ్ ఆఫీసరును ప్రలోభపెట్టి రిగ్గింగ్ చేయడం;

పోలీసు ప్రణాళిక :-

సార్వత్రిక ఎన్నికల్లో పోలీసు ప్రణాళిక చాల జాగ్రత్తగా తయారు చేయబడుతుంది. జిల్లాలో ఇది వరకు జరిగిన ఎన్నికల్లో కేసులను జిల్లా ఎస్.పి. పూర్తిగా సమీక్షించి, దాని ప్రకారం ప్రణాళిక తయారుచేస్తాడు. దానిని రాష్ట్రస్థాయిలో డి.జి.పి. స్థాయిలో కూడ సమీక్ష జరుగుతుంది. ప్రాంతాలను మూడు విధాలుగా వర్గీకరిస్తారు. అతి కల్లోలిత ప్రాంతం, కల్లోలిత ప్రాంతం మరియు సాధారణ ప్రాంతం (Hyper sensitive, sensitive, ordinary)

రాష్ట్రంలో ఉన్న తీవ్రవాద సమస్య దృష్ట్యా కూడ పోలీసులు ప్రణాళిక రూపొందిస్తారు. తీవ్రవాద సమస్య ఉన్న ప్రాంతంలో మందుపాతరలను నిర్వీర్యం చేయడం, మందుపాతరల నుండి తప్పించుకోవడం, గ్రామాల్లో పికెటింగ్ డ్యూటీలో ఉన్న వారిపై నక్సలైట్ల దాడి జరగకుండా చూడటం లాంటివి అన్నీ ఈ ప్రణాళికలో ఉంటాయి.

ఎన్నికల్లో పోలీసుల విధులు :-

ఎన్నికల ముందు డ్యూటీలు (Pre-Poll duties) :-

ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన సమయం నుండి రాజకీయ పార్టీలు అనేక సభలు, సమావేశాలు, ఊరేగింపులు చేస్తూ ఉంటాయి. సీనియర్ అధికారులు ఇచ్చిన ప్రణాళిక మేరకు, వాటికి తగిన బందోబస్తు చేసుకోవాలి.

కొన్ని సందర్భాల్లో అభ్యర్థికి కూడ రక్షణ ఇవ్వబడుతుంది. ఆ విధుల్ని కూడ సమర్థవంతంగా నిర్వహించాలి.

సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గమనించి, వారిపై పోలీసు స్టేషన్‌లో రిపోర్టు ఇవ్వాలి. ఎస్.హెచ్.ఓ.వారిపై తగు చర్య తీసుకుంటాడు.

ఎన్నికల మీటింగులు, ర్యాలీలు జరిగినపుడు. వీడియోగ్రఫీ జాగ్రత్తగా తీయాలి. దీని వల్ల అసాంఘిక శక్తుల్ని గుర్తించవచ్చు.

లైసెన్సు లేని ఆయుధాలు, బాంబులు, ఇతర మారణాయుధాలు గురించి సరైన సమాచారం సేకరించాలి. వీటిని ఏరివేయగల్గితేనే ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయి.

ముఠా కక్షలు ఉన్న ప్రాంతాల్లో రాజకీయ వర్గాల వారు పేలుడు పదార్థాలు తయారుచేయడం ఒక కార్యక్రమంగా పెట్టుకుంటారు. అలాంటి వారిపై నిఘా ఉంచి, చర్య తీసుకోవాలి.

బాంబులు తయారు చేసే వారిని గుర్తించి అదుపులోకి తీసుకోవాలి.

కిరాయి హంతకులు, గూండాలు, మతపరమైన దౌర్జన్యాలు చేసే వ్యక్తులను గమనించి, అదుపులోకి తీసుకోవాలి.

అక్రమ సారా తయారీ, రవాణా చేసే వారిపై కూడ చర్యలు తీసుకోవాలి.

సాధారణంగా అన్ని ముఖ్య రోడ్లల్లో రోడ్ చెకింగ్ ఏర్పాటు చేయబడుతుంది. దీని ద్వారా అసాంఘిక శక్తుల్ని ఆయుధాలను తీసుకుని వెళ్ళే వారిని అదుపు చేయవచ్చు.

## ఎన్నికల రోజున విధులు :-

ఎన్నికలు సాధారణంగా ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయి. కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామునే వ్యక్తులు వచ్చి క్యూలో నిలబడటం జరుగుతుంది. పోలీసు వారు కూడ అంతకు ముందు రోజే ఎన్నికల బూతు ఉన్న ప్రాంతానికి చేరుకుంటారు. ఆ ప్రాంత వాతావరణాన్ని ముందుగానే గమనించి అసాంఘికమైన సంఘటనలు జరిగే సూచనలు ఉన్నచో, అధికారులకు ముందుగానే తెలియచేయాలి. ఎన్నికల రోజున ఈ క్రింది నియమాలు గుర్తుంచుకోవాలి.

- తనకు డ్యూటీ పాస్‌పోర్టు ద్వారా ఇవ్వబడిన విధుల్ని సరిగా అర్థం చేసుకుని, వాటిని మాత్రమే అనుసరించాలి.
- ఏ వర్గం వారి నుండీ ఆతిథ్యం తీసుకొనకూడదు. భోజనం ఏర్పాట్లు డిపార్టుమెంటు ద్వారానే చేసుకోవాలి.
- డ్యూటీ స్థలాన్ని, అత్యవసరమైన పరిస్థితుల్లో తప్ప, వదిలి వెళ్ళకూడదు.
- డ్యూటీకి సక్రమమైన యూనిఫామ్‌లో, సరైన సమయంలో రిపోర్టు చేయాలి.
- అందరితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి.
- పోలింగ్ బూతులోని ప్రిసైడింగ్ ఆఫీసర్ అన్ని విషయాల్ని నిర్ణయించే వ్యక్తి. అతని సలహాల మేరకు నడుచుకోవాలి.
- క్యూ ఏర్పాటు సరిగా నిర్వహించాలి.
- పోలింగ్ సెంటర్ వద్ద ఎన్నికల ప్రచారం చేయనీయకూడదు.
- తమ దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్, ఫైర్ స్టేషన్, తమకు బాధ్యులైన సీనియర్ ఆఫీసర్ల టెలిఫోన్ నంబర్లను కలిగి ఉండాలి.
- స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఎక్కడ ఉన్నది తెలుసుకుని ఉండాలి. వాటితో సమాచార సంబంధాల్ని కలిగి ఉండాలి.
- ఓటర్లను గుంపులుగా రావడానికి అనుమతి ఇవ్వకూడదు.
- రిగ్గింగ్ ఆపడం పోలీసుల కర్తవ్యం. కొన్ని సందర్భాల్లో ఎన్నికల బూతులోకి ప్రవేశించి, రిగ్గింగ్ చేస్తున్నప్పుడు, ప్రిసైడింగ్ ఆఫీసర్ ఫిర్యాదు కూడ ఇవ్వకపోవచ్చు. అలాంటప్పుడు డ్యూటీలో ఉన్న పోలీసు వారు తమ పై అధికారులకు ఆ విషయాన్ని తెలియచేయాలి. పై అధికారులు, ఎన్నికల పరిశీలకులను పిలిపించి, చర్య తీసుకునే అవకాశం ఉంటుంది.
- ప్రిసైడింగ్ ఆఫీసర్ అనుమతి లేనిదే పోలింగ్ బూతులోకి ప్రవేశించకూడదు. అతనికి ప్రాణాపాయ స్థితి ఉంటే, తప్పకుండా పోలీసులు అతన్ని కాపాడాలి.

- సమాచారాన్ని ఎప్పటికప్పుడు సీనియర్ అధికారులకు తెలియచేస్తూ ఉండాలి.
- పోలింగ్ పూర్తయిన వెంటనే పోలింగ్ స్టేషన్ నుండి బ్యాలెట్ బాక్సులను తరలిస్తారు. ఆ సమయంలో పోలీసులు వాటికి ఎస్కార్ట్ ఇవ్వవలసి ఉంటుంది.
- పోలీసులలోని ఒక విభాగం మొబైల్ పార్టీగా నిర్దేశించబడి ఉంటుంది. వారు తమకు ఇవ్వబడిన పరిధిలో పెట్రోలింగ్ చేస్తూ, అసాంఘిక సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటారు.
- ఆత్మ రక్షణకు, ప్రజల ఆస్తుల్ని, ప్రాణాల్ని రక్షించడానికి పోలీసు వారు అవసరమైనచో కాల్పులు జరపవచ్చు.

ఎన్నికల తరువాత విధులు :-

- ఎన్నికల తరువాత బ్యాలెట్ బాక్సులను కలెక్షన్ సెంటర్లో భద్రపరుస్తారు. వాటికి సరైన రక్షణ కల్పించాలి.
- ఎన్నికల సమయంలో జరిగిన వివిధ సంఘటనల వల్ల ప్రజల్లో ఉద్రేకాలు పెరిగి ఉంటాయి. వాటిని గమనించి, దానికి తగినట్లుగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.
- ఓట్ల లెక్కింపు సమయంలో కూడ రాజకీయ పక్షాల వారు ఉద్రేకాలకు లోనవుతారు. వారిని సరిగా అదుపు చేయాలి.
- ఎన్నికల ఫలితాలు ప్రకటించే సమయంలో కూడ పరిస్థితి ఉద్రిక్తతగా ఉంటుంది. అప్పుడు కూడ చర్యలు తీసుకోవాలి.

## ఆదర్శ ప్రవర్తనా నియమావళి (Model Code of Conduct) :

దేశం మొత్తంగా జరిగే సార్వత్రిక ఎన్నికల్ని నియంత్రించడానికి భారత ఎన్నికల సంఘం (Election Commission of India) అనే స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థ ఉంది. ఇది ప్రభుత్వానికి లోబడి ఉండదు . కేవలం సుప్రీంకోర్టు ,రాష్ట్రపతికి లోబడి పనిచేస్తుంది. ఎన్నికల సమయంలో వివిధ వర్గాలు ఏ విధంగా నడుచుకోవాలో చెపుతూ, ప్రవర్తనా నియమావళిని రూపొందిస్తుంది. ఈ ప్రవర్తనా నియమావళి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన తేది నుండి అమల్లోకి వస్తుంది. ఈ నియమావళి అన్ని రాజకీయ పార్టీలకు, పోలీసులకు, ప్రభుత్వ అధికారులకు అందరికీ వాళ్ల వాళ్ల విధుల్ని సూచిస్తుంది. వీటిలో పోలీసులు అమలు చేయవలసిన విధులు కొన్ని ఉంటాయి . ఉదాహరణకు అభ్యర్థి ఎన్నికల ప్రచారానికి ఎన్ని వాహనాలు వాడవచ్చు , ఆ వాహనాల్లో ఎంత మంది ప్రయాణించాలి, ప్రచార సమయంలో ఎలాంటి విషయాలు మాట్లాడకూడదు లాంటి నిబంధనలన్నీ ఉంటాయి. వీటన్నింటిని సీనియర్ పోలీసు అధికారులు మిగతా సిబ్బందికి వివరిస్తారు.

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యం ఇండియా . ప్రజాస్వామ్య దేశాలలో మనకు చాల గౌరవం ఉంది. ఎన్నికలు సక్రమంగా జరపడంలో ముఖ్యపాత్ర పోలీసులకు కూడ ఉంది. పోలీసు శాఖ ఒత్తిళ్ళను, ప్రలోభాలను లెక్క చేయకుండా తమ విధి నిర్వహణను చేస్తే ప్రజాస్వామ్యానికే మంచి పేరు ఇనుమడిస్తుంది.

# కార్మికుల ఆందోళనలు
## ( Labour Agitations )

### ఉపోద్ఘాతము -

పరిశ్రమలు శాంతియుతంగా పనిచేస్తుంటే ప్రగతి సాధ్యమవుతుంది.

పారిశ్రామిక శాంతి కావాలంటే చీటికి మాటికి సమ్మెలు, లాకౌట్లు ఉండకూడదు.

కార్మిక సంఘాలు, యాజమాన్యాలు బలా బలాలు తేల్చుకోవటానికి పరిశ్రమలు వేదికలైతే సామాజిక శాంతి, ప్రగతి కూడ దెబ్బతింటుంది.

కార్మికులు యజమానులు మధ్య తలెత్తిన విభేదాలను ముదరకుండా చూచి పరిష్కారము చేయడానికి 1947 లో పారిశ్రామిక వివాదాల చట్టము (Industrial Disputes Act) రూపొందించారు.

కార్మికుల సమస్యలు సాధారణముగా కార్మికులకు, యాజమాన్యానికి లేదా ప్రభుత్వానికి మధ్య ఉన్నవే కాని పోలీసు వారికి కార్మికులకు మధ్య ఉన్నవి కావు.

కార్మికుల సమస్యల విషయంలో రాజకీయ పార్టీలు పాల్గొంటాయి. ఎందుకనగా వీరిది ముఖ్యమైన ఓటు బ్యాంకు వాళ్లను ఆకర్షించడానికి అన్ని పార్టీలు ప్రయత్నము చేస్తాయి.

### కార్మిక సంఘాలు :-

"ప్రపంచ కార్మికులారా ఏకం కండి"
"పోరాడండి, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప"

(Workers of the World Unite. You have nothing to lose but your chains) - కార్ల్‌మార్క్స్)

అనే నినాదం ప్రపంచమంతటా వేగము పుంజుకొని 20వ శతాబ్దం ఆరంభంలో యూరప్ , అమెరికా దేశాలతో సహా ప్రపంచములోని అన్ని దేశాలలో కార్మిక సంఘాలు ఏర్పడినాయి.

సోవియట్ విప్లవము, పారిశ్రామిక కార్మికులు సాధించిన విజయం. ఆ స్ఫూర్తితో ప్రపంచంలోని మిగత దేశాల్లో కార్మిక సంఘాలు ఏర్పడ్డాయి.

### కార్మికుల అసంతృప్తికి కొన్ని కారణాలు :-

1 ప్రభుత్వం యొక్క ఆర్థిక విధానాలు కొన్ని సార్లు అన్ని వర్గములకు సంతృప్తి కలిగించవు.

2 ప్రపంచీకరణ (Globalisation) మరియు సరళీకరణ (Liberelisation) మొదలగు విధానాలను వామపక్షపార్టీలు తీవ్రముగా వ్యతిరేకిస్తున్నాయి. ఇవి ధనికులకు మాత్రమే లాభమిస్తాయని వారి వాదం.

3 విదేశీ ఉత్పత్తులు మన మార్కెట్లులోనికి ప్రవేశించి మన మార్కెట్లులను దెబ్బతీస్తున్నాయనీ మన పరిశ్రమలు దెబ్బతినటమే కాకుండా, కార్మికులు ఉద్యోగాలు కూడ కోల్పోతున్నారనీ వీరి వాదం. ఉదా :- చైనాలో తయారైన వస్తువులు, మన వస్తువులకంటే తక్కువ ధరలకు విక్రయిస్తూ, మన మార్కెట్లపైన ప్రభావం చూపుతున్నాయి.

4 ప్రభుత్వము మంచి ఉద్దేశ్యముతో చేసిన విధానాలు కొన్ని సందర్భాలలో ప్రజలకు ఇబ్బంది కలిగించడమే కాకుండా నష్టము కూడ కలుగజేస్తుంది. కార్మికులలో అశాంతి , అలజడి మొదలై, యాజమాన్యానికి , ప్రభుత్వానికి వ్యతిరేకముగా పోరాటాలు ప్రారంభిస్తారు.

5 ఒక్కొక్కసారి యాజమాన్యం చెల్లించవలసిన బోనస్‌లు, చెల్లించని పక్షములో ఉద్యమాలు చేపడతారు.

## వివిధ రాజకీయ పార్టీల ట్రేడు యూనియన్లు

1 A I T U C : All India Trade Union Congress (కాంగ్రెసు)

2 I N T U C : Indian National Trade Union Congress (కాంగ్రెసు)

3 B M S : Bharatiya Mazdoor Sangh ( B.J.P.)

4 C I T U : Centre of Indian Trade Unions ( CPM )

5 T N T U C : Telgunadu Trade Union of Congress ( T.D.P. )

6 I F T U : Indian Federation of Trade Unions ( CPI-ML )

7 దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘ (B.J.P)

8 ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్

9 ఆలిండియా పోస్టలు ఎంప్లాయిస్ యూనియన్

10 భారతీయ పోస్టలు ఎంప్లాయిస్ (B.J.P)

11 ఆలిండియా టెలికాం ఎంప్లాయిస్ యూనియన్

12 ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (C.P.M)

13 ఆలిండియా ఇన్సూరన్సు, ఎంప్లాయిస్ అసోసియేషన్

14 ఆలిండియా LIC ఎంప్లాయిస్ ఫెడరేషన్ (C.P.I)

## State

1 నేషనల్ మజ్దూర్ యూనియన్ APSRTC

2 ఎంప్లాయిస్ యూనియన్ APSRTC

3 A.P. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్

4 సింగరేణి కాలరీస్ కంపెనీ వర్కర్సు యూనియన్

5 సింగరేణి కాలరీస్ ఎంప్లాయి యూనియన్

6 సింగరేణి కార్మిక సమాఖ్య (సి.కా.స) - P W G కి

7 విశాఖపట్నం పోర్టు అండ్ డాక్ లేబరు బోర్డు

పై కార్మిక సంఘాలన్నీ వివిధ రాజకీయ పార్టీలకు అనుబంధసంస్థలుగా పనిచేస్తాయి. ఈ కార్మిక సంఘాల నాయకులు రాజకీయ పార్టీల్లో క్రియాశీల సభ్యులుగ ఉంటారు.

## ఆందోళనల్లో రూపాలు -

- (Processions) ఊరేగింపులు
- (Demonstrations) ప్రదర్శనలు
- (Picketings) బైఠాయింపులు
- ఘెరావ్ (నిర్బంధపరచుట)
- ధర్నా
- నల్ల బ్యాడ్జీలు ధరించుట
- పనికిపోయేవారిని అడ్డగించుట
- నిరాహారదీక్ష
- టోకెన్ స్ట్రైక్
- మెరుపు సమ్మె
- మూకుమ్మడి శలవులు
- పని ఆటంకపు సమ్మె
- గేటు మీటింగులు
- వర్కుటు రూలు (నియమాల ప్రకారం పని)

## పోలీసుల ఉద్దేశ్యము (Police Objectives)

1 కార్మిక సమస్యలు పూర్తిగా ఆర్థికపరమైన లేక కార్మికుల Working Conditions కు సంబంధించిన సమస్యలు. ఈ సమస్యకార్మికులు మరియు యాజమాన్యం లేదా ప్రభుత్వానికి సంబంధించిన సమస్య. దానిని పరిష్కరించడానికి ఇతర ప్రభుత్వ అధికారులు (ఉదా:- Labour Officer) ఉన్నారు. కావున ఆ సమస్య పోలీసులు కార్మికుల మధ్య సమస్యగా మార్చకూడదు. అసలు సమస్య మరిచిపోయి పోలీసుల జులుంపై నిరసనలు వస్తాయని గుర్తుంచుకోవాలి.

2 శాంతిభద్రతలు పరిరక్షించటం పోలీసు వారి కర్తవ్యము.

3 చట్టము ఎంతమేరకు కార్మికుల యొక్క ఆందోళనను అనుమతిస్తుందో, ఆ పరిధి వరకు అనుమతించవచ్చు చట్టపరిధి దాటనివ్వకూడదు.

4 కార్మికులకు, యాజమాన్యానికి మరియు యూనియన్ నాయకులకు, కార్మికులకు పార్టీలపరముగా, ఎటువంటి తగువులు వచ్చినా, వెంటనే స్పందించి, పరిష్కరించాలి.

## పోలీసులకు ఎదురయ్యే సమస్యలు

1 రాజకీయ పార్టీలకు సంబంధించినవారు కార్మికులను రెచ్చగొట్టి హింసను ప్రేరేపించే సందర్భాలుంటాయి.

2 సాధారణముగా ట్రేడుయూనియన్ నాయకులు పనిచేయకుండ, బెదిరించడానికి, పెత్తందారీ తనానికి అలవాటుపడి ఉంటారు.

3 సాధారణముగా కార్మికులు ఆందోళన చేయునపుడు పరిశ్రమల యొక్క ఆస్తులకు నష్టం కలుగజేస్తారు.

4 కార్మికులు ఆందోళన చేయునపుడు, వారిలో కొందరు పోలీసులను రెచ్చగొట్టేలా చేసి బలప్రయోగానికి పూనుకొనేటట్లుగా చేస్తారు.

## పోలీసు వ్యూహము (Police Strategy)

- యాజమాన్యం పక్షం కాని, కార్మికుల పక్షంగాని వహించకూడదు. నిష్పక్షపాతంగా చట్టం పరిధిలో వ్యవహరించాలి. సమస్యను అర్థం చేసుకోవాలి.
- సమస్యను సరిగ్గా అంచనా వేసి, S.H.O గారు తగిన బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలి. కానిస్టేబులు తనపాత్రను సరిగా అర్థంచేసుకోవాలి.
- కానిస్టేబులు, ఆందోళన సమయంలో నిఘా ఉంచి, ఎవరు బయటవారు, ఎవరు సంబంధం లేనివారు గుర్తించి అటువంటి వ్యక్తులపై నిఘా ఉంచాలి. మారణాయుధములు, బాంబులు, తుపాకులు, కత్తులు ఉన్నవారిని గుర్తించి చర్యలు తీసుకోవాలి.
- హింసకు పాల్పడేవారిని గుర్తించి గుంపు నుండి తొలగించాలి.

- కార్మికులు ఆందోళన చేయునపుడు ఎగ్జికూటివ్ మెజిస్ట్రేటును హాజరుగా ఉంచుకోవాలి.
- కార్మికులు ఆందోళన చేయునపుడు కొన్ని సందర్భాలలో యాజమాన్యము ఇళ్లపైకి దాడి చేసి, నష్టము కలుగజేస్తారు. అటువంటి సమయములలో యాజమాన్యం వారికి , పోలీసువారు రక్షణ కల్పించాలి.
- సమ్మెలో పాల్గోనని ఉద్యోగులకు రక్షణ కల్పించాలి
- కార్మికులు ఆందోళనలు చేయునపుడు పోలీసు ఫోటోగ్రాఫర్లు ద్వారా ఫోటోలు తీయించాలి. వీడియో కూడ తీయించాలి.
- హింస ప్రారంభమయినపుడు, కొంచెం సహనం చూపించి, వారి తప్పును చూపించాలి.
- కార్మిక ఆందోళనలు జరిగిప్పుడు , కర్మాగారంలో ప్రమాదకర రసాయనములు , వాయువులు ఉన్నచో, ఆందోళనకారులు అటువైపు వెళ్ళకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఆ పరిశ్రమలో పనిచేయుచున్న సెక్యూరిటీ సిబ్బందితో మంచి సంబంధాలు పెట్టుకొని , వారి సహకారం తీసుకోవాలి.

## సాధారణ పరిస్థితులలో పోలీసుల వ్యూహము (Police Strategy in Normal Times)

- పోలీసులు తమ పరిధిలోని పరిశ్రమలను గుర్తించి వాటిలో పనిచేయుచున్న కార్మికుల సంఖ్య నాయకులు యూనియన్లు ఏ పార్టీకీ చెందినది సదరు పరిశ్రమలో ఏ ఏ ఉత్పత్తి తయారుచేయుచున్నారో తెలుసుకోవాలి.
- కార్మికులతోను వారి నాయకులతోను పోలీసువారు మంచి సంబంధాలు నెలకొల్పుకోవాలి.
- Prevention is better than cure పారిశ్రామిక ఆందోళనలు జరుగునప్పుడు ముందుగా సమాచారాన్ని సేకరించాలి.
- తమ పరిధిలో యున్న ఫ్యాక్టరీలు యూనియను లీడర్ల గురించి తెలుసుకోవాలి.
- యూనియన్ల మధ్య గల అభిప్రాయభేదాలు గురించి, సమాచారము సేకరించాలి.
- కార్మిక సంఘాల ఎన్నికలను చట్టబద్ధముగా జరిగేటట్లు చూడాలి.
- యూనియన్ వారి హక్కులను, పోలీసులు అణచివేయుటం లేదని నమ్మకం కలిగించాలి.
- కార్మికులకు చట్టాలను గురించి, అవగాహన కలిగించాలి.

## చట్టపరమైన అంశాలు (Legal Provisions)

1 పారిశ్రామిక వివాదాల చట్టము 1947

2 క్రిమినలు లా ఎమెండ్ మెంటు యాక్టు

3 ప్రభుత్వఆస్తుల నష్టాన్ని అరికట్టు చట్టం (Prevention of Damage to Public Property Act )

4 I.P.C. లోని

341 - అక్రమ నిరోధం

342 - అక్రమ దిగ్బంధం

447 - అక్రమ ప్రవేశం

చట్టపరిధిలో సమర్థవంతంగా పనిచేస్తే పోలీసులకు మంచి పేరు వస్తుంది. ఆందోళనకారుల వ్యూహానికి మోసపోయి హింసాత్మక చర్యలు తీసుకుంటే పరిస్థితి మరింత విషమించవచ్చు. ఆందోళనలను ఎంత జాగరూకతలో పరిష్కరిస్తే పోలీసులకు అంత ప్రతిష్ట పెరుగుతుంది. అవసరమైనంత బలప్రయోగం చేయడానికి ఎల్లపుడూ సిద్ధంగా ఉండాలి.

# పోలీసు - విద్యార్థులు

## ( Police and Students )

**ఉపోద్ఘాతము -**

◆ సమాజములో విద్యార్థులు సంఘటిత శక్తి గల ఒక ముఖ్యవిభాగము. విద్యార్థులు వారి సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేస్తూంటారు. విద్యార్థుల పోరాటాల వల్ల కొత్త ప్రభుత్వాలే ఏర్పడిన సంఘటనలు చరిత్రలో ఉన్నాయి. ఉదా - తాలిబాన్ - (అఫ్ఘనిస్తాన్) తాలిబాన్ అంటే విద్యార్థులు అని అర్థం. అస్సాంలో విద్యార్థి యూనియన్లు ప్రభుత్వం ఏర్పాటు చేశాయి.

◆ కొన్ని సందర్భాలలో, విద్యార్థుల యొక్క నాయకత్వాన్ని, రాజకీయపార్టీలు, కొన్ని తీవ్రవాద సంస్థలు స్వప్రయోజనములకు వాడుకుంటాయి.

◆ విద్యార్థిదశ తెలిసి తెలియని వయస్సు, అవేశాలకు ఉద్రేకాలకు లోనవుతారు.

◆ సమాజములోని వివిధ వర్గాలు, కులాలు, మతాలు, వర్ణాలు, వర్గాలు, ప్రాంతాలనుండి, చదువుకోవడానికి విద్యాలయాలలో చేరుతుంటారు. వీరు గౌరవం గల కుటుంబాలనుండి వస్తుంటారు. వీరికి గత నేరచరిత్ర ఉండదు.

◆ సాధారణముగా పేద, మధ్య తరగతి వర్గాల నుండి, గ్రామీణ ప్రాంతాల నుండి చదువుకోవటానికి కాలేజీలలో చేరుతారు, వీరికి నేరముల గురించి, చట్టాల గురించి అవగాహన ఉండదు.

◆ విద్యార్థులను రాజకీయ నాయకులు వారి ప్రసంగాల ద్వారా ఉద్యమాలవైపు ఆకర్షింపచేస్తారు.

◆ రాజకీయపార్టీల ఉద్దేశ్యము వేరుగా ఉంటుంది. రాజకీయ ప్రయోజనము సాధించుట అనగా విద్యార్థుల యొక్క సమస్యలను పరిష్కరించడానికి పోరాడుచున్నామని పేరు తెచ్చుకోవడము.

**విద్యార్థి సమస్యలు - ఆందోళనలు**

ఆందోళనలకు కారణాలు

- పాఠ్యపుస్తకాల గురించి
- ట్యూషనుఫీజుల పెంపుదల గురించి
- హాస్టలులో విద్యార్థుల వసతులు గురించి
- S.C.s /B.C.s స్కాలరు షిప్పుల గురించి
- ప్రభుత్వ విద్యావిధానముల గురించి
- అధ్యాపకుల కొరత
- రాజకీయ సంఘటనలకు వ్యతిరేకంగా నిరసనలు
- విద్యార్థులపై యూనివర్సిటీ తీరు గురించి
- విద్యార్థులను సస్పెండు చేసినపుడు
- ఉద్యోగావకాశాల గురించి
- రిజర్వేషన్ మొదలగు విధానాల గూర్చి

## రాజకీయ పార్టీలు - అనుబంధ విద్యార్థిసంఘాలు.

విద్యార్థులు జనాభాలో ముఖ్యమైన Vote bank అనగా ఓటు హక్కు ఉన్న సమూహము. అందువల్ల సహజంగానే రాజకీయ పార్టీలు, మత సంస్థలు వీళ్ల సహకారానికి ప్రయత్నిస్తాయి. విద్యార్థి సమస్యలగురించి పోరాడటం వల్ల వారికి దగ్గర కావాలని ప్రయత్నిస్తాయి. విద్యార్థులలోనే తమ పార్టీ విభాగాల్ని తయారు చేస్తాయి. వాటికి ఉదాహరణ ఈ క్రింది అనుబంధ సంస్థలు

1 N.S.U.I- National students Union of India ( కాంగ్రెస్ పార్టీకి అనుబంధం )

2 A.B.V.P. - Akhila Bharatha Vidyarthi Parishad ( B.J.P. అనుబంధం )

3 తెలుగు విద్యార్థి - T.D.P కి అనుబంధం

4 S.F.I. - Students Federation of India ( C.P.M. పార్టీకి అనుబంధం )

5 A.I.S.F. - All India Students Federation ( C.P.I. పార్టీకి అనుబంధం )

6 R.S.U. - Radical Students Union ( PWG కి నిషేధించబడిన సంస్థ )

7 P.D.S.U- Progressive Democratic Students Union (CPI ( ML ) కి చెందిన అనుబంధసంస్థ)

8 D.Y.S.F. - Dalit Youth Students Federation

9 SIMI - Students Islamic Movement of India - ముస్లిం మత వాద సంస్థ

10 SIO - Students Islamic Organization - ముస్లిం మత వాద సంస్థ

పై విద్యార్థి సంఘాలు, ఆయా రాజకీయ పార్టీల సిద్ధాంతాలకు అనుగుణముగా పనిచేస్తాయి. ఈ నాటి విద్యార్థినాయకులే రేపటి రాజకీయ నాయకులు ,మత పెద్దలు కావచ్చు.

రాజకీయ పార్టీలు, విప్లవ పార్టీలు ; మత సంస్థలు విద్యార్థుల ద్వారా , తమ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసికొనివెళ్ళడం చూస్తూంటాం.

ఉదా :- R.S.U ను 1970 ప్రాంతంలో PWG ఏర్పాటు చేసింది. వారిని ' గ్రామాలకు తరలివెళ్లండి" అను నినాదము ద్వారా ప్రజలలోనికి తీసుకొనివెళ్ళి, పేదరికాన్ని ఆసరాగా తీసుకొని PWG కి రిక్రూటుమెంటు చేయడానికి వాడుకున్నారు. కొన్ని మత సంస్థలు తమ మతంపై దాడులు జరుగుతున్నాయని బోధించి విద్యార్థుల్ని తమవైపు ఆకర్షించుకుంటున్నారు.

పిడివాద సిద్ధాంతాన్ని వంటపట్టించటం (Indoctrination) అంటే ప్రయోగశాలలో జంతువులను (ఎలుకలు, పందులు) ప్రయోగానికి వాడుకొంటున్నట్లుగా, సమాజమనే ప్రయోగశాలలో విద్యార్థులను, రాజకీయనాయకులు, పిడివాదులు - మత ఛాందసవాదులు ప్రయోగజంతువులుగా (Guinea pigs) వాడుకోవచ్చు.

## విద్యార్థులతో - పోలీసుల ప్రవర్తన

- విద్యార్థులు ఆందోళన చేయునపుడు వారి స్వరూపాన్ని పూర్వచరిత్రను తెలుసుకోవాలి.
- విద్యార్థులతో పాటు రాజకీయపార్టీ కార్య కర్తలు కలసి ఉండి హింసను ప్రేరేపించవచ్చును.
- పోలీసులను రెచ్చగొట్టి, లాఠీచార్జి చేసే విధంగా పురికొల్పుతారు. కొన్ని సందర్భాలలో ఆ పరిస్థితి ఫైరింగ్‌కి కూడ దారితీయవచ్చును. అందువల్ల సాధ్యమైనంత సహనం వహించాలి.
- జర్నలిస్టులు, ఫోటోగ్రాఫరులు మొదలగువారు ముఖ్యంగా ఆందోళనకారులు చేసే అక్రమచర్యల్ని ఫోటోలు తీసుకునేలా చేయాలి.
- పోలీసులు అనాలోచిత చర్య ఆందోళనకారులకు ఆయుధం కావచ్చు.
- ఈ సంఘటనలను ఆసరాగా చేసుకొని అసలు సమస్యను ప్రక్కన బెట్టి ప్రభుత్వదమనకాండను ఖండిస్తారు.
- విద్యార్థులు, పోలీసులకు శత్రువులు కారు. కానివారి పట్ల దృఢముగా (firm) ఉంటూ, హింసకి తావివ్వకుండా వ్యవహరించాలి.
- విద్యార్థులు, ఆందోళన చేయునపుడు హింసకి పాల్పడే వారిని ముందే గుర్తించి, ఆ స్థలం నుండి తొలగించాలి.
- సీనియర్ పోలీసు అధికారులు , విద్యార్థులతో మాట్లాడటం వలన, హింసకి పాల్పడకుండా నివారించవచ్చును.
- ఇది పోలీసులకి అహంకి (ego) సంబంధించిన సమస్య కాదు. ఈ సమస్య విద్యార్థులకు కాలేజీయాజమాన్యానికి

లేదా ప్రభుత్వానికి సంబంధించినది కావున పోలీసులు, విద్యార్థుల మధ్య సమస్యగా మార్చుకోరాదు. పట్టువిడుపు ధోరణి ఉండవచ్చు.

- విద్యార్థులకు చట్టబద్ధమైన నిరసనను తెలుపుకోవటానికి అవకాశము కల్పించవచ్చును.

ఉదా :-
- కొద్దిసేపు స్లోగన్లు ఇచ్చుకొనేందుకు అనుమతి
- ధర్నా చేసుకొనే అనుమతి
- నిరసనను తెలుపుకోవటానికి
- సంబంధిత అధికార్లకు మెమోరాండం ఇవ్వడానికి అనుమతి
- సీనియర్ పోలీసు అధికారి సందర్భానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవచ్చును

- తీవ్రమైన ఆందోళనలు జరిగే సూచనలు / సమాచారం ఉంటే ముందుగా, ముందు చర్య నిమిత్తము అరెస్టులు చేయాలి.

- రౌడీలవలె దాదాగిరి చేస్తూ రాజకీయ అండదండలున్న విద్యార్థులపై వారి చర్యలగురించి స్టేషన్ రికార్డులతో ఎప్పటికప్పుడు నమోదు చేయాలి. సరియైన రికార్డు చేయడం (record building) ద్వారా వారిని అవసరమైనపుడు అదుపులో తీసుకొనే అవకాశం ఉంటుంది.

- విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో కౌన్సిలింగు జరుపుట

- కసుల పర్యవసానము గురించి, తెలియజేయుట.

- హాస్టల్సుపై, నిఘా ఉంచి, అక్కడ పనిచేయు స్వీపర్లు, నౌకర్లు, వంటవారు, టెలిఫోను దగ్గర ఉండువారు మొదలగు వారి ద్వారా సమాచారము సేకరించాలి. ఇది కానిస్టేబులు ద్వారానే సాధ్యం.

- ప్రిన్సిపాలు ద్వారా విద్యార్థులపై చర్య తీసుకొనేవిధముగా చూడటం. ఎందుచేత అనగా పోలీసుల ప్రత్యక్షచర్య వారికి నచ్చదు.

- రాడికలు విద్యార్థి సంఘములపై , పోలీసులు ప్రత్యేక నిఘా అవసరము. సరిగా Record building చేయాలి.

## సాధారణ సమయాల్లో విద్యార్థులు - పోలీసుల మధ్యసంబంధాలు

1 విద్యార్థులను ప్రోత్సహించి, క్రీడలను ప్రోత్సహించుట.

2 పోలీసువారు విద్యార్థులకు క్రీడాసామగ్రి అందజేయుట.

3 విద్యార్థులతో పోలీసువారు కలసి క్రీడలలో పాల్గొనుట

4 విద్యార్థులకు ట్రాఫిక్ ను గురించి అవగాహన కల్పించుట.

5 పోలీసులు "ఓపెన్ హౌస్" నిర్వహించి, పోలీసుశాఖ పట్ల అవగాహన కల్పించాలి.

6 రహదారి భద్రతా వారోత్సవములలో విద్యార్థుల సేవలు ఉపయోగించుకోవటము.

7 అమరవీరుల సంస్మరణదినోత్సవం సందర్భముగా వక్తృత్వపు పోటీలు , నిర్వహించి, బహుమతులు అందజేయటం.

8 మైత్రి కమిటీల ద్వారా తెలివైన, చురుకైన విద్యార్థులకు బహుమతులు.

9 విద్యార్థులకు పోలీసువ్యవస్థ గురించి, అవగాహన కల్పించి, ప్రజాసేవకై పోలీసు అని చెప్పాలి.

10 విద్యార్థులు ధైర్యంగా పోలీసులకు సమాచారం అందిచేలా చర్యలు తీసుకోవాలి.

11 కాలేజి విద్యార్థులకు ర్యాగింగ్ , ఈవ్ టీజింగ్ ,విషయమై సెమినార్లు నిర్వహించాలి.

12 విద్యార్థులకు సంబంధించిన చట్టాలు. ఉదా - (ర్యాగింగ్ చట్టము, పబ్లిక్ పరీక్షలలో కాపీ నిరోధక చట్టము) పై అవగాహన కలిగించుట, (కరపత్రాల) ద్వారా ఆ చట్టాలలోని నేరాలని వివరించాలి

13 N D P S Act గురించి కరపత్రాల ద్వారా విద్యార్థులకు అవగాహన కలిగించి, దుష్పరిణామములు కూడా తెలియపరచాలి.

## కౌన్సిలరుగా పోలీసు అధికారి :

పోలీసు అధికారి విద్యార్థుల పట్ల కౌన్సిలరుగా వ్యవహరిస్తూ, ఓర్పుతో , నేర్పుతో, ఆలోచనాపరుడిగా, విద్యార్థిసమస్యల పరిష్కారకర్తగా, మధ్యవర్తిగా, దీర్ఘకాల ప్రయోజనాల దృష్ట్యా ఓ తండ్రిగా, మార్గదర్శకునిగా వారి సమస్యలను పరిష్కరించాలి.

# పోలీసులు - సంఘవ్యతిరేక శక్తులు
## ( Police-Anti Social Elements )

నిర్వచనము : సంఘవ్యతిరేక శక్తులు అనగా చట్టం పై హేయభావంతో నిర్భయంగా చట్టాన్ని ధిక్కరిస్తూ ధనబలం అంగబలం సంపాదించుకునేవారు.

అనేక సంఘవ్యతిరేకశక్తుల్ని ఎదుర్కొనే అవసరం,వీరిని అదుపు చేసే అవకాశం పోలీసులకు మాత్రమే ఉంది.

సాధారణంగా ఈ క్రిందివానిని సంఘవ్యతిరేకశక్తులుగా పరిగణిస్తారు :

1. గూండాలు /రౌడీలు
2. అలవాటు పడ్డ నేరస్థులు
3. అక్రమ సారా తయారీదారులు
4. బందిపోటుదారులు
5. మత్తు పదార్థములను పంపిణీచేసేవారు.
6. స్త్రీలను బలవంతం పెట్టి వ్యభిచారం నడిపేవారు.
7. భూ అక్రమణదారులు
8. జూదగృహములను నడుపువారు
9. కిడ్నాప్ చేసి డబ్బు గుంజేవారు
10. డబ్బు కొరకు హత్యలు చేయువారు (hired assasins)
11. ఆయుధాలను అక్రమంగా తయారు/ పంపిణీ చేయువారు.
12. పేలుడు పదార్థాలను అక్రమ తయారు/పంపిణీ చేయువారు
13. ప్రజలను భయ భ్రాంతులను చేసి, ప్రజాశాంతికి భంగము కల్గించువారు.
14. అటవీ ఉత్పత్తులను దొంగ రవాణా / దొంగతనము చేయువారు
15. సిండికేటుగా ఏర్పడి (సమూహంగా), లేదా దౌర్జన్యంగా ప్రభుత్వకాంట్రాక్టులను వశపరచుకొనువారు.
16. కమ్యూనల్ అఫెండర్ (మతపరమైన నేరస్థులు) (Communal offendor)
17. నిత్యావసర వస్తువులను అక్రమంగా నిల్వవుంచుకొనేవారు.

## సంఘవ్యతిరేకశక్తులతో పోలీసుల ప్రవర్తన, సంబంధాలు :

ఘరానామోసగాళ్ళు రౌడీలు, అందరూ చిన్నచిన్న offences చేస్తూ నేరప్రపంచంలో పైకి ఎదిగినవాళ్ళే. వాళ్ళు ప్రారంభస్థాయిలోనే ఉన్నపుడే వారిపై సరైన చర్యతీసుకోవడం జరిగితే వారు పెద్ద నేరస్థులుగా మారే అవకాశం ఉండదు.

ఎన్నో ఉదాహరణలు దావూద్ ఇబ్రహీం మొదట్లో పోలీసు Informant తర్వాత చిల్లర నేరస్థుడు, తర్వాత స్మగ్లర్, తర్వాత ఘరానా నేరస్థుడు.

వీరికి చట్టంలోని బలహీనతలన్నీ తెలుసు. ఘరానా లాయర్లు వీరికి చేదోడుగ ఉంటారు. చట్టాన్ని తమకు అనుకూలంగా వాడుకోవడంలో సిద్ధహస్తులు.

చట్టాన్ని వీరి పై ప్రయోగించాలంటే పోలీసులు చాల సమర్థవంతంగా పనిచేయాలి. వీరి ప్రతి కదలికల్నీ గమనించి రికార్డు చేస్తుండాలి. నేరానికి రికార్డు లేకుంటే వీరు అమాయకుల్లాగా చెలామణి అవుతుంటారు. పోలీసు దృష్టికి వచ్చిన ప్రతికేసును శ్రద్ధగా దర్యాప్తుచేయాలి.

వీళ్లకున్న గూండాబలం, ధనబలంతో ఒక్కొకసారి రాజకీయ ప్రముఖుల అండను, రక్షణను పొందుతారు. అందువల్ల వీరి అసలు స్వరూపాన్ని రాజకీయ ప్రముఖులకు కూడ వివరించాలి.

## సంఘవ్యతిరేక శక్తుల నియంత్రణ - సూచనలు

- ఆదాయ వనరులు రాకుండా చూడాలి.
- ఆయుధములు, మందుగుండు సామాగ్రి సరఫరా కాకుండా చూడాలి.
- ఆకస్మిక తనిఖీలు చేయాలి.
- కూంబింగ్ ఆపరేషనులు నిర్వహించాలి
- హిస్టరీ షీట్లు నమోదు చేయాలి.
- ప్రజలలో చైతన్యం తీసుకొనిరావాలి.
- ప్రజలతో కౌన్సిలింగ్ నిర్వహించాలి.
- కఠినమైన శిక్షలు పడేటట్లు చేయాలి.
- వీరిగూర్చి ముందుగా సమాచారం సేకరించాలి. గూఢచార వ్యవస్థ పటిష్ఠంగా ఉండాలి.
- పోలీసులు రాజకీయ వత్తిళ్ళకు లొంగకూడదు.
- ఉన్న చట్టాలను సక్రమంగా అమలు పరచాలి.
- వీరియొక్క రహస్య స్థావరాలను గుర్తించాలి.

- నాటుసారా, జూదము, మట్కా, వ్యభిచారం, మాదకద్రవ్యాల వినియోగం నుండి ప్రజలను దూరంగా ఉండేటట్లు చేయాలి.
- స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను చైతన్యవంతులను చేసి, సంఘవ్యతిరేక శక్తుల అగడాలను నియంత్రించేటట్లు చూడాలి.
- సంఘవ్యతిరేక శక్తులను ఎన్నికలలో పోటీ చేయకుండా నియంత్రించాలి.
- కొత్తచట్టాలను (ఉదా : పోటా) సరిగా సమర్థవంతంగాఅమలు పరచాలి. (POTA - Prevention of Terrism Act 2002)

## చట్టపరమైన అంశాలు Legal Provisions

**Crpc లోని 41,151,106,107.108,109,110, సెక్షన్లు**

IPC 12(A), 153 (A) సెక్షన్లు

అయుధముల చట్టము - 1959

పేలుడు పదార్థముల చట్టము - 1908

అంధ్రప్రదేశ్ అబ్కారీ చట్టము - 1968

వ్యభిచార నిరోధక చట్టము -1956

నిత్యావసర వస్తువుల అక్రమనిల్వల నిరోధక చట్టము - 1980

SC/ST లపైన అత్యాచార నిరోధక చట్టము 1989

ప్రభుత్వ ఆస్తి విధ్వంస నివారణ చట్టం 1984

మోసపూరిత ఫైనాన్సు కంపెనీ డిపాజిటర్ల రక్షణచట్టం 1999

అంధ్రప్రదేశ్ సంఘవ్యతిరేక ప్రమాదకర చర్యల నిరోధక చట్టం 1980

మతతత్వ శక్తుల కార్యకలాపాల నిరోధకచట్టం - 1984

అంధ్రప్రదేశ్ వ్యవస్థీకృత నేరాల నిరోధక చట్టం - 2001

Prevention of Terrorism Act 2002 (తీవ్రవాద నిరోధక చట్టం - 2002)

అంధ్రప్రదేశ్ భూ అక్రమణ నిషేధచట్టం 1982

మత్తు ఔషధాలు మరియు మెదడు పై ప్రభావం చూపించే పదార్థాల చట్టం - 1985 (Narcotic Drugs & Psycho-tropic substances Act 1985 (N.D.P.S. Act)

భారతీయ భద్రతాచట్టం - 1980

ఆంధ్రప్రదేశ్ అలవాటు పడ్డ నేరస్థులచట్టం -1982 (H.O. Act 1982)

సంఘవ్యతిరేక శక్తులను నియంత్రించడం పోలీసులకు నిజమైన సవాల్. చిల్లరనేరస్థుణ్ణి కనికరంతో చూసినా, ఘరానా నేరస్థుణ్ణి చట్టం పరిధిలోనికి తీసుకురావడం ద్వారా సమాజానికి ఎక్కువ మేలు జరుగుతుంది. పోలీసుల సమర్థతకు నిజమైన గీటురాయి ఇది.

# పోలీసులు మరియు వ్యవసాయకూలీలు

## ( Police and Agricultural Labour )

వ్యవసాయ రంగం :

1 ఆంధ్రప్రదేశ్ వ్యవయసాయ ప్రధానమైన రాష్ట్రము. రాష్ట్ర ప్రజలలో నూటికి డెబ్బై మంది వ్యవసాయముపై ఆధారపడి జీవిస్తున్నారు.

2 వీరిలో భూమి ఉన్న రైతులు, భూమిలేని రైతుకూలీలు అని రెండు రకాలు.

3 వ్యవసాయకార్మికులు లేనిదే వ్యవసాయము జరుగదు.

4 వ్యవసాయము అభివృద్ధి చెందనిదే, రాష్ట్రము దేశము అభివృద్ధిచెందదు.

5 రైతులు, రైతుకూలీలు సమాజంలో ముఖ్యభాగం. ప్రజాపతినిధుల్ని ఎన్నుకోవడంలో వీరిపాత్ర చాలముఖ్యమైనది.

రైతుల ఆందోళనలకు కారణాలు

ప్రభుత్వఆర్థిక విధానాల (policy) వలన రైతులకు కొన్ని నష్టాలు కలుగవచ్చు.

ఉదా :
- ఎరువుల ధరల పెంపకం
- ఆహారధాన్యములకు గిట్టుబాటు ధరలు లేకపోవడం.
- పంటలకు విద్యుత్ , నీరు, కొరత కావడం.
- అంతర్జాతీయ రంగములో జరిగే మార్పులవలన ప్రభుత్వముపై ఒత్తిడి.

ఉదా : అమెరికా - ఇరాక్ యుద్ధము వలన ఆయిలు, గ్యాసు ధరలు పెరుగుట

- రైతులకు సరియైన విత్తనాలు లభ్యముకాకపోవటము వలన నిరాశ, నిస్పృహలకు లోనుకావడము.
- రైతులు అధిక ఉత్పత్తుల కోసం ఆశపడి తర తరాల నుండి వచ్చే విత్తనాలను ప్రక్కకు పెట్టి పునరుత్పత్తిలేని Terminator seeds లాంటి విత్తనాలను వాడటము,
- అంతర్జాతీయ ఒత్తిడుల వలన రైతులు నష్టపడటము.
- కరువు కాటకాలు, వరదలు వచ్చి పంటలు నష్టమయినపుడు
- రైతులు పెట్టుబడికి తగిన దిగుబడి ఆదాయము లేక పోవటము.

- నదులు,కాలువల నుండి సాగునీటి పంపకం కోసం వివిధ ప్రాంతాల రైతుల మధ్య తగాదాలు, (ఇటీవల కర్నూలు, మహబూబ్‌నగర్ రైతులు ఘర్షణ పడటం చూశాం)
- వ్యాపారులు కల్తీమందులు, నాసిరకం విత్తనాలు అమ్మడం

## వ్యవసాయ కార్మిక సంఘాలు

రాజకీయ పార్టీలు సహజంగానే రైతులసమస్యలపై పోరాడటానికి సిద్ధంగా ఉంటారు. అనేక పార్టీలకు ఆ రైతువర్గాల అనుబంధ సంస్థలు ఉన్నాయి.

- రైతు సంఘ్ - CPI (కమ్యూనిష్టు పార్టీ ఆఫ్ ఇండియా)
- ఖేత్ మజ్దూర్ యూనియన్ - MCPI (మావోయిస్టు - కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా)
- భారతీయ కిసాన్ సంఘ్ - BJP (భారతీయ జనతాపార్టీ)
- రైతుకూలి సంఘం - CPI- (ML) (కమ్యూనిష్టు పార్టీ ఆఫ్ ఇండియా - మార్క్సిస్ట్ లెనినిస్ట్)

## పోలీసుల ఉద్దేశ్యము Objectives of Police :-

- పోలీసులకు రైతులు శత్రువులు కారు.
- పోలీసులు శాంతి భద్రతలు కాపాడాలి.
- చట్ట పరిధిలో ఆందోళనలు అనుమతించవచ్చు.

## సాధారణ పరిస్థితులలో పోలీసు వారి విధులు Police Duty in Normal Times :-

- బాలకార్మికులకు విముక్తి
- రైతు సమస్యలపై ఇతర శాఖలతో సమన్వయము.పరిచి సమస్యలను పరిష్కరించుట.
- కానిస్టేబుళ్ళ పల్లెలకు పోయినపుడు అక్కడ రైతుల సమస్యల గురించి సమాచారము సేకరణ.

## ఆందోళనల్లో పోలీసువ్యూహం

- మిగతా ఆందోళనకారులతో పోలిస్తే రైతులు, కూలీలు గ్రామీణులు నిరక్షరాస్యులు అమాయకులు కాబట్టి సాధ్యమైనంతవరకు సహనముతో వ్యవహరించాలి.
- రెవెన్యూ అధికారులు అనగా జిల్లా కలెక్టర్, ఆర్.డి.ఓ. గారు రైతులకు సమస్యలు ఏర్పడినపుడు ప్రభుత్వవిధానాలను నచ్చచెప్పుతారు.
- Mandal Executive Magistrate ఉత్తర్వు మేరకు ఆందోళనకారులు ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తులను

నష్టపరిచేటప్పుడు చట్టప్రకారము వారిపైన బలప్రయోగము చేయాలి.

- రైతులు ఆందోళన చేయునపుడు రాజకీయపార్టీలకు సంబంధించిన mischief mongers లను గుర్తించి వారిపై తగు చర్య తీసుకోవాలి.
- రైతుల యొక్క సమస్యలలో నక్సల్స్ గ్రూపులను ప్రవేశించకుండ చూడాలి.
  ఉదా :- విద్యుత్తు చార్జీల పెరుగుదలకు నిరసనగా కాంగ్రెసు మరియు వామపక్షపార్టీలు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమములో అదుపు తప్పి అందులో నక్సల్స్ గ్రూపులు ప్రవేశించడము వల్ల విధ్వంసానికి దారి తీసి పోలీసు ఫైరింగ్ కూడ జరిగినది. దాని ద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చినది. (బషీర్‌బాగ్ సంఘటన)
- కరువుదాడులు జరుగుతాయని సమాచారము యున్నప్పుడు గ్రామాలకు వెళ్ళి కౌన్సిలింగ్ చేయడము ద్వారా సమస్యను పరిష్కరించుటకు అవకాశము వుంటుంది.
- కరువు దాడులు గురించి ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు రిపోర్టు పంపాలి.
- కరువు దాడులు ఏర్పడుటకు కారణాలను అన్వేషించి సమాచారము సేకరించి దానికి తగిన నివారణ చర్యలు సూచించాలి.
- వ్యవసాయ కార్మికుల హక్కులను కాపాడాలి.
- వ్యవసాయ కార్మికులకు నిత్యావసరవస్తువుల పంపిణీ విధానం సరిగా లేనిచో సంబంధిత ఆఫీసర్లకు రిపోర్టులు పంపాలి.

case study :- 2003 వ సంవత్సరములో రైతులపై పోలీసు ఫైరింగ్‌కు దారితీసిన పరిస్థితులు - పోలీసులపై వచ్చిన విమర్శలు -
తప్పిదాలు , ప్లానింగ్ లోపాలు -నివారణ

# వివిధవర్గాల మధ్య ఘర్షణలు – పరిష్కారమార్గాలు

## Managing group conflicts

ఉపోద్ఘాతము :-

ఘర్షణలు సాధారణంగా ఇద్దరు వ్యక్తుల మధ్య, వర్గాల మధ్య ఆధిపత్యము కోసమో, రాజకీయ కారణాలవల్లనో, ఆస్తి తగాదాలవిషయమై లేదా కుల మత వైషమ్యాల కారణంగానో జరుగుతుంటాయి. వీటిని పోలీసులు సామరస్యంగా, ఓర్పుతో, నేర్పుతో, వ్యూహంతో చట్ట పరిధిలో పరిష్కరించ వలసి వుంటుంది.

నిర్వచనము :-

ఘర్షణ అనగా (Conflict) రెండు వర్గాల మధ్య భేదాభిప్రాయములవల్ల జరిగే కొట్లాటలు తగాదాలు.

ఉదా :- గ్రామాలలో రహదారులు, స్థల వివాదములు మొ॥ లగు సమస్యలపై నాయకులు ఆధిపత్యంకోసము ఘర్షణలు సృష్టించుట.

("గోటితో పోయే విషయాన్ని గొడ్డలి దాకా ఎందుకు" - మొదట్లోనే తగాదాను గుర్తించి పరిష్కరించాలి)

విషయము

ఘర్షణలలో రకాలు -

1. Interpersonal - ఇద్దరి వ్యక్తుల మధ్య
2. Intra group - ఒకే గ్రూపులోపల వచ్చే సమస్యలు
3. Inter Group - రెండు పక్షాలు లేదా గ్రూపుల మధ్య వచ్చేవి

ఎలా ఏర్పడతాయి :-

1 వ్యక్తుల ఆధిపత్యము కోసము

2 కులాల ఆధిపత్యము

3 పల్లెలలో రెండు గ్రూపుల మధ్య ఆధిపత్యము కోసము

4 రాజకీయపరమైన ఘర్షణలు (ఉదా. పార్టీ జండాలు రోడ్ల కూడళ్ళలో పాతడం)

5 మత పరమైన ఘర్షణలు, (రోడ్ల పై ప్రార్థనామందిరాలు వెలియడం, ప్రార్థనాస్థలాలను మతచిహ్నాలను

అవమానించడం)

6 ప్రభుత్వ విధానములపై వ్యతిరేకంగా

7 విద్యార్థులలో అసంతృప్తి

8 భాషా పరమైన భేదాలు

9 కార్మికుల మధ్య ఘర్షణలు

10 ఎన్నికలలో ఘర్షణలు (బ్యాలెట్ బాక్సుల అపహరణ, రిగ్గింగ్ ఆరోపణలు)

11 ప్రాంతీయ తత్వము

12 వ్యక్తి గత విభేదాల వల్ల

## ఘర్షణలు ఏర్పడినపుడు పోలీసుల వ్యూహం - చర్యలు

1 పోలీసు శాఖలో దైనందిన విధి నిర్వహణలో ఎన్నో సమస్యలను, ఘర్షణలను సంప్రదింపులు సలహాల ద్వారా పరిష్కరించి శాంతి భద్రతలను కాపాడవలసి ఉంటుంది.

2 ఏదైనా సమస్య ఏర్పడినపుడు ఇరుపక్షాలమధ్య ఉద్రిక్తతలను తగ్గించుటకు గాను , ఆచరణ సాధ్యమయ్యే పరిష్కారమార్గములను కనుగొనుటకు అనవసర కష్ట నష్టాలకు గురికాకుండా ఉండుటకు గాను ఇరుపక్షములకు ఆమోద యోగ్యమైన రీతిలో సమస్యను పరిష్కార మార్గంలో సాధించాలి.

3 ఇరు పక్షములకు ఆమోదయోగ్యమైన వ్యక్తులు సంప్రదింపులు జరిపినపుడు, సమస్య పరిష్కారమునకు ఎక్కువ అవకాశముండును.

4 ఘర్షణలు దేనికి సంబంధించినవి, అనే వివరములు కనుగొనాలి.

5 ఘర్షణలకు కారణములు తెలుసుకోవాలి.

6 చర్చలు చేయువారు కోపోద్రిక్తులు కారాదు.

7 ఇరు పక్షముల సమస్యలను ఓర్పుతో వినాలి.

8 ఏకపక్షము వహించరాదు.

9 చర్చలు జరుపుటకు సరియైన ప్రదేశము ఎన్నుకోవాలి

10 చర్చలలో శాంతి సంఘాల సభ్యులను, మైత్రి సభ్యులను, స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులసేవలను ఉపయోగించుకోవాలి.

11 ఘర్షణలవలన లాభపడేవ్యక్తులను గుర్తించి వారిని దూరం చేయాలి.

12 మతాలకు సంబంధించిన పెద్దల యొక్క సహాయ సహకారాలు తీసుకోవాలి.

13 చర్చలు జరుపునపుడు ఇతర ప్రభుత్వ శాఖల సహాయ సహకారాలు తీసుకోవాలి

14 చర్చలు జరుపునపుడు పట్టు, విడుపులు ప్రదర్శించుట

15 ఘర్షణలు ఏర్పడినపుడు స్థానిక నాయకుల సహాయ సహకారాలు తీసుకోవాలి.

16 రెండు పక్షాల నాయకులను గుర్తించి వారితో చర్చలు జరుపుట.

## చర్చలు విఫలమైనపుడు - ఘర్షణలు ఏర్పడినపుడు పోలీసువారి పాత్ర :-

1 పరిస్థితిని అంచనా వేయుట, వారి సమస్యలు తెలుసుకొనుట

2 వీలైనంత వరకు సమస్యను సామరస్యంగా పరిష్కరించుటకు మార్గాలు చూడాలి.

3 ముందుగా సమాచారం స్వీకరించాలి

4 అవసరమైతే అదనపు బలగాలను రప్పించుట

5 ముఖ్య కూడలిలో బందోబస్తు ఏర్పాటుచేయుట

6 మండల న్యాయాధీశులను (Executive Magistrates) రప్పించుట

7 ఘర్షణలయొక్క పరిస్థితిని క్రిందిస్థాయి ఉద్యోగులకు వివరించుట.

8 సక్రమ పర్యవేక్షణ అవసరం.

9 శాంతి సంఘాలను ఏర్పాటు చేయుట

10 రౌడీలను గూండాలను, సంఘ విద్రోహశక్తులను, చెడు నడతకలవారిని ముందుచర్య నిమిత్తం అదుపులోనికి తీసుకొనుట.

11 పోలీసు బలగాలను ప్రదర్శించుట.

## ఘర్షణలు - కానిస్టేబుల్ పాత్ర

1 ఘర్షణకు గల కారణాలను ముందుగా సేకరించి సదరు సమాచారము పై అధికారులకు తెలియజేయాలి.

2 ఘర్షణలో నాయకులను గుర్తించాలి. గుంపులోని వ్యక్తుల చర్యల్ని జాగ్రత్తగా గమనించాలి.

3 ఘర్షణలు ఏర్పడునపుడు వారితో అసభ్యపదజాలం వాడటము, మరియు లాఠీ ఝుళిపించడము చేయరాదు.

4 ఘర్షణలు సమయములో పై అధికారుల ఆదేశాలను పాటించాలి.

5 ఘర్షణల సమయములో ఓర్పుతో, నేర్పుతో శాంతియుతంగా ఉంటూ, వారియొక్క విధులను సహనముతో నిర్వర్తించాలి.

6 ఘర్షణల సమయములో గాయపడినవారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించాలి.

7 ఘర్షణల సమయములో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు రక్షణ కల్పించాలి.

ఘర్షణలసమయములో చర్చలు విఫలమైనపుడు పోలీసువారు తీసుకొను చట్టపరమైనచర్యలు

| | | | |
|---|---|---|---|
| 1. | సెక్షన్.106 సి.ఆర్.పి.సి | - | శిక్షవిధించుతూ అల్లర్లు సృష్టించకుండాహామీ కోరుట |
| 2. | సెక్షన్.107 సి.ఆర్.పి.సి | - | ముందు జాగ్రత్తగా అల్లర్లు సృష్టించకుండా హామీకోరుట |
| 3. | సెక్షన్.108 సి.ఆర్.పి.సి | - | సత్ప్రవర్తనకొరకు హామీ కోరుట |
| 4. | సెక్షన్.153-ఎ. ఐ.పి.సి | - | విభిన్న వర్గములమధ్య వైషమ్యమునుప్రేరేపించుట. |
| 5. | సెక్షన్.153-బి. ఐ.పి.సి | - | జాతీయ సమగ్రతను భంగపర్చుట |
| 6. | సెక్షన్.144 సి.ఆర్.పి.సి | - | శాంతి భద్రతలకు ముప్పు- తక్షణ చర్యలు |
| 7. | సెక్షన్.151 సి.ఆర్.పి.సి | - | ముందు జాగ్రత్త చర్యగా పట్టతగిన నేరముజరుగకుండా అదుపులోనికి తీసుకొనుట. |
| 8. | సెక్షన్.152 సి.ఆర్.పి.సి | - | ప్రభుత్వ ఆస్తికి నష్టం కాకుండా నిరోధించుట |
| 9. | సెక్షన్.129 సి.ఆర్.పి.సి | - | అక్రమసమావేశముపై బలప్రయోగము |
| 10. | సెక్షన్.130 సి.ఆర్.పి.సి | - | సాయుధ బలగముల సహాయం కోరుట |
| 11. | సెక్షన్.131 సి.ఆర్.పి.సి | - | సాయుధ దళాధికారులు స్వతంత్రముగా వ్యవహరించుట. |
| 12. | సెక్షన్.132 సి.ఆర్.పి.సి | - | మేజిస్ట్రేటు ఉత్తర్వులకు చట్టపరమైన రక్షణ |
| 13. | సెక్షన్.133 సి.ఆర్.పి.సి | - | అసౌకర్యములను తొలగించుట |
| 14. | సెక్షన్.145 సి.ఆర్.పి.సి | - | స్థిరాస్తి వివాదముల వలన శాంతి భద్రతలకు ముప్పు |
| 15. | సెక్షన్.149 సి.ఆర్.పి.సి | - | నేరములను నివారించుట |
| 16. | సెక్షన్.150 సి.ఆర్.పి.సి | - | పై అధికారులకు సమాచారం అందించుట. |
| 17. | సెక్షన్ 30 సిటీపోలీస్ అక్టు | - | అమలులో ఉంచుట |
| 18. | ప్రభుత్వ ఆస్తి విధ్వంస నివారణ చట్టం | - | 1984 |
| 19. | ఆయుధముల చట్టం | - | 1959 |
| 20. | ప్రేలుడు పదార్థములచట్టం | - | 1884 |

21. ప్రేళుళ్ళ చట్టం - 1908

22. రైల్వే ఆస్తుల చట్టం - 1996

23. హైదరాబాద్ సిటీ
పోలీసు చట్టం -

24. ఆం.ప్ర గూండాల
భూకబ్జాదారుల అక్రమాల
నిరోధక చట్టం - 1986

25. ఆం.ప్ర. సంఘవ్యతిరేక
ప్రమాదాల చర్యల
నిరోధక చట్టం - 1980

26. మతతత్వ శక్తుల కలాపాల
నిరోధక చట్టం - 1984.

# సమాజం -బలహీన వర్గాలు

## ( Society - Weaker Sections )

Weaker Sections of the People (ప్రజల్లో బలహీన వర్గాలు) అనే పదం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-46 (ఆదేశక సూత్రాలు)లో వాడబడింది. ప్రత్యేక శ్రద్ధతో వీరి అభివృద్ధికి తోడ్పడాలని ఆదేశించింది. అలాగే షెడ్యూల్ కులాలు తెగలు కూడా రాజ్యాంగంలో చెప్పబడ్డాయి. అగ్రవర్ణాల దోపిడీ నుండి రక్షించాలనీ, వారికి న్యాయం చేకూర్చాలని చెప్పబడింది.

తెగలు అనే పదం మొట్టమొదటగా బ్రిటిష్ పాలనలో వాడడం జరిగింది. అడవుల్లో మారుమూల ప్రాంతాల్లో జీవించే వారికి వీరు తెగలు (Tribes) అని పేరు పెట్టారు.

మన దేశంలో పూర్వం నుంచి ఉన్న వర్ణ వ్యవస్థ కారణంగా కొన్ని కులాలు సాంఘికంగా, ఆర్థికంగా ముందు ఉండటం, మరికొన్ని వెనుకబడి ఉండటం ఇంకా కొన్ని వర్ణాల వారిని Untouchables అనగా అస్పృశ్యులుగా చూడటం జరిగింది. స్వాతంత్ర పోరాట సమయం నుండి గాంధీ మొదలైన వారు ఈ విభేదాలను రూపుమాపడానికి ప్రయత్నించారు. The Harijan అనే పత్రిక మహాత్మాగాంధీ 1915 లో స్థాపించి అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమం నడిపారు. అలాంటి కులాల వారికి సామాజిక గౌరవం ఇవ్వడానికి హరిజన్ అనే పదం వాడారు. ఇటీవల కాలంలో హరిజన్ అనే పదానికి బదులుగా దళితులు (అణిగి ఉన్నవారు) అనే పదం సామాన్యంగా వాడుకలోకి వచ్చింది.

సమాజంలో అన్ని వర్గాల వారూ సాంఘికంగా , ఆర్థికంగా ముందుకు వెళుతున్నప్పుడే సంఘం అభివృద్ధి చెందుతుంది. కొన్ని వర్గాల వారే అన్ని వనరుల్ని అనుభవిస్తున్నపుడు సహజంగా ఘర్షణలు, అసంతృప్తి చెలరేగుతాయి. కావున అన్ని వర్గాలూ అభివృద్ధి చెందడం అవసరం. అందుకు సమానావకాశాలు కలిగించాలి.డాక్టర్ అంబేద్కర్ సమానత్వాన్ని మూడు విధాలుగ విశ్లేషించారు.

సామాజిక సమానత్వము (social equality) : అనగా సమాజములో ప్రజలలోని అన్ని వర్గాల వారు సమానమైన గౌరవాన్ని పొందాలి. కుల,మత,లింగపరమైన వివక్ష ఉండకూడదు.

రాజకీయ సమానత్వము (political equality) : అనగా సమాజములో ప్రజలందరికి, అన్ని వర్గాలవారికి రాజకీయరంగంలో సమానమైన అవకాశాన్ని కల్పించుట. ఏ పదవికైనా అభ్యర్థి అయ్యే అవకాశం.

ఆర్థిక సమానత్వము (economic equality) : అనగా సమాజములో వివిధ వర్గాల ప్రజల మధ్య ఆర్థిక పరమైన అసమానతలు తగ్గించుట. వెనుకబడ్డ వారి అభివృద్ధికై ప్రత్యేక అవకాశాలు కల్పించడం.

భారత రాజ్యాంగం వెనుకబడిన వర్గాలు, ఎస్.సి.లు, ఎస్.టి.లు ఈ మూడు వర్గాల వారికి Positive discrimination అనే విధానాన్ని అవలంబించింది. Discrimination అంటే పక్షపాతబుద్ధి. Positive discrimination అంటే ఒక మంచి ఆశయంతో కూడిన పక్షపాత బుద్ధి. వెనుకబడిన వారు ఇదివరకే బలవంతులైన వారితో పోటీ పడలేరు. కావున వారికి ప్రభుత్వపరమైన చొరవతో సహాయం అవసరం.సెంట్రల్ గవర్నమెంటు పాలసీ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో పాలసీ ఈ విధంగా ఉంది.

| కులం | జనాభాశాతం | ఉద్యోగాల్లో రిజర్వేషన్లు |
|---|---|---|
| ఎస్.సి.లు | 16% | 15% |
| ఎస్.టి.లు | 7.5% | 7.5% |
| బి.సి.లు | 50% | 27% |

వివిధ రాష్ట్రాలలో ఈ విధానం వేరువేరుగా ఉంది. ఎస్.సి.ల సంఖ్య 16% ఉన్నప్పటికీ భూస్వామ్యం మాత్రం తక్కువగా ఉంది. బి.సి. వర్గాలకు ఎస్.సి.లతో పోలిస్తే భూస్వామ్యం (land ownership) ఎక్కువగా ఉంది. ఎస్.సి.వర్గాలలో దాదాపు 75% వ్యవసాయ రంగంలో అందులోనూ వ్యవసాయ కూలీలుగా ఉన్నారు.

## బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు :-

- విద్యా రంగంలో వెనుకబడి ఉండటం
- ఆర్థికంగా వెనుకబడి ఉండటం
- సోషల్ స్టేటస్ అనగా సమాజంలో గౌరవం లేకుండా ఉండటం
- గ్రామాల్లో ప్రత్యేకమైన , ఊరికి బయటగా ఉన్న వాడల్లో ఉండటం
- పాకీపని, చర్మాలు వలువడం లాంటి పనుల్లో ఉండటం
- అస్పృశ్యులుగా భావించబడటం (అంటరాని వారుగా)
- గ్రామాల్లో మిగతా వారితో పాటు గ్రామ బావుల నుండి నీరు తీసుకోవడం,మరియు గ్రామ దేవాలయాల్లో ప్రవేశించడం మొదలైనవి నిషేధింపబడి ఉండటం.
- కనీస వేతనాలు పొందకుండా వెట్టిచాకిరీలో కట్టుబడి ఉండటం.

పై విధమైన ఆర్థిక , సాంఘిక అన్యాయాల నుండి ఎస్.సి.,ఎస్.టి. వర్గాల వారిని బయటకు తేవడానికి భారత రాజ్యాంగంలో కొన్ని (safe gaurds) రక్షణ చర్యలు ఆదేశించబడ్డాయి.

- ఆర్టికల్-17 : అంటరానితనం నిషేధింపబడింది. ఏ విధమైన అంటరానితనం పాటించినా అది నేరంగా పరిగణింపబడుతుంది. ఈ ఆర్టికల్‌ను కార్యరూపం ఇవ్వడానికి 1955 లో Protection of Civil Rights Act అనే చట్టం తీసుకురాబడింది. ఇదే చట్టాన్ని మరికొంత కఠినంగా మార్చి S.C.&S.T. (Prevention of Atrocities) Act 1989. అనే చట్టం చేయబడింది.
- ఆర్టికల్-23 : వెట్టిచాకిరి నిషేధింపబడింది. ప్రత్యేకంగా ఎస్.సి., ఎస్.టి.ల గురించి చెప్పకపోయినా చాలా మంది ఎస్.సి.లు వెట్టిచాకిరీలో ఉండటం వల్ల ఈ ఆర్టికల్ (అధికరణం) వీరికి మేలు చేస్తుంది.
- ఆర్టికల్-24 : బాలకార్మిక వ్యవస్థను తొలగించే చర్య కూడా ఎస్.సి., ఎస్.టి.లకు ముఖ్యంగా వర్తిస్తుంది.
- ఆర్టికల్-25 (2)(బి) : పబ్లిక్ దేవాలయాల్లో అన్ని తరగతుల వారికి ప్రవేశం ఇవ్వవలసిందిగా విధిస్తుంది.

◆ **ఆర్టికల్-46** : సామాజిక అన్యాయం , శ్రమ దోపిడీ నుండి ఎస్.సి.,ఎస్.టి.లకు మరియు బలహీన వర్గాలకు విముక్తి కలిగించడం, విద్యా రంగంలోనూ, ఆర్థిక రంగంలోనూ వారికి సరైన అవకాశాలు ఇవ్వడం.

◆ **ఆర్టికల్-16 (4)** : ఉద్యోగాల్లో రిజర్వేషన్లు గురించి ప్రభుత్వానికి సర్వాధికారాలు ఉంటాయి.

◆ **ఆర్టికల్-16 (4) (ఎ)** : ఉద్యోగంలో ఉన్న వ్యక్తులకు ప్రమోషన్ విషయంలో కూడా రిజర్వేషన్లు ఇవ్వవచ్చు. ఆయా ప్రాంతాల పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చు.

◆ **ఆర్టికల్-15 (4)** : అన్నిరకాల విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు చేయడానికి ప్రభుత్వానికి సర్వాధికారాలు ఉంటాయి.

◆ **ఆర్టికల్-330** : ఎస్.సి.,ఎస్.టి.లకు లోక్‌సభలో సీట్ల రిజర్వేషన్ గురించి ప్రభుత్వానికి అధికారాలిస్తుంది.

◆ **ఆర్టికల్-332** : రాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీలలో రిజర్వేషన్లు ఇవ్వడానికి ప్రభుత్వానికి అధికారాలిస్తుంది.

◆ **ఆర్టికల్-338** ప్రకారం దేశవ్యాప్తంగా ఎస్.సి.,ఎస్.టి.ల సమస్యల్ని పరిష్కరించడానికి National Commission for S.C.s and S.T.s ఏర్పాటు చేయబడింది.

◆ **ఆర్టికల్ 275** ప్రకారం ఎస్.సి.,ఎస్‌టి. సంక్షేమానికి సంబంధించిన పథకాలను కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంది.

జాతీయ కమీషన్ విధులు :

◆ **ఆర్టికల్-338(5)** లో జాతీయ కమీషన్ విధులు ఈ క్రింది విధంగా చెప్పబడ్డాయి.

◆ ఎస్.సి.,ఎస్.టి.లకు సంబంధించిన ఎలాంటి విషయంలోనైనా విచారణ జరపడానికి అధికారం.

◆ రాజ్యాంగబద్ధంగా ఇచ్చిన రక్షణలు సరిగా అమలు పరచబడుచున్నవా లేదా అని విచారించడం.

◆ ఎస్.సి., ఎస్.టి.ల హక్కులు నిరాకరింపబడినపుడు దర్యాప్తు జరపడం.

◆ ఎస్.సి., ఎస్.టి.ల సామాజిక , ఆర్థిక అభివృద్ధికై ప్రణాళిక సంఘానికి సరైన సూచనలు ఇవ్వడం.

◆ నేరుగా భారత రాష్ట్రపతికి రిపోర్టులు పంపగలగడం

◆ దర్యాప్తు జరుపు విషయంలో జాతీయ కమీషన్ దేశంలో ఏ వ్యక్తినైనా సమన్ చేసి పిలిపించుకొని విచారించవచ్చు.

◆ డాక్యుమెంట్స్ మొదలైన వాటిని కోరవచ్చు.

◆ సాక్ష్యం రికార్డు చేయవచ్చు.

◆ ఏ కోర్టునుండైనా పబ్లిక్ రికార్డుల కాపీలను తెప్పించుకోవచ్చు.

◆ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్.సి.,ఎస్.టి.ల అభివృద్ధి పథకాల పై జాతీయ కమీషన్‌తో తప్పకుండా సంప్రదించాలి.

◆ ఎంక్వయిరీ విధానం ఎస్.సి.,ఎస్.టి.లపై దౌర్జన్యం జరిగిన కేసుల్లో జాతీయ కమీషన్ సమగ్ర దర్యాప్తు జరుపుతుంది.

- కమీషన్ సంబంధిత పోలీసు అధికారుల్ని పిలిచి విచారించవచ్చు.సంబంధిత జిల్లా కలెక్టరు,సంబంధిత రెవెన్యూ అధికారుల్ని విచారించవచ్చు.

- పోలీసు దర్యాప్తు సరైన విధానంలో జరిగిందా లేదా, పోలీసులు సత్వర చర్యలు తీసుకున్నారా లేదా అని కూడా విచారించవచ్చు.

- ఛార్జిషీట్ సరైన పద్ధతిలో దాఖలు చేయబడిందా, స్పెషల్ కోర్టుల ద్వారా విచారణ జరిగిందా, స్పెషల్ పి.పి.లను నియోగించారా అనే అన్ని విషయాలపైనా విచారించవచ్చు.

- బాధితులకు సరైన వైద్య సహాయం ఇవ్వబడిందా ,తగినంత పోలీసు రక్షణ ఇవ్వబడిందా సరైన నష్టపరిహారం ఇవ్వబడిందా అని కూడా విచారించవచ్చు.

- పై విచారణ జరుగు సందర్భాల్లో కమీషన్‌కు సివిల్ కోర్టుకున్న అన్ని అధికారాలు ఉంటాయి.

- కమీషన్ యొక్క రిపోర్టులు రాష్ట్ర ప్రభుత్వాలకు పంపి వారి విచారణను కోరవచ్చు.

- కమీషన్ రిపోర్టులను పార్లమెంట్‌లో లేదా అసెంబ్లీలో ఉంచి ఎలాంటి చర్యలు తీసుకోబడినవి సమీక్ష జరగాలి.

- ప్రతి రాష్ట్రంలో కూడా జాతీయ కమీషన్ ఆఫీసులు ఏర్పాటు చేయబడి ఉంటాయి . రాష్ట్రంలో ఎస్.సి.,ఎస్.టి. విధానాలను సమీక్షించడం ఈ కార్యాలయాల ఉద్దేశం.

# ఎస్.సి.,ఎస్.టి.లపై దౌర్జన్యాలు, నివారణ
## ( ATROCITIES ON SCs, STs, PREVENTION )

ఎస్.సి.లపై దౌర్జన్యాలకు సాధారణ కారణాలు :-

- ఆర్థిక కారణాలు :
  1. భూతగాదాలు
  2. కనీస వేతనాలు ఇవ్వకపోవడం
  3. వెట్టిచాకిరీ చేయించుకోవడం
- సామాజిక కారణాలు :
  1. అంటరానివారుగా చూసి వెలివేయడం. వారు పబ్లిక్ స్థలాల్లో (సినిమాహాళ్లు,హోటళ్లు) ఇతరుల్ని అంటినపుడు తగాదా పడటం.
  2. అందరికి ఉమ్మడిగా ఉన్న బావుల నుండి నీరు తోడనివ్వకపోవడం.
  3. కులం పేరుతో తిట్టడం, ఎస్.సి.,ఎస్.టి. ఆడవారిని బలాత్కారం చేయడం.
- ఇతర కారణాలు :

1. దొంగతనం కేసుల్లో నిరాధారంగా అనుమానించడం
2. అటవీశాఖ కేసుల్లో అనుమానించడం
3. దళితులు తమ హక్కుల గురించి ప్రశ్నించినపుడు వారితో ఘర్షణ పడటం
4. ఎస్.సి.వారిని బాడుగ ఉన్న ఇళ్ల నుండి బలవంతంగా తొలగించడం
5. సామూహిక బహిష్కరణకు (social boycot) గురి చేయడం.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పరమైన చర్యలు :-

జాతీయ లక్ష్యాలకు, రాజ్యాంగ విధానాలకు అనుగుణంగా మన రాష్ట్రప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. చట్టాల్ని సరిగా అమలు పరిచే విషయంలో రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పున్నయ్య గారి అధ్వర్యంలో ఏక సభ్య కమీషన్

(one man commission) ఏర్పాటు చేసింది. ఈ కమీషన్ తన నివేదికను 2001 సంవత్సరములో ప్రభుత్వానికి సమర్పించింది. నివేదికలోని అంశాలను అంగీకరిస్తూ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ జి.వో.నెం.92 తేదీ.3.10.2001 న జారీ చేసింది.

**ప్రభుత్వ ఆదేశాలు ఇలా ఉన్నాయి :-**

- వారానికి ఒక సారి సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎమ్.ఆర్.ఓ.,ఎమ్.డి.ఓ. మరియు సర్పంచులతో పాటు ఒక గ్రామానికి వెళ్లి ఆ గ్రామంలోని ఎస్.సి.,ఎస్.టి.ల సమస్యల్ని పరిష్కరించాలి. ముఖ్యంగా దేవాలయ ప్రవేశం , హోటల్స్‌లో రెండు గ్లాసుల పద్ధతి, నీటి బావుల వద్ద అనుమతి మొదలైన వాటిని పరిష్కరించాలి. 6 నెలల కాలంలో అన్ని గ్రామాలు సందర్శించాలి.
- ఎస్.సి.,ఎస్.టి.లకు సంబంధించిన కేసులలో సమర్ధంగా చర్య తీసుకున్న పోలీసు అధికారులకు ప్రోత్సాహ బహుమతులు ఇవ్వాలి.
- ఎస్.సి.,ఎస్.టి.లపై దౌర్జన్యానికి దిగిన వారి గన్ లైసెన్సులను రద్దుకై పోలీసులు చర్యలు తీసుకోవాలి.
- దళితులపై అత్యాచారాలు జరిగే అవకాశాలు ఉన్నప్పుడు పోలీసులు సరైన పికెట్లను ఏర్పాటు చేయాలి.
- ఎస్.సి.,ఎస్.టి.లపై అత్యాచారాలు జరిగే అవకాశమున్న ప్రాంతాల్లో స్టేట్ ఇంటలిజెన్స్ విభాగం సరైన నిఘా ఏర్పాటు చేయాలి.
- అత్యాచార కేసులలో నేరస్థుల్ని సత్వరంగా అరెస్టు చేయాలి.
- ఎస్.సి.,ఎస్.టి.లకు సంబంధించిన భూముల్ని ఎవరైన ఆక్రమించుకున్నప్పుడు నేరస్థుల్ని అరెస్టు చేసి చర్య తీసుకోవడమే కాక జిల్లా రెవిన్యూ అధికారుల సహాయంతో వెంటనే వారి భూమిని వారికి అప్పగించేటట్లు చర్యలు తీసుకోవాలి.
- ప్రతి పోలీసు సర్కిల్ పరిధిలోనూ ఒక ఎస్.సి.,ఎస్.టి. సెల్ ఏర్పాటు చేసి కేసుల్ని సత్వరంగా రిజిస్టర్ చేయాలి.
- ఎస్.సి.,ఎస్.టి.లపై అత్యాచారాల కేసులు తప్పనిసరిగా డి.ఎస్.పి.ర్యాంకు అధికారులు దర్యాప్తు జరపాలి.
- విచారణలో ఉన్న కేసులలో బాధితులకు , సాక్షులకు సరిగా శిక్షణ ఇచ్చి ప్రాసిక్యూటర్స్‌కు సరైన బ్రీఫింగ్ ఇవ్వాలి.
- కోర్టులో వీగిపోయిన కేసుల్లో జడ్జిమెంట్‌లను చదివి పోలీసుల నిర్లక్ష్యం ఉందని తెలిపిన చోట వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.
- రాష్ట్రస్థాయిలో ఎస్.సి.,ఎస్.టి.ల ప్రొటెక్షన్ సెల్ అనే విభాగం నేరుగా డి.జి.పి.క్రింద పని చేయాలి.మన రాష్ట్రంలో ఐ.జి.ర్యాంక్ అధికారి ఈ సెల్ ఇన్‌ఛార్జ్‌గా ఉంటూ డి.జి.పి.కి రిపోర్టు చేస్తూ ఉంటాడు.
- జిల్లా ఎస్.పి.లు ఎస్.సి.,ఎస్.టి.లకు సంబంధించిన కేసుల్ని తరచుగా సమీక్షించాలి. శిక్షలు విధింపబడిన కేసులకి సరైన పబ్లిసిటి ఇవ్వాలి.

1955 పిసిఆర్ ఏక్ట్ కాలం నుండి ప్రభుత్వాలు తీసుకున్న అనేక చర్యల ద్వారా సమాజంలో చాలా మార్పు వచ్చింది. పట్టణ ప్రాంతాల్లో ఎస్.సి.,ఎస్.టి. అనే వివక్ష కనిపించదు. కార్యాలయాల్లో మాత్రం ఎస్.సి.,ఎస్.టి. వ్యక్తులను కించపరిచారని, నిందించారని ఆరోపణలు అక్కడక్కడా వస్తూంటాయి.

గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా చాలా మార్పు రావల్సిఉంది. సాంఘిక ఆచారాల ప్రభావం వల్ల, ఎలక్షన్ సమయాల్లో కులప్రాతిపదిక పై ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం వల్ల వివిధ కులాల్లో అంతర్గత ఐకమత్యం , ఇతర కులాలంటే అసహనం పెరిగింది. దీని ఫలితంగా కులవ్యవస్థ కట్టుదిట్టంగా ఉంది. అత్యాచారాల సంఖ్య కూడా గ్రామీణ ప్రాంతాల్లోనే అధికంగా ఉంది.

## షెడ్యూల్ తెగల పై సాంఘిక దౌర్జన్యాలు :-

ఎస్.సి. కులాల వారు గ్రామాల్లోనే ఉంటూ గ్రామ ఆర్థికవ్యవస్థలో భాగంగా ఉంటున్నారు. షెడ్యూల్ తెగల వారు మాత్రం అటవీ ప్రాంతంలోనే ప్రత్యేకమైన గూడెంలలో నివసిస్తూ ఉంటారు. వీరు సాధారణంగా విద్యా రంగంలోనూ, ఆర్థికంగానూ ఎస్.సి.లకంటె వెనుకబడి ఉంటారు. అడవుల్లో సహజంగా లభించే వస్తువుల్ని గ్రామాల్లో అమ్ముకొని జీవించడం వీరి జీవన విధానం. వీరి అమాయకత్వాన్ని అలుసుగా తీసుకొని స్థానిక, గ్రామీణ వర్తకులు, రైతులు, ఫారెస్టు, పోలీసు, ఎక్సైజ్ శాఖలోని ఉద్యోగులు వీరిని పీడించడం, శ్రమదోపిడీ (exploitation) చేయడం జరుగుతుంది. 1960 ప్రాంతంలో శ్రీకాకుళంలోని నక్సలైట్ ఉద్యమానికి మూలకారణం ఇదే. ఇప్పటికీ అటవీ ప్రాంతాల్లోని చెంచు, కోయ మున్నగు తెగల వారు నక్సలైట్ల సానుభూతిపరులుగా ఉండటానికి కూడా ఇదొక కారణం.

గిరిజనులకు ఆర్థికంగా సహాయం చేయడానికీ, గిరిజనులు అడవి నుండి సేకరించిన వస్తువులకు సరైన ధర ఇవ్వడానికీ ప్రభుత్వం " గిరిజన్ కోఆపరేటివ్ కార్పోరేషన్ " అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది. దీని వల్ల గిరిజనులకు తాము సేకరించిన వస్తువులకు సరైన ధర లభిస్తుంది. ITDA ( Integrated Tribal Development Authority) అనే పథకం క్రింద ప్రభుత్వం ఏటా రూ,,200 కోట్లకు పైగా షెడ్యూల్ తెగల అభివృద్ధికి వ్యయం చేస్తున్నది.

తునికాకు సేకరణ కొన్ని జిల్లాల్లో గిరిజనులకు ఒక ముఖ్య ఆదాయం. దీనికి సరైన గిట్టుబాటు ధరకై వివిధ నక్సలైట్ల గ్రూపులు తెలంగాణాలో ఉద్యమాలు నడిపి గిరిజనుల సానుభూతిని పొందారు. నక్సలైట్లపై గాలింపు చర్యలు చేపట్టే పోలీసులు గిరిజన వ్యతిరేకులుగా చిత్రించబడ్డారు. పోలీసులు ఇలాంటి విషయాల్లో ప్రజల సానుభూతిని కోల్పోకుండా జాగ్రత్త పడాలి.

షెడ్యూల్డ్ తెగల భూసమస్యలు :- మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో (శ్రీకాకుళం, విజయనగరం,విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఖమ్మం, వరంగల్,ఆదిలాబాద్,మహబూబ్‌నగర్) గిరిజనుల సంఖ్య అధికంగా ఉంది. ఈ జిల్లాల్లో గిరిజన ప్రాంతాలను schedule areas గా ప్రభుత్వం ప్రకటించింది. Land Transfer Regulation Act 1970 అనే చట్టం క్రింద గిరిజనుల భూస్వామ్య హక్కులను కాపాడుటకై ప్రభుత్వం కొన్ని ఆదేశాలిచ్చింది. గిరిజనేతరులు గిరిజనుల భూముల్ని కొనకుండా కొన్ని ఆంక్షలు విధించింది. ఐతే గిరిజనేతరులు అనేక కోర్టుల ద్వారా స్టే ఉత్తర్వులు పొందటం వల్ల సమస్య యథాతథంగా ఉంది. చట్ట వ్యతిరేకంగా గిరిజనేతరులు గిరిజనుల భూమిని పొంది ఉండటం వల్ల (కొన్ని సందర్భాల్లో చట్టవ్యతిరేకంగా భూముల్ని కొనడం వల్ల ) రెండు వర్గాల మధ్య ఉద్రిక్తతలు అనేక ప్రాంతాల్లో

ఉన్నాయి. వివిధ నక్సలైట్ల గ్రూపులు ఈ సమస్య ఆధారంగా గిరిజనుల్లో సానుభూతిని పొందగలుగుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో నక్సలైట్లకు ఆశ్రయమిస్తున్నారనే అనుమానంపై గిరిజనుల్ని పోలీసులు వేధించడం వల్ల అది నక్సలైట్లకే తోడ్పడవచ్చు. గిరిజనులు నక్సలైట్ల సానుభూతిపరులగా మారే అవకాశం ఉంది. గిరిజనులని నక్సలైట్ల ప్రభావం నుంచి, ఆకర్షణ నుంచి వేరు చేయడం పోలీసుల కర్తవ్యం.

### పోలీసు పాత్ర :

బలహీన వర్గాల విషయంలో పోలీసులు అనేక విమర్శలు ఎదుర్కొంటూ ఉంటారు.

- కేసులు సక్రమంగా రిజిస్టర్ చేయకపోవడం.
- కొంటరు కేసులు సత్వరంగా రిజిస్టర్ చేయడం.
- నిరాధారంగా దళితుల్ని కేసుల్లో అనుమానించి అరెస్టు చేయడం.
- బాధితులలో న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించలేకపోవడం.
- డబ్బున్న వాళ్లకు కొమ్ము కాయడం. అనగా డబ్బు, అధికారానికి లోను కావడం.
- ఎస్.సి.,ఎస్.టి. చట్టాల్ని ఉపయోగించి అక్రమార్జనకు పాల్పడటం.

### సమాజంలో పరిణామాలు :-

- ఒత్తిడికి గురవుతున్న బలహీనవర్గాలలో కొన్ని తీవ్రపరిణామాలు ఏర్పడుచున్నవి.

  ఉదా:- బలహీన వర్గాలవారి నుంచి ప్రజలు నక్సలైట్ సానుభూతిపరులు కావడం.

- నక్సలైట్లు బలహీన వర్గాల వారికి చెందిన యువకులను ఆకర్షించి వారి వద్ద ఆశ్రయము తీసుకోవడము.

- బలహీన వర్గాల వారిపై విచ్చలవిడిగా దాడి చేయడము వల్ల ప్రభుత్వము పట్ల ద్వేషము ఏర్పడి నక్సలిజానికి ఇంకా దగ్గరయ్యే అవకాశముంది.

- పట్టణ ప్రాంతాలలో కూడ మురికి వాడలు (slums) ఉంటాయి. ఇలాంటి చోట గ్రామాల నుండి జీవనోపాధికొరకు వచ్చిన వారు ఎక్కువుగా బస చేస్తుంటారు. వారిని అనేక రకాల వ్యక్తులు తమ గుప్పిట్లో ఉంచుకోవడానికి ప్రయత్నిస్తారు. అందులో భాగముగా వీరిని నేరప్రవృత్తి వైపు మరలకుండ నిరోధించడము చాలా అవసరము. వీరికి సరియైన కౌన్సిలింగ్ చేస్తూ ఉండాలి.

- బీద బలహీన వర్గాల వారికి న్యాయ విధానము అందుబాటులోకి తేవడబు కోసము వారికి సామాజిక , ఆర్థిక న్యాయము కల్పించడము కోసం ఉచితన్యాయవ్యవస్థ ఉన్నది. అందరికి న్యాయము , సత్వర న్యాయము ఇవ్వాలని ఆర్టికల్ 39 (ఎ) ప్రకారము National Legal Service Authority Act తయారుచేయబడింది. దాని ప్రకారము లోక్-అదాలత్ ఏర్పాటు చేసి అన్ని రకముల కేసులను సత్వరము పరిష్కరించేందుకు ఆదేశింపబడింది. సివిల్ కేసులు, ఆక్సిడెంట్ కేసులు, ఫ్యామిలీ కేసులు, రాజీచేయుటకు అనుమతించబడిన (సెక్షన్ 320 సిఆర్‌పిఆర్) క్రిమినల్ కేసులు

అన్నీ కూడా లోక్ అదాలత్‌లో పరిష్కరించవచ్చు.

◆ ఉచిత న్యాయసేవలను షెడ్యూలు కులాలు లేక తెగలువారు స్త్రీలు,పిల్లలు మరియు సంవత్సరమునకు 15,000 /- రు,ల మించని ఆదాయముగల బీదవారు మొదలగు వారు ఈ సలహాలను పొందవచ్చును.

పోలీసులు - సామాజిక మార్పు:-

పోలీసులు సామాజిక మార్పు సాధించడంలో ముఖ్య పాత్ర వహిస్తారు. అందుకే Police is an Instrument of Social Change అని సామాజిక శాస్త్రవేత్తలు అంగీకరించారు.

◆ రాజ్యాంగము కల్పించిన స్వాతంత్ర్యాన్ని గౌరవించని వారిపై చట్టాలను పోలీసులు సమర్థవంతముగా అమలు పరచడము వల్ల సమాజములో మార్పు తేగలుగుతారు.

◆ ఎస్.సి.,ఎస్.టి.లపై దాడుల కేసులలో ప్రభుత్వం వారికి ఆర్థిక సహాయం కూడ చేస్తుంది. ఆ విషయాన్ని పోలీసులు బాధితులకు తెలపాలి. ఎమ్.ఆర్.ఓ.వద్దనుండి వారు నష్టపరిహారం పొందగలరు.

◆ ఎన్నికల సందర్భములో బలహీన వర్గాల వారికి భద్రత కల్పించి ఓటు హక్కును వినియోగించుకోవడము పోలీసుల బాధ్యత.

◆ బలహీన వర్గాల వారిలో మద్యపానము వల్ల కలిగే దుష్పరిణామాల గురించి తెలియజేయడము.

◆ సమస్య వచ్చినపుడు ఎదుర్కొని పరిష్కరించేదాని కన్నా దానిని నివారించడము ముఖ్యము

◆ దేవాలయాల ప్రవేశము గురించి అన్ని వర్గాల వారిలో చైతన్యము తీసుకురావాలి

◆ సాంఘిక అభివృద్ధిని దేశపురోగతిని సాధించుటకు అనువైన పరిస్థితును కల్పించి బలహీన వర్గాల వారిలో నమ్మకము , భద్రతాభావము కల్గించుట పోలీసుల బాధ్యత

◆ పోలీసులు కుల,మత ఆచారములకు అతీతముగా ప్రవర్తించి అధిక సంఖ్యాకులైన బలహీనవర్గాల వారిని దేశాభివృద్ధికి భాగస్వాములుగా చేసినపుడు సాంఘిక పురోభివృద్ధిని సాధించవచ్చును.

◆ పోలీసులు బలహీనవర్గాల వారి సమస్యలవిషయంలో సలహాదారులుగ వ్యవహరిస్తూ ప్రజాసేవకులుగా పాత్రలను నిర్వహిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలి.

# పోలీసులు - మీడియా

## ( Police and Media )

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వశాఖల గురించీ, వాటి పని తీరు గురించీ తెలుసుకునే అధికారం ప్రజలకు ఉంది. దేశరక్షణకు సంబంధించిన విషయాలు తప్ప మరే విషయాల్నీ రహస్యంగా ఉంచకూడదు. పరిపాలనలో పారదర్శకత (transparency) అంటే అన్ని పద్ధతులూ, విషయాలూ గాజు తలుపు గుండా లోపలి వస్తువులు చూడగల్గినట్లు తెలుసుకోగలగాలి అని అర్థం.ప్రజలు తమకు తాముగ విషయాల్ని తెలుసుకోలేరు. ఈ పని మీడియా చేస్తుంది.

మీడియ అనగా ఒక మాధ్యమం - లేదా సాధనం అని అర్థం. అన్ని రకాల సమాచార సాధనాలనూ/మాధ్యమాలనూ మీడియా అని వ్యవహరిస్తారు.

### ప్రజాస్వామ్యములో మీడియా పాత్ర :-

- ఒకానొక సంఘటనకు సంబంధించిన సరి అయిన సమాచారాన్ని సేకరించే పని పోలీసులది, మీడియాది.
- పోలీసులు , మీడియా వీరిద్దరి ఉద్దేశ్యాలు వేరు వేరు.
- మీడియా సమాచారాన్ని సేకరించి సమాజంలో ఏం జరుగుతుందో సమాచారాన్ని ప్రజలకు అందిస్తుంది.
- అదే సమాచారంతో దర్యాప్తు చేసి చట్టాన్ని అమలు చేసి, శాంతిని పరిరక్షించడానికీ ముద్దాయిలను శిక్షించడానికీ పోలీసులు ప్రయత్నిస్తారు.
- పోలీసు మరియు మీడియా ఉద్దేశ్యాలు వేరు వేరు అయినప్పటికి వీరిద్దరి మధ్య పరస్పర అవగాహన ఉండాలి.
- ఏ రోజుకారోజు చరిత్రను వ్రాసే లేదా చరిత్రను రికార్డు చేసే యంత్రాంగం మీడియా.

### మీడియాలో రకాలు

1. Print Media ప్రింట్ మీడియా
2. Electronic Media ఎలక్ట్రానిక్ మీడియా

### ప్రింట్ మీడియా (వార్తా పత్రికలు)

ముద్రింపబడి ప్రజలకు పంపిణీ చేయబడేవి

1. దిన పత్రికలు
2. వార పత్రికలు

3. పక్ష పత్రికలు

4. మాస పత్రికలు

## ఎలక్ట్రానిక్ మీడియా –

ఉపగ్రహం (Satellite) ద్వారా దూరప్రాంతాలకు కూడ ఎప్పటికప్పుడు వార్తలందించు సాధనాలు -

ఉదా :- T.V., రేడియో, ఉపగ్రహం ద్వారా వస్తున్న T.V. లు - ఈ టి.వి. , జెమిని,బి.బి.సి.,స్టార్ టి.వి. మొదలైనవి.

## మీడియా నెట్ వర్కు

1 కొన్ని పత్రికలు, ఛానల్సు, దేశమంతట, రాష్ట్రమంతట, నెట్‌వర్కును కలిగి ఉన్నాయి.

2 బి.బిసి. మరియు స్టార్ టి.వి.ఛానల్సుకు ప్రపంచవ్యాప్తముగా నెట్‌వర్కును కలిగి ఉన్నాయి.

3 ఒక సంఘటన ఎక్కడో మారుమూల ప్రాంతాలలో జరిగినప్పటికి, ఛానల్సు ద్వారా టి.వి.లలో ఇండ్లలో కూర్చుని జరిగిన సంఘటన జరిగినట్లుగా కండ్లకు కట్టినట్లుగా చూపించగలరు.

1. ఉదా :- 2001 సంవత్సరములో కాంగ్రెసు, మరియు వామపక్ష పార్టీలు కలసి కరెంటు ఛార్జీల పెంపునకు నిరసనగ కరెంటు ఛార్జీలు తగ్గించాలని, హైదరాబాదు అసెంబ్లీ ముట్టడి నిమిత్తము ధర్నాకి పూనుకొని అసెంబ్లీ వైపు పోవుటకు ప్రయత్నించగ, పోలీసులు అడ్డుకొన్నారు. ఆ విషయములో శాంతి భద్రతల సమస్య ఏర్పడినది. ఇందులో భాగముగ పోలీసులు లాఠీచార్జీ, బాష్పవాయువు, ఫైరింగు జరపటం జరిగింది.ఈ విషయాన్ని తేజ టి.వి. వారు కండ్లకు కట్టినట్లుగా చిత్రీకరించి, లైవ్ టెలికాస్ట్ టి.వి.లలో నేరుగా రిలే ఇవ్వడము జరిగింది. దీన్ని బట్టి టి.వి. ఎంత ముఖ్య ప్రసార సాధనమో గుర్తించవచ్చును.

2. ఉదా :- పార్లమెంటు పైన దాడి జరిగినపుడు - టి.వి.రిలే

3. ఉదా :- గుజరాత్ లోని అక్షరధామ్ దేవాలయం పై తీవ్రవాదులు దాడి జరిపిన సమయంలో వారిని నిరోధించి, పట్టుకోవడానికి పోలీసు కమెండోలు ఎలా పనిచేశారు. అనే విషయాన్ని టి.వి. ద్వారా చూపించటం జరిగింది.

4. ఉదా :- ఇటీవల జరిగిన ఇరాక్ యుద్ధం.

## పోలీసులు గుర్తుంచుకొనవలసిన ముఖ్యాంశాలు.

1 మనం ఏ పని చేసినా అది రహస్యము కాదు. మీడియా గమనిస్తూ ఉంటుంది.

ఉదా :- 1. ఒకానొక జిల్లా కలెక్టరు, విద్యార్థులపై లాఠీచార్జి చేయడం, మరో కలెక్టరు ఒక రైతును కొట్టడం, పేపర్లలో ఫోటోలతో వచ్చింది.

2. ఒక జిల్లాలో అడిషనలు ఎస్.పి.గారు ఒక కానిస్టేబులుచే, తన బూట్ల లేసులు కట్టించుకోవటం పత్రికలు,

ఫోటోలతో ప్రచురించాయి.

2 దేశములో ఎక్కడో మారుమూల ప్రాంతాలలో జరిగిన సంఘటనలు, మీడియాలో చూపడం, వలన ఇక్కడ రియాక్షను వస్తుంది ఉదా :- మతకల్లోలములు

3 ప్రజలు పత్రికలలో వచ్చు వార్తలను నమ్ముతారు. **" Printed word is a Gospel truth "** అనే అభిప్రాయము ప్రజలలో ఉంది.

4 పోలీసులు ఏమి తప్పుచేసినా దాన్ని భూతద్దములో చూపిస్తారు

"కంచే చేను మేసే "

"రక్షకులే భక్షకులైతే"

"లాఠీల స్వైర విహారం"

"ఖాకీలే కీచకులైన వేళ"

అనే శీర్షికలతో వ్యాసాలు వ్రాయడం చూస్తుంటాం. ఆసక్తికరమైన విషయాల్ని ఆసక్తికరంగా వ్రాయడం ద్వారా పత్రికల వ్యాపారం పెరుగుతుంది.

If dog bites a man it is not a news
If man bites a dog it is news

5 పోలీసులు ఏ తప్పు చేసినా న్యూస్ వాల్యూ ఉంటుంది.

6 పోలీసులు మంచిపని చేసిన కూడ న్యూస్ వాల్యూ ఉంటుంది.

7 పోలీసులకు ప్రజలలో ఒక రకమైన హీరోయిజం ఉన్నందున, ఏమి చెప్పినా ప్రజలు వింటారు.

8 పోలీసు ఇమేజి, మీడియా మీద చాలవరకు ఆధారపడి ఉంటుంది.

9 పోలీసులు లాఠీఛార్జి చేయటము, మీడియా ఫోటోలు తీసి, దానిని ముందుపేజీలో ప్రచురించి హైలైట్ చేస్తుంది.

## మీడియాతో పోలీసుల ప్రవర్తన

- పోలీసులు పత్రికలను, ప్రతిదినము చదువుతూ చెడుగా వార్తలు వచ్చినపుడు, తగు వివరణలు ఇవ్వాలి.
- నిజమైన తప్పులు ఉంటే సరిదిద్దు కోవాలి.
- విలేఖర్లు, ఫోటో గ్రాఫర్లకు తగిన గౌరవం ఇవ్వాలి.
- కేసుకి సంబంధించిన విషయములు, ప్రజలకు ఎంతవరకు అవసరమో, అంతవరకు చెప్పాలి.
- సాక్షులు చెప్పిన సాక్ష్యపు వివరాలు మరియు ఇన్‌ఫార్మంట్స్ వివరాలు బహిర్గతము చేయరాదు. అలా చేసినయెడల కేసు వీగిపోవచ్చు. ఇన్‌ఫార్మెంటు ప్రాణానికి అపాయం కలుగవచ్చు.

- ఇన్‌ఫార్మంటు యొక్క గుర్తింపును, బహిర్గతము చేయకూడదు. వారిని ఎట్టి పరిస్థితులలోను మీడియా వద్దకు పిలిపించుట వారి ముందు విచారించుట చేయకూడదు.

- అన్ని పత్రికల వారిని సమానముగా చూడాలి. అలాగని వారికి అతిసన్నిహితము కాకూడదు.

- మీడియాకు మనం ఎంత అవసరమో మనకు కూడ మీడియా కొంత అవసరం. మీడియా ద్వారా ఈ క్రింది ఫలితాలు సాధించవచ్చు.

1 మీడియా ద్వారా , తప్పిపోయిన వ్యక్తులు మరియు గుర్తుతెలియని శవాలను పత్తాచేయవచ్చును.

2 పుకార్లు, వదంతులు ప్రజలలో వ్యాపించి ఉన్నప్పుడు మీడియాను ఉపయోగించుకొని , ప్రజలలో భయాందోళనలు తొలగించవచ్చును.

3 శాంతిభద్రతల సమస్యల సంఘటనలు జరిగినప్పుడు ప్రజలలో అనవసర ఆందోళనలు లేకుండా చేయుటకు మీడియాను సరిగ్గా ఉపయోగించుకొని, సరియైన వార్తలు ఇవ్వాలి.

4 ప్రజలలో భద్రత భావం కలిగే విధముగా పత్రికల ద్వారా వార్తలు ఇవ్వాలి.

5 శాంతి భద్రతల విషయములో పోలీసులు ఏ విధముగా అదుపులోనికి తెస్తున్నదీ , పత్రికల ద్వారా తెలియపరచాలి.

6 ట్రాఫిక్‌కి సంబంధించిన విషయాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియపరిచి ప్రజలలో అవగాహన కల్పించాలి.

7 పోలీసులు చేసే మంచిపనులు గురించి మీడియా ద్వారా ప్రజలకు తెలియపరచాలి. తద్వారా positive Image ఏర్పడుతుంది.

8 Police man can be his own public relation officer (P.R.O.) పోలీసు అధికారి స్వతహాగ ప్రజాసంబంధాల అధికారిగా ఉండగలడు.

## మీడియాతో ఘర్షణ :-

పత్రికలు లేని పత్రికావిలేఖర్లు అనవసరమైన పెత్తనము చెలాయించటము బ్లాక్‌మెయిలు చేయటం అటువంటివారిని దూరముగా ఉంచాలి.

- పత్రికలవారు, అదే పనిగా పనిగట్టుకొని తప్పుడు రిపోర్టు వ్రాస్తే, ప్రెస్‌కౌన్సిలు ఆఫ్ ఇండియాకు రిపోర్టు చేయవచ్చును.

- కోర్టులో డిఫమేషన్ (పరువునష్టం దావా) వేయవచ్చును - (500 ఐ.పి.సి.)

- విలేఖర్లు చట్టానికి అతీతులు కారు.

- పత్రికా విలేఖర్లు మరియు మీడియా సంబంధీకులువారి, వారి నిర్వహణలో పోలీసుల వద్దకు వస్తారు. పోలీసుల నుండి ఏదైనా సమాచారము కోరి వివరాలు వ్రాస్తారు. పోలీసుల నుంచి కోరే సమాచారాన్ని, ప్రజల నుంచి కూడా

సేకరించి రెంటిని కలిపి, వారికి మంచిదని తోచిన విధముగా వార్తను ప్రకటించవచ్చును. అట్టి వార్తలలో మనకి బాధ కలిగించే, అంశాలు కూడ ఉండవచ్చును, అంతమాత్రాన వారిని నిందించడం చేయరాదు.

- బయట బందోబస్తు కార్యక్రమాలలో మీడియా పట్ల దురుసుగా ప్రవర్తించకూడదు.

- విలేఖర్లు వృత్తిపరముగా అనునిత్యము పోలీసులతో కలసి మెలసి పనిచేసేవారు. వారి యొక్క సేవలు దర్యాప్తు నిమిత్తము పోలీసులకు ఎంతగానో ఉపయోగపడతాయి.

జర్నలిస్టుల సంఘాలు (Associations) చాల బలమైనవి. అన్ని రాజకీయ పార్టీల వారూ వారిని సమర్థిస్తారు. వారితో కోరి ఎవరూ పోరు పెట్టుకోరు. జర్నలిస్టులు పట్టుబట్టడం ద్వారా పోలీసు , ఇతర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులపై చర్యలు తీసుకున్న సంఘటనలు కూడ ఉన్నాయి. ముఖ్యంగా క్రింది తరగతి ఉద్యోగులు ఎక్కువ దండనకు గురి అవుతుంటారు. కావున విధినిర్వహణలో గట్టిగా వ్యవహరిస్తూ మీడియాతో నేర్పుగా మెలగాలి.

**చివరి మాట :-** ప్రజల్లో మనకు మంచి Image ప్రతిష్ట ఉండాలి అని అందరూ కోరుకుంటారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు తాము చేసే అన్ని ప్రజాసేవకార్యక్రమాలు కూడ మీడియాలో రావాలని కోరుకుంటారు. Image / ప్రతిష్టకు ముఖ్యకారణం మీడియాలో వచ్చే పబ్లిసిటీ, కావున పత్రికాప్రతినిధులంటే అందరూ అపార గౌరవం ఇస్తారు.పోలీసులు సరైన కారణం లేకుండ మీడియాను వ్యతిరేకిస్తే అది పోలీసులకే ఎక్కువ నష్టం కలుగజేస్తుంది. కావున నేర్పరితనంతో (tact) వ్యవహరించాలి. శాంతిభద్రతల స్థాపనలో మీడియాను కూడ ఒక సాధనంగా వాడగలిగితే పోలీసులు తమపనిలో సఫలీకృతులవుతారు.

# పోలీసులు - ప్రజాప్రతినిధులు

## ( Police and Public Representatives )

ఉపోద్ఘాతము -

ప్రజల చేత, ప్రజల కొరకు చట్ట సభలకు గాని లేక స్థానికసంస్థలకు గాని ఎన్నుకోబడిన వారిని ప్రజాప్రతినిధులు అంటారు.

గుర్తుంచుకోవలసిన విషయాలు :-

- చట్ట పరిధిలో పోలీసులకు కొన్ని అధికారాలు , విధులు ఉన్నాయి.
- రాజకీయ నాయకులు ప్రజలచేత ఎన్నుకోబడినవారు.
- ప్రజల సమస్యలు తీర్చుటకు వీరు ఎన్నికైనారు
- పోలీసులు మరియు ప్రజాప్రతినిధులు మధ్య వృత్తిపరంగా వైషమ్యాలు లేవు. రాజ్యాంగంలో ఇరువురూ రెండు ముఖ్యభాగాలు.
- ప్రజల కోరికలకు సమస్యలకు అనుగుణంగా ప్రజాశ్రేయస్సు దృష్ట్యా చట్టాలు చేయడము వరకే ప్రజాప్రతినిధుల విధి.
- ప్రజాప్రతినిధులు తయారు చేసే చట్టాలను అమలు పరిచే బాధ్యత పోలీసులది.
- చట్టాలు అమలు పరుచుటలో ప్రజాప్రతినిధుల పాత్ర లేదు.
- ప్రజాప్రతినిధులకు తెలిసిన విషయాలను పోలీసులకు తెలియపరచవచ్చు. సరిగా అమలు పరచకుంటే పోలీసులకు చెప్పవచ్చు.

ప్రజాప్రతినిధుల ఆలోచన సరళి :

ప్రజా స్వామ్యములో అధికార పార్టీ - ప్రతిపక్ష పార్టీలు వుంటాయి. అధికారం కోసం ఎల్లప్పుడూ పోటీ పడుతూ ఉంటాయి. ప్రతి అవకాశాన్నీ తమకు అనుకూలంగా ఎదుటి పార్టీని దెబ్బ తీయడానికీ వాడుకోవడానికై ప్రయత్నిస్తాయి. ముఖ్యంగా ప్రతిపక్షంలోని పార్టీలు ప్రభుత్వ యంత్రాంగం చేసే ప్రతి పనినీ నిశితంగా పరిశీలించి విమర్శిస్తూ ఉంటాయి. పోలీసులు ప్రభుత్వంలో ఉన్న ముఖ్య విభాగం. పోలీసులు చేసే ప్రతిపనీ ప్రజాజీవితం పై ప్రభావం చూపుతూ ఉంటుంది.కావున పోలీసుల్ని అన్ని రాజకీయ పార్టీలు గమనిస్తూ ఉంటారు.

ప్రతిపక్షాలు సాధారణంగా ఆందోళనల కొరకు ఎదురు చూస్తుంటాయి.

ఉదా :- లాకప్ మరణాలు, కస్టడీలో హింస, ధరల పెంపకము, ప్రభుత్వశాఖల అవినీతి చర్యలు.

- అధికార పార్టీని అప్రతిష్ఠపాలు చేయడం ద్వారా వారిని గద్దెదించడం, తద్వారా ప్రతిపక్షాలు అధికారంలోకి రావడానికి వ్యూహం రచించుకుంటూ ఉంటాయి.
- ప్రతిపక్షాలు ప్రజా సమస్యలపై ఆందోళనల ద్వారా ప్రజల సానుభూతి సంపాదించి ప్రభుత్వ వ్యతిరేక భావన వచ్చేటట్లు ప్రయత్నం చేస్తారు.

## అధికారపార్టీ వారు ఏ ఏ సందర్భాలలో జోక్యం చేసుకుంటారు ?

- తమ అనుచరులు కేసులలో ఉన్నపుడు వారికి సహాయపడటానికి (Bail) జామీను ఇప్పించడము అరెస్టులు చేయవద్దని నేరతీవ్రతను తగ్గించమని పోలీసులపై ఒత్తిడి కలుగ జేస్తారు.
- కొన్నిచోట్ల అధికార పార్టీ వారు ప్రభుత్వము మాది మేము చెప్పినట్లు మీరు వినాలి అని అది చట్టబద్ధమైనను, కాకున్నను మాకు పని చేయాలి అని వత్తిడి కలిగిస్తారు.
- వ్యతిరేక పార్టీవారు నేరాలలో ముద్దాయిలు అయినపుడు వారిమీద నేర తీవ్రతను పెంచమని , నేరంలో లేని వారిని ముద్దాయిలుగా చేర్చమని తక్షణమే అరెస్టు చేయమని హింసలకు గురి చేయమని , వివిధ రకాలుగ పోలీసులపై వత్తిడి కలుగజేస్తారు.

## ప్రతిపక్ష పార్టీల వారు ఏఏ సందర్భాలలో జోక్యం చేసుకొంటారు ?

- అధికార పార్టీకి సంబంధించిన ముద్దాయిలను అరెస్టు చేయనపుడు ప్రతిపక్ష పార్టీలవారు అరెస్టు చేయమని ధర్నాలు చేయడము.
- పోలీసు స్టేషన్‌లో అక్రమనిర్బంధాలు హింసలు , మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నట్లు ప్రత్యక్ష ఆందోళనకు దిగి పోలీసులపై వత్తిడి కలుగజేస్తారు.
- ప్రభుత్వ విధానాల మీద ప్రతిపక్షపార్టీవారు ఆందోళన చేస్తూ పోలీసు విధులకు ఆటంకం కలిగిస్తారు.
- ప్రతిపక్షపార్టీలకు చెందిన ముద్దాయిలను అరెస్టు చేసినపుడు వారిని వదలమని లాకప్పులలో వేయవద్దని, పోలీసులపై వత్తిడి కలుగజేస్తారు.

## ప్రజాప్రతినిధులు - సాధారణ పరిస్థితుల్లో పోలీసుల పట్ల ప్రవర్తన :-

ప్రజాప్రతినిధులు సామాన్యముగా తన అనుచరులతో పాటున్నప్పుడు వారి వద్ద తమ ప్రాధాన్యత చూపడానికై పోలీసులతో ఉద్రేకంగా మాట్లాడతారు.

- వారే ఒంటరిగా వచ్చినపుడు మర్యాదగ మాట్లాడతారు.

- ప్రజాప్రతినిధులు అప్పుడప్పుడు టెలిఫోన్లో కూడ రౌద్రము చూపిస్తారు. అప్పుడు వారి ప్రక్కన వారి మనుషులు ఉంటారని భావించవచ్చు.

- తమ ముద్దాయిలను వదిలి వేయాలని హామీ ఇవ్వమని పోలీసు అధికారుల మీద వత్తిడితేవడము.

- ప్రజాప్రతినిధులు అప్పుడప్పుడు పబ్లిసిటి కోసం జర్నలిస్టులను వెంట పెట్టుకొని రావడము జరుగుతుంది.

- కొన్ని సందర్భాలలో పబ్లిసిటి కోసం పైనాయకుల మెప్పు కోసం ప్రజాప్రతినిధులు అతిగా ప్రవర్తించి ప్రక్కకు పొమ్మని చెప్పినపుడు క్రింద పడిపోవడం ఆ సమయములో ఫోటోలు తీయించుకోవడము జరుగుతుంది.

ఉదా :- తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ . కరుణానిధిగారిని పోలీసులు అరెస్టు చేయబోగా మీడియాను పిలిపించడం జరిగినది.

- ధర్నా సందర్భాలలో ప్రజాప్రతినిధులు తమ పై స్థాయి నాయకులను మెప్పించడానికై అరెస్టు కావాలని ఆశిస్తారు.

- సమ్మెకు ఆందోళనకు ధర్నాలకు రాస్తారోకోలకు పరిష్కారము దొరకనపుడు పోలీసులను అరెస్టు చేయమని కోరడము. (Face saving techinic)

- కొన్ని సందర్భాలలో తమకు నచ్చని వారిని బదిలీ చేయమని, తమకు నచ్చిన వారిని తాము కోరిన ప్రదేశాలలో నియమించమని కోరడము.

- ముద్దాయిలను లాకప్పులో నుండి బయట పెట్టమని చెప్పటము.

## ప్రజా ప్రతినిధులతో పోలీసుల ప్రవర్తన :

- పోలీసులు అన్ని వేళల ప్రజాప్రతినిధులతో మర్యాదపూర్వకంగా (Polite) ఉంటూ చట్ట పరిధిలో చర్య తీసుకోవాలి.

- ప్రజాప్రతినిధులు పోలీసుస్టేషన్‌కు వచ్చినపుడు వారిని కూర్చోబెట్టి వారు చెప్పే సమస్యలను ఓర్పుగా వినాలి.

- ప్రభుత్వ ప్రోటోకాల్ నిబంధనల ప్రకారము MLA స్థానము దాదాపు SP గారితో సమానంగా ఉంటుంది. వీరిని స్వాగతించి సెల్యూట్ చేసి కూర్చో బెట్టాలి. మిగతా ప్రజాప్రతినిధులకు తగిన మర్యాద ఇచ్చి కూర్చోబెట్టవలెను.

- సెల్యూట్ చేయడము అంటె అతను చెప్పినట్లు చేయమని కాదు. కేవలము మర్యాదలో భాగం మాత్రమే . చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి.

- చట్ట సమ్మతము కాని కోరికలు కోరినపుడు వారికి సరిగా వివరించి తమ నిస్సహాయతను తెలియపర్చాలి.

- ప్రజాప్రతినిధులు ఒక్కొక్కసారి తమ అనుచరుల ద్వారా అసత్య ఆరోపణలు విని పోలీసులను తప్పుగా అర్థం చేసుకొంటారు. వారికి వివరంగా ఆరోపణల గురించి తెలియపర్చాలి.

- నిష్పక్షపాతంగా పోలీసులు వ్యవహరించాలి. వ్యవహరిస్తున్నట్లు వారికి తెలియపర్చాలి.

"Justice should not only be done but appear to have been done"

- అనవసర దురుసుతనం ప్రవర్తించడం ద్వారా మంచి గుర్తింపు వస్తుందనీ , గట్టి పోలీసు ఆఫీసర్ అనే ఇమేజ్ వస్తుందనీ భావించి కొందరు పోలీసులు అనవసర దురుసుతనానికి పాల్పడతారు. ఇది అనవసరం.

- పోలీసులకు ప్రజల్లో ఉన్న గ్లామర్ వల్ల దుడుకు పోలీసు ఆఫీసర్‌ను ప్రజలు, పత్రికలు అప్పుడప్పుడు పొగడవచ్చు. అలాంటి పొగడ్తలకు పొంగిపోయి దురుసు తనమే పాలసీగా పెట్టుకోవడం తప్పు. దురుసుతనానికీ. నిక్కచ్చి వ్యవహారానికీ ఉన్న తేడాను గమనించాలి.

- ప్రజాప్రతినిధులు వారి అనుచరులను మెప్పించడానికి, వారి డిమాండ్ల సాధనకు కొన్ని సార్లు గట్టిగా అరవడము, ఎదిరించి మాట్లాడము, దౌర్జన్యము చేయడము జరుగవచ్చు.

- పోలీసు అధికారులు మాత్రము రెచ్చిపోకుండ సంయమనము పాటించి చట్టపరిధిలోనే వ్యవహరిస్తూ కేసులు పమోదు చేయాలి.

- రాజకీయ వత్తిడులకు లొంగి కేసులను తారుమారు చేయకూడదు.

- పోలీసులపై దౌర్జన్యము జరుగునపుడు పోలీసువారు ఫోటోగ్రాఫర్లతో జరిగిన సంఘటనను చిత్రీకరించేటట్లు చూడాలి.

## సమస్యల పరిష్కారం :

- సమస్యలను కొన్ని సందర్భాలలో ప్రజాప్రతినిధుల సహకారంతో పరిష్కరించవచ్చును.

- ఆందోళనలు చేయునపుడు ప్రజాప్రతినిధులకు ముందుగా వివరిస్తే వారి అనుచరులను అదుపులో పెట్టుకునే అవకాశముంది.

- ప్రజాప్రతినిధులు చెప్పినవన్ని తప్పుడు అనే దురభిప్రాయము ఉండకూడదు. చాల మంది సమస్య పరిష్కారమే కోరుకుంటారు.

- శుద్ధమైన మనస్సు (Open mind) తో విచారించాలి.

- ముద్దాయిల అరెస్టుకు ప్రజాప్రతినిధుల సహాయసహకారాలు తీసుకోవచ్చును. కాని వారితో లాలూచి పడినట్టుగా ఉండకూడదు.

- పోలీసులు జరిగిన విషయాలన్ని జరిగినట్టుగా ఎప్పటి కప్పుడు జి.డి లో నమోదు చేయాలి.

- కోర్టులో పోలీసులపై తప్పుడు అభియోగాలు వచ్చినపుడు ఇవి ఉపయోగపడుతాయి.

## ఎన్నికలు - ప్రజాప్రతినిధులు :-

- ఎన్నికలు ప్రజాప్రతినిధులకు జీవన, మరణ సమస్యలాంటిది.

- No holds barred (ఎట్టి దుస్సాహసానికైన వడికట్టే) తీరులో వ్యవహరించే అవకాశము ఉంది.

- పైన చెప్పిన విధముగానే చట్టాన్ని కచ్చితముగా అమలు పర్చాలి.
- ప్రజలే ముఖ్యమైన న్యాయనిర్ణేతలు
- పోలీసు పాత్ర అంపైర్ లాంటిది. అతను ఏ పక్షానికీ చెందడు.

రాజకీయ జోక్యాలు :

పోలీసు శాఖలోని అన్ని స్థాయిల్లోనూ కొందరు అధికారులు అధికారంలోని నాయకులకు అనుకూలంగా వ్యవహరించడం ద్వారా తమకు నచ్చిన స్థలాల్లో పోస్టింగ్ గురించి ప్రయత్నిస్తూ ఉంటారు. అలాంటి లబ్ధి పొందినపుడు రాజకీయ నాయకులు ప్రత్యుపకారం కోరడం మానవసహజం. ఇది కేసుల్ని వారికనుకూలంగా పరిష్కరించడం ద్వారానే సాధ్యమవుతుంది. కాని ఇది చట్ట విరుద్ధం. కేసుల పరిష్కారంలో పోలీసులు న్యాయస్థానాలకే బాధ్యులు . కుల ,మత, రాజకీయ ప్రాతిపదికపై ఒక వ్యవస్థ (పోలీసు) మరొక వ్యవస్థను (అధికారపార్టీని) దుర్వినియోగం చేసుకోవడం సంఘంలో అశాంతికి దారి తీయవచ్చు. పోలీసులు ప్రజావిశ్వాసం కూడ కోల్పోతారు.

**MLA, MP లకు ప్రత్యేక Privileges :-**

- MLA లేదా MP లతో అమర్యాదగవ్యవహరిస్తే సీనియర్ పోలీసు అధికారులను కూడ రాష్ట్ర అసెంబ్లీకి పిలిపించి స్పీకర్ సంజాయిషీ కోరవచ్చును, శిక్షించవచ్చు కూడ .

ఇది దృష్టిలో పెట్టుకొని వారి మర్యాదకు భంగం కలుగకుండ గౌరవించాలి.

ప్రజాస్వామ్య విలువలు బలంగా ఉన్న బ్రిటన్ లాంటి దేశాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండూ సామాజిక విషయాలపైన మాత్రమే ప్రచారం చేస్తూంటాయి. పోలీసులపై ఎలాంటి జోక్యం ఉండదు. అలాగే పోలీసులు తమ (Professional competence) వృత్తిపరమైన నైపుణ్యం ద్వారా ఉన్నత పదవుల్ని ఆశిస్తారే కాని అధికార పార్టీని దుర్వినియోగం చేసుకోవడం వల్ల కాదు. పోలీసులు హుందాగా ప్రవర్తించినపుడే సమాజంలో అన్ని వర్గాల వారు గౌరవిస్తారు.

# పోలీసులు - ఇతర ప్రభుత్వ శాఖలతో సంబంధాలు

## ( Police and other Government wings )

**ఉపోద్ఘాతము -**

సమాజశ్రేయస్సుకొరకు అనేక వ్యవస్థలువున్నాయి. ఈ వ్యవస్థలన్నీ కూడ ఒక శరీరానికి వివిధ అవయవాలులాగ, సమాజంలో ముఖ్య అవయవములు. ఏ అవయవం లేకున్నా శరీరం యొక్క సమగ్రత దెబ్బతింటుంది.

**ప్రభుత్వంలో వివిధ వ్యవస్థల - పనితీరు**

| | | | |
|---|---|---|---|
| 1. | చట్టం చేసేవారు | : | ప్రజాప్రతినిధులు |
| 2. | సంఘవిద్రోహులను పట్టుకునేవారు | : | పోలీసు |
| 3. | శిక్షించే వ్యవస్థ | : | న్యాయవ్యవస్థ |
| 4. | పరివర్తన తేవడానికి కృషి చేసే వ్యవస్థ | : | జైలు వ్యవస్థ |
| 5. | మిగతా వ్యవస్థలన్నింటికి డబ్బు సమకూర్చేది | : | ఆర్థిక విభాగం |
| 6. | భూముల రికార్డులు మరియు శిస్తు వసూలు చేసేది | : | రెవిన్యూ వ్యవస్థ |
| 7. | వర్తకులనుండి పన్ను వసూలు చేసేది | : | వాణిజ్య పన్నుల విభాగం |
| 8. | ప్రజల ఆరోగ్యం చూసేది | : | వైద్య మరియు ఆరోగ్య శాఖ |
| 9. | విద్య నందించి విద్యా విధానాన్ని శాసించేది | : | విద్యాశాఖ |
| 10 | బడుగు వర్గాల సంక్షేమాన్ని చూచేది | : | SC, ST, BC సంక్షేమ శాఖలు |
| 11. | అడవులను సంరక్షించేది | : | అటవీశాఖ |
| 12. | వాహనాలను నియంత్రించి సౌకర్యాలను కల్పించేది | : | రవాణా శాఖ |
| 13. | దేశ రక్షణకొరకు | : | దేశసరిహద్దులలో పోరాడేది :- మిలటరీ వ్యవస్థ |
| 14. | అంతరంగిక భద్రత కల్పించేది | : | పోలీసు శాఖ |

పై విధంగా సమాజమనే శరీరానికి పై శాఖలన్నియుగూడ అవయవాలు. ఇవేగాక యింకా అనేక శాఖలున్నాయి. వీటి ప్రాముఖ్యతను కొంతవరకు తెలుసుకొని వారి సహాయ సహకారాలతో ప్రజాశ్రేయస్సుకై పాటు పడటం పోలీసుల విధి.

## ఇతర ప్రభుత్వ వ్యవస్థలతో సత్సంబంధాలు :-

### 1. న్యాయ వ్యవస్థ :-

పోలీసులు దర్యాప్తు చేసే ప్రతికేసు న్యాయస్థానానికి వెళుతుంది. ఈ వ్యవస్థచేజారీ చేయబడు సమనులు వాంరెంట్లు మొదలైనవి అమలుపరచి పెండింగులో వున్న కేసులు వగైరా త్వరగా పరిష్కరించుటకు పోలీసులు సహాయ సహకారాలు అందించాలి. అలాగే ఈ వ్యవస్థ చేజారీచేయబడు న్యాయమైన వుత్తర్వులన్నింటిని పోలీసులు అమలు జరపాలి. నేరాలను దర్యాప్తు జరిపి కోర్టు ఎదుట హాజరు పెట్టుట పోలీసుల విధి కాగా అట్టి నేరస్తులను విచారణ జరిపి శిక్షించుట న్యాయమూర్తుల విధి.

### 2. రెవిన్యూ మెజిస్ట్రేట్లు :-

మండల స్థాయిలో మండల రెవిన్యూ అధికారి మేజిస్ట్రేట్గా వ్యవహరిస్తాడు.తమ పరిధిలో శాంతి భద్రతలు కాపాడుట వీరి విధి. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా జరుపుటకు శాంతి భద్రతలు కాపాడుటకు పోలీసులు వీరితో సహకరించవలయును. ప్రజాశాంతికి భంగం కలిగించే చెడు నడత గలవారిపై చర్య తీసుకొని అట్టినేరాలను వీరు పరిష్కరిస్తారు. (u/sec 106 to 110 cr p.c.) పోలీసుల నిర్బంధంలో (Police custedy) సంభవించిన మరణాలు, పూడ్చ బడిన శవాల గురించి దర్యాప్తు జరుపుట అవసరమని తోచినపుడు విచారణజరుపుట వీరి విధి (w/sec 176 &174 cr.pc) అందువల్ల వీరి సహకార సంపత్తి పోలీసు వారికి చాల ముఖ్యం

### 3. మండలాభివృద్ధి అధికారులు (Mandal Development Officer - MDOs) :-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాలూకా వ్యవస్థను తొలగించి మండల వ్యవస్థను నెలకొల్పింది. సుమారు 30,000 నుండి 40,000 జనాభాగల కొన్ని గ్రామ సముదాయాలను కలిపి ఒక మండలంగా ఏర్పరచారు. మండలాలకు మండలాధ్యక్షులను ఎన్నికల ద్వారా ఎన్నుకొంటారు. ప్రతి మండలంలో ఒక మండల అభివృద్ధి అధికారి (M.D.O.) ని నియమించారు. అభివృద్ధి కార్యక్రమాలన్నీ M.D.O. గారి పర్యవేక్షణ క్రింద జరుగుతాయి. ఈయన మండలం లోని విద్య , ఆరోగ్యము , వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధి కార్యక్రమాలు వగైరా నిర్వహిస్తారు. మండలాభి వృద్ధికి చేపట్టు ప్రతి కార్యక్రమం సక్రమంగా జరగడానికి పోలీసులు వీరితో సహకరించాలి.

### 4. గిరిజన మరియు నిమ్న జాతుల సంక్షేమ శాఖ :-

సమాజంలో అట్టడుగున వున్న గిరిజన మరియు నిమ్న జాతుల వారి సంక్షేమానికై రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ఈ కార్యక్రమాల వల్ల వీరి ఆర్థిక స్థోమత పెంచి అక్షరాస్యతను పెంచి సంఘంలో వీరి స్థాయిని పెంచుటకై వివిధ రకాలైన వసతి గృహాలు ఏర్పరచి విద్యలయాలలో ప్రత్యేక కేటాయింపులు ఉద్యోగాలలో

ప్రత్యేక కేటాయింపులు కల్పించబడ్డాయి. పోలీసులు ఈ శాఖలతో సహకరించి వీరికి కల్పించబడిన వసతులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా చూడాలి. పౌరహక్కుల పరిరక్షణ చట్టంలో వీరికి కల్పించబడిన హక్కులను కాపాడి తగుచర్య తీసుకొనుటగూడ పోలీసుల విధి.

### 5. వైద్యవ్యవస్థ :-

వైద్యాధికారులు ప్రజారోగ్యకార్యక్రమాలు నిర్వర్తిస్తారు. నేరాలలో గాయపడిన వ్యక్తులను , మరణకేసులలో పోలీసు వారి ద్వారా పంపబడ్డ శవాలపైన, అవసరమైన చికిత్స, పరీక్షలు జరిపి సర్టిఫికేట్లు వగైరా యిస్తారు. వీరి సాక్ష్యాధారాల మేరకు పోలీసులు ముద్దాయిలను కోర్టు ఎదుట హాజరు పరచి నిందితులకు తగిన శిక్ష పడునట్లు చేస్తారు. డాక్టరు సాక్ష్యం శారీరక దాడులన్నింటిలోను అవసరం.

### 6. అటవీ శాఖ :-

దేశంలో చాలావరకు వర్షాధారం, అడవులపై ఆధారపడి వుంది. అడవులలో చెట్లను కాపాడటం చాల అవసరం. అడవులను సంరక్షించు బాధ్యత అటవీ శాఖాధికారుల పై వున్నది. అడవులలో అక్రమ ప్రవేశం , చెట్లను నరికి వేయుట మొదలైన కార్యకలాపాలను నిరోధించుటకు పోలీసులు ఈ అధికారులకు తగు సహకారం అందించాలి. అలాగే ఈ శాఖకు చెందిన నేరాలలో జారీ కాబడిన సమన్లు, వారంట్లు కోర్టుద్వారా వచ్చినపుడుగాని, ఆ శాఖవారు అట్టివి జారీ చేయుటకు సహకారం కోరిన యెడల పోలీసులు సహకరించాలి.

### 7. రాష్ట్ర అబ్కారీ వ్యవస్థ :-

ప్రస్తుతం రాష్ట్రాదాయంలో ఈ వ్యవస్థనుంచి వచ్చే ఆదాయం చాలా ఎక్కువ. అందువల్లనే దొంగసారా కాచుట, అమ్ముట మొదలైనవి నిరోధించి అబ్కారీ పన్నులు వసూలు చేయుట ఈ వ్యవస్థ విధి. దీనికి సంబంధించిన నేరాలను నిరోధించుటలో పోలీసులకు కూడ తగిన అధికారాలున్నందున, ఈ శాఖవారికి పోలీసులు సరియైన సహకారమిచ్చి తోడ్పడవలయును.

### 8. రవాణశాఖ :-

రాష్ట్రంలో ఈ వ్యవస్థనుండి కూడ ప్రభుత్వానికి తగిన ఆదాయం లభిస్తున్నది.

పబ్లికు ప్రదేశాల్లో తిరుగు వాహనాలన్నింటిని రిజిష్టరు చేయించడం, తగిన పన్నులు వసూలు చేయడం ఈ వ్యవస్థ విధి. వాహనాలు నడుపువారు కూడ వీరిద్వారా లైసెన్సు పొందాలి. అందువల్ల వాహనాలన్నింటికి సరియైన రికార్డులు కలిగి వుండేట్లు ఈ శాఖవారు చూస్తారు. మోటారు వాహనాల చట్టం క్రింద పోలీసులకు కూడ పెక్కు అధికారాలున్నందున వాహనాలను వుపయోగించుటలో అక్రమ పద్ధతులను అరికట్టుట పోలీసుల బాధ్యత. రవాణా శాఖ అధికారులు కోరినపుడు పోలీసులు తగు సహకారాన్ని అందించాలి. అలాగే చట్టవిరుద్ధంగా నడుపు వాహనాలను ఈ శాఖవారు పోలీసులకు అప్పగించినపుడు వాటికి తగు భద్రత కల్పించాలి

9. విద్యుత్తు శాఖ :-

ఇది ప్రజావసరరాలకు ఉపయోగపడే అత్యంత ముఖ్యమైన శాఖ. ప్రతిపనికి విద్యుత్తు చాలా అవసరం. విద్యుత్తులేనిదే అభివృద్ధి లేదు. విద్యుత్తును కొంతమంది దొంగతనంగా వాడుకుంటే ప్రభుత్వానికి తీవ్రమైన నష్టం. కావున ఈ శాఖకు పోలీసులు సహకరించి అక్రమ విద్యుత్ చౌర్యాన్ని నిరోధించాలి.

10. విద్యాశాఖ :-

విద్యాశాఖ ప్రభుత్వ శాఖలలో చాలా ముఖ్యమైనది. " నేటి బాలలే రేపటి పౌరులు " కావున ప్రభుత్వ విద్యావిధానాలను సక్రమమైన మార్గంలో నడిపించడానికి పోలీసులు సహకరించి పరీక్షలు యితర విషయాలలో ఎలాంటి అక్రమాలు జరుగకుండా చూడ వలసిన బాద్యత వున్నది.

11.దేవాదాయ శాఖ :-

దేవాదాయ శాఖ పవిత్రమైన దేవాలయాలు, సనాతన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుటకై ఏర్పడిన శాఖ. ముఖ్యమైన పండుగలు, తిరునాళ్ల , ఉత్సవాల సందర్భములలో పోలీసులు వీరికి సహకరించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడవలయును

అన్ని శాఖలసహకారమూ పోలీసులకు అవసరం. పోలీసుల నుండి రక్షణ అందరికీ అవసరం.

# పోలీసు - రాజకీయ పార్టీలు

## ( Political Parties )

- ప్రజాస్వామ్యములో ప్రజల మద్దతు యున్న పార్టీలు అధికారంలో ఉంటాయి.
- సమాజములో వస్తున్నటువంటి మార్పులకు అనుగుణంగా ప్రజాభిప్రాయాన్ని సమకూర్చుకుంటూ రాజకీయ పార్టీలు ఏర్పడతాయి.

ఉదా :-

1 బ్రిటిషువారి కాలములో వారి విధానాలపై ప్రజలలో వ్యతిరేకత ఉండేది అప్పుడు ప్రజల భావాలకు అనుగుణంగా కాంగ్రేస్ పార్టీ స్వాతంత్ర్యపోరాటం చేయడానికి ఏర్పడింది.

2 సోవియట్ విప్లవం తరువాత అనేక దేశాలలోని మేధావులు కమ్యూనిజం పట్ల ఆకర్షితులైనారు. వీరు పేద, బడుగు వర్గాలు కార్మికులు,మొదలైన వారి శ్రేయస్సు గురించి వారి సమస్య గురించి పోరాడటమే ముఖ్య ఉద్దేశ్యముగా చెప్పుతారు. ఈ పార్టీలు ప్రపంచంలో అన్నిదేశాలలో ఏర్పడినవి.

3 మనదేశములో మన ప్రాచీన సంస్కృతికి సరియైన ప్రాధాన్యత, ఆదరణ కొరవడిందని ఉద్దేశ్యంతో మనసంస్కృతిని కాపాడాలి అనే నినాదముతో మొదటగా జనసంఘ్ ఏర్పడి తర్వాత BJP గా మార్పుచెందింది.

4 తెలుగు ప్రజల ఆత్మగౌరవం, అనే ప్రాతిపదికపై తెలుగుదేశం పార్టీ ఏర్పడినది.

### మన దేశములోని ముఖ్యమైన జాతీయ పార్టీలు

కాంగ్రేస్ - Congress

బి.జె.పి B.J.P భారతీయ జనతాపార్టీ

R.J.D (Bihar) రాష్ట్రీయ జనతాదళ్

B.S.P బహుజన సమాజ్‌వాది పార్టీ (U.P) (కాన్షిరాం, మాయావతి)

C.P.I కమ్యూనిష్టు పార్టీ ఆఫ్ ఇండియా

CPI (M) కమ్యూనిష్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) మొదలైన పార్టీలు

మన రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు

| | | |
|---|---|---|
| 1. Congress | - | కాంగ్రెస్ |
| 2. T.D.P | - | తెలుగు దేశం |
| 3. B.J.P | - | భారతీయ జనతాపార్టీ |
| 4. C.P.I | - | కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా |
| 5. C.P.I (M) | - | కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) |
| 6. M.I.M | - | మజ్లిస్ - ఇత్తేహాద్-ఉల్-ముస్లిమిన్ |

ప్రతిపార్టీకి కూడ కొన్ని మౌలికమైన సిద్ధాంతాలు ఉంటాయి.

ఉదా :-

కాంగ్రెస్ పార్టీ ఆశయాలు

1 జాతి, మత ప్రాంతీయ దురభిమానాలను నిర్మూలించడము.

2 జాతీయ సమైక్యత కోసం కృషి చేయడము

3 దేశం ఎదురుకొంటున్న సమస్యలపై విద్యావంతుల అభిప్రాయాలను సంఘటిత పర్చడము.

4 లౌకికవాదం, సామ్యవాదం కాపాడటం.

## BJP భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు

1 భారతీయ సంస్కృతిని కాపాడుట

2 జాతీయవాదం, జాతీయసమైక్యత పెంపొందించటం.

3 గాంధేయ సామ్యవాదం

4 నైతిక విలువలతో కూడుకున్న రాజకీయ కార్యక్రమాలు తమ సిద్ధాంతాలుగ కలిగి ఉన్నది.

## C.P.I / CPI(M)

1 కమ్యూనిస్టులు మతానికి వ్యతిరేకము. మతం అనేది మత్తు మందు అనేది వీరి సిద్ధాంతము. "Religion is the opiate of masses" అని మార్క్స్ చెప్పిన మాట.

2 పేదలకోసమే పోరాడుతాము అనే నినాదంతో పనిచేస్తారు.

3 విదేశీ గుత్తాధిపత్యాలను వ్యాపారాలను తొలగించడం వీరి ఉద్దేశ్యం

4 మిగత రాజకీయ పార్టీలతో పోలిస్తే ఆందోళనలకు, హింసకు, పోరాటాలకు ప్రాముఖ్యత ఇస్తారు

## T.D.P తెలుగు దేశం

1 ఇది ప్రాంతీయపార్టీ

2 తెలుగుప్రజల ఆత్మగౌరవమును కాపాడాలి అనే నినాదముతో ప్రారంభమైనది.

3 లౌకికవాదం సామ్యవాదం అనే విలువల్ని సమర్థిస్తుంది.

## ఎన్నికలలో రాజకీయపార్టీలు

- ఎన్నికలలో వివిధ పార్టీలు వారి సిద్ధాంతాలతో తమ అభ్యర్థులను రంగంలోకి దించుతారు.
- ప్రజలు స్వేచ్ఛగా పార్టీ ప్రతినిధులను ఎన్నుకొన్న తర్వాత మెజార్టీ పార్టీ అధికారంలోకి వస్తుంది.

## రాజకీయపార్టీలు - వాటి అనుబంధ సంస్థలు :

- రాజకీయ పార్టీలు కొన్ని అనుబంధ సంస్థలు (Front Organisations) ఏర్పాటుచేసుకుంటాయి.
- వివిధ రంగాలలో తమ ప్రాముఖ్యతను పెంచుకోవడానికి కొన్ని అనుబంధసంస్థలను ఏర్పాటు చేసుకుంటాయి.

## అనుబంధ సంస్థలు

| | పార్టీలు | విద్యార్థులు | కార్మికులు | మహిళ | ఇతరులు |
|---|---|---|---|---|---|
| 1. | కాంగ్రెస | NSUI | INTUC | మహిళకాంగ్రెస | యువతYouth Congress |
| 2. | BJP | ABVP | BMS | మహిళ మోర్చ | BJYM |
| 3. | T.D.P | తెలుగు విద్యార్థి | TNTUC | తెలుగు మహిళ | తెలుగు యువత |

ఈ అనుబంధసంస్థల ద్వారా వివిధరంగాలలో వ్యక్తులను తమ పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షించుకోవడానికి తమ పార్టీని పటిష్ట పరచడానికి ప్రయత్నిస్తూంటారు.

## పోలీసుల పాత్ర

- వివిధ రాజకీయ పార్టీలు బలాబలాలు తేల్చుకొను సందర్భములో ఘర్షణలు కాకుండ చూచుకొంటూ శాంతిభద్రతలు కాపాడుట పోలీసుల విధి.
- ప్రజాస్వామ్యం (Democracy) అనుమతించిన పద్ధతిలో పోటీ పడవచ్చు కాని ప్రత్యక్ష పోరాటానికి హింసకు

తావులేదు. ఈ విషయంలో పోలీసుల పాత్ర చాలా సున్నితమైనది.

- పోలీసులు నిష్పక్షపాతముగా వ్యవహరించాలి.
- ఏ రాజకీయ పార్టీతోను సంబంధం పెట్టుకోకూడదు.
- ఏ రాజకీయ పార్టీకి వ్యతిరేకముగా మాట్లాడకూడదు.
- పోలీసు వారికి ఓటు వేసే హక్కు ఉంది.
- సమస్యలు తలెత్తినపుడు దృఢంగా, ఖచ్చితంగా వ్యవహరించాలి.

పోలీసులు ప్రజాప్రతినిధులు అనే అంశం కింద మరికొన్ని అంశాలు తెలుసుకుందాము.

# మహిళా సమవగాహన
## ( Gender Sensitization )

### మన సంఘంలో మహిళల స్థితి :-

◆ జనాభా లెక్కల ప్రకారం పురుషుల సంఖ్య కంటే స్త్రీల సంఖ్య తక్కువ. 1991 జనాభా లెక్కల ప్రకారం పురుషుల సంఖ్య 43.9 కోట్లు, స్త్రీల సంఖ్య 40.7 కోట్లు .

◆ స్త్రీ, పురుషుల నిష్పత్తి చూస్తే, 927 ( స్త్రీలు ) : 1000 ( పురుషులు ) . గతంలో ఉన్న నిష్పత్తితో పోలిస్తే, స్త్రీల సంఖ్య తగ్గుతున్నట్లుగా తెలుస్తుంది.

◆ లింగ నిర్ధారణ పరీక్షలు, ఆడశిశువుల గర్భ విచ్ఛేదం మొదలైనవి తగ్గుతున్న స్త్రీల సంఖ్యకు ఒక కారణం.

◆ గ్రామీణ ప్రాంతాల్లో వివాహ వయస్సు చాల తక్కువుగా ఉంది.

◆ పురుషులతో పోలిస్తే, స్త్రీల్లో అక్షరాస్యత శాతం తక్కువ.

◆ మనది ముఖ్యంగా పితృస్వామ్య సమాజం. అనగా పురుషులకే ప్రాధాన్యత ఉన్న సమాజం.మహిళలు కేవలం ఇంటికే పరిమితమై ఉండాలనే భావన.

భారత రాజ్యాంగంలోని ఈ క్రింది అధికరణాలు స్త్రీ, పురుషుల సమానత్వాన్ని (Gender equality) ని గూర్చి చెపుతాయి.

14వ అధికరణ : చట్టం ముందు సమానత్వం

15వ అధికరణ : జాతి , లింగ వివక్ష నిషేధం

16వ అధికరణ : ప్రభుత్వోద్యోగాలలో సమానావకాశాలు

ఈ క్రింది రెండు ఆదేశక సూత్రాలు కూడ లింగ సమానత్వం గురించి చెపుతాయి.

39 (ఎ) అధికరణ : దేశంలోని పౌరులందరూ లింగ వివక్ష లేకుండా జీవనోపాధికి సమాన అర్హత కలిగి ఉండాలి.

39 (బి) అధికరణ : స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.

ఆర్థికాభివృద్ధి సాధించడానికి మహిళాభివృద్ధి చాల అత్యవసరము. మారుతున్న సమాజంలో ఈ క్రింది విషయాల్ని మనం గమనించాలి.

◆ అన్ని రంగాల్లో పురుషులతోబాటు మహిళలు కూడ తమ సామర్థ్యాన్ని ప్రదర్శించడం, పురుషులతో సమానంగా పనిచేయడం;

- తమ అధికారాల గురించి , తమ శక్తి పాటవాల గురించి మహిళల్లో చైతన్యం రావడం ;
- అనాదిగా ఉన్న ఆత్మన్యూనతాభావం (feeling of inferiority) తొలగిపోయి, పితృస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా తమ హక్కులకై పోరాడటం;
- లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడటం ;
- మహిళల్లో విద్యా ప్రమాణాలు పెరగడం;

మన సమాజంలో అనేక వైరుధ్యాలున్నాయి. ఒక వైపు మహిళా రంగంలో ప్రగతి కనిపిస్తూ ఉండగా, మరో వైపు మహిళలపై అత్యాచారాల సంఖ్య కూడ పెరుగుతున్నది. మహిళలు పెద్ద సంఖ్యలో ఉద్యోగాల్లోకి రావడంద్వారా వారి వారి కార్యాలయాలు , లేదా పనిచేసే చోట్లలో కొత్త సమస్యలను ఎదుర్కోవడం జరుగుతున్నది. 1998, "Crime in India" ప్రకారం, మహిళలపై జరిగిన నేరాలు ఇలా ఉన్నాయి.

- ప్రతి 4 నిమిషాలకు ఒక మహిళపై ఏదో ఒక హింసాత్మక సంఘటన జరిగింది.
- ప్రతి 35 నిమిషాలకు ఒక మహిళపై అత్యాచారం (రేప్) కాబడింది.
- ప్రతి 75 నిమిషాలకు ఒక వరకట్నానికి సంబంధించిన మరణం సంభవించింది.
- ప్రతి 13 నిమిషాలకు ఒక మహిళ లైంగిక వేధింపులకు గురైంది.
- ప్రతి 17 నిమిషాలకు ఒక మహిళపై అవమానకరమైన చర్య చేయబడింది.

పై వివరాలు కేవలం పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులు మాత్రమే . సమాజానికి భయపడి, స్టేషన్‌లో రిపోర్టు చేయని కేసులు ఇంకా ఎన్నో ఉంటాయి. మహిళలపై జరిగే అత్యాచారాల సంఖ్య షాక్‌ను కల్గించేదిగా ఉండవచ్చు.

### మహిళల సమస్యలపై పోలీసుల స్పందన :-

జాతీయ మహిళ కమీషన్ మహిళల సమస్యలపై చాల అధ్యయనం చేసి, కొన్ని విషయాల్ని గుర్తించింది. ముఖ్యంగా పోలీసులు స్పందన విషయంలో ఈ క్రింది అభిప్రాయాలను వెలిబుచ్చింది.

- అత్యాచారాలను చాల మామూలుగా తీసుకోవడం, అది ఒక సహజమైన విషయంగా భావించడం;
- అత్యాచారానికి కొంతవరకు మహిళలు కూడ కారణం అనే భావంలో ఉండటం;
- మహిళలు అసభ్యంగా డ్రెస్సులు వేసుకొని, పురుషుల్లో చెడు భావాన్ని రేకెత్తించేలా ఉంటారని, లేదా జనసంచారం లేని ప్రాంతాల్లో ఒంటరిగా తిరగడం వల్ల సమస్యను కొని తెచ్చుకున్నారని భావించడం;
- లైంగిక వేధింపును మహిళలు కూడ కొంతవరకు కోరుకుంటారని భావించడం, దానిలో వారు కొంత ఆనందాన్ని అనుభవిస్తారని భావించడం;

- మహిళలు చేసిన ఫిర్యాదుపై సరిగా స్పందించక, ఆమెను అవమానకరంగా , ఆమె గౌరవానికి భంగం కలిగేలా ప్రశ్నించడం;
- వైద్య పరీక్ష చేయు సందర్భంలో కూడ ఆమె గౌరవానికి భంగం కలిగించే విధంగా పరిస్థితులుండడం;
- డొమెస్టిక్ వయలెన్స్ అంటే భర్త తన భార్యను కొట్టే సందర్భాల్లో , అది చాల సహజమే , న్యాయమే అన్న అభిప్రాయాన్ని కలిగి ఉండటం;

పై విధమైన దురవగాహనలు (Prejudices) ఉండటం వల్ల , మహిళలు పోలీసు స్టేషన్స్‌కు వచ్చి పోలీసులకు ఫిర్యాదులు ఇవ్వడానికే జంకవచ్చు.

"యత్ర ,నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా :" అని మన ధర్మ శాస్త్రంలో చెప్పారు. స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో ( గౌరవింపబడతారో ) అక్కడ దేవతలు సంతోషిస్తారు, అని అర్థం. ఆచరణలో మాత్రం ఇంకా ఎంతో మార్పు రావలసి ఉంది. పోలీసులు సామాజిక మార్పు సాధించడానికి ఒక ప్రముఖ సాధనం (Police is an instrument of social change) అని తెలుసుకున్నాం. అలాంటి పోలీసుల మనస్తత్వంలో మొదటగా మార్పు వస్తేనే సామాజిక మార్పుకు అవకాశం ఉంటుంది.

# మహిళలపై హింస
## ( Violence against Women )

మహిళల పట్ల జరిగే సాంఘిక దౌర్జన్యం వారికి రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కుల్ని , స్వేచ్ఛను పూర్తిగా తుడిచిపెట్టివేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు పురుషుల కంటె ఎక్కువ దౌర్జన్యానికి గురవుతారు. ఒక సమాజానికి మరో సమాజానికి దౌర్జన్యంలో తేడా ఉన్నప్పటికీ, మహిళల పట్ల ఏదో ఒక వివక్షత ఉండటం వల్ల, వారు హింసకు గురవుతున్నారు. భయం, అవమానం, నిస్పృహలతో జీవించే పరిస్థితి ఏర్పడవచ్చు.

మహిళలపై దౌర్జన్యాన్ని ఐక్యరాజ్య సమితి తీర్మానాల్లో ఈ విధంగా నిర్వచించారు. "Any act , omission, controlling behaviour or treatment in any sphere, which results in or is likely to result in physical , sexual or psychological injury of women", శారీరకంగా, లైంగికంగా, మానసికంగా ఎలాంటి బాధ కల్గించే చర్య అయినా, మహిళలపట్ల దౌర్జన్యం అని వివరించబడింది. అనేక సమాజాల్లో స్త్రీలు పుట్టినప్పటి నుండి పలు విధాల దౌర్జన్యాలకు గురవుతున్నారు. ఉదాహరణ : పుట్టకముందే గర్భ విచ్ఛేదము, పుట్టిన తరువాత ఆడ శిశువు హత్య, బాల్య వివాహాలు (Child marriages), సతీసహగమనం అత్యాచారం, లైంగిక వేధింపులు, దాంపత్య జీవితంలో వేధింపు, వ్యభిచారానికి మహిళల్ని బలవంతం పెట్టడం (Trafficking in women), బలవంతపు గర్భధారణ, అశ్లీలంగా చూపడం మొదలైన ఎన్నో రకాల దౌర్జన్యాలకు గురవుతున్నారు. మహిళలపై దౌర్జన్యం ఈ నాలుగు రకాలుగా విభజించవచ్చు.

1. శారీరక హింస :- గర్భ విచ్ఛేదము, శిశు హత్య , కొట్టడం, అత్యాచారం మొదలైనవి.

2. మానసిక హింస :- మానసికంగా వేధించడం, బలవంతపు పెళ్లిళ్లు చేయడం, ఇంట్లో బంధీ చేసి ఉంచడం మొదలైనవి.

3. సమాన సౌకర్యాలు కల్పించకపోవడం (Denial / deprivation) :- సరైన ఆరోగ్యం, వైద్య సదుపాయాలు కల్పించకపోవడం , చదువు చెప్పించకపోవడం.

4. వ్యాపార వస్తువుగా చూడటం :- బలవంతంగా మహిళల్ని వ్యభిచార వృత్తిలోకి దించడం, అశ్లీలంగా ప్రదర్శించడం మొదలైనవి.

మన దేశంలో మహిళల స్థితి :- ప్రాచీన గ్రంథాల్లో మహిళల్ని ఎంతో ఆరాధించి, దేవతలుగా చూపారు. మహిళల్ని గౌరవించే చోట ఐశ్వర్యం ఉంటుందని చెప్పినప్పటికీ, పురుషాధిక్య సమాజంలో అది ఆచరణకు నోచుకోలేదు. మధ్య యుగంలో విదేశీ దాడులు మొదలైన కారణాల వల్ల బాల్య వివాహాలు ఆచారంగా మారాయి. ఈ బాల్య వివాహాలు దాదాపు ఒక శతాబ్దం క్రితం వరకు కొనసాగాయి. గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం పంతులు వంటి వారు తమ రచనల్లో ( గురజాడ రచించిన " ముత్యాల సరాలు"లోని 'పూర్ణమ్మ', పద్యం మొదలైనవి ) బాల్య వివాహాలను నిరసించారు. ఈ దురాచారాలపైన కొనసాగించిన ఉద్యమం వల్ల సమాజంలో చైతన్యం వచ్చింది. కన్యాశుల్కం స్థానంలో వరకట్నం అనే ఆచారం వచ్చింది.

## మహిళలపై వేధింపులు జరుగు సందర్భాలు :-

- Domestic violence : కుటుంబ జీవితంలో భర్త, భర్త తాలూకు బంధువుల నుండి వేధింపులు లేదా శారీరక దండన.
- Violence at work places : కార్యాలయాల్లో లైంగిక వేధింపులు.
- జనసమ్మర్ధం ఉన్న ప్రాంతాల్లో eve teasing.
- Prostitution : బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి లాగబడటం లేదా పేదరికం, నిరుద్యోగం మొదలైన కారణాల వల్ల ఆ వృత్తిలోకి దిగడం.

## మహిళలు ఈ క్రింది సందర్భాల్లో పోలీసులతో వ్యవహరించవలసి ఉంటుంది:

1 మహిళలు బాధితురాళ్లు అయినపుడు (Women as victims) :

2 మహిళలు నేరస్థురాళ్లు అయినపుడు;

3 వ్యభిచారం, దాని వృత్తి, ఒంటరి స్త్రీలు, మురికి వాడల్లో ఉండే వారు మొదలైన వారు (Marginal women);

4 మహిళా సంఘాల వారు;

## పోలీసుల స్పందన :

మహిళా సమస్యలపై పోలీసుల స్పందన సంతృప్తికరంగా లేదని కొన్ని అధ్యయనాలు సూచించినట్లు ఇదివరలో తెలుసుకున్నాం. ఈ పరిస్థితిని తొలగించడానికై పోలీసుల చర్య ఈ క్రింద విధంగా ఉండాలి.

1 కేసులు సరిగా రిజిస్టర్ చేయడం;

2 ఫిర్యాదు ఇచ్చినపుడు, ఫిర్యాదు చేసిన మహిళను అవమానకరంగా మాట్లాడటం, ఫిర్యాది చెప్పిన వృత్తాంతాన్ని అనుమానించడం చేయకూడదు.

3 మహిళలు బాధితురాలైనా, నేరస్థురాలైనా లేదా వ్యభిచారంలాంటి వృత్తిలో ఉన్న వారైనా (Marginal women), ఆమెకు ప్రాథమిక హక్కులున్నాయనే విషయం , వ్యక్తి గౌరవం ఉంటుందనే విషయం మరవకూడదు.

4 వ్యభిచార వృత్తిలో ఉన్న మహిళల్ని పోలీసులు జుట్టు పట్టుకొని, లాక్కొని వెళ్లడం లాంటి అసహ్యకరమైన సంఘటనలు అప్పుడప్పుడు జరుగుతుంటాయి. లేదా మహిళలు ఆందోళనలు చేపట్టినపుడు , వారిపై లాఠీఛార్జ్ చేయడం, లాక్కొని వెళ్లడంలాంటి దృశ్యాలు పోలీసుల ప్రతిష్టకు చాల భంగకరం.

5 దర్యాప్తు సత్వరంగా చేపట్టాలి.

6 దర్యాప్తు సక్రమంగా చేయాలి. మహిళలకు సంబంధించిన కేసుల్లో సాధారణంగా పోలీసులు మొక్కుబడి దర్యాప్తు చేస్తారనే ఆరోపణ ఉంది.ఇలాంటి అసంతృప్తికరమైన దర్యాప్తు (perfunctory investigation) లో కేసులు వీగిపోయే అవకాశం ఉంది. కోర్టులు వీటిని తీవ్రంగా పరిగణించి దర్యాప్తు అధికారుల్ని తప్పుపట్టిన సందర్భాలున్నాయి. దర్యాప్తు అధికారికి సుప్రీం కోర్టు జరిమానా కూడ విధించింది.

7 కోర్టుల్లో కేసులు త్వరగా పరిష్కారం అయ్యేటట్లు చూడాలి.

8 మహిళల్ని అరెస్టు చేసినపుడు వారిని సాయంత్రం 6 గంటల నుండి ఉదయం 6 గంటల వ్యవధిలో పోలీస్ స్టేషనులో ఉంచరాదు.

## కార్యాలయాల్లో వేధింపులు (Violence at work places)

**లైంగిక వేధింపు** (Sexual harassment) : చాల మంది ఆకతాయి ప్రవర్తనను తమ పురుషత్వానికి చిహ్నంగా భావిస్తుంటారు. తమ ప్రవర్తన మహిళల్ని లైంగికంగా వేధింపు చేస్తుందనే విషయాన్ని గ్రహించరు.

**Gender harassment :** మహిళల్ని కించపరిచే విధంగా మాట్లాడటం, అశ్లీలమైన జోకులు (obscene jokes) వాళ్లకు వినిపించేటట్లుగా మాట్లాడటం.

**Seductive behaviour :** మహిళలతో అనవసరంగా మాట్లాడటానికి లేదా కలవడానికి ప్రయత్నించడం లైంగికమైన ప్రతిపాదనలు తీసుకొనిరావడం.

**Sexual bribery :** మహిళలకు సంబంధించిన సమస్యను తీర్చడానికి గాను ఆమెతో లైంగికమైన సంబంధాన్ని కోరడం.

**Sexual coercion :** మహిళల సమస్యల్ని తీర్చడానికి లైంగిక సంబంధానికై బలవంతం పెట్టడం, ప్రమోషన్లు ఇవ్వకపోవడం, ఉద్యోగం నుండి తీసివేస్తానని బెదిరించడం.

## ఆకతాయి వేధింపులు (Eve Teasing) :

పట్టణాలలోనూ , నగరాలలోనూ ముఖ్యంగా జనసమ్మర్ధం ఉండే ప్రాంతాల్లో జరిగే నేరం ఇది. పాఠశాలలు, కాలేజీలు, సిటీ బస్సులు, సినిమా హాళ్లు, పార్కులు మొదలైన స్థలాల్లో విద్యార్థులు లేదా స్థానిక యువకులు గుంపులుగా కూర్చోవడం, అమ్మాయిల్ని అసభ్యంగా పలకరించడం, వెకిలి చేష్టలు చేయడం సాధారణం . ఇది ఐపిసి సెక్షన్ 509 కింద నేరం అవుతుంది. పట్టణ ప్రాంతాల్లో Town Nuisance Act పరిధిలో కూడ చర్య తీసుకోవచ్చు.

వేధింపులకు గురైన యువతులు సాధారణంగా ఫిర్యాదు ఇవ్వకపోవచ్చు. కారణం తాము మళ్లీ వేధింపులకు గురవుతామనే భయం , లేదా ఏదో ఒక విధంగా తమ చదువు పూర్తి చేసుకోవాలనే ఉద్దేశం.

ఆకతాయి వేధింపుకు ముఖ్య కారణం మానసిక బలహీనత అని మానసిక శాస్త్రవేత్తలు (Phychologists) చెపుతారు. వ్యక్తిత్వ వికాసం సరిగా లేని వారు చేసే పని ఇది. Freud (ఫ్రాయిడ్) అనే మనస్తత్వ శాస్త్రవేత్త దీనిని ఒక మానసిక రోగంగా వర్ణించారు. "It is an expression of the suppressed sexual desires of male" అని ఒక అధ్యయనంలో

పేర్కొన్నారు. సమాజం యొక్క ప్రభావం ఈ నేరానికి ఒక కారణం . సమాజంలో మారుతున్న విలువలు, రాను రాను విశృలంఖత్వంతో కూడిన సినిమాలు, ఈవ్ టీజింగ్‌ను సినిమాల్లో ఒక హీరోయిజంగా చూపించడం మొదలైనవి ముఖ్య కారణాలు.

పోలీసులు సామాన్యంగా ఇలాంటి ఆకతాయిల్ని గుర్తించడానికి డెకాయ్ (decoy) పద్ధతిని ఉపయోగిస్తారు. అనగా మహిళా పోలీసులు మొదలైన వారు అలాంటి ప్రాంతాల్లో మఫ్టీలో తిరుగుతూ వారిని వేధించే యువకుల్ని సులభంగా గుర్తిస్తారు. లేదా , పోలీసులు సివిల్ దుస్తుల్లో ఉండి , అలాంటి ప్రాంతాల్లో నిఘా ఉంచడం వల్ల నేరస్థుల్ని గుర్తించగల్గుతారు. ఈ లైంగిక వేధింపుల కేసుల్లో విద్యార్థినులపై యాసిడ్ పోసిన సంఘటనలు లేదా ఇతరత్రా గాయపర్చిన సంఘటనలు చాల ఉన్నాయి. కావున , పోలీసులు సకాలంలో చర్యలు తీసుకోవడం చాల అవసరం. నిందితులకు Psychological counselling అనగా మానసిక శాస్త్రవేత్తలతో సలహా ఇప్పించడం కూడ అవసరం.

## పోలీసు శాఖలో పరిపాలనాపరమైన మార్పులు:

పోలీసు శాఖలో మహిళా పోలీసు అధికారులు, మహిళా పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయటం వల్ల మహిళల సమస్యల్ని ప్రత్యేకంగా విచారించడానికి అవకాశం ఏర్పడింది. మహిళల్ని అరెస్టు చేయడానికి మహిళా పోలీసులనే వినియోగించడం జరుగుతున్నది. మహిళలు ఆందోళనలు చేపట్టినపుడు సాధ్యమైనంత వరకు మహిళా పోలీసుల్నే వినియోగించడం జరుగుతున్నది. మైత్రీ సంఘాలు మొదలైనవి ఏర్పడటం వల్ల స్టేషన్ పరిధిలోనే మహిళలకు సంబంధించిన సమస్యలను తెలుసుకోవడానికి, తగు చర్యలు తీసుకోవడానికి వీలవుతుంది.

# మహిళల రక్షణకు చట్టాలు
## ( Law for Protecting Women )

### Indian Penal Code-

సెక్షన్ 376 : అత్యాచారం (రేప్) : అత్యాచారం చేసిన వ్యక్తికి ఏడేళ్లకు తక్కువ కాకుండానూ, కొన్ని సందర్భాల్లో యావజ్జీవ శిక్ష కూడ విధించవచ్చు. యావజ్జీవ శిక్షతో బాటు జరిమానా కూడ విధించవచ్చు.

ఈ క్రింది సందర్భాల్లో 10 సంవత్సరాల కనీస జైలు శిక్ష కూడ విధించవచ్చు.

- పోలీస్ ఆఫీసరగా ఉండి ఒక మహిళను రేప్ చేసినపుడు ;
- పోలీసు ఆఫీసర్ తన కస్టడీలో ఉన్న మహిళపై అత్యాచారం చేసినపుడు;
- ప్రభుత్వోద్యోగి ( పబ్లిక్ సర్వెంట్ )గా ఉండి, తన అధికారం దుర్వినియోగం చేసి , ఒక మహిళపై అత్యాచారం చేసినపుడు;
- జైలు వ్యవస్థలో అధికారిగా ఉండి , తన అధీనంలో ఉన్న మహిళపై అత్యాచారం చేసినపుడు;
- వైద్య శాఖాధికారిగా ఉండి , తన ఆధీనంలో ఉన్న లేదా తన దగ్గరకు వచ్చిన మహిళపై అత్యాచారం చేసినపుడు;
- గర్భిణీ మహిళపై అత్యాచారం చేసినపుడు;
- 12 ఏళ్ల కంటె తక్కువ వయస్సు ఉన్న బాలికపై అత్యాచారం చేసినపుడు;
- గ్యాంగ్ రేప్‌లో అనేక మంది వ్యక్తులు ఒక మహిళపై అత్యాచారం చేసినపుడు.

పై సందర్భాల్లో 10 ఏళ్లు శిక్షే కాకుండా , జీవితకాలపు శిక్ష కూడ విధించవచ్చు.

సెక్షన్ 366 :- ఒక మహిళ ఇష్టానికి భిన్నంగా వివాహం చేయడం కాని, వివాహం చేసుకోవడం గాని, ఆ మహిళను కిడ్నాప్ చేయడం లేదా బలవంతం పెట్టడం ఈ సెక్షన్ ప్రకారం నేరం. 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించవచ్చు.

సెక్షన్ 366 (ఎ) :- 18 ఏళ్ల వయస్సులోపు అమ్మాయిని అక్రమ సంబంధానికై ప్రలోభపెట్టడం. ఈ నేరానికి 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు జరిమానా విధించవచ్చు.

సెక్షన్ 366 (బి) :- 21 సంవత్సరాల వయస్సులోపు అమ్మాయిని ఇతర దేశాల నుండి తెప్పించుకోవడం , అక్రమ సంబంధం కొరకు ప్రలోభ పెట్టడం . ఈ నేరానికి 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు జరిమానా కూడ విధించవచ్చు.

సెక్షన్ 372 :- యుక్త వయస్సు రాని (మైనర్ , అంటే 18 సంవత్సరాలు రాని) అమ్మాయిని వ్యభిచార వృత్తికై అమ్మడం. దీనికి 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు జరిమానా విధించవచ్చు.

సెక్షన్ 373 :- 18 ఏళ్ల వయస్సులో ఉన్న అమ్మాయిని వ్యభిచార వృత్తికై కొనడం. ఈ నేరానికి కూడ 10 ఏళ్ల వరకు జైలు శిక్ష మరియు జరిమానా విధించవచ్చు.

సెక్షన్ 304 (బి) :- వివాహం అయిన ఏడేళ్లలోగా వివాహిత స్త్రీ అసాధారణ పరిస్థితుల్లో మరణించినపుడు , వైవాహిక జీవితంలో ఆమె పట్ల వేధింపు జరిగి, ఫిర్యాదు ఉన్నప్పుడు , అలాంటి మరణాన్ని వరకట్నపు మరణం ( డౌరీ డెత్ ) గా నిర్ధారించారు. ఈ నేరానికి కనీస శిక్ష ఏడేళ్లు . యావజ్జీవ శిక్ష కూడ విధించవచ్చు.

సెక్షన్ 354 :- మహిళా గౌరవానికి భంగం (Outraging modesty) , ఎలాంటి దుశ్చర్య చేసినా (చేయిపట్టు కోవడం లాంటివి) అది నేరం. రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష , దానికి తోడు జరిమానా విధించవచ్చు.

సెక్షన్ 509 :- ఏదైన మాట ద్వారా , చేష్టల (gesture) ద్వారా ( మహిళను తాకకున్నా ) మహిళా గౌరవానికి భంగం కల్గించడం (Insulting modesty). ఈ నేరానికి ఒక సంవత్సరం వరకు సాధారణ కారాగార శిక్ష మరియు జరిమానా విధించవచ్చు.

సెక్షన్ 498 (ఎ) :- మహిళ యొక్క భర్త గాని , భర్త తాలూక బంధువులు ఎవరైనా గాని మహిళపై వేధింపు చర్యలకు పాల్పడటం, వేధింపు అనగా మహిళను మానసకంగా బలహీనపరచి ఆత్మహత్యకు ప్రేరేపించే చర్య , లేదా ఆమెను శారీరకంగా , మానసికంగా బాధపెట్టడం, లేదా ఆస్తి తీసుకొని రాలేదనో, వరకట్నం తేలేదనో బాధపెట్టడం. ఇందుకు మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు జరిమానా విధించవచ్చు.

## Immoral Traffic Prevention Act, 1956:

వ్యభిచార వృత్తికై మహిళలను చెరబట్టే విధానాన్ని గురించి ఈ చట్టం. వ్యభిచార గృహాన్ని brothel అంటారు. తెలుగులో సాధారణంగా బ్రోతల్ అంటే వేశ్య అనుకుంటూ ఉంటాం. కాని ఇది తప్పు. బలవంతంగా మహిళను ఒక చోట నిర్బంధించి తమ స్వంత లాభానికై కొందరు మహిళలను వాడుకుంటూ ఉంటారు. అలాంటి గృహాల్ని వేశ్యా గృహం లేదా బ్రోతల్ అంటారు.

ఈ చట్టంలోని సెక్షన్ 3 వేశ్యా గృహాన్ని నడిపినందుకు శిక్ష తెలియచేస్తుంది. లేదా ఒక గృహాన్ని ఇతరులు అలా నడిపేందుకు అనుమతించినందుకు విధించే శిక్ష గురించి తెలియచేస్తుంది.

సెక్షన్ 4 :- బలవంతంగా వేశ్యా వృత్తి చేయించి. తద్వారా ధనార్జన చేయడం ;

సెక్షన్ 5 :- వ్యభిచార వృత్తికై మహిళల్ని ప్రోత్సహించడం, అందులోకి దించడం;

సెక్షన్ 6 :- మహిళల్ని బలత్కారంగా వేశ్యాగృహంలో నిర్బంధించడం;

సెక్షన్ 8 :- వ్యభిచారానికై విటుల్ని ఆకర్షించడం;

సెక్షన్ 9 :- కస్టడీలో ఉన్న వ్యక్తిని లైంగికంగా ప్రలోభపెట్టడం.

**మహిళల్ని అసభ్యంగా ప్రదర్శించడం (నిషేధపు) చట్టం, 1986 Indecent Representation of Women ( Prohibition) Act, 1986 :-**

సెక్షన్ 3 :- అసభ్యకరమైన అడ్వర్టైజ్‌మెంట్స్ / ప్రకటనలు;
సెక్షన్ 4 :- మహిళల్ని అసభ్యంగా ప్రదర్శిస్తూ , పత్రికలు, కరపత్రాలు, పోస్టర్స్ , మొదలైనవి ప్రచురించడం. ఇవి చట్ట ప్రకారం నిషేధించబడ్డాయి.

Dowry Prohibition Act 1961 - (పోలీసువాచకం - 2వ భాగం నుండి)

# మహిళలకు సాంఘిక భద్రత
## ( Social Security for Women )

**జువెనైల్ హోమ్స్ (Juvenile Homes)** :- 18 ఏళ్లలోపు ఉన్న బాలికను సాధారణ జైలులో ఉంచకుండా, ప్రత్యేకమైన బాలనేరస్థుల కేంద్రంలో ఉంచడం జరుగుతుంది.

**రక్షణ మరియు పరివర్తన గృహాలు (Protective and Correctional Institutions) :-**

Immoral Traffic (Prevention) Act క్రింద ఈ పరివర్తన గృహాలు ఏర్పాటు చేయబడతాయి. వ్యభిచార వృత్తిలో ఉన్న మహిళల్లో పరివర్తన తీసుకొని రావడం కోసం ; విటులు, వేశ్యా గృహ నిర్వాహకులు మహిళల్ని ఎక్స్ప్లాయిట్ చేయకుండా రక్షణ ఇవ్వడం ఈ పరివర్తన గృహాల ఉద్దేశ్యం.

**Family Counselling Centres** :- వివాహ సంబంధాల్లో ఎదురుదెబ్బ తిన్న వారికి సరైన సలహాలు, సూచనలు ఇవ్వడానికి, వైవాహిక జీవితంలో వేధింపులు ఎదుర్కొన్న వారికి రక్షణ ఇవ్వడానికి పై సలహా కేంద్రాలున్నాయి. ఇవి కొన్ని చోట్ల పోలీసుల ఆధ్వర్యంలోనూ, కొన్ని స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలోనూ నడుస్తున్నాయి.

**ప్రభుత్వేతర సంస్థలు (Non Governmental Organisations, NGOs** : ప్రజా సేవలో అనేక రంగాల్లో ప్రముఖ పాత్ర వహిస్తున్న ఈ ప్రభుత్వేతర సంస్థలు లేదా ఎన్‌జిఓలు మహిళా సమస్యలపై పోరాడేవి అనేకం ఉన్నాయి. దోపిడీకి గురైన మహిళలకు సహాయం ఇప్పించాలంటే ఈ సంస్థల సేవల్ని వాడుకోవచ్చు.

**Legal Aid :** దోపిడీకి, అత్యాచారానికి గురైన మహిళల్లో అతి పేద వారు కూడ ఉండవచ్చు. వారికి చట్టం ప్రకారం రావలసిన న్యాయాన్ని పొందే శక్తి లేకపోవచ్చు. అలాంటి వారికై Legal Services Authorities Act,1987 ప్రకారం ఉచిత న్యాయ సహాయం (Free Legal Aid) ఇవ్వబడుతుంది. అనగా వీరి తరపున వాదించే న్యాయవాదులకు కోర్టు ఖర్చులు మొదలైనవి ప్రభుత్వమే భరిస్తుంది. పేద మహిళల విషయంలో పోలీసులు ఈ విధానాన్ని గుర్తుంచుకొని, న్యాయ సహాయాన్ని అందించవచ్చు.

మహిళా శిశువుల భ్రూణ హత్యలు (Foeticide), (foetus అంటే గర్భం, foeticide అనగా గర్భ విచ్ఛేదనము) కొన్ని చోట్ల ఇప్పటికీ చూడగల్గుతాము. ఇది కేవలం వారి తల్లిదండ్రుల అజ్ఞానానికి చిహ్నం. స్త్రీ , పురుషుల దామాషా తగ్గిపోవడానికి ఇది కూడ ఒక కారణమని ఇదివరకే గుర్తించాము. ఇలాంటి గర్భ విచ్ఛేదనాన్ని ఆపడానికై The Pre-natal Diagnostic Techniques- Regulation and Prevention of Misuses Act,1994 అనే చట్టం చేయబడింది. లింగనిర్ధారణ పరీక్షల తరువాత మహిళా శిశువుల గర్భ విచ్ఛేదన చేయడం నేరం. మూడు సంవత్సరాల జైలు శిక్ష, 10 వేల రూపాయిల జరిమానా విధించవచ్చు.

**Dowry Prohibition** :- వరకట్న నిషేధ చట్టం గురించి ప్రత్యేకంగా చెప్పుకున్నాం . ఈ వరకట్న దురాచారం మనకు ప్రాచీన కాలంలో లేదు. కన్యాశుల్కం విధానం అనగా పెళ్లి కూతురు తరపు వారికి డబ్బులుకానుకలు చెల్లించి, పెళ్లికూతురిని తెచ్చుకోవడం కొన్ని ప్రాంతాల్లో ఉండేది. దీనిని మనం గురజాడ అప్పారావు రచించిన కన్యాశుల్కం నాటకంలో చేడగల్గుతాము. డౌరీ అన్నది యూరోపియన్ దేశాల సాంప్రదాయం. కాని ఇప్పుడు మన దేశంలో, ముఖ్యంగా

మధ్యతరగతి కుటుంబాల్లో పటిష్ఠంగా వేళ్లూనుకుంది.

వరకట్న వేధింపుల గురించి సరైన గణాంకాలు రావడం చాల కష్టం. ఫిర్యాదులు రావడం కూడ కష్టమే. Domestic violence అంటే వైవాహిక జీవితంలో వేధింపు అన్నది ఒక దాగి ఉన్న సమస్య. (hidden problem) దీనికి ఈ కింది కారణాలుండవచ్చు.

- బాధితురాలు తన పట్ల జరిగే బాధను చెప్పుకోవడానికి సిగ్గుపడటం.
- ఎవరికైనా చెప్పినచో, మరింత హింస జరగవచ్చుననే భయం;
- కుటుంబ పరువు, ప్రతిష్ట దెబ్బతింటుదనే భయం;
- వైవాహిక జీవితం దెబ్బతింటుదనో, భర్తతో తెగతెంపులు చేసుకోవలసి వస్తుందనో భయం;
- తనకు స్వంత ఆర్జన లేకపోవడం వల్ల, భర్త సంపాదన మీదే ఆధారపడి ఉండటం వల్ల వేధింపులను సహించి ఉండటం;
- చట్టం పట్ల అవగాహన లేకపోవడం.

వేధింపు కేసుల్లో సాధారణంగా పోలీసులు మహిళల్ని లేక ఇరుపక్షాల వారిని కౌన్సిలింగ్ సెంటర్స్ / సలహా కేంద్రాలకు పంపుతుంటారు. వేధింపు లేదా వరకట్నం గురించి డిమాండ్ నిర్ధారణ అయిన సందర్భాల్లో పోలీసులు తప్పనిసరిగా కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేయాలి. చాల కేసుల్లో ఏదో ఒక పక్షం వారు రాజీకి రావడం , వివాహ బంధం చెడకుండా చూడాలనో పోలీసుల్ని కోరడం జరుగుతుంది.

# కమ్యూనిటి పోలిసింగ్-మైత్రి
## ( Community Policing- Mythri )

- శాంతిభద్రతలు స్థాపించడము పోలీసుల పాత్ర అనే విషయాన్ని ఇదివరకే తెలుసుకున్నాము.
- ఈ పనిని ఒక పోలీసు వ్యవస్థ మాత్రమే ఎవరి సహకారం లేకుండ చేయడం కష్టం.
- ప్రతి విషయములో ప్రజల సహకారం కావాలి.

  ఉదా : ఒక నేరం గురించి ముద్దాయిని అరెస్టు చేయడము, సాక్షుల విచారణలోను, నేరము ఎవరుచేసినది అనే విషయాలగురించి సమాచారము సేకరించడములోను.
- మనము చేస్తున్న పని ప్రజలకొరకే అనే విషయాన్ని గుర్తించుకొని ప్రజలను భాగస్వాములుగా చేయడము అవసరము.
- కమ్యూనిటి పోలీసింగ్ అనే పదం బ్రిటిష్ పోలీసు వ్యవస్థ నుండి తీసుకోవడమైనది.
- పోలీసులు ప్రజల సహాకారం తీసుకోవడం అనేది చాలాకాలంనుండి వస్తున్నది.
- మావో - విప్లవకారుణ్ణి ఉద్దేశించి నీటిలో చేపలాగా అతడు ప్రజలలో కలిసిపోవాలి అంటాడు.'He should be like a fish in a water".

ఇది పోలీసులకు ఇంకా ఎక్కువ వర్తిస్తుంది. చేపకు నీటితో ఎంత అవినాభావసంబంధం ఉంటుందో (నీరులేకుంటే చేప ఉండజాలదో) అలా పోలీసులకు, ప్రజలకు అవినాభావసంబంధం ఉంది.

### కమ్యూనిటి పోలిసింగ్ - ముఖ్య ఉద్దేశాలు

- పోలీసులు తమ విధులు నిర్వర్తించడములో ప్రజల సహాయ సహకారాలు అవసరము.
- సమాజములోని వివిధ వర్గాల యొక్క మనః ప్రవృత్తి, ఆచార వ్యవహారాలు ప్రజలు పోలీసుల నుండి ఏమి ఆశిస్తున్నారు? ఎలాంటి పోలీసింగు విధానం కోరుకుంటున్నారు? వారి అవసరాలకు అనుగుణంగా పోలీసుల విధానాలను సరిదిద్దుకోవడం.

### పజల సహకారం ఎలా పొందవచ్చు ?

- శాంతి భద్రతల విషయంలో ఒక ప్రాంత వాసులు అవసరాలు, మనోభావాలు, తెలుసుకోవడం
- నేర నివారణలో ప్రజలకు సరైన శిక్షణ ఇవ్వడం
- కేసులలో ఆధారాలు (Clues) సంపాదించడం గురించి
- కేసులలో సాక్ష్యసేకరణ/విచారణ సమయములో

- పంచనామ నిర్వహించేటప్పుడు (Panch witness)
- ట్రాఫిక్ రెగ్యులేషన్ చేసేటప్పుడు
- పోలీసులతో పాటు గస్తీ తిరిగి నేరాలు నిరోధించడానికి
- Neighbour hood watch పద్ధతిలో England లో యున్న విధానము తమ చుట్టు జరుగుతున్న ప్రత్యేక/ ఆసక్తికరమైన విషయాలను గమనించి పోలీసులకు సమాచారం అందించడము. నేరస్థుల్ని గుర్తించడంలో శిక్షణ ఇవ్వడం
- అలజడులు, ఘర్షణలు, కల్లోలాలు జరిగినపుడు తమ తమ వర్గాల వారిని అదుపులో పెట్టడము.

## పోలీసుల దృక్పథములో మార్పు :

- పోలీసులు చెడుకు వ్యతిరేకముగా పోరాడుతారు.

  ఇది ఒంటరి పోరాటం కాకుండ మంచి వారితో కలిసి పని చేయడం, Community policing లో మూలసూత్రం

  Working against bad people and "working with good people".

## Felt-Needs అంటే ఏమిటి ?

- పట్టణాలో మురికివాడలు (Slum Area) ఉన్న ప్రాంతాలలో జనసాంద్రత ఎక్కువగా ఉంటుంది. అందులో త్రాగుడు, జూదము వ్యభిచారము చిల్లర నేరాలు మొదలైనవి ఎక్కువగా జరుగుటకు అవకాశం ఉంది.
- పేదరికం వల్ల విధిలేక ఆ పరిస్థితులలో చాలమంది ఉండటం సహజం. అలాంటి ప్రాంతాలలో చెడు వ్యక్తులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ చేసి వారికి ఉపాధి కల్పించుటలో సహకరించడము, అవసరమైనపుడు శిక్షించడము మొదలగునవి.
- కిక్కిరిసిన ప్రాంతాలలో ట్రాఫిక్ అస్తవ్యస్తముగా యుంటుంది. దానిని ఎలా పరిష్కరించాలి అనే విషయమై ప్రజల నుంచి సూచనలు వస్తాయి. వాటిని గుర్తించడము.
- మతపరమైన కలహాలు వచ్చినపుడు కమ్యూనిటి పెద్దలు ,మైత్రి సభ్యులు తమ తమ వర్గములోని దూకుడు ప్రవృత్తి యున్న వ్యక్తులను అదుపు చేస్తారు. కల్లోలాలు అదుపు చేసి శాంతిని కాపాడుతారు.
- పోలీసు కస్టడిలో హింస జరిగినట్లు అనుమానాలు ప్రజలకు వచ్చినపుడు ఉద్రేకపూరితమైన జనాన్ని అదుపులో పెట్టడము.

## మైత్రి

- మన రాష్ట్ర పోలీసులు కమ్యూనిటి పోలిసింగ్‌ను "మైత్రి" అనే పేరుతో వ్యవహరిస్తున్నారు.
- దీనిని ఒక వ్యవస్థగా (Organisation) గా తీర్చి దిద్దారు.
- దీని ప్రకారం ఈ క్రింది విధముగా మైత్రి సంఘాలు ఏర్పడ్డాయి.

  1 పట్టణ పోలీసు స్టేషన్ స్థాయిలో రెండు మైత్రి సంఘాలు ఏర్పాటు అయ్యాయి.

  2 రూరల్ పి.యస్. స్థాయిలో 5 లేక 6 మైత్రి సంఘాలు ఏర్పాటు అయ్యాయి.

  3 ప్రతి మైత్రి సంఘములో సుమారు 50 మంది సభ్యులు ఉంటారు.

## మైత్రి సంఘాల నిర్వహణ :

- పోలీసు అధికారుల సలహా మేరకు ఈ మైత్రి సంఘాలు నడుస్తుంటాయి.
- కొన్ని మైత్రి సంఘాలకు PC/HC హోదాగల అధికారులు ( నిర్వహణదారుడుగా Facilitator ) ఉండవచ్చు.
- గౌరవ మర్యాదలు ఉన్న వ్యక్తులనే పేద, ధనిక తేడా లేకుండ పై సంఘాలలో సభ్యులుగా చేర్చుకుంటారు.
- అన్ని వర్గాల వారు ఇందులో సభ్యులుగా ఉంటారు.

  ఉదా :- SC/ST లు మైనార్టీలు, స్థానిక కార్మిక సంఘాల వ్యక్తులు, స్త్రీలు మొదలైనవారు.
- రాజకీయాలలో ఉన్న వారిని ఇందులో సభ్యులుగా చేర్చుకోరు.
- ఇట్టి మైత్రి సభ్యుల కాలవ్యవధి 2సం॥ములు ఉంటుంది.
- వీరిలో చెడు నడత గల వారిని రెండు సం॥ములలోపల కూడ తొలగించవచ్చును.
- పోలీసులకు బాగా సహాయపడే వారిని రెండు సం॥ములు మించి ఉంచవచ్చును.
- పోలీసుల యొక్క పేరును ఉపయోగించుకొని సొంత పనులు చేసుకొనే వారిని తొలగిస్తారు.
- మైత్రి సంఘ సమావేశాలు ప్రతి నెల SI గారి ఆధ్వర్యములో జరుగు తుంటాయి.

## మైత్రి సంఘం - ప్రయోజనాలు

- పారదర్శకత Transparency పెరుగుతుంది.
- మనము చేసే పనులు రహస్యముగా ఉండకూడదు.
- పోలీసులలో జవాబుదారి తనము పెరుగుతుంది
- ఎక్కువ సమర్థవంతముగా పనిచేస్తారు.
- పోలీసు ప్రతిష్ఠ Image మెరుగుపడుతుంది.
- పోలీసులు మనవారే మన అవసరాల్నిగుర్తించి పనిచేస్తున్నారనే అభిప్రాయం ప్రజలలో కలుగుతుంది.

  "ఎలాంటి విత్తనము నాటితే అలాంటి చెట్టు మొలుస్తుంది"
- పై సంఘాల యొక్క పని తీరు మనము ఎంచుకునే వ్యక్తులపై ఆధారపడియుంటుంది.
- మంచి వారిని ఎంచుకుంటె మంచి ఫలితాలు.
- పైరవీకారులు బ్రోకర్లను ఎంచుకుంటే దుష్పరిణామాలు వస్తాయి.

# ఉగ్రవాదం (టెర్రరిజం) అంటే ఏమిటి?

## ( What is Terrorism )

ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 30 ఏళ్ళుగా నక్సలైట్ల తీవ్రవాదాన్ని మనం చూస్తూ ఉన్నాం. ఈ తీవ్రవాదులు ఒక వైపు వామపక్ష పార్టీగా ప్రజల్లో పార్టీ నిర్మాణం చేస్తూ మరోవైపు , గెరిల్లా పోరాట విధానాలను అనుసరిస్తూ ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను చేస్తున్నారు. వాళ్ళ పోరాట విధానాలు ఏమిటో తెలిస్తే గాని దానిని సరిగా ఎదుర్కోలేము.

ముందుగా "<u>టెర్రరిజం</u>" (ఉగ్రవాదం ) అనే పదానికి అర్థం తెలుసుకోవాలి. టెర్రరిజం అంటే ప్రజల్ని భయభ్రాంతుల్ని చేయడం. హింసను ఆసరాగా చేసుకొని , ఒక వ్యక్తిని హింసించడం ద్వారా , వేలాది మంది ప్రజల్ని భయభ్రాంతుల్ని చేయడమే టెర్రరిజంలోని ప్రత్యేకత. ఈ వ్యక్తిని హింసించడాని సిద్ధాంతం అనే సాకును ఉపయోగిస్తూ ఉంటారు. కావున, టెర్రరిజంలో మూడు అంశాలుంటాయి.

టెర్రరిజం →
- (1) హింస
- (2) సిద్ధాంతం
- (3) ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్నట్లుగా నమ్మించడం.

ఏ రాజకీయ పార్టీ అయినా

1 ప్రజల సమస్యలకై పోరాడుతుంది. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కొన్ని విధానాలు పాటిస్తుంది.

2 ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి కట్టుబడి రాజ్యాంగపరిధిలో ప్రజలను సమీకరించి రాజకీయ చైతన్యం ద్వారా, బ్యాలెట్ ద్వారా అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తుంది.

3 ఒక రాజకీయ సిద్ధాంతం కల్గి ఉంటుంది. ఉదాహరణకి వామపక్షపార్టీలు కార్మికులు, కూలీలు, మొదలైనవారిని సంఘటించడానికై కృషి చేస్తాయి. బడా వ్యాపారసంస్థల్ని రద్దు చేయడం. అన్నీ ప్రభుత్వరంగంలో చేయించడం వీరికి ఇష్టం. ఇందుకు వ్యతిరేకంగా రైట్ వింగ్ పార్టీలు (బిజెపి, కాంగ్రెస్) పేదవర్గాలతో పాటు ధనిక వర్గాల అభివృద్ధినీ పరిగణనలో తీసుకుంటాయి.

4 హింసా మార్గం అనుసరించదు.

పై పద్ధతికి విరుద్ధంగా తీవ్రవాదపార్టీలు

1 రాజ్యాంగాన్ని గౌరవించవు. భారతరాజ్యాగంలో నమ్మకం లేదని చెపుతూనే చట్ట ప్రకారం లభించే బెయిల్‌హక్కు, వ్యక్తి స్వాతంత్రం మొదలైన వాటిని ఉపయోగించుకుంటారు.

2 హింసామార్గం ద్వారానే అధికారంలోకి రావాలని వీరి ప్రణాళిక . (Power lives in the barrel of a gun) అంటే "తుపాకీ గొట్టం ద్వారా రాజ్యం" అనేది వీరి వాదన. దీనికనుగుణంగా తమ అనుచరులను అడవి ప్రాంతాల్లో దళాలుగా ఏర్పాటు చేసుకొని తుపాకులు ధరించి తిరుగుతుంటారు.

నక్సలైట్ల పీడిత ప్రాతాంల్లో జరిగే ఒక ఘటన ఉదాహరణగా తీసుకుందాం. ఒక వ్యక్తిని వర్గ శత్రువు అనే ముద్ర

వేసి గ్రామమద్యకు పిలిపించి , ప్రజలందరూ చూస్తూ ఉండగా , అతని కాళ్ళు, చేతులు నరకడం , లేక చంపడమో జరుగుతుంది. ఈ సంఘటనలో గ్రామస్తులందరూ కూడా ప్రత్యక్ష సాక్షులు. కాని కోర్టు ముందు హాజరై, సాక్ష్యం ఇవ్వడానికి ముందుకు రారు. ఎందుకనగా , తమకూ అలాంటి గతే పడుతుందనే భయం . ఈ హింసను చూసి , ఆనందించే వాళ్ళు కూడా ఆ ప్రజల్లో కొంత మంది ఉండవచ్చు. వాళ్ళకు ఆ వ్యక్తి పై వ్యక్తిగత కక్ష ఉండవచ్చు.

ఇందులో మూడు అంశాలున్నాయి. (1)ప్రజల గురించి పోరాడుతూ , ప్రజా కంటకుడైన ఒక వ్యక్తిని దండించినట్లు కనబడటం. (2) ప్రజలందరూ సాక్షులుగా ఉన్నా , వారు భయభ్రాంతులు కావడం. (3) అలా భయభ్రాంతులు కావడం వల్ల నక్సలైట్లు ఆ గ్రామాల్లో పట్టు సాధించడం.

తీవ్రవాద సంస్థలు సామాన్యంగా ప్రజాసామ్య దేశాల్లోనే కనిపిస్తాయి. ఎందుకనగా, ప్రజాసామ్యంలో వాక్ స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, చట్ట ప్రకారమే శిక్ష లాంటి అంశాలుంటాయి. కావున, నేరస్థులు కూడా వాటి నుంచి లాభ పడుతుంటారు. ప్రజల ప్రాణాలను ఆస్తులను దోచే నక్సలైట్లు కూడా తమకు ప్రాధమిక హక్కులను వినియోగించుకుంటూ తమకు ఆశ్రయమిస్తున్నటువంటి రాజ్యాంగాన్ని ధిక్కరించి, స్వంత రాజ్యం కావాలని పోరాడుతూ ఉంటారు.

ప్రజాస్వామ్యం లేని దేశాల్లో (ఉదాహరణకి చైనా) శ్రామిక నియంతృత్వ దేశాల్లో ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలను అనుమతించరు. ఒక వేళ అటువంటిదే జరిగితే , నిర్దాక్షిణ్యంగా సైన్యం సహాయంతో అణచి వేస్తారు. అక్కడ ఏ పౌర హక్కులూ ఉండవు.

ప్రజాసామ్యంలో పోలీసుల అధికారాలకు కొన్ని పరిధులు ఉంటాయి. చట్టానికి లోబడే ఏ పనైనా చేయాలి. టెర్రరిస్టులను ఎదుర్కొనేటప్పుడు కూడా చట్ట ప్రకారం పనిచేయకపోతే, పోలీసులకు ఇబ్బందులు తప్పవు.

ప్రతి ఉగ్రవాద సంస్థకు ఒక సిద్ధాంతం ఉంటుంది అనే విషయం తెలుసుకున్నాం. మన దేశం యొక్క ఇటీవల చరిత్ర కనుక పరిశీలిస్తే అనేక విధాలైన ఉగ్రవాదాలు కనిపిస్తాయి. దేశ ఈశాన్య ప్రాంతాల్లో

(1) నాగా, మిజో జాతుల యొక్క వేర్పాటువాదానికి సంబదించిన పోరాటం. (2) పంజాబులో వేర్పాటువాద పోరాటం. (3) దేశం నడిబొడ్డున దండకారణ్య ప్రాంతాల్లో నాలుగు రాష్ట్రాలకు విస్తరించి ఉన్న వామపక్ష తీవ్రవాద పోరాటం.

తీవ్రవాదాన్ని ఎదుర్కొనడానికి సరైన చట్టాన్ని (టెర్రరిస్టు కార్యకలాపాల నిరోధక చట్టం "టాడా") ప్రభుత్వం చేసినప్పటికి ప్రతిపక్షాల వ్యతిరేకత వల్ల ఆ చట్టానికి స్వస్తి చెప్పవలసి వచ్చింది. దాని స్థానంలో ఇటీవలే మరొక చట్టం "టెర్రరిస్టు నిరోధక చట్టం" POTA అనే పేరిట చేయబడింది.

తీవ్రవాదాన్ని ఎదుర్కోవడానికి పోలీసులకు రెండు రకాల నైపుణ్యం అవసరం.

1 చట్టాన్ని సమర్ధవంతంగా అమలుచేయగల్గడం, తీవ్రవాదానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని తయారుచేయడం, ప్రజల్ని ఆకర్షించడంలాంటివి.

2 తీవ్రవాదులు ఎలాంటి పోరాట పద్దతులను అవలంబిస్తున్నారో తెలుసుకొని, ఆ పోరాట పద్ధతులకనుగుణంగా తమ పోరాటశక్తిని పెంచుకోవడం. దీనినే "Feild craft and Tactics" అంటారు.

ఒక్క మాటలో చెప్పాలంటే ఒక చేతిలో కలం , మరొక చేతిలో తుపాకి కలిగి సమర్ధవంతంగా ఎదుర్కొన్నప్పుడే ఉగ్రవాదాన్ని అరికట్టగలం.

# మన రాష్ట్రంలో నక్సలిజం
## ( NAXALISM IN OUR STATE )

నక్సలిజం అనే పదం పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్‌బరి జిల్లాలో జరిగిన పోరాటం వల్లవచ్చింది. నక్సల్‌బరి జిల్లాలో భూస్వాములకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటాలు 1955 నుండి జరిగాయి. భూస్వాముల్ని శారీరకంగా అంతమొందించడం ద్వారా భూముల్ని స్వాధీనం చేసుకొనడం ఈ పోరాటాల ప్రధాన ఉద్దేశ్యం. మార్క్సిసిస్ట్ వాదులు అలాంటి పోరాటాలనే ఇతర రాష్ట్రాల్లోనూ ప్రారంభించాలని ప్రయత్నించారు. దాని ఫలితమే దేశ వ్యాప్తంగా ప్రారంభమైన నక్సలైట్ ఉద్యమం.

మన దేశంలో బ్రిటిష్ వారి పాలనలో జమీందారీ పద్ధతి ప్రవేశ పెట్టబడింది. రైతులందరి ద్వారా శిస్తు వసూలు చేయడం ప్రభుత్వానికి కష్టం కావున ఒక ప్రాంతమంతటికి ఒక జమీందారు అనే వ్యవస్థను సృష్టించారు. శిస్తు వసూలు సులువుగా చేయగల్గడం ఇందులోని ప్రత్యేకత. గ్రామాలు మొత్తం జమీందార్ల చేతుల్లో ఉండటం, లేదా గ్రామాల్లోని వేలాది ఎకరాలు జమీందార్ల చేతుల్లో ఉండి, రైతులు, కేవలం పంటలో ఒక వంతును పంచుకోవడం అనే పద్ధతి ఉండేది. స్వాతంత్ర్య పోరాట సమయంలో మహాత్మా గాంధీ భూ పోరాటాల గురించి ప్రస్తావించాడు. భూ పోరాటం స్వాతంత్ర్యద్యోమంలో భాగం అని చెప్పి ప్రజల్ని ఆయన ఉత్తేజపరిచాడు. బ్రిటీష్ రాజ్య పాలన అనంతరం, జమీందారీ పద్ధతికి స్వస్తి చెప్పి, రైతులకే భూములు లభిస్తాయని కూడ గాంధీజీ చెప్పాడు.

అదే సమయంలో కమ్యూనిష్టు పార్టీ ఆఫ్ ఇండియా అవతరించింది. 1916-17 ప్రాంతంలో రష్యాలో జరిగిన విప్లవం ఫలితంగా కమ్యూనిస్టు ఉద్యమం పట్ల ప్రపంచంలోని మేధావులు ఆకర్షితులయ్యారు. సమసమాజాన్ని స్థాపించవచ్చునని, ధనిక పేద వర్గాలు అనే భేదాలు ఉండవని, సామాజిక న్యాయం నూటికి నూరు శాతం లభిస్తుందని కలలు కన్నారు. ఆ విధంగానే భారతీయ కమ్యూనిష్టు పార్టీ ప్రారంభించబడింది. ఈ పార్టీ సిద్ధాంతం కూడ జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, రైతులకు భూములను ఇప్పించడం.

స్వాతంత్ర్యానికి ముందు ఆంధ్ర రాష్ట్రంలోని పలు ప్రాంతాలు నిజాం పాలనలో ఉండేది. బ్రిటీష్ పాలనతో సంబంధం లేదు. నిజాం పాలనలో మరో విధమైన జమీందారు వ్యవస్థ ఉండేది. దీనినే జాగీర్దారు వ్యవస్థ అంటారు. ఒక్కొక్క జాగీరుదారు వద్ద వేలాది ఎకరాల భూములుండేవి. సామాన్య ప్రజలు దాదాపు రైతు కూలీలుగా ఉండేవారు. సాంఘికంగా కూడ ప్రజలు అణగద్రొక్కబడి ఉండేవారు. నిజాం పాలనలోని ఈ సాంఘిక, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా ఆనాడు కమ్యూనిష్టు పార్టీ అండర్ గ్రౌండ్ ఉద్యమాన్ని కూడ నడిపి పోరాడింది. ఆంధ్ర మహాసభ అనే పేరిట స్వామి రామానంద తీర్థ మొదలైన వారు కూడ నిజాంకు వ్యతిరేకంగా పోరాడారు.

అదే సమయంలో మహాత్మ గాంధీ శిష్యులైన ఆచార్య వినోభా భావే భూదాన ఉద్యమాన్ని తెలంగాణలోని నల్గొండ జిల్లా భువనగిరి వద్ద ప్రారంభించారు. లక్షలాది ఎకరాల భూమిని భూస్వాములు పెద్ద ఎత్తున ఆ ఉద్యమంలో దానం చేయడం జరిగింది. హింసాత్మక పద్ధతిని తొలగించడానికి, శాంతియుతంగా భూస్వాములకు, రైతులకు మధ్య పరిష్కారం సాధించడానికి ఈ ఉద్యమం తోడ్పడింది. ఈ ఉద్యమమే లేకుంటే , ప్రజలు మరింత ఆగ్రహావేశాలతో కమ్యూనిష్టు సిద్ధాంతాన్నే అనుసరించి, హింసాత్మక మార్గాన్ని అవలంబించి ఉండేవారు.

**స్వాతంత్రం తర్వాతి పరిస్థితి :-** దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత , భారత రాజ్యాంగంలో సోషలిజం అన్న పదం ప్రాధాన్యతను సంతరించుకుంది. కమ్యూనిష్టుల హింసా ధోరణి అవసరం లేకుండానే నెహ్రూ తన సోషలిస్టు సిద్ధాంతం ద్వారా ధనిక, పేద వర్గాల ఆర్థిక అసమానతలను తొలగించడానికి ప్రయత్నించారు. అందులో భాగంగా భూగరిష్ట పరిమిత చట్టాలు (Land Celling Acts) రూపొందించబడ్డాయి. 1950 నుండి 1972 వరకు అనేక రాష్ట్రాల్లో వివిధ భూపరిమిత చట్టాలు రూపొందించి అమలుచేయబడ్డాయి. ఎకరాలు కలిగి ఉన్న భూస్వాములు ఈ భూగరిష్ట పరిమితి చట్టం కింద తమ భూములను ప్రభుత్వ పరం చేయడం జరిగింది.

కమ్యూనిష్టు పెద్దలు మాత్రం నెహ్రూ అనుసరించిన సోషలిజంతోనూ, ల్యాండ్ సీలింగ్ అమలు జరిపిన విధానాలతోనూ సంతృప్తి చెందలేదు. చారు మజుందార్ , కానూ సాన్యూల్ మొదలైన నాయకులు వెస్ట్ బెంగాల్‌లో కమ్యూనిష్టు పార్టీ నుండి విడిపోయి, సి.పి.ఐ. మార్కిసిస్ట్ లెనినిస్ట్ అనే కొత్త పార్టీని స్థాపించారు. China's President is our President అనే స్థాయి వరకు వీరు వెళ్లారు. చైనాలో మావో జరిపిన విప్లవ పోరాటం వీరికి ఆదర్శం. సిపిఐ (ఎం.ఎల్.) సిద్ధాంతం ప్రకారం, భారతదేశం ఇంకా అర్థవలస అర్థభూస్వామ్య దేశమనీ (Semi Colonial and semi Feudal Country), రాజ్య పాలన భూస్వాముల చేతుల్లో ఉందనీ వీరు వాదించారు. భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పోరాటం ఒక్కటే మార్గమని, పోరాటంలో కూడ గెరిల్లా పోరాటమే ముఖ్యమైన మార్గమని వీరు వాదించారు.తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యం (Political power flows from the barrel of gun) అని కూడ వీరు వాదించారు. ఆ సమయంలో చైనాలోని నేతలు కూడ మన దేశంలో జరుగుతున్న ఎం.ఎల్ పోరాటాలకు సానుభూతి చూపారు.

దీని ప్రభావం మొట్టమొదటగా మన రాష్ట్రంలోని శ్రీకాకుళం ప్రాంతంలో కన్పించింది. 1967-68 ప్రాంతంలో శ్రీకాకుళంలోని వెంపటపు సత్యనారాయణ, ఆదిభట్ల కైలాసం అనే నాయకులు, స్థానిక వ్యాపారస్థుల్ని, గిరిజన ప్రాంతాల్లోని భూస్వాములను చంపడం ద్వారా ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. రెండు, మూడు సంవత్సరాలపాటు ఉద్రిక్తంగా నడిచిన ఈ ఉద్యమం 1970 ప్రాంతంలో తగ్గుముఖం పట్టింది.

నిజాం పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిష్టులు అజ్ఞాతంలోకి వెళ్లి పోరాటం సాగించారని పైన చెప్పుకున్నాం. నిజాం పాలన అంతమైనప్పటికీ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడ తెలంగాణ గ్రామాల్లో పటేల్, పట్వారీ వ్యవస్థలు బలంగా ఉండటం, భూస్వాములు చాల మంది డొంక తిరుగుడు మార్గాల ద్వారా భూపరిమిత చట్టాలను ఉల్లఘించడానికి సంఘటనలు అనేకం జరగడంతో, పోరాటానికి ఇదివరకే అలవాటు పడిన ప్రజానీకంలో నక్సలైట్ సిద్ధాంతం తొందరగా వెళ్లూనుకుంది. వరంగల్ జిల్లా ఖాజీపేటలో అధ్యాపకులుగా పనిచేసే కొండపల్లి సీతారామయ్య, సత్యమూర్తి, వారి సహచరులు 1970 ప్రాంతంలో విప్లవ పార్టీని నెలకొల్పారు. అతి ప్రాచీన కాలం నుండి దట్టమైన అడవులతో కూడిన దండకారణ్య ప్రాంతం వీళ్ల పోరాటానికి చాల అనువైన స్థానంగా మారింది. నిజాం పాలనలో భూస్వామ్య విధానాలకు అలవాటు పడిన భూస్వాములు, స్వాతంత్ర్యం తర్వాత కూడ అదే విధమైన ధోరణి అవలంబించడంతో ప్రజలకు, భూస్వాములకు మధ్య అగాధం కొనసాగింది. దీనిని ఆధారంగా చేసుకొని వెనుకబడిన, దళిత వర్గాలను రెచ్చగొట్టడం ద్వారా, భూస్వామ్య వ్యతిరేక పోరాటం జరపడం ద్వారా దండకారణ్య ప్రాంతాన్ని విముక్తి చేయవచ్చు (Liberation of Dandakaranya) అన్న ఆశయంతో ఈ ఉద్యమం ముందుకు వచ్చింది.

1970 ప్రాంతంలో ప్రారంభమైన సి.పి.ఐ.ఎం.ఎల్., అందులోని నాయకుల అంత: కలహాల వల్ల అనేక పార్టీలుగా చీలిపోయింది. ఉదాహరణకు , చంద్ర పుల్లారెడ్డి వర్గం, పైలా వాసుదేవ వర్గం, రపూఫ్ వర్గం, కానూ సాన్యల్ వర్గం, మహదేవ్ ముఖర్జీ వర్గం, కె.ఎస్.గ్రూప్, గణపతి వర్గం, ప్రజా ప్రతిఘటన, ప్రజా పంథా, జనశక్తి మొదలగునవి.

పై అన్ని వర్గాల్లో ముఖ్యంగా పి.డబ్ల్యూజి, కొండపల్లి సీతారామయ్య వర్గం 1980 నుండి అటవీ ప్రాంతాల్లో అజ్ఞాత వాసంలోని దళాల్ని (Under ground squads) ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణ ప్రాంతాన్ని చాల మటుకు తన గుప్పిట్లోకి తెచ్చుకోగల్గింది. ఈ కె.ఎస్.వర్గం చీలిపోయిన తరువాత, కె.ఎస్.బలహీన పడ్డారు. ఇప్పుడు ఉన్న ముఖ్యమైన ఎం.ఎల్.పార్టీ పిడబ్ల్యూ.జి. గణపతి వర్గం. వీరు పోలీసు వ్యూహాలకు అనుగుణంగా తమ వ్యూహాన్ని మార్చుకుంటూ ఒక్కొక్కసారి చిన్న చిన్న దళాలుగానూ, ఒక్కొక్కసారి మిలటరీ ప్లాటూన్లగానూ పనిచేస్తూ వచ్చారు. 2000 వ సంవత్సరం డిసెంబరులో వీరు తమ వ్యూహాన్ని మార్చుకుని, అంతకు ముందు ఉన్న చిన్న చిన్న దళాలను కలిపి, ప్లాటూన్ల పద్ధతిలో ఏర్పాటు చేసుకున్నారు. తెలంగాణాలోని అన్ని జిల్లాల్లోనూ ఈ ప్లాటూన్లు ఉన్నాయి. ఆంధ్ర ప్రాంతంలోని కొన్ని జిల్లాల్లోనూ, రాయలసీమ జిల్లాల్లోనూ లోకల్ గెరిల్లా స్క్వాడ్లు మరియు స్పెషల్ గెరిల్లా స్క్వాడ్లు అనే పేరిట చిన్న, చిన్న దళాలు పనిచేస్తున్నాయి. దేశం మొత్తంపై 11 రాష్ట్రాల్లో పి.డబ్ల్యూ.యొక్క ఉనికి ఉంది. అందులో ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్, ఒరిస్సా, మహారాష్ట్ర, బీహార్ రాష్ట్రాల్లో బలమైన ఉనికి ఉంది.

# నక్సలైటు ఉద్యమాలు / పోరాటాలు
## ( NAXALITES STRUGGLES IN AP )

**1. భూమి పోరాటాలు :-** రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో స్వాతంత్ర్యం తరువాత కూడ పెద్ద భూస్వాములు ఉండేవారు. భూకమతాల విస్తీర్ణం వేలాది ఎకరాల్లో ఉండేది. తెలంగాణ భూస్వాముల్ని "దొర" అని కూడ పిలుస్తారు, దొరకు ఎదురుగా చెప్పులు వేసుకొని నడవడానికి ప్రజలు జంకే వారు. నిజాం పాలిత ప్రాంతం అయినందు వల్ల, భూ సర్వే సరిగా జరగని కారణంగా, ల్యాండ్ రికార్డులు సరిగా లభించడం లేదు. రికార్డుల్లో ఉన్న లెక్క కంటె నిజంగా ఎక్కువ విస్తీర్ణం ఉండటం వల్ల, మిగులు భూమి అనే సమస్య ఏర్పడింది. "దున్నేవాడిదే భూమి" అన్న నినాదంపై నక్సలైట్లు బలవంతంగా భూ దురాక్రమణ చేసుకోవడం మొదలుపెట్టారు. ల్యాండ్ సీలింగ్ చట్టాలు అమల్లోకి వచ్చిన తరువాత, భూస్వాములు వేలాది ఎకరాల భూమిని వదులుకోవలసి వచ్చింది. 1990 ప్రాంతానికి మిగులు భూమి సమస్య చాల వరకు పరిష్కరింపబడింది. నక్సలైట్లు ప్రారంభించిన భూ పోరాటాలు 1980 కి ముందే ఆగి పోయాయి. ఆ తర్వాత మిగత సమస్యలకై వెదకవలసివచ్చింది.

**2. ప్రజా కోర్టులు :-** నక్సలైట్ పార్టీలు తమది ఒక రాజకీయ పార్టీ అని నమ్మ బలకడానికి చాల ప్రయత్నాలు చేస్తూంటాయి. రాజ్యాధికారం తమకు రాబోతుంది అని కూడ తమ క్యాడర్‌కు బోధిస్తూ ఉంటాయి. "కలలు కనలేని వాడు, ఇతరుల్ని కలల్లో ముంచెత్తలేని వాడు విప్లవ వాది కాలేడు" అని నక్సలైట్ నాయకుడు చంద్ర పుల్లారెడ్డి ఒక చోట వ్రాసాడు. తమ ప్రభుత్వమే ఉన్నట్లు భావిస్తూ ప్రభుత్వం చేసే పనుల్ని తాము కూడ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రజా కోర్టులు నిర్వహిస్తారు. అటవీ ప్రాంతంలో మారుమూల గ్రామాల్లో గ్రామ పెద్దలు ఏదైన తప్పు చేసినా, గ్రామాల్లో ఎవరైన ఇతర వ్యక్తులపై దౌర్జన్యం చేసినా , నక్సలైట్ గ్రూపులు జోక్యం చేసుకొని, ప్రజా కోర్టు నిర్వహించి, వారికి నష్టపరిహారం చెల్లించేటట్లు చేయడం లేదా దేహశుద్ధి చేస్తూంటాయి. చాలసార్లు నక్సలైట్ల సానుభూతిపరుల్ని గ్రామస్థులు ఎదిరించినపుడు, వారిని కూడ ప్రజా కోర్టులో దండిచడం జరిగింది. న్యాయ వ్యవస్థకు దూరంగా ఉన్నటువంటి అటవీ ప్రాంతంలో ప్రజలకు ఈ ప్రజా కోర్టులు ఆకర్షణీయంగా కనిపిస్తాయి.1960-80 ప్రాంతంలో ప్రజాకోర్టులు సాధారణంగా జరిగేవి. ఆ తర్వాత తగ్గుముఖం పట్టాయి.

**3. కిడ్నాపులు :-** తమ కోర్కెలను సాధించుకోవడానికి ఉగ్రవాదులు చేపట్టే చర్యల్లో కిడ్నాపులు ఒకటి. కిడ్నాప్ ద్వారా ప్రజల్లో ఒక అభద్రతాభావం ఏర్పడుతుంది. కిడ్నాప్‌కు గురైన వ్యక్తి సాధారణంగా ఏ రాజకీయ పార్టీ నాయకుడో లేదా ప్రభుత్వ ఉన్నత స్థాయి అధికారో అయి ఉంటే, మరీ సులువుగా నక్సలైట్లు తమ డిమాండ్లను సాధించవచ్చు. ఒక రాజకీయ నాయకుడిని కిడ్నాప్ చేస్తే , ప్రజల్లో అలజడి చెలరేగుతుంది. ప్రభుత్వం ఎలాగైనా వారిని విడుదల చేయించాలని ఒత్తిడి పెరుగుతుంది. ఎక్కువ బల ప్రయోగం వల్ల కిడ్నాప్‌కు గురైన వ్యక్తికి ప్రాణ హాని జరిగే అవకాశం ఉంది. అందువల్ల ప్రభుత్వం కూడ బల ప్రయోగానికి వెనుకాడవలసి వస్తుంది. ఆ విధంగా నక్సలైట్లు తమ డిమాండ్లను తీర్చుకుంటూ, జైళ్లలో ఉన్న తమ సహచరులను విడిపించుకోవడం అన్నది అనేక సందర్భాల్లో జరిగింది. కిడ్నాప్ అయిన వ్యక్తుల్ని చంపిన సందర్భాలు కూడ కొన్ని ఉన్నాయి.

**4. కరువు దాడులు :-** మారుమూల గ్రామాల్లో ఉన్న పేద ప్రజల్ని సంఘటితం చేయడం ద్వారానూ , పోరాటం ద్వారా పోగొట్టుకునేదేమీ లేదని చెప్పడం ద్వారానూ, కరవు దాడుల్ని నక్సలైట్ గ్రూపులు నిర్వహిస్తూ వచ్చాయి. ఈ కరవు

దాడుల్లో ముఖ్య పాత్ర వహించిన పేదప్రజలు పోలీసు కేసులకు భయపడి అజ్ఞాతవాసంలోకి వెళ్లి, తద్వారా నక్సలైట్ల దళాలకు మరింత దగ్గర కావడం జరుగుతుంది. ప్రజల్ని కేసుల్లో ఇరికించడం ద్వారా తమ సభ్యత్వాన్ని పెంచుకోవడం నక్సలైట్ల ఎత్తుగడల్లో ఒకటి.

పై విధానాలే గాక , తెలంగాణ అటవీ ప్రాంతంలో నక్సలైట్ల గ్రూపులు చిన్న , చిన్న ఆందోళనలు చేస్తూ వచ్చాయి. 1980-1990 మధ్య ప్రాంతంలో సారా పోరాటం అనే పేరిట ప్రజలకు తక్కువ ధరకు సారా ఇవ్వాలని పోరాటం చేశాయి. తరువాత సారా నిషేధానికి కూడ పోరాటం చేశాయి. అలాగే అడవుల్లో వెదురు కర్రల కాంట్రాక్టర్లు, తునికాకు కాంట్రాక్టర్లు మొదలైన వారు గిరిజన ప్రజలకు ఎక్కువ ధరలు ఇవ్వవలసిందిగా పోరాటాలు జరుపుతూ వచ్చాయి. ఈ పోరాటంలో భాగంగానే కాంట్రాక్టర్ల నుండి డబ్బులు వసూలు చేయడం, పార్టీ ఫండ్ పేరిట కోట్లాది రూపాయిలు వసూలు చేయడం జరుగుతున్నది.ఇటీవలి కాలంలో పి.డబ్ల్యు.జి గ్రామీణ బ్యాంకుల దోపిడీలు కూడ చేపట్టింది. ఇదివరలో గొప్పగా చెప్పుకున్న సిద్ధాంతం యొక్క పతనావస్థకు ఇది నిదర్శనం.

**ప్రస్తుత పరిస్థితి :-** ల్యాండ్ సీలింగ్ చట్టాలు అమల్లోకి వచ్చిన తరువాత తెలంగాణ గ్రామాల్లో భూస్వామ్య వ్యవస్థ పూర్తిగా అంతరించింది. చట్టాలకు లోబడే భూకమతాలు ఏర్పడ్డాయి. ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగింది. 1960 ప్రాంతంలో నక్సలైట్లు ఊహించిన విప్లవ పరిస్థితుల ఛాయ కూడ ఏ మాత్రం మిగల లేదు. ప్రజల నుండి మద్దతు లభించడం లేదు. అయినా విప్లవ పెద్దలు తమ మార్గాన్ని వదలకుండా, విప్లవ పంథాలో నడుస్తూనే ప్రజల్ని మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

## విప్లవవాది మంత్రసాని మాత్రమే :-

మావో సిద్ధాంతం ప్రకారం సమాజంలో విప్లవ పరిస్థితులు ఉన్నపుడే విప్లవ వాది కేవలం మంత్రసానిలాగ పనిచేస్తాడు. Revolutionary is a mid-wife to deliver the baby called revolution విప్లవ పరిస్థితులు లేనప్పుడు విప్లవం అనే బిడ్డను ఏ మంత్రసాని కూడ ప్రసవింపచేయలేదు.గర్భం లేకుండగనే కాన్పు జరగాలని వాదించేవారు మన వామపక్ష విప్లవవాదులు.

విప్లవ ఉద్యమం ప్రారంభమైన తొలి రోజుల్లో డాక్టర్లు, ఇంజినీర్లు , అధ్యాపకులు మొదలైన మేధావి వర్గం తమ చదువుల్ని వదిలివేసి అజ్ఞాతవాసంలోకి వెళ్లారు. క్రమ క్రమంగా విప్లవ పరిస్థితుల పట్ల వారి భ్రమలు తొలగిపోయాయి. చాల మంది పార్టీ నుండి విరమించుకోవడం, సరెండర్ కావడం జరిగింది. ప్రస్తుతం ఉన్న విప్లవ పెద్దల్ని పరిశీలిస్తే, వారిలో నూటికి తొంబై మంది పదవ తరగతి వరకు కూడ చదవని వారు లేదా నిరక్షరాస్యులు.విప్లవ నాయకులు కూడ దాదాపు ఆ స్థాయికి చెందిన వారే . ప్రస్తుత విప్లవ ఉద్యమం వీరి చేతిలో ఉంది.

## నక్సల్ దళాల సభ్యత్వం కొనసాగడానికి కొన్ని కారణాలు :

- మారుమూల అటవీ ప్రాంతంలో ప్రభుత్వ యంత్రాంగం సరిగా చొచ్చుకొని పోయి పనిచేయకపోవడం;
- ప్రభుత్వం చేపట్టుతున్న సంక్షేమ పథకాలు మారుమూల ప్రాంతాలకు విస్తరించకపోవడం,లేదా వాటి పై ప్రచారం

లేక పోవడం;

- నక్సలైట్ల దళాలు గ్రామాలకు వచ్చి , పాటల ద్వారా , నాటకాల ద్వారా పేద వర్గాలకు చెందిన యువతీ యువకుల్ని ఆకట్టుకోవడం ;
- యూనిఫామ్ వేసుకొని తుపాకి చేతపట్టి తిరుగుతున్న దళాలను చూసి నిరక్షరాస్యులైన యువకులు ఆకర్షితులు కావడం ;
- దళంలో చేరడం వల్ల ఇతరుల్ని / గ్రామ పెద్దల్ని భయపెట్ట గలిగే శక్తి రావడం, మామూలుగా గ్రామ పెద్దల ముందు నమస్కరించే వాడు, గ్రామ పెద్దను కూడ " ఒరే " అని పిలిచి, ప్రజా కోర్టుకు పిలవవచ్చు. అలా విప్లవ పార్టీ సభ్యత్వం ఒక విధమైన పాశవిక అధికారాన్ని ఇస్తుంది.
- నిజంగానే విప్లవం సాధించవచ్చు అనే నమ్మకం , మన రాజ్యం వస్తే , మనమే రాజ్యాధికారం నడపవచ్చు అనే నమ్మకం ;
- గ్రామాల్లో ఇతర వ్యక్తులపైన లేదా గ్రామ పెద్దలపైన వ్యక్తిగత కక్షలు ఉండవచ్చు. మామూలుగ ప్రతీకారం తీర్చుకోలేని వాడు, నక్సలైట్ల గ్రూపుల ద్వారా ప్రతీకారం తీర్చుకొనేందుకు దళం సభ్యుడిగా మారవచ్చు ;
- వర్గద్వేషం . ధనిక వర్గాలపైన సహజంగా ఉన్నటువంటి ద్వేషభావం. నడిచి వెళ్లేవాడికి కారులో వెళ్లేవాడిపై కోపం ఉంటుంది. కృషితో అభివృద్ధి సాధించమని నక్సలైట్లు చెప్పరు. ధనికునిపై దాడి చేయమని మాత్రం వారి సూత్రం.
- గ్రామాల్లో గ్రామ పెద్దలు చేయు అన్యాయాలకు ప్రతీకారం తీర్చుకోవడానికి ఇదే మార్గమని నిర్ణయించుకోవడం
- దళిత వర్గాలకు చెందిన వారు అగ్రవర్ణాల వారిపై ద్వేష భావం కలిగి ఉండవచ్చు. అలాంటి యువకులు కూడ దీని పట్ల ఆకర్షితులవుతారు. నక్సలైట్ల పార్టీ సభ్యత్వం గమనిస్తే , అధిక శాతం దళిత, బడుగు వర్గాలకు చెందిన వారే ఉంటారు. కాని నక్సలైట్ నాయకత్వంలో అగ్రవర్ణాల వారున్నారు.
- పోలీసు కేసుల్లో ఇరుక్కున్న తరువాత తమని పోలీసులు కొడతారనో , చంపుతారనో భయంతో నక్సలైట్లకు దగ్గరై, దళాల్లో చేరిపోవడం.

ఇలా అనేక కారణాల వల్ల నక్సలైట్ల దళాల సభ్యత్వం ఈనాటికీ కొనసాగుతున్నది.

## ముసుగు సంస్థలు (Front Organizations) :

మార్క్సిస్టు లెనినిస్ట్ పార్టీలు ప్రచారంపై ముఖ్యంగా ఆధారపడతాయి. ప్రభుత్వాన్ని , ప్రభుత్వ శాఖల్ని విలన్లుగా చిత్రీకరిస్తూ, తాము పేద ప్రజల కొరకు పోరాడుతున్నట్లుగా ప్రజల్లో అభిప్రాయం కల్గించడానికై పెద్ద ఎత్తున విప్లవ సాహిత్యం సృష్టిస్తూ ఉంటాయి. సమాజంలోని వివిధ రంగాల్లో తమ గొంతు వినిపించడానికి తమ పార్టీ సానుభూతిపరుల్ని చొప్పిస్తాయి. ఇలా సమాజంలో వివిధ వర్గాల్లో చేరిన వ్యక్తులు నక్సలైట్ల అనుబంధ ముసుగుసంస్థలు కొన్నింటిని ఏర్పాటు చేశారు.మేకవన్నె పులులైన ఈ ముసుగు సంస్థలు ఈ క్రింది పనులు నిర్వహిస్తాయి.

- నక్సలైట్ల గ్రూపులకు సానుభూతిగా ప్రజాభిప్రాయం కల్గించడం, అవసరమైనప్పుడు అజ్ఞాతవాసులకు ఆశ్రయం కల్పించడం ;
- అజ్ఞాత వ్యక్తులకు చట్టపరమైన సహాయం అందించడం ;
- అజ్ఞాత వ్యక్తుల మధ్య రాయబారాలు నడపడం, వాళ్ల మీటింగులకు తోడ్పడటం ;
- అజ్ఞాత వ్యక్తులకు సిద్ధాంతం బోధించడం. ఏదో కోయగూడెం లేదా చెంచు గూడెం నుండి అజ్ఞాతంలోకి వెళ్లిన వ్యక్తికి ప్రపంచ వాణిజ్య సంస్థ గురించీ, పారిశ్రామిక సంస్కరణల గురించీ ఏమీ తెలీదు. అలాంటి వారికి కరపత్రాల ద్వారా, చిన్న పుస్తకాల ద్వారా విప్లవ గీతాల ద్వారా వామపక్ష సిద్ధాంతాలు నూరిపోసి వారికి మార్గదర్శకులుగా ఉంటారు.
- సంఘంలో ఒక మర్యాద కల్పించడం ద్వారా ఇది కూడ ఒక రాజకీయ ఉద్యమం అనే భ్రమ కల్గించి, నక్సలైట్ పార్టీ సభ్యత్వానికి తోడ్పడటం;
- పోలీసులు నక్సలైట్లును అరెస్టు చేసినపుడు, వారి విడుదల కోరుతూ డిమాండ్లు చేయడం, ఉద్యమాలు చేయడం;
- తీవ్రవాద హింసకు సిద్ధాంతం అనే ముసుగు తొడిగి, హింసకు నైతిక సమర్థనను కల్గించడానికి ప్రయత్నించడం
- మానవహక్కుల సంస్థలు, అంతర్జాతీయ సంస్థలతో సంబంధాలు ఏర్పాటు చేసుకొని భారతదేశంలో ప్రభుత్వం రైతాంగ పోరాటంపై దమనకాండ సాగిస్తున్నదని ప్రచారం చేయడం;
- దేశంలోని మిగతా తీవ్రవాద సంస్థలతో సంబంధాలు పెట్టుకుని, తీవ్రవాద సంస్థల మధ్య అనుసంధానం కల్పించడం.
- కోర్టుకేసుల ద్వారా పోలీసుల్ని చికాకు పరచడం, ఎన్కౌంటర్లు పోలీసు హత్యలని వాదించడం.

ఏదైనా ఒక సంస్థ సమాజంలోని అన్ని రంగాల్లోనికి తమ సానుభూతిపరుల్ని చొప్పించడాన్నే ఇన్ఫిల్ట్రేషన్ అంటారు. ఇన్ఫిల్ట్రేషన్ అంటే (infiltration) చొరబాటు అని అర్థం. నక్సలైటు పార్టీలు ప్రభుత్వ రంగ సంస్థలు అయిన సింగరేణి కాలరీస్, ఆర్టీసి మొదలైన సంస్థల్లో, ప్రభుత్వోద్యోగులైన టీచర్లు, అలాగే లాయర్లు, జర్నలిస్టులు వంటి మేధావి వర్గం లోను తమ సానుభూతిపరులను చొప్పిస్తారు. తమ అసలు ముఖాన్ని దాచుకొని ప్రజల్లో చెలామణి కాగల మరొక ముఖాన్ని తొడుక్కొని ఉన్న సంస్థలు ఈ అనుబంధ ముసుగు సంస్థలు. మన రాష్ట్రంలో ఈ క్రింది సంస్థలు ముఖ్యమైనవి.

| | | | |
|---|---|---|---|
| 1. | ఎ.పి.సివిల్ లిబర్టీస్ కమిటి (APCLC) | : | ఇది ముఖ్యంగా న్యాయవాదులు,వామపక్ష మేధావులతో కూడిన కమిటీ. వీరి అభిప్రాయాల్ని తెల్పుతూ, పత్రికలు కూడ ప్రచురిస్తారు. |
| 2. | రెవల్యూషనరీ రైటర్స్ అసోసియేషన్ | : | దీనిని "విప్లవ రచయితల సంఘం" (విరసం) అంటారు. ఒకప్పుడు ప్రజా రచయితల సంఘం అనే సంఘం నుండి విడిపోయిన గ్రూప్ ఇది. |
| 3. | జన నాట్య మండలి (JNM) | : | జానపద కళాకారులు, గాయకులతో కూడిన బృందం ఇది. వీరు అటవీ, గిరిజన ప్రాంతాల్లో కార్యక్రమాలను నిర్వహించినపుడు చాల మంది ప్రభావితులై, నక్సలైట్ల పార్టీల్లో చేరడం జరిగింది. |

| | | |
|---|---|---|
| 4. | ప్రజానాట్య మండలి | : |
| 5. | అరుణోదయ నాట్య మండలి | : కళాకారులు, రచయితల సంఘాలు |
| 6. | నవోదయ కల్చరల్ అసోసియేషన్ | |
| 7. | ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్ ఆఫ్ వుమెన | : మహిళా సంఘాలు |
| 8. | ర్యాడికల్ స్టూడెంట్ యూనియన్ | : విద్యార్థుల సంఘం |
| 9. | ప్రోగ్రెసివ్ డెమక్రాటిక్ స్టూడెంట్స్ యూనియన్ | : విద్యార్థుల సంఘం |
| 10. | ర్యాడికల్ యూత్ లీగ్ | : నిరుద్యోగ యువకులు మొదలగువారు |
| 11. | రైతు కూలీ సంఘం | : గ్రామీణ పేదరైతులు |
| 12. | ఆల్ ఇండియా పీపుల్స్ రెవల్యూషనరీ ఫోరమ్ | : వివిధ రాష్ట్రాల వామపక్ష మేధావులు (AIPRF) |

ఈ విధంగా అనేక రంగాల్లో తమ సానుభూతిపరుల్ని చొప్పించి,మీడియా ద్వారా, కర పత్రాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజాభిప్రాయాన్ని తమకు అనుకూలంగా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ముఖ్యంగా సివిల్ లిబర్టీస్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణకై ఏర్పడిన సంస్థలతో అనుసంధానం ఏర్పాటు చేసుకొని, మన దేశంలో పోలీసుల అత్యాచారాల గురించి ప్రపంచ వ్యాప్తంగా వినిపించడానికి ప్రయత్నం చేస్తూ ఉన్నది. నక్సలైట్లకు సంబంధించిన వెబ్‌సైట్లను కూడ కంప్యూటర్‌లో తయారు చేసి, పోలీసులు పాశవిక చర్యలకు పాల్పడుతున్నారని, మానవ హక్కుల్ని ఉల్లఘించడమే విధానంగా పెట్టుకున్నారని ప్రచారం చేస్తూ ఉంది. యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు కూడ వీరు మానవ హక్కుల ఉల్లంఘన గురించి ఫిర్యాదు చేయడం జరిగింది. వీరి ప్రచారాన్ని ఆధారంగా చేసుకొని అంతర్జాతీయ సంస్థలు మన దేశం పై విమర్శలు చేస్తూంటాయి.

పదిసార్లు అబద్ధం చెపితే అబద్ధం కూడ నిజం అవుతుందని జర్మన్ నాయకుడు హిట్లర్ సిద్ధాంతం. ఈ విధానాన్ని అనుసరిస్తూ దుష్ప్రచారాన్ని ఆయుధంగా చేసుకుని, ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వ వ్యతిరేకంగా మార్చడం, తీవ్రవాద సానుభూతి పరులుగ మార్చడం, విప్లవ అనుబంధ సంస్థ ముఖ్యమైన పని. ఇలా ప్రజాభిప్రాయాన్ని మార్చడాన్నే Subverson అంటారు. అందమైన కవితలు, పాటల ద్వారా, మాటల ద్వారా అమాయక యువకుల్ని ఉత్తేజపరిచి, ఆకర్షించడం, అలాగే "సిద్ధాంతం", "మానవ హక్కులు" అనే మేలి ముసుగులో మేధావులను ఆకర్షించి, విప్లవ సంస్థలను ముందుకు నడపడమే వీటి ఉద్దేశ్యం.

# గెరిల్లా ఎత్తుగడలు
## ( Guerrilla tactics )

యుద్ధకళకూ , పోలీసులకూ సంబంధం ఏమిటనే సందేహం మనకు కలుగవచ్చు, శత్రువు ఎవరైనా దేశ సరిహద్దుల్లో ఉండి, మన దేశాన్ని ఆక్రమించుకోవడానికి చూస్తాడు. దాన్ని ఎదుర్కోవడానికి దేశం యొక్క సైన్యం ఉపయోగపడుతుంది. అయితే ఉగ్రవాద సమస్య అలాంటిది కాదు. ఇది అంతర్గతంగా ఉన్న శత్రువు. అంటే ఇక్కడ ఉన్న ప్రజలు కొన్ని దేశ వ్యతిరేక సిద్ధాంతాలకు ప్రభావితులై, రాజ్యాన్ని కూలదోయాలని పోరాడే పోరాటం. దేశ సరిహద్దుల్లో విదేశీయ శత్రువు ఎలా సైన్యంతో పోరాడుతాడో, అలాగే ఈ అంతర్గత శత్రువు కూడ పోలీసులతో పోరాడుతాడు. దేశంలో అంతర్గత భద్రత (Internal security) స్థాపించవలసిన బాధ్యత పోలీసులదే. కావున, పోలీసులు ఇలాంటి శత్రువును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి.

"గెరిల్లా" అనే పదం స్పానిష్ భాష నుండి వచ్చింది. "Guerra" అంటే "యుద్ధం" అని అర్థం. "illa" అంటే" చిన్న" అని అర్థం. గెరిల్లా అంటే "చిన్న పోరాటం" అని అర్థం. 19వ శతాబ్ద ప్రారంభంలో ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ సేనలు స్పానిష్ దేశాన్ని ఆక్రమించినపుడు, చెల్లాచెదరైనటువంటి స్పానిష్ సేనలు, తమ కంటే బలవంతులైన ఫ్రెంచ్ సైన్యాన్ని దొరికిన చోటల్లా దొంగ దెబ్బ తీయడం ప్రారంభించారు. అలా ప్రారంభించిన యుద్ధానికి గెరిల్లా వార్ అనే పేరు రూఢిగా మారింది.

19,20 శతాబ్దాల్లో చాలా దేశాల్లో, యూరోపియన్ వలస వాదులకు వ్యతిరేకంగాస్వాతంత్ర పోరాటాలు జరిగినపుడు, ఇలాంటి గెరిల్లా పోరాట విధానాలే అవలంబించబడ్డాయి. పెద్ద శత్రువును ఎదుర్కోవడానికి ఒక చిన్న సైన్యం వాడే యుద్ధ నీతే ఈ గెరిల్లా పోరాటం. ఇందులో శత్రువుకు ఎదురు నిలబడి పోరాటం ఉండదు. చైనా దేశం యొక్క నాయకుడైన మావో ఈ యుద్ధ విద్య గురించి మొట్టమొదటగా 1936లో "గెరిల్లా పోరాటం" అనే చిన్న పుస్తకంలో వివరించారు. అందులో ఆయన గెరిల్లాలు అనుసరించాల్సిన ఎత్తుగడల (tactics) గూర్చి ఈ క్రింది విధంగా వివరించారు

### దొంగచాటు యుద్ధం

- శత్రువు ముందుకు వస్తే, నువ్వు వెనక్కి వెళ్లు
- శత్రువు ఆగినపుడు, అతన్ని చికాకు పెట్టు
- శత్రువు ఏమరుపాటుగా ఉన్నప్పుడు, దాడి చేయి
- శత్రువు వెనకంజ వేసినపుడు వెంటాడి ఖతం చేయి

ఈ సూత్రాలను మన రాష్ట్రంలో నక్సలైట్లు కూడా తు.చ. తప్పకుండా పాటిస్తున్నారు మావో చెప్పిన మరికొన్ని చిట్కాలు ఇలా ఉన్నాయి.

- ఒకడిని చంపడం ద్వారా, పది మందిని భయపెట్టు
- శత్రువు రక్తంలో చేయి తడపని వాడు గెరిల్లా వీరుడు కాలేడు
- శత్రువు ఆయుధాలు నీ ఆయుధాలు (శత్రువు పైన దొంగ దాడి చేసి, ఆయుధాలను

సంపాదించుకోవడం ద్వారా విప్లవ సైన్యాలు తమకు కావలసిన ఆయుధాలను సమకూర్చుకోవాలని దీని అర్థం.)

- గెరిల్లా యోధుడు నీళ్ళలో చేప వలే ప్రజల్లో కలిసిపోవాలి. అంటే సామాన్య ప్రజల్ని కూడగట్టుకోవాలి. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలి.
- గెరిల్లా యోధుడికి ఓపిక ఉండాలి. Element of surprise అంటే ఆకస్మాకంగా మెరుపు దాడులు చేయగలిగి ఉండాలి. శత్రువు ఊహించే లోపలే ఆకస్మాక యెరుపు దాడులు చేయగలిగి ఉండాలి.
- శత్రువును ఎల్లప్పుడూ చికాకు పెడుతూ ఉండాలి.
- దాడి వీలు కానప్పుడు, తొందరగా వెనుకంజ వేసి తప్పించుకోగలిగి ఉండాలి.
- తూర్పు వైపు శబ్దం చేసి, పడమర వైపు కొట్టాలి.
- గట్టిగా ఉన్న చోట కొట్టకూడదు. బలహీనమైన చోట చావు దెబ్బ కొట్టాలి.
- చీమలు పాములతో చేసే పోరాటం ఇది.

పై చిట్కాలకనుగునంగా నక్సలైట్ల గ్రూపులు కూడ అటవీ ప్రాంతాల్లో దళాలుగా ఏర్పడి, అడవుల్లోని గ్రామాల్లోని ప్రజల వద్దకు వెళ్లి, వాళ్లకు ఉన్న చిన్న, చిన్న సమస్యలను పరిష్కరించడం చేస్తూ, వాళ్లకు మిత్రులుగా మారుతారు. అదే సందర్భంలో, పోలీసులు దాడి చేయడం, అమాయకులను హింసించడం జరిగితే, దానిని నెపంగా చూపి, పోలీసుల్ని "విలన్లు" గా చిత్రీకరించి తాము ప్రజల కోసం పోరాడుతున్నట్లుగా భ్రమ కల్పిస్తారు.

వీరి సిద్ధాంతంతో ప్రభావితమయ్యే పేద ప్రజలు, గ్రామీణ నిరుద్యోగులు కొందరు అజ్ఞాత జీవితానికి (under ground) వెళ్లడానికి సిద్ధమవుతారు. ఈ దళాలు మొట్టమొదటిగా నాటు తుపాకులు, బాంబులు, మొదలైన వాటితో ప్రారంభమవుతాయి. క్రమ క్రమంగా, పోలీసులు ఏమరపాటుగా ఉన్నప్పుడు, వారి పైన దాడి చేసి వారి ఆయుధాల్ని గ్రహించడం ద్వారా తమ ఆయుధ సంపత్తిని పెంపొందించుకుంటాయి.

అటవీ ప్రాంతాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవడం ద్వారానూ, ప్రజలు పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, వారిని భయభ్రాంతుల్ని చేయడం ద్వారానూ ఈ దళాలు అడవుల్లో తిరగగల్గుతూ ఉంటాయి.

ఏ సంస్థ అయినా నడవడానికి డబ్బు అవసరం. తీవ్రవాదులకు డబ్బు సమస్య లేదు. అటవీ ప్రాంతాల్లో జరిగే ఎలాంటి ప్రభుత్వ పనిలోనైనా కాంట్రాక్టర్ల వద్ద నుండి భారీ మొత్తంలో వీళ్లు డబ్బులు వసూలు చేస్తూ ఉంటారు. దీనికి తోడు,తునికాకు కాంట్రాక్టర్లు, వెదురు,కలప సేకరించే కాంట్రాక్టర్లు మొదలగు వారి నుండి కూడ భారీగా డబ్బు వసూలు చేస్తూ ఉంటారు. వ్యాపారస్థుల సంఘాలు, సినిమా హాళ్ల ఓనర్ల సంఘాలు, రైస్ మిల్లర్ల సంఘాలు ఇలాంటి గ్రూపుల నుండి కూడా డబ్బులు వసూలు చేయడం ద్వారా ప్రతి సంవత్సరం వీరి ఆదాయం కోట్ల రూపాయల్లో ఉంటుంది. అటవీ ప్రాంతాల్లో ఉన్న నిరుపేద, బలహీన వర్గాలు, గిరిజనులు మొదలైన వారికి ఈ ఉగ్రవాద దళాల్లో చేరడం ఒక విధమైన ఉపాధి అవకాశంగా కనిపిస్తోంది. ఇలా ఆకర్షితులైన వాళ్లు చాలా మంది ఉన్నారు.

గెరిల్లా పోరాట సూత్రాలకనుగుణంగా వీళ్లు కొన్ని జాగ్రత్తలు తీసుకొంటూ ఉంటారు.

- అడవిలో క్యాంప్ చుట్టూ సెంట్రీ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం
- మందు పాతరలను ఏరాటు చేయడం
- చుట్టుప్రక్కల గ్రామాల్లో కొరియర్ల ద్వారా పోలీసుల కదలికలను గమనించి, వారు రాకముందే క్యాంప్ నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించడం
- పోలీసు ఇన్ఫార్మర్లుగా అనుమానింపబడిన వారిపై దాడులు చేయడం,చంపడం
- అడవిని తమకు రక్షణ కవచంగా వాడటం మొదలైనవి.

## అడవి కేవలం నక్సలైట్లకే మిత్రుడు కాదు;

ఉగ్రవాద దళాలను కనుక్కోవాలంటే పోలీసు శాఖలో దానికి తగిన నైపుణ్యం అవసరం. కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడం కోసమే రిక్రూట్ అయిన కానిస్టేబుళ్లు, గెరిల్లా పోరాటానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలను తెలుసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అటవీ ప్రాంతం నక్సలైట్లుకు ఎంత మిత్రుడో , పోలీసులకూ అంతే మిత్రుడు. అటవీ స్వరూపాన్ని అడవిలో ఎలా తిరగాలిఅన్న విషయాల్ని "మాస్టర్" చేస్తే, అడవుల్లో దూరి నక్సలైట్లను సులభంగా పట్టుకోవడం సాధ్యమవుతుంది. ఇలాంటి యుద్ధ కళనే "Field Craft and Tactics" అనే పేరిట తెలుసుకొందాం.

# పోలీసుల ప్రతివ్యూహం

## ( Police Counter Strategy )

సాధారణ పరిస్థితుల్లో పోలీసుల విధులు శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల్ని దర్యాప్తు చేసి, నివారించడం. కొన్నేళ్ల క్రితం పోలీసు ట్రైనింగ్‌ను పరిశీలిస్తే, కేవలం లాఠీ డ్రిల్, 410 మస్కట్స్ ఫైరింగ్ చేయడం వంటి శిక్షణలు మాత్రమే ఉండేవి. ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు శిక్షణలో అయితే, రైఫిల్స్ ఉండి, అక్రమ సంఘాల్ని ఎలా చెదరగొట్టాలి అనే విషయాలను నేర్పించడం మాత్రమే వారి డ్రిల్‌లో భాగంగా ఉండేది. అయితే, 1980 తరువాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నక్సలైట్ల గ్రూపులు గెరిల్లా పోరాట విధానాన్ని అవలంభించడం వల్ల పోలీసులు కూడ తమ శిక్షణా పద్ధతుల్ని మార్చుకోవలసి వచ్చింది.

నక్సలైట్లకు అటవీ ప్రాంతం రక్షణ కవచం. అడవుల్లో ఉన్న వ్యక్తుల్ని వెదకడం ఎలా అనే ప్రశ్న వచ్చినపుడు, మ్యాప్ రీడింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్‌లాంటి విషయాల్లో నైపుణ్యం అవసరం. అలాగే అధునాతన ఆయుధాలు ఉపయోగించడంలో కూడ నైపుణ్యం అవసరం. దీనికనుగుణంగా పోలీసు శిక్షణలో మార్పులు తేబడ్డాయి. పోలీసు పాత్ర కేవలం Citizen in Uniform అయినా ఒక సెమీ మిలటరీ పాత్ర అని అతనికి అంటగట్టబడింది. మస్కట్స్ స్థానంలో ఎస్.ఎల్.ఆర్., ఎ.కె.47 లాంటి ఆయుధాలు వచ్చాయి. పోలీసు శాఖలో ఆయుధీకరణ అవసరం అయింది.

### నక్సలిజం సాంఘిక, ఆర్థిక సమస్యనా ?

కొంతవరకూ కావచ్చు. కాని దీని పరిష్కారం హింసా మార్గం కాదు. మన దేశం అభివృద్ధి చెందుతున్న దేశం. కాబట్టి ప్రజా సమస్యలు సహజంగానే అనేకం ఉంటాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడ నిరుద్యోగ సమస్య, పేదరికంలాంటి సమస్యలుంటాయి. ప్రజల సమస్యలన్నింటికి హింసే పరిష్కార మార్గం కాదు. ఈ విషయాన్ని మామూలుగా మేధావులు కూడ మరచిపోతుంటారు. దీనికి కారణం వామపక్ష పార్టీలు సాగించే నిరంతర ప్రచారం. వీరు నక్సలైట్ల హింసాకాండను ఒక సోషియో-ఎకనామిక్ ప్రాబ్లమ్ అంటే సాంఘిక , ఆర్థిక సమస్యగా చిత్రీకరిస్తూ ఉంటారు. ప్రభుత్వం ప్రజలందరికీ తిండి , బట్ట, గూడు సమకూర్చినపుడే ఈ సమస్య పరిష్కారమవుతుందని వీళ్లు వాదిస్తూ ఉంటారు. ప్రభుత్వం తనకు ఉన్న పరిమితమైన వనరులతో అనేక కార్యక్రమాలు చేపడుతున్న విషయాన్ని వీరు ప్రస్తావించరు. జనాభా అధికంగా ఉన్న మన దేశంలో నిరుద్యోగులు, పేదలు ఎప్పటికీ ఉండటం సహజం. వీరి సమస్యలకు హింస ఒక్కటే మార్గమని అనడం సరైన వాదన కాదు. ఇలాంటి వాదనను మిగతా దేశాల్లోని ప్రభుత్వాలు బలమైన చట్టాలతో అణచివేశాయి.

### పోలీసు వ్యూహం :

◆ పోలీసుబలగాలు గ్రామాల్లో ఎలాంటి దురుసు చర్యలకు పాల్పడినా, అది కోరిన ఫలితాన్ని ఇవ్వదు. టెర్రరిజం సమస్యను బాగా అధ్యయనం చేసిన పాల్ విల్కిన్ సన్ ఇలా అన్నాడు. -"The terrorists can make enormous propaganda capital out of violation of law by members of the Security Forces and use these as

additional justification for their own compaigns. Thus, they divert the public's gaze away from the violation of law and outrages stemming from their own tyrrany and attempt to portray the authorities as monstrous blood soaked opporessors.

తామే తప్పులు చేస్తూ, ప్రభుత్వాన్ని దోషిగా ఆరోపించడం తీవ్రవాద ఎత్తుగడలో ఒకటి. ఏదైన గిరిజన గ్రామంలో పోలీసులు ఎలాంటి దుడుకు చర్యలకు పాల్పడినా, పోలీసులు రాక్షసులని వాదించే నక్సలైట్ల వాదనకు బలం చేకూరుతుంది. ఆ విధానంతో ప్రభావితులయ్యే అమాయకులు, ప్రభుత్వ వ్యతిరేకులుగా మారే అవకాశం ఉంది. వారిపై పోలీసుల ఒత్తిడి పెరిగిన కొద్దీ వారు నక్సలైట్లకు దగ్గరగా చేరుతుంటారు. తమ ప్రాణాలకు హాని ఉన్నదని భావించే పరిస్థితుల్లో వారు అండర్ గ్రౌండ్‌కు వెళ్లడానికి కూడ జంకరు. కావున అనవసర దుడుకు చర్యలు విరమించాలి.

- నక్సలిజం అజ్ఞాత దళాల పటిష్టత పైననే ఆధారపడి ఉంటుంది. ఈ అజ్ఞాత దళాల సభ్యత్వం పెరగకుండా చర్యలు తీసుకోవడం పోలీసుల విధి. పోలీస చర్యల ద్వారా నక్సలైట్ల బలం పెరిగేటట్లు ఉంటే, అలాంటి చర్యల నుండి పోలీసులు విరమించుకోవాలి. ఉదాహరణకు, పోలీసుల వేధింపులవల్ల అజ్ఞాతంలోకి వెళ్లిన సభ్యుల సంఖ్య గణనీయంగా ఉంది. వారు ఇంకా మిలిటెంట్ దశలో ఉన్నప్పుడే వారి తల్లిదండ్రులతో మాట్లాడటం ద్వారా, సరైన కౌన్సిలింగ్ చేయడం ద్వారా వారు అజ్ఞాతంలోకి వెళ్లకుండా చూడవలసిన బాధ్యత పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం పైన ఉంది.

- **సామాజిక అవగాహన** : సామాన్యంగా తీవ్రవాదులు ఏదేని కొత్త గ్రామంలో ప్రవేశించేటపుడు ఆ గ్రామంలోని సాంఘిక , ఆర్థిక పరిస్థితుల్ని విశ్లేషించి రిపోర్టు వ్రాస్తారు. గ్రామంలో ఉన్న సమస్యలు, ఉదా:- మిగులు భూములు, దేవాలయ భూముల్ని ధనిక రైతులు అనుభవిస్తూ ఉండటం, తక్కువ కూలీలు ఇస్తూ ఉండటం, మొదలైనవి. దీని ద్వారా అక్కడ బలహీన వర్గాలకు దగ్గరై వారి సమస్యలకై పోరాడుతూ గ్రామంలో ఉనికిని సంపాదిస్తారు. అలాంటి సందర్భంలో పోలీసులు కూడ సామాజిక విశ్లేషణ చేయాలి. నక్సలైట్లకు స్థావరం దొరకడానికి కారణాలను విశ్లేషించి రెవిన్యూ అధికారుల ద్వారా ఆ సమస్యల్ని పరిష్కరించడానికి ప్రయత్నించాలి. కేవలం బలప్రయోగం నక్సలైట్లకు బలం చేకూరుస్తుంది.

- గ్రామాల్లో మిలిటెంట్ లేదా సానుభూతిపరుల వివరాల్ని సేకరించి, ప్రభుత్వంలోని సంబంధిత యంత్రాంగాల చేత వారికి ఆర్థిక సహాయం గాని, ఉద్యోగావకాశాలు కాని ఇప్పించవలసిన అవసరం ఉంది. వారికి సరైన కౌన్సిలింగ్ కూడ అవసరం.

- ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి స్వయం ఉపాధి కల్పనా పథకాల గురించి వారికి అవగాహన కల్పించడం చాల అవసరం.

- అవసరమైనంత మేరకే, బల ప్రయోగం అన్న విధానాన్ని పోలీసులు అనుసరించాలి.

- నక్సలైట్ల హింసాకాండకు సంబంధించిన కేసుల్లో కూడ చట్టం అనుమతించిన మేరకే చర్య తీసుకొని, మిలిటెంట్ దళాల సభ్యులపై సామాజికపరంగా ఒత్తిడి తేవడం చాల అవసరం. వారి హింసాకాండను గ్రామస్థులు గర్హించేటట్లుగా చేయాలి.

- ఇన్‌ఫార్మెంట్ వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేసుకోవాలి.

- గ్రామాల్లో మైత్రీ సంఘాల్ని ఏర్పాటు చేసి, లొంగిపోయిన తీవ్రవాదులతోనూ, తీవ్రవాదుల బాధితులతోనూ సభలు

నిర్వహించి ప్రజల్లో అవగాహన తేవాలి.

◆ తీవ్రవాద చర్యల వల్ల ఎంత ప్రజాధనం నష్టమవుతున్నదో ప్రజలకు సరిగా వివరించాలి. తీవ్రవాదులు ఒక భవనాన్ని గాని, ఏదైన సామగ్రిని కాని పేల్చివేస్తే, ఆ ఒక్క దానినే నష్టం కింద లెక్కించకూడదు, దాని వల్ల ఆ ప్రాంతంలో జరగవలసిన మిగతా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడతాయి. కొత్తగా ఎవరూ పరిశ్రమలు నెలకొల్పడానికి గాని, పెట్టుబడులు పెట్టడానికి గాని ముందుకు రారు. విస్తారమైన ప్రకృతి వనరులున్న తెలంగాణాలో ఎలాంటి పారిశ్రామికాభివృద్ధి లేకపోవడానికి నక్సలిజం ఒక ముఖ్యమైన కారణం.

◆ నక్సలైట్ల హింసా చర్యలను ఎదుర్కోవడానికి పెద్దఎత్తున పోలీసు బలగాల్ని ఏర్పాటు చేయడం కూడ ప్రజలపై భారం మోపినట్లే. పోలీసుల జీతభత్యాలు, ప్రజలు చెల్లించే పన్నుల ద్వారానే వస్తాయి. కావున నక్సలైట్ల హింస పరోక్షంగా ప్రజలపై భారం మోపడమే అవుతుంది.

◆ పోలీసు శాఖలోని ప్రత్యేక దళాలు ఎంతటి మారుమూల ప్రాంతంలో అయినా కూంబింగ్ మరియు దాడులు నిర్వహించడానికి సామర్థ్యం కలిగి ఉండాలి. ఇందుకు గెరిల్లా పోరాట విధానాలపై సరైన శిక్షణ కలిగి ఉండాలి.

◆ పోలీసు శాఖపై జరిగే దాడులు, ప్రజల్లో తీవ్ర భయాందోళనల్ని, అభద్రతా భావాన్ని కలుగ చేస్తాయి. కావున పోలీసు కార్యాలయాల్లోనే గాక, విధి నిర్వహణలో గ్రామాలకు వెళ్లినపుడు కూడ పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

◆ **ప్రజలతో మైత్రి :-** సామాన్య ప్రజలతో సామాన్యంగా ప్రవర్తిస్తూ , మామూలు కేసుల్లో మామూలు చట్టాల్ని అమలుపరుస్తూ, ఉగ్రవాదులపై గెరిల్లా విధానం అవలంబిస్తూ టెర్రరిస్టు చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత పోలీసులది. తీవ్రవాద ప్రాబల్యం ఉన్న ప్రాంతంలో మామూలు పోలీసింగ్, అనగా బీట్ నిర్వాహణలు, గ్రామ సందర్శనలు లాంటివి సన్నగిల్లడంతో తీవ్రవాద దళాలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి రావచ్చు.పోలీసు ఠాణాలను కోట గోడల్లాగా చేయడం అవసరమే అయినా పోలీసులకు ప్రజలకు దూరం పెరగకుండా చూడాలి. సామాన్య పౌరుడు నిర్భయంగా స్టేషన్‌కు రాగల్గి ఉండాలి.

◆ **ప్రజల్లో , మీడియాలో అవగాహన కల్గించడం :-** తీవ్రవాదులు ఊహించే మార్క్సిస్ట్ లెనినిస్ట్ రాజ్యం ఎట్టి పరిస్థితుల్లో రాదు. ముప్పై ఏళ్లుగా పోరాటం చేస్తున్నా వారు హింసను విస్తరించగలిగారే గాని ప్రజల ఆమోదాన్ని పొందలేకపోయారు. వెనుకబడిన ప్రాంతాలు, అడవీ ప్రాంతాలలో సంచరించడం వల్ల చట్టాన్ని తప్పించుకొని తిరగడం తప్ప ప్రజల సానుభూతి లేదు. కావున నక్సలైటు ఎత్తుగడలు, విధానాలు, ప్రజలకు సరిగా తెలియజేయగల్గి ఉండాలి.

# టెర్రరిజం - చట్టం
## ( Law on Terrorism )

దేశంలో ఏ చట్టాన్ని రూపొందిచినా, అది రాజ్యాంగ విలువలకు లోబడి ఉండాలి. రాజ్యాంగంలో ప్రజలకు ఇవ్వబడిన స్వేచ్ఛా స్వాంతంత్ర్యాలు మొదలైన విలువల్ని ఏ మాత్రం అధిగమించకుండా ఉండాలి. దేశభద్రతకు సంబంధించిన విషయాల్లో మాత్రం ప్రజలపై కొన్ని నిర్బంధాలను విధించడానికి రాజ్యాంగం ఒప్పుకుంటుంది.

సిద్ధాంతం ప్రకారం హింస :

ఉగ్రవాదం దేశ భద్రతకు సంబంధించిన సమస్య. ఉగ్రవాదులు ఒక సంఘటిత గ్రూపుగా ఏర్పడి మార్క్సిస్ట్ లెనినిస్ట్ సిద్ధాంతం అనే ముసుగుతో హింసాకాండకు పాల్పడటంతో, అది కూడ ఒక రాజకీయ పార్టీ అని భ్రమించే సానుభూతిపరులున్నారు. ఉగ్రవాదులు సంఘటిత గ్రూపుగా లేకుండా, వ్యక్తిగత కారణాల వల్ల హింసకు పాల్పడినట్లయితే, వారి పట్ల ప్రజల్లో సానుభూతి ఉండదు. తాము చేసే హింస ఒక సిద్ధాంతబద్ధమైనదనీ, వర్గ శత్రువులను దండిచడానికో లేదా ప్రజా కంటకులను ఏరివేయడానికో చేస్తున్నామని వీరు వాదించడంతో ఆ వాదనతో చాలమంది ఆకర్షితులవుతారు. "హత్య" అనే పదానికి బదులు వీరు "ప్రజాదండన" అంటారు. అండర్‌గ్రౌండ్ దళాలు హత్యచేస్తే, "ఫలానా ప్రజా ద్రోహి ప్రజల చేతిలో హతం" అని కరపత్రాలు వేస్తూ ఉంటారు. సిద్ధాంతపరమైన హింసకు, వ్యక్తిగతపరమైన హింసకు మధ్య చట్టం ఏలాంటి తేడా చూపదు. రెండిటిని సమానంగా చూస్తుంది. సిద్ధాంత ప్రకారం హత్య చేసినా, వ్యక్తిగత కక్షతో హత్య చేసినా, నేరం, నేరంగానే చూడబడుతుంది.

సాక్ష్యం :

ఉగ్రవాద హింసలో ప్రత్యేకత ఏమిటి ? సాధారణ నేరాల్లో బాధితుల వైపు నుండి సాక్ష్యం సహజంగానే వస్తుంది. ఒక వ్యక్తి మరొక వ్యక్తిపై దాడి చేసినపుడు, అక్కడ ఉన్న సాక్షులు కోర్టులులో నిర్భయంగా సాక్ష్యం చెపుతారు. ముఠా కక్షలు ఉన్న ప్రాంతాల్లో అయితే, సాక్ష్యం లేని సందర్భాల్లో కూడ ఎఫ్.ఐ.ఆర్.దశలోనే ప్రత్యక్ష సాక్ష్యాన్ని సృష్టించి, తమ ఎదుటి పార్టీ వారందరిని ముద్దాయిలుగా పేర్కొంటారు. తీవ్రవాద హింస ఇందుకు పూర్తి విరుద్ధం. ఒక వ్యక్తిని ప్రజాకంటకుడిగానో, వర్గ శత్రువుగానో ముద్ర వేసి, అతన్ని గ్రామం మధ్యకు తీసుకొని వెళ్లి చిత్రహింసలు పెట్టి, చంపిన సందర్భాల్లో గ్రామ ప్రజలందరూ సాక్షులే. అయినా, వీరిలో ఒక్కరు కూడ కోర్టులో సాక్ష్యం ఇవ్వడానికి సిద్ధంగా ఉండరు. సాక్ష్యం చెపితే తమకూ అలాంటి గతే పడుతుందనే భయం. ఉగ్రవాద హింసలో కీలకమైన అంశం భయం. అందువల్ల సాధారణ న్యాయ సూత్రాలు ఉగ్రవాద హింసను అరికట్టడానికి పనిచేయలేవు.

ఇతర దేశాల ఉదాహరణ గమనిస్తే, బ్రిటన్, అమెరికా, జర్మనీ లాంటి ప్రజాస్వామ్య దేశాలు ప్రజాస్వామ్య విలువలకు ఎంత ప్రాధాన్యతనిస్తాయో, దేశ భద్రతకు కూడ అంతే ప్రాధాన్యతనిస్తాయి. అక్కడి మేధావి వర్గంలో తీవ్రవాదం గుర్చి

ఎలాంటి సందిగ్ధత ఉండదు. 1974 లో బర్మింగ్‌హామ్‌లో ఒక బాంబు పేలుడు సంఘటన జరిగిన రెండు నెలలకే బ్రిటిష్ ప్రభుత్వం Prevention of Terrorism Act అనే చట్టాన్ని తీసుకుని వచ్చింది. అప్పటి నుండి ఈ చట్టం యొక్క కాలపరిమితి పొడిగించబడుతూనే ఉంది. అమెరికాలో అరవై దశకం నుండి టెర్రరిస్టు నిరోధక చట్టాలున్నాయి. 1996 లో ఓక్లాహోమా నగరంలో జరిగిన బాంబు పేలుడు సంఘటన తరువాత, Compulsory Death Penalty Act అనే పేరిట ఒక పటిష్టమైన చట్టాన్ని తయారుచేశారు. జర్మనీ దేశంలో ప్రభుత్వ అనుమతి లేకుండా టెర్రరిస్టు గ్రూపులకు సంబంధించిన ఎలాంటి వార్తల్ని ప్రచురించడానికి కూడ వీల్లేదు. సెప్టెంబరు 11, 2001 తరువాత అమెరికా ప్రభుత్వం ప్రజలపై, పర్యాటకులపై మరిన్ని నిబంధనలు విధించింది. టెర్రరిస్టు చర్యలకు తీవ్రమైన శిక్షల్ని కూడ విధించింది.

మన దేశంలో వివిధ రకాలైన ఉగ్రవాద కార్యకలాపాలున్నాయని ఇదివరకే మనం తెలుసుకున్నాం. ఈశాన్య రాష్ట్రాల్లో వేర్పాటు వాద చర్యలు, కాశ్మీర్‌లోని వేర్పాటువాద చర్య, మత ఛాందస వాదచర్యలు, చాల కాలం పాటు దేశాన్ని పట్టి పీడించిన ఖలిస్థాన్ ఉద్యమం, వామపక్ష తీవ్రవాద కార్యకలాపాలు, ఇలా అన్ని రకాల ఉగ్రవాద చర్యలు మన దేశంలో ఉన్నాయి. తీవ్రవాదాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ఎలాంటి చట్టాన్ని రూపొందిచడానికి ప్రయత్నించినా, వామపక్ష మేధావి వర్గాలు వాటిని వ్యతిరేకిస్తూ వచ్చాయి. ప్రచార మాధ్యమాల్లో చాల వరకు వామపక్ష సానుభూతిపరులు ఉండటం వల్లనూ, విద్యావంతులైన వారికి కూడ టెర్రరిజం నిజస్వరూపం గురించి తెలియకపోవడం వల్లనూ, తీవ్రవాద నిరోధక చట్టాలకు మేధావి వర్గం నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతూ వచ్చింది. అయినా, Terrorist and Disruptive Activities Prevention Act (TADA) అనే చట్టాన్ని 1985వ సంవత్సరంలో చేయబడింది. అది కూడ ఒక దేశ ప్రధాన మంత్రిని కోల్పోయిన తరువాతనే.

పోలీసు ఎదురుగా ముద్దాయి చెప్పే ఎలాంటి ఒప్పుకోలు (Confession) అయినా కోర్టులో సాక్ష్యంగా స్వీకరించబడదు అని తెలుసుకున్నాం. తీవ్రవాద హింసలో సాక్ష్య సేకరణ అసాధ్యం కావున, పోలీసు అధికారి ఎదురుగా చెప్పిన ఒప్పుకోలును సాక్ష్యంగా స్వీకరించడానికి అనుమతి ఇవ్వబడింది. జిల్లా ఎస్.పి. స్థాయి అధికారి స్వయంగా రికార్డు చేసిన సాక్ష్యానికి కోర్టులో విలువ ఇవ్వబడింది. పై "టాడా" చట్టాన్ని కూడ అనేక రాష్ట్రాలు వ్యతిరేకించడంతో, దానిని రిపీల్ చేయవలసి వచ్చింది. దాని స్థానే కొత్తగా Prevention of Terrorism Act (POTA) అనే చట్టాన్ని అమల్లోకి తీసుకొని రావడం జరిగింది.

### టాడాలో గుర్తించిన లొసుగుల్ని సవరించి POTA తయారు చేయబడింది.

- ఉగ్రవాద సంస్థగా గుర్తింపబడిన (ప్రభుత్వంచే నిషేధింపబడిన) సంస్థపై మాత్రమే చర్య తీసుకోవాలి (దుర్వినియోగం చేయడానికి వీలు లేదు).
- ఉగ్రవాద సంస్థలో సభ్యుడిగా ఉండటం నేరం
- ఉగ్రవాద సంస్థ కొరకు డబ్బులు వసూలు చేయడం నేరం
- ఉగ్రవాదికి రక్షణ ఇవ్వడం , మరే విధంగానైనా సహకరించడం నేరం.
- SP ర్యాంక్ అధికారికి ఉగ్రవాదం ద్వారా సంపాదించిన సొమ్మును స్వాధీనపరుచుకోవడానికి అధికారం ఉంది. (DGP గారి పర్మిషన్‌తో)

- స్పెషల్ కోర్టుల ద్వారా విచారణ జరుగుతుంది.

- SP ర్యాంక్ అధికారి ఎదుట నిందితుడు నేరాన్ని ఒప్పుకుంటే (confession) అది కోర్టులో (admissible) అంగీకార్యం అవుతుంది.

- ఈ చట్టం క్రింద నమోదైన కేసుల్ని DSP ర్యాంక్ అధికారి దర్యాప్తు చేయాలి.

- ఈ చట్టం క్రింద Peoples War మరియు దాని అనుబంధ సంస్థలు నిషేధింపబడినాయి.

- మతఛాందస ఉగ్రవాద సంస్థలైన లష్కర్ - ఎ - తొయబా, దీన్‌దార్ అంజుమన్, సిమి మొదలగు సంస్థలు కూడ నిషేధింపబడ్డాయి.

## మానవ హక్కుల ఉల్లంఘన :-

మానవ హక్కుల కమీషన్ ఏర్పాటు గురించి ఇదివరలో తెలుసుకున్నాం. 1993 లో భారత ప్రభుత్వం Protection of Human Rights Act అనే చట్టం ద్వారా జాతీయ మానవ హక్కుల కమీషన్ ఏర్పాటు చేసింది. ఈ కమీషన్ ఈ క్రింది విషయాల్లో జోక్యం చేసుకోవచ్చు.

- మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు వచ్చినా , దానిపై స్వంతంగా విచారణ చేపట్టవచ్చు. అలాంటి ఫిర్యాదు ఇదివరకే ఏదైన కోర్టులో ఉన్నా , దానిని తన పరిధిలోకి తీసుకొని విచారించవచ్చు.
- జైలు కాని, పోలీసు స్టేషన్‌గాని మరే ఏ స్థలాన్ని అయినా తనిఖీ చేసి, మానవ హక్కుల ఉల్లంఘనను నివారించవచ్చు.

- రాజ్యాంగంలో పొందుపరచబడిన మానవ హక్కుల్ని పరిరక్షిస్తూ, రాష్ట్రాలు వాటిని సరిగా అమలు చేస్తున్నాయా అన్న విషయం గమనించవచ్చు.

- మానవ హక్కులు ఎందుకు ఉల్లంఘించబడుతున్నాయి అనే విషయాన్ని కూడ గమనించి, దానికి తగిన చర్యలు తీసుకోవచ్చు.

ఇలా అనేక అధికారాలు మానవ హక్కుల కమీషన్‌కు ఉన్నాయి. అనేక సార్లు సీనియర్ పోలీసు అధికారుల్ని పిలిపించి, విచారించిన సంఘటనలున్నాయి. చట్టం ప్రకారం పాలన నడపడమే (Rule of Law) మానవ హక్కుల కమీషన్ యొక్క ఉద్దేశ్యం. చట్టాన్ని అమలుపరిచే పోలీసుల్ని నిర్వీర్యం చేయడం ఈ కమీషన్ ఉద్దేశ్యం కాదు. అయినప్పటికీ, ఉగ్రవాద గ్రూపులకు చెందిన అనుబంధ సంస్థలైన పౌర హక్కుల సంఘం మొదలైనవి ఈ కమీషన్ వల్ల ఒక వైపు లాభం పొందుతూనే, మరో వైపు పోలీసులు చేసిన ప్రతి పనిని కూడ ఖండిస్తూ, మానవ హక్కుల ఉల్లంఘనగా చిత్రించి, కోర్టుల్లో వ్యాజ్యాలు వేస్తుంటాయి. ఇది ఉగ్రవాదుల వ్యూహంలో భాగం.

ఎంతటి తీవ్రవాద పరిస్థితిని ఎదుర్కోనేటప్పుడైనా, మానవ హక్కుల్ని గౌరవించడం పోలీసుల విధి. మానవ హక్కుల ఉల్లంఘన పోలీసులకు ఏ విధంగానూ తోడ్పడదు. చట్టం చేయవలసిన పనిని తామే భుజాలపై వేసుకుంటే, అది చట్ట విరుద్ధ చర్యగా పరిగణింపబడుతుంది.

# నక్సలిజం - సంఘం

## ( Naxalism & Society )

### ఉగ్రవాద హింస వల్ల సాంఘిక నష్టం :

వామపక్ష ఉగ్రవాదం వల్ల ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఈ క్రింది నష్టాలు చూడవచ్చు :

- ఏటా వంద మందికిపైగా ఇన్ఫార్మర్ల పేరుతోనో, వర్గ శత్రువుల పేరుతోనో హతం అవుతున్నారు. వీరి ఆకస్మిక మృతి వల్ల సంపాదించే వ్యక్తులు చనిపోవడంతో వారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోవడం, తద్వారా సమాజానికి అపార నష్టం కల్గుతున్నది.

- ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం :- ఏటా కోట్లాది రూపాయిల విలువ చేసే ప్రభుత్వ భవనాలు, ఆర్‌టిసి బస్సులు, టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు, రైల్వే స్టేషన్లు , ఇతర ప్రభుత్వ సామగ్రి నక్సల్స్ యొక్క దహనకాండకు గురి అవుతున్నాయి.

- అటవీ ప్రాంతంలో అభివృద్ధి జరగడం లేదు. అపారమైన ప్రకృతి వనరులున్న తెలంగాణ ప్రాంతంలో ఏ పారిశ్రామిక వేత్త కూడ పరిశ్రమలను స్థాపించేందుకు ముందుకు రావడం లేదు. నక్సల్స్ పీడిత ప్రాంతం కావడం వల్ల ఆ ప్రాంతంలో నక్సల్స్ సానుభూతిపరులు, కార్మిక నాయకులు కలిసి యాజమాన్యాలను భయభ్రాంతులను చేయడం వల్ల ఎటువంటి పెట్టుబడిదారు కూడ ఆ ప్రాంతానికి రావడానికి జంకుతాడు.

- నక్సల్స్ పీడిత ప్రాంతంలో ఉన్న వాణిజ్య సంస్థలు కూడ బలవంతపు చందాలు ఇవ్వవలసి వస్తున్నది. ఛేంబర్ ఆఫ్ కామర్స్ మొదలగు వాణిజ్య సంస్థలవారిని నేరుగా బెదిరించడం వల్ల నక్సల్స్ గ్రూపులు ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయిలను పార్టీ నిధుల పేరిట వసూలు చేస్తున్నాయి. దీని వల్ల వాణిజ్య అభివృద్ధి కూడ కుంటుపడుతుంది. ఇదివరకే ఉన్న వాణిజ్యవేత్తలు ఎలాంటి కొత్త " ఎంటర్‌ప్రైజెస్ " ను ప్రమోట్ చేసేందుకు ఇష్టపడరు.

- ఉగ్రవాదులు ఒక ప్రాంతంలో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నప్పుడు వారిపై చర్య తీసుకోవడానికై ప్రత్యేక బలగాల్ని ఏర్పాటు చేయవలసి వస్తుంది. అలాగే ఉగ్రవాదులు పోలీసు స్టేషన్‌పై దాడి చేసినపుడు స్టేషన్ రక్షణ మొదలగు అంశాలపై అదనపు బలగాల్ని నియమించవలసి వస్తుంది. మన రాష్ట్రంలో ఈ అదనపు బలగాల సంఖ్య దాదాపు 10 బెటాలియన్ల వరకు ఉంది. ఈ అదనపు బలగాల ఖర్చు అంతా ట్యాక్స్‌పేయర్ అనగా పన్నులు చెల్లించే పౌరుడు భరించవలసి వస్తుంది.

- ప్రముఖుల భద్రతకై అదనపు బలగాల్ని నియమించవలసి వస్తుంది. దీని వల్ల కూడ కోట్లాది రూపాయిల ఖర్చు ప్రజలపై భారం పడుతుంది.

- నక్సల్స్ పీడిత ప్రాంతాల్లో మామూలు భూస్వాములు కూడ తమ భూముల్ని దున్నుకొని, చట్టబద్ధంగా అనుభవించడానికి వీల్లేని పరిస్థితులున్నాయి. పది ఎకరాలున్న వ్యక్తిని కూడ భూస్వామి అనే పేరిట హింసించడంతో అతను భూముల్ని వదిలి, దగ్గర ఉన్న పట్టణాలకు వలస పోవడం జరుగుతున్నది. దురాక్రమణదారులను పోలీసులు

నిరోధిస్తారు కావున, వేలాది ఎకరాల భూములు బీడు భూములుగా గ్రామాల్లో పడి ఉన్నాయి.

◆ కష్టపడి సంపాదించడమే వీరి దృష్టిలో సామాజిక నేరం. కావున ప్రజల్లో కష్టపడాలి అనే భావమే నశిస్తున్నది. సృజనాశక్తి నశించడం వల్ల అభివృద్ధి జరగడానికే వీలుండదు.

## నక్సలిజం కొనసాగడానికి కారణాలు :-

◆ మనది ప్రజాస్వామ్య విధానం కావడం వల్ల అన్ని రకాల ఆందోళనలు, సిద్ధాంతాలకు చోటు ఉంటుంది. ఆందోళనల్లో హింస ఉన్నప్పటికీ, ఆ హింసను రాజ్యాంగం అనుమతించిన చట్ట ప్రకారం ఎదుర్కోవాలి. కాని రాజ్యాంగ విరుద్ధంగా ఎదుర్కోవడానికి వీల్లేదు. ప్రజాస్వామ్యం లేని దేశాల్లో అయితే ఎలాంటి సంఘ వ్యతిరేక కార్యక్రమాన్ని అయినా అణచివేస్తారు.

◆ నక్సలిజం కు ప్రజల సానుభూతి లేనప్పటికీ మారుమూల ప్రాంతాల వెనుకబడిన తనాన్ని ఆసరాగా చేసుకుని, ప్రభుత్వాన్ని దోషిగా చూపిస్తూ, అమాయక పేద ప్రజల్ని మభ్యపెట్టడం ద్వారా పార్టీ తన శ్రేణుల్ని బలపరచుకుంటూ ఉంది.

◆ గెరిల్లా ఎత్తుగడలు అవలంబించడం, అన్ని ప్రాంతాల్లో పోలీసులకు గెరిల్లా విధానాల పట్ల అవగాహన లేకపోవడం.

◆ అడవిని రక్షణ కవచంగా వాడుకోవడం.

◆ మందుపాతరలు మొదలగు పద్ధతులతో పోలీసుల కదలికల్ని తగ్గించడం.

◆ ప్రభుత్వ యంత్రాంగం మారుమూల ప్రాంతాల్లోకి చొచ్చుకొని ఉండకపోవడం, ప్రభుత్వ విధానాల గురించి వారికి చెప్పే వారు ఎవరూ లేకపోవడం.

◆ ప్రజల్లో చైతన్యం లేకపోవడం, కొద్ది మంది సాయుధ దళాల్ని చూసి, గ్రామమంతా బెదిరిపోవడం.

◆ నక్సలిజంకు వ్యతిరేకంగా రాజకీయ ఉద్యమాలు లేకపోవడం. ఉదాహరణకు పశ్చిమ బెంగాల్‌లో నక్సలిజం ఉద్యమాన్ని అణచివేయడానికి సిపిఐ (ఎం) కార్యకర్తలు ప్రముఖ పాత్ర వహించారు. అలాంటి కార్యక్రమం ఏ రాజకీయ పార్టీ నిర్వహించడం లేదు.

◆ చట్టం యొక్క బలహీనత . ఉగ్రవాదులకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పే వారు లేనందున చట్టం ఉండి కూడ నిష్ప్రయోజనం అవుతున్నది. అందువల్ల నేర, న్యాయ వ్యవస్థలు తమ పనిని చేయలేకపోతున్నాయి.

◆ మేధావి వర్గం ఉగ్రవాదాన్ని సరిగా అవగాహన చేసుకోకపోవడం, దానిని సరిగా ఖండించకపోవడం.

◆ సామాన్యంగా ప్రభుత్వ విధానాలపై ఉన్న అసంతృప్తి వల్ల మేధావులు, మధ్య తరగతి కుంటుంబాల వారు కూడ నక్సలిజం పట్ల సానుభూతి చూపకపోయినా, దానిని ఉపేక్షించే పరిస్థితి ఉండటం.

◆ పోలీసులు దీర్ఘకాలిక వ్యూహం ఆలోచించకపోవడం, పోలీసుల తప్పిదాల ద్వారా పార్టీ శ్రేణులు పెరిగిపోవడం.

◆ ఉగ్రవాదులకు ఆర్థిక లాభాలుండటం. పార్టీ శ్రేణుల్లో ఉన్న వారు వ్యాపారస్థులు , కాంట్రాక్టర్లు మొదలగు వారిని బెదిరించి , పెద్ద మొత్తాల్లో డబ్బులు వసూలు చేసుకోగల్గడం.

ఉగ్రవాద హింసకు నైతిక పునాది లేదని ఇదివరకే తెలుసుకున్నాం. అభివృద్ధి చెందుతున్న ఏ దేశంలో అయినా సమస్యలుంటాయని కూడ తెలుసుకున్నాం . సమస్యల్ని పరిష్కరించడానికి పోరాట మార్గం ఒక్కటే సాధనమని చెప్తున్న తీవ్రవాదుల వాదనను మేధావి వర్గం ఖండించనంతవరకు , ప్రజలకు దీని పట్ల సరైన అవగాహన కలుగదు. తమ సిద్ధాంతాలకనుగుణంగా సమాజంలో మార్పులు తేవడానికి శాంతియుత మార్గాల ద్వారా మాత్రమే సాధ్యమని నక్సలైట్లు గ్రహించాలి.

**నక్సలిజం - మీడియా :-** పోలీసులు మీడియాను ఎలా ఉపయోగించుకోవాలని భావిస్తారో, నక్సల్స్ కూడ మీడియాను అలాగే ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తారు. మీడియా పోలీసు శాఖకు ఎంత న్యూస్ వాల్యూ ఇస్తుందో, నక్సలైట్ల గ్రూపుల చర్యలకు కూడ అంతే న్యూస్ వాల్యూ ఇస్తుంది.

సగటు మనిషి సమస్యల గురించి చర్చించడమే మీడియా ప్రధాన ఉద్దేశ్యం . కావున నక్సల్ సిద్ధాంతం వారికి చాలమటుకు ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ప్రజల కొరకు నక్సల్స్ పోరాటాలు సాగిస్తున్నారని మీడియాలో కొంత మంది భ్రమించవచ్చు. ఇందుకు తోడు నక్సల్స్ సానుభూతిపరులు కూడ కొన్ని కొన్ని పత్రికల్లో చొరబడి ఉండటం కూడ కొంతవరకు కారణం. నక్సల్స్ పట్ల మీడియా అవగాహన ఈ క్రింది అంశాలపై ఆధారపడి ఉంటుంది.

- మీడియా, పోలీసుల్ని గాని, నక్సల్స్‌ను గాని సపోర్టు చేయకుండా ఆబ్జెక్టివ్‌గా అనగా తటస్థంగా ఉండాలని అనుకోవడం. ప్రజల్లో విశ్వసనీయత (credibility) ఉండాలంటే ఇదే మార్గమని నమ్మడం.
- ఎలాంటి న్యూస్ వ్రాస్తే ,మంచి సర్క్యులేషన్ ఉండగలదో అన్న వాణిజ్య దృక్పథం.
- నక్సల్స్ గురించి స్వేచ్ఛగా వ్రాయడం వల్ల పత్రికా స్వేచ్ఛను నిరూపించుకోవడం.
- వివిధ పత్రికల మధ్య పోటీ తత్త్వం. ఇతరులు వ్రాయని విషయం మనం వ్రాయడం ద్వారా సర్క్యులేషన్ పెంచుకోవడం.

పై కారణాల వల్ల మీడియా , నక్సలైట్ల కార్యకలాపాలకు తగినంత ప్రచారం కలుగచేస్తున్నది. ప్రచారం నక్సల్స్ ఉద్యమానికి ఆక్సిజన్‌లాంటిది. (Publicity is oxygen for the terrorists - Margaret Thatcher - మాజీ బ్రిటిష్ ప్రధాని )

ఉగ్రవాద హింస కేవలం ఒక వ్యక్తిపై టార్గెట్ చేయబడింది కాదని ప్రారంభంలో తెలుసుకున్నాం. ఉగ్రవాద హింసలో ఒక వ్యక్తి హింసింపబడినప్పటికీ, చుట్టు ఉన్న వేలాది మంది భయభ్రాంతులవుతారు. చుట్టూ ఉన్న ప్రజల్ని అలా భయభ్రాంతుల్ని చేయడమే ఉగ్రవాద హింస యొక్క ముఖ్యోద్దేశ్యం." Terrorism involves a criminal act that is often symbolic in nature and affects an audience beyond the immediate victim " అని ఉగ్రవాద నిర్వచనంలో చెప్పారు. టెర్రరిజం అన్నది సమాజం అనే స్టేజ్‌పై ప్రజలే ప్రేక్షకులుగా గల ఒక నాటక రంగం అని కూడ అన్నారు.కావున టెర్రరిజానికి ప్రచారం కల్గిస్తున్న మీడియా అతి ముఖ్య పాత్ర పోషిస్తుంది.

# మానవ హక్కులు అంటే ఏమిటి ?
## ( What are Human Rights )

### పరిచయం :

మనిషిని మనిషిగా చూడటం సంస్కారం ఉన్న వారి లక్షణము. మనిషిని హీనంగా చూడటం, దౌర్జన్యం చేయడం, హింసంచడం, కించపరిచేటట్లు మాట్లాడటం, చెడు సంస్కారానికీ, అనాగరికతకూ చిహ్నం.

మనిషి పేదవాడైనా, ధనికుడైనా, ఏ కులం వాడైనా, ఏ జాతివాడైనా, ఏ దేశంలో పుట్టినా, ఆత్మగౌరవంతో, తలెత్తుకొని బ్రతికే హక్కు ఉంది. అట్టి వ్యక్తిపై బలవంతంగా దౌర్జన్యం చేయడం, కించపరచడం, మొదలైనవి అతనికున్న హక్కును ఉల్లంఘించినట్లు అవుతుంది. మానవహక్కుల ఉల్లంఘన అంటే ఇదే.

### మానవ హక్కుల ఉల్లంఘనకు ఉదాహరణలు -

1 చరిత్రలో అనేక యుద్ధాలు జరిగాయి. యుద్ధాలలో ఓడిపోయిన వాళ్లను బందీలుగా తీసుకొని వారిని చిత్రహింసలు పెట్టడం చాలా చోట్ల కన్పిస్తుంది. ఇది ఒక ఉల్లంఘన.

2 విజేతలైన వారు ఓడిపోయిన రాజ్యంలో ప్రజల యొక్క ఆస్తులు; ధనం కొల్లగొట్టడం, స్త్రీలను మానభంగం చేయడం. మనదేశం కూడ అనేక దండయాత్రలకు గురి అయింది. చరిత్రపుటల్లో ఎన్నో ఉదాహరణలు కనిపిస్తాయి. అందుకే శ్రీశ్రీ 'నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం' అన్నాడు.

3 బ్రిటిష్‌వారు భారతదేశంలో శిస్తు వసూలుకై ప్రవేశ పెట్టిన జమీందారీ విధానంలో 'దొరలు' 'బలహీనులు' అనే రెండు వర్గాలు ఏర్పడినాయి. దొరలు బలవంతంగా శిస్తు వసూలు చేసి రైతుల్ని పీడించడం జరిగింది. ఇది కూడ మానవ హక్కుల ఉల్లంఘన.

4 నేరం చేసిన వారిని దండించడం ప్రభుత్వం యొక్క హక్కు. కాని చట్టబద్ధంగానే దండించాలి. అలా కాకుండా నేరస్తుని గాని, అనుమానితుని గాని చట్ట విరుద్ధంగా బంధించడం, శారీరక హింసకు గురిచేయడం, మానవ హక్కుల ఉల్లంఘన.

5 మనదేశంలో అనేక ప్రాంతాల్లో ఉన్న వివిధ వర్గాల తీవ్రవాదులు (terrorists) ప్రజలను హింసించడం, అంగవైకల్యం చేయడం, చంపడం, లాంటి నేరాలు చేస్తున్నారు. ప్రజలందరి సమక్షంలో చేసిన నేరాలలో కూడ సాక్ష్యం లభించదు. ఈ నేరాలు కూడ మానవ హక్కుల ఉల్లంఘనలే.

### మన స్వేచ్ఛ ఇతరుల స్వేచ్ఛ

స్వేచ్ఛ అంటే స్వంత ఇచ్ఛ ప్రకారం ఉండడం. అయితే మన ప్రవర్తన వలన ఎదుటి వారికి ఏ విధమైన యిబ్బంది కలగకుండా ఉండటం ముఖ్యం A.G.Gardner అనే ఇంగ్లీషు రచయిత "On Walking With A Stick" అనే

వ్యాసంలో ఒక పెద్దమనిసి గురించి వ్రాశాడు.

ఒకతను నాకు స్వేచ్ఛ ఉందికదా అని బజారులో చేతికర్ర ఊపుకుంటూ వెళుతుంటాడు. అతని వెనుకే మరో వ్యక్తి నడుస్తుంటాడు. ముందు నడిచే వ్యక్తి కర్ర, ప్రతీ సారీ తన ముక్కుకు తగిలే ప్రమాదం ఉంది. అదే మన పెద్దమనిషి చెప్పాడు. అయినా అతను వినలేదు. అందువల్ల వెనక వ్యక్తి ఇలా అన్నాడు. 'Sir, your leberty ends where my nose begins' అని. ఎదుటి వారికి ఇబ్బంది కలుగనంతవరకే మన స్వేచ్ఛ.


## మానవహక్కులు - పోలీసు,

ఒక డాక్టర్ వ్యవహారం అంతా రోగులతో, ఇంజనీర్ ప్రపంచం యంత్రాలతో ఎలాసాగుతుందో, అలాగే పోలీసుల ప్రపంచం కేవలం మనుష్యులతో, మనుష్యుల మధ్య సాగుతుంది. పోలీసుల వ్యవహారమంతా మనుష్యులతోనే కావున ఈ మనుష్యులతో వ్యవహరించడంలో కొన్ని పొరపాట్లు రావచ్చు. మానవహక్కుల్ని కాలరాచే ప్రమాదం పోలీసులకు ఎక్కువగా ఉంటుంది. అలా చేయకుండా వ్యవహరించడం మన వృత్తి నైపుణ్యానికి నిదర్శనం.

సమాజము నుండే నేరస్థులు తయారవుతారు. నేరస్థుడు నేరము చేయగానే అతనిని పోలీసులు చట్టపరిధిలో నిర్బంధములోనికి తీసుకొంటారు. అప్పటినుండి మనవహక్కుల పాత్ర మొదలవుతుంది. మన రాజ్యాంగము ప్రకారము అధికరణలు 20,21,22 నేరస్థునికి ఉన్నటువంటి హక్కులు. వీటి ప్రకారమే నేరస్థునితో జాగ్రత్తగా దర్యాప్తు సమయములో ప్రవర్తించాలి. అనగా అతనికి ఉన్న మానవ హక్కులను ఉల్లంఘించకుండా చట్టప్రకారము చర్య తీసుకోవాలి.

నేర న్యాయ వ్యవస్థ (Criminal Justice system) యొక్క ముఖ్య ఉద్దేశ్యము నేరస్థుడిని సంస్కరించి, అతని సేవలను సమాజమునకు ఉపయోగపడేలా చెయ్యటము. కేవలం దండించడమే కాదు.

సమాజము నుండి నేరస్థుడు మళ్ళీ సమాజంలో వెళ్ళే చక్రం ఇలా చూపవచ్చు.




నేర న్యాయ వ్యవస్థలో పోలీసులు నేరస్థులను అనుమానితులను పోలీసు స్టేషన్‌కి తీసుకురావడము వారిని శారీరకముగా మానసికముగా వత్తిడి చెయ్యడము జరుగుతుంది.

నేరస్థుని పై ఏ విధమైన దురుద్దేశ్యము లేనప్పటికీ కేసును పరిష్కరించాలనీ బాధితునకు న్యాయం చెయ్యాలనే ఉద్దేశం ప్రబలంగా ఉంటుంది. నైపుణ్యము లేని పోలీసు అధికారులు దర్యాప్తు సమయములో

“దేవుని కన్నా దెబ్బే గురువు” అనే పద్ధతిని అవలంబించి అనుమానితున్ని మానసికముగా, శారీరకముగా హింసించడం వలన అతను నేరమును అంగీకరిస్తాడు. దీని వలన సమాజానికి, బాధితునకు న్యాయం జరుగవచ్చు. కాని పోలీసులకు హాని జరుగుతుంది. ఈ పని చట్టప్రకారము నేరము. మనము మంచి ఉద్దేశ్యముతో ఎదుటి వ్యక్తి యొక్క మానవ హక్కులను ఉల్లంఘించుట వలన చట్టము దృష్టిలోను, సమాజము దృష్టిలోను మనము నేరస్థులుగా పరిగణింపబడతాం. సమాజ శ్రేయస్సు కొరకు చట్టం పరిధిని దాటి వెళ్లడం నేరం.

"Going beyond the law in order to enforce the law is a Crime" దీన్నే చట్టాన్ని మన చేతిలో తీసుకోవడం అంటారు. ఇది నేరం.

చట్టాలు ప్రజల అవసరాలను, అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని తయారు చేస్తారు. అనగా ఆ చట్టాలు తయారుచేసే వారికి చట్టాలు అమలు పరచడంలో ఉన్న కష్టనష్టాలు తెలియకపోవచ్చు. పోలీసులు ఈ చట్టాలను అమలు పరిచినపుడు అనేక రకములైన యిబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. నేరస్థున్ని విచారించడానికి కేవలం 24 గంటల సమయమే చట్ట సమ్మతం. నేరస్థున్ని ఎలాంటి వత్తిడికీ గురిచేయకూడదు.

నేరస్థులను కోర్టులో నిందితునిగా నిలబెట్టే బాధ్యత పోలీసు ఒక్కరిదే కాదు. సమాజముది కూడా. కాబట్టి ఈ విషయములో ప్రజల సహకారము పొంది నేరస్థులను కోర్టులో నిలబెట్టే లాగ చూడాలి. అంటే ప్రజలకు నేరస్థుని వలన సమాజమునకు ఎంత హాని జరిగినది అనే విషయము వారికి తెలియచెప్పాలి. ఉన్నచట్టంతో బాధితుడికి న్యాయం జరగదు అని భావిస్తే అలాంటి చట్టంలో మార్పులు తేవడానికి ప్రజల్లో అవగాహన తేవాలి కాని , చట్టాన్ని అతిక్రమించకూడదు.

# మానవ హక్కుల చట్టాలు - నేపథ్యం
## ( Laws on Human Rights - Background )

మానవ హక్కుల్లో ముఖ్యమైన అంశం మనిషి యొక్క ఆత్మగౌరవం. మానవ హక్కులు అన్న పదాన్ని ఈ విధంగా నిర్వచించవచ్చు. "Whatever adds to the dignity and free existence of human beings should be regarded as human right ". Hand Book of International,Humanitarian Law by David Roberts and Subramanian. మనిషి ఆత్మగౌరవాన్ని పెంచే ఏ విషయం అయినా మానవ హక్కుగా పరిగణించాలని దీని అర్థం.

అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటన (Universal Declaration of Human Rights), 1948 డిసెంబరులో ఐక్యరాజ్య సమితిచే తీర్మానింపబడింది. దీని వెనుక ముఖ్య కారణం రెండవ ప్రపంచ యుద్ధంలో యుద్ధఖైదీల పట్ల ఇరు వర్గాల వారు అమానుషంగా ప్రవర్తించడం. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో వేలాది సైనికులు యుద్ధ ఖైదీలుగా ఉన్నప్పుడు, వారిని శత్రు సైన్యాలు విచక్షణారహితంగా హింసించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. నాగరికపు ప్రపంచలో ఇలా జరగడం సరికాదని, మానవతావాదులు తీవ్రంగా విమర్శించారు. ఆ సందర్భంలో మానవ హక్కుల గురించి విశేషమైన చర్చ జరిగింది.యుద్ధ సమయాల్లోనూ, మామూలు సమయాల్లోనూ ప్రభుత్వాలు ప్రజల పట్ల ప్రవర్తించవలసిన తీరును గూర్చి గమనించడానికీ, సరైన ఆదేశాలు ఇవ్వడానికీ, ఐక్యరాజ్యసమితికి సంబంధించిన ఒక కమీషన్ ఉండాలని భావించి, United Nations Human Rights Commission అనే సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సందర్భంలో యు.ఎన్.ఓ. ఈ విధంగా తీర్మానించింది. "ఐక్యరాజ్య సమితి సభ్యులైన మేము, వ్యక్తి యొక్క , మానవ హక్కులు, వ్యక్తి గౌరవాన్ని గౌరవిస్తామని , స్త్రీ పురుష బేధం లేకుండా, ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ అందరికీ సమాన హక్కులు కల్పిస్తామనీ తీర్మానిస్తున్నాం". ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో సమానత్వాన్ని కాపాడుతూ, జాతి,మత,లింగ,భాషా భేదాలు లేకుండా అందరి హక్కుల్ని పరిరక్షించాలని కూడ తీర్మానించడమయింది.

### మానవ హక్కుల్లో ముఖ్యమైన అంశాలు ఇవి :

1. Freedom from arbitrary arrest and imprisonment: ఇష్టానుసారం అరెస్టు, ఖైదీగా ఉంచడం నుండి రక్షణ.
2. Torture : హింస నుండి రక్షణ;
3. Unfair trail : అక్రమ న్యాయ నిర్ణయం నుండి రక్షణ;
4. Cruel and unusual punishment : అతి తీవ్ర దండన నుండిరక్షణ;
5. Right to vote,
6. Right to shelter,

7. Right to health care
8. Right to education
9. Right to freedom of thought and speech
10. Right to assembly
11. Right to religion
12. Freedom of Press
13. Right to movement
14. Right to participation to Governement

మన దేశంలో హ్యూమన్ రైట్స్ యాక్ట్ 1993 అనే పేరిట మానవ హక్కుల చట్టాన్ని రూపొందించడం జరిగింది. ఇందులో ఈ క్రింది నిర్వచనం ఇవ్వబడింది.

"Human rights are the rights relating to liberty, equality and dignity of the individual guaranteed by the Indian Constitution as embodied in the Fundamental Rights and International convenants" వ్యక్తి స్వేచ్ఛ, సమానత్వం, వ్యక్తి గౌరవం అన్న అంశాలపై భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, అంతర్జాతీయ తీర్మానాలు నిర్ణయించిన హక్కులు మానవ హక్కులు అని నిర్వచించబడింది. వీటిని మూడు వర్గాలుగా విభజించవచ్చును.

| Civil and Political Rights<br>పౌర,రాజకీయ హక్కులు | Economic, Social and Cultural Rights<br>ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక హక్కులు | Group Rights<br>వర్గ,జాతికి సంబంధించిన హక్కులు |
|---|---|---|

**పౌర, రాజకీయ హక్కులు :-** జీవించే హక్కు, స్వేచ్ఛ, ప్రాణానికి రక్షణ (Security of human person) న్యాయం యొక్క అందుబాటు, మతపరమైన స్వేచ్ఛ, ఆర్థిక స్వాతంత్ర్యం, సంచరించే స్వేచ్ఛ (freedom of movement) మొదలైనవి ఈ కోవలోకి వస్తాయి.

**ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులు :-** పనిచేసే హక్కు, ట్రేడ్ యూనియన్ల ఏర్పాటుకు హక్కు, జీవన ప్రమాణాలు సరిగా ఉండటానికి హక్కు, ఆరోగ్యం గురించి హక్కు, విద్యా హక్కు మొదలైనవి ఈ కోవలోకి వస్తాయి.

**వర్గ, జాతికి సంబంధించిన హక్కులు :-** సమాజంలో ఏదైన వర్గం ఇతర వర్గాల చేత పీడింపబడకుండా కాపాడటం, ఒక కులం వారుగాని , ఒక జాతి వారు గాని మరొక జాతిచే అణగదొక్కబడటం మొదలైనవి. మైనార్టీ వర్గానికి రక్షణ కల్పించబడటం కూడ ఈ కోవ క్రిందకే వస్తుంది.

# మానవ హక్కులు - భారత రాజ్యాంగం
## ( Human Rights - Indian Constitution )

**భారత రాజ్యాంగములోని ప్రాథమిక హక్కులు ఆదేశక సూత్రాలు-ప్రపంచ మానవ హక్కుల ప్రకటనతో పోలిక . రెండింటిలోను ఒకే విధమైన స్ఫూర్తి కనిపిస్తుంది**

| అధికరణ నెం | మానవహక్కుల ప్రకటన | అధికరణ నెం | భారత రాజ్యాంగములోని ప్రాథమిక హక్కులు ఆదేశక సూత్రాలు |
|---|---|---|---|
| 1 | మానవులు అందరూ స్వేచ్ఛతో పుడతారు.హక్కులలోను,మాన మర్యాదలలోను అందరూ సమానులే | 14 | ప్రభుత్వం సమాన రక్షణను చట్టం ముందు సమానతను ఏ పౌరునికీ నిరాకరించరాదు. |
| 2 | జాతి,మతం,లింగం,భాష, ప్రాంతం,దేశం,దేశీయత, ఆస్తి,జన్మ,హోదా,వంటి తేడాలేవి లేకుండా అందరికీ ఈ ప్రకటనలోని హక్కులు, స్వేచ్ఛలు లభిస్తాయి. | 15 | ఏ పౌరుడిని జాతి, మతం,కులం,తెగ లింగం,ప్రాంతం,ఆధారంగా వివక్షకు గురి చేయకూడదు. |
| 3 | ప్రతి వ్యక్తి జీవించే హక్కు, తనను రక్షించుకునే హక్కు ఉంది | 21 | శాసనం నిర్దేశించే విధానం ద్వారా తప్ప వ్యక్తి జీవన హక్కును, వ్యక్తిగత స్వేచ్ఛను హరించడానికి వీల్లేదు. |
| 4 | ఎవరినీ బానిసలుగా బంధించకూడదు, అన్ని రకాల బానిసత్వం, బానిసల వ్యాపారం నిషేధించాలి. | 23 | మనుష్యుల విక్రయం, వెట్టిచాకిరి వంటి బలవంతపు చాకిరీ చెల్లదు. ఈ నియమం ఉల్లంఘన చట్ట ప్రకారము శిక్షించతగిన నేరం. |
| 5 | హింస, క్రూరప్రవర్తన గాని, అమానుషమైన మానమర్యాదలు లేని ప్రవర్తన నిషేధింపబడినది. | 21 | సుప్రీంకోర్టు వివిధ సందర్భాల్లో ఈ విషయమై సూచనలిచ్చియున్నది. |

| అధికరణ నెం | మానవహక్కుల ప్రకటన | అధికరణ నెం | భారత రాజ్యాంగములోని ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాలు |
|---|---|---|---|
| 7 | శాసనం ముందు అందరూ సమానమే. అందరూ శాసనాల ద్వారా రక్షణను ఏ వివక్ష లేకుండా పొందడానికి అర్హులు. | 14. | సమానత్వం. |
| 8 | రాజ్యాంగం, శాసనం ఇచ్చిన హక్కులను భంగపరిచే చర్యలకు పరిష్కారాల కోసం కోర్టు ద్వారా కోరే హక్కులు అందరికీ ఉంది. | 32 | (ఎ) హక్కులను సాధించుకోవడానికి సుప్రీంకోర్టును కోరే హక్కు గ్యారంటీగా ఉంది.<br>(బి) సుప్రీం కోర్టు ఏ హక్కును అయినా అమలు చేయడానికి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తుంది. |
| 9 | ఏ వ్యక్తినీ విచక్షణ లేని అరెస్టు, నిర్బంధానికి గురి చేయకూడదు. | 22 | 1. అరెస్టు అయిన వ్యక్తికి అరెస్టు గురించి చెప్పాలి, కారణాలు చెప్పాలి. చెప్పకుండా నిర్బంధించకూడదు. అతను వాదించుకొనుటకు అతని యిష్టం వచ్చిన న్యాయవాదిని పెట్టుకొనే హక్కు గురించి చెప్పాలి.<br>2. అరెస్టు కాబడిన వ్యక్తిని దగ్గరలో ఉన్న మేజిస్ట్రేట్ ముందు 24 గంటలలోపు హాజరు పరచాలి. ప్రయాణ కాలము కాక, 24 గంటల కన్నా ఎక్కువ నిర్బంధించవలసి వస్తే మేజిస్ట్రేట్ అనుమతి పొందాలి. |
| 10 | బహిరంగ విచారణ మరియు స్వచ్ఛమైన న్యాయ విచారణ | 39(ఎ) | ఆర్థిక కారణాల వల్ల ,ఇతర కారణాల వలన గాని న్యాయవిచారణలో అన్యాయం జరుగకుండ ఉచిత న్యాయ సలహాను ఏర్పాటు చేయడమైనది. |
| | | 304 | ఏ కోర్టులో అయితే న్యాయ విచారణ జరుగుతున్నదో అక్కడ ముద్దాయి తరుపున వాదించుటకు న్యాయవాది లేకపోతే అతనికి సరైన ఆర్థిక స్థోమత లేదు అని చెప్పితే , అతని |

| | | | |
|---|---|---|---|
| | | | తరుపున వాదించుటకు న్యాయవాదిని కోర్టు ఏర్పాటు చేస్తుంది. |
| | | 303 | ముద్దాయి తనకి నచ్చిన న్యాయవాదిని తన తరుపున వాదించడానికి ఏర్పాటు చేసుకోవచ్చును. |
| | | 327 | ఎంక్వయిరి లేదా న్యాయవిచారణ జరుపుచున్న కోర్టులోనికి ప్రజలు అందరూ వెళ్లి చూడవచ్చును మరియు వినవచ్చును. దీనిని బహిరంగ న్యాయస్థానము అంటారు. |
| 11 | నేరము రుజువు అయ్యేంత వరకు ముద్దాయిని అమాయకుడుగా పరిగణించాలి. | 20 | (1) అమలులో లేని చట్టాల ద్వారా ఏ వ్యక్తినీ శిక్షించకూడదు. నేరము చేసినపుడు చట్టములో ఉన్న శిక్ష కన్నా ఎక్కువ శిక్ష వెయ్యరాదు. |
| 13 | (i) స్వేచ్ఛగా పర్యటించి, నివసించే హక్కు<br>(ii) ఎక్కడైనా జీవించి స్వదేశానికి తిరిగి రావచ్చును. | 19 | (డి) దేశ పరిధిలో స్వేచ్ఛగా పర్యటించి, నివసించే హక్కు ప్రతి వ్యక్తికీ ఉన్నది.<br>(ఇ) ఎక్కడైనా ఉండవచ్చును మరియు స్థిర నివాసము భారతదేశములో ఏర్పాటు చేసుకొనవచ్చును.<br>పాస్‌పోర్టు చట్టములోని రూల్స్ పరిధిలో. |
| 14 | తన యిష్టము వచ్చిన మతమును అనుసరించు హక్కు కలదు. | 25 | ఎవరి అంతరాత్మ చెప్పినట్లు వారు నడుచుకోవచ్చునని, ఎవరి ఇష్టము వచ్చిన మతాన్ని వాళ్లు అవలంబించి ప్రచారము చేసుకోవచ్చునని చెప్పే హక్కు |
| 15 | (i) జాతీయతను తెల్పే హక్కు<br>(ii) జాతీయతను మార్చుకొనే హక్కు | 5,9,10 | పౌరసత్వము హక్కు |
| 16 | వివాహము మరియు కుటుంబము. | | అయా మతం వారికి అమలు అయ్యేలాగున చట్టాలు చేయబడినవి. |

| | | | |
|---|---|---|---|
| 17 | ఆస్తి హక్కు | 300 (ఎ) | ఆస్తి హక్కు ప్రాథమిక హక్కు కాదు. వ్యక్తి ఆస్తి చట్ట ప్రకారము తప్ప హరింపబడకూడదు. |
| 18 | భావస్వేచ్ఛ, అభిప్రాయాల్ని వ్యక్తం చేయడంలో స్వేచ్ఛ. | 25(i) | భావస్వేచ్ఛ , అభిప్రాయాల్ని వ్యక్తం చేసే స్వేచ్ఛ. |
| 19 | సమాచారం పొందుటకు హక్కు, భావవ్యక్తీకరణ | | 19(ఎ) భావవ్యక్తీకరణ |
| 20 | శాంతియుతముగా సమావేశములను మరియు సంఘములను ఏర్పరుచుకొనవచ్చును. | 19(బి) | భారతీయ పౌరులు అందరూ సమావేశములను శాంతియుతముగా ఏర్పాటు చేసుకొనవచ్చును (ఏ విధమైన అయుధములు లేకుండ.) |
| 21 | (i) ప్రజాస్వామ్యం | 19(సి) | సంఘములను లేదా యూనియన్స్‌ను ఏర్పాటు చేసుకొనవచ్చును. |
| | | 325 | పార్లమెంటు ఎన్నికలకు గాని లేదా రాష్ట్ర శాసన సభలకు గాని ప్రతి నియోజక వర్గమునకు సాధారణ ఎన్నికల జాబితా ఉంటుంది. ఏ వ్యక్తిని కూడ మతము,జాతి,కులము,ఆడ లేక మగ అనే అంశాలపై ఓటరుగా అనర్హుడు అని అనరాదు. |
| | (ii) ప్రభుత్వోద్యోగాలు (public services) | 16(I) | ప్రతి పౌరునకు ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగము పొందుటకు సమాన అవకాశములు కలవు. |
| | | 16(2) | ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగములకు మతము, జాతి,కులము,ఆడ,లేదా మగ వేరే కారణము,పుట్టిన ప్రాంతము, నివాసము లాంటి కారణాలవల్ల నిరాకరించరాదు. |
| 23 | (i) Right to Work (ఉద్యోగ హక్కు) | 41 | ప్రభుత్వం తన ఆర్థిక స్తోమత , అభివృద్ధి వనరులకు లోబడి పౌరులందరికీ ఉపాధి హక్కు, విద్యా హక్కు నిరుద్యోగులు, వృద్ధులు , రోగులు, వికలాంగులైతే |

| | | | |
|---|---|---|---|
| | | | ప్రభుత్వ సహాయం పొందే హక్కు లభింప చేయడానికి కృషి చేయాలి. |
| | (ii) సమానమైన వేతన హక్కు | 39 | ప్రభుత్వం తప్పని సరిగా వేతనముల విషయములో ఒక సిద్ధాంతాన్ని ఏర్పాటు చేసుకొని పౌరులకు అడ,మగ భేదం లేకుండ సమానమైన జీవన భృతి కలిగించే హక్కును ఏర్పాటు చేయుట. |
| | (iii) (Human dignity) వ్యక్తి గౌరవాన్ని దృష్టిలో ఉంచుకొని వేతన నిర్ణయం | 43 | కార్మికులందరికీ తగిన శాసనాల ద్వారా లేదా అర్థిక వ్యవస్థీకరణ ద్వారా పని,జీవన యోగ్యమయిన జీతం, సరైన పని వాతావరణం, గౌరవప్రదమయిన జీవన ప్రమాణాలు , విరామాలను, సాంఘిక సాంస్కృతిక అవకాశాలను పూర్తిగా వినియోగించే స్వేచ్ఛ కల్పించాలి. ఇవన్ని ఆర్థిక న్యాయం అందించే సమసమాజ సిద్ధాంత లక్ష్యాలు . |
| | (iv) యూనియన్‌లో చేరే హక్కు | 19(1) (సి) | లో చెప్పబడింది. |
| 24 | సరి అయిన విరామము, సరైన పని గంటలు | 43 | లో చెప్పబడింది. |
| 25 | (i) నిర్దిష్టమైన జీవన ప్రమాణములు,మంచి ఆరోగ్యము మరియు మంచిగా ఉండేలాగ చూచే హక్కు. | 47 | పౌష్టికాహారం లభించటానికి ప్రజల జీవన ప్రమాణాలు పెరగడానికి, ప్రజారోగ్య అభివృద్ధికి ప్రభుత్వము కృషి చేయాలని సూచిస్తున్నది. |
| | (ii) మాతృత్వం, బాల్యం | 39(ఎఫ్) | ప్రభుత్వం పిల్లలకు అన్ని అవకాశములను కలుగ చేయాలి. వారు ఆరోగ్యకరమైన వాతావరణంలో పెరుగుతూ ఏ విధమైన బాధలకు గురికాకుండా రక్షణ కల్పించాలి. |

| | | | |
|---|---|---|---|
| | | 42 | ప్రభుత్వం తప్పని సరిగా పని చేసే పరిస్థితులు మరియు ప్రసూతికి సంబంధించి మంచి పరిస్థితులు తయారు చేయాలి. |
| 26 | విద్యాపరమైన హక్కు | 45 | ప్రభుత్వం తప్పనిసరిగా రాజ్యాంగము అమలులోనికి వచ్చిన 10సం,,లు నుండి ఉచిత నిర్బంధ విద్య ప్రతి పిల్లవానికి 14 సం,,లకు వచ్చే వరకు ఏర్పాటు చేయాలి. |
| 27 | స్వేచ్ఛగా సాంస్కృతిక జీవనములో పాల్గొనుట | 51(ఎ)(ఎఫ్) | విలువైన గొప్ప సాంప్రదాయములను మరియు మన యొక్క ఉమ్మడి సంస్కృతిని (Composite Culture) పరిరక్షించుట. |
| 29 | పౌరుల విధులు | 51(ఎ) | రాజ్యాంగాన్ని , జాతీయపతాకాన్ని, మన జాతీయ స్వాతంత్రోద్యమాన్ని ఉత్తేజపరచిన ఉదాత్త ఉత్తమ అదర్శాలను కాపాడటం పౌరుల విధి. భారతదేశ సమగ్రతను సార్వభౌమత్వాన్ని సంరక్షించాలి. దేశ రక్షణకు కంకణం కట్టుకోవాలి. అవసరము అయినపుడు జాతీయ సేవలో పాల్గొనాలి. భారత పౌరుల మధ్య సౌభ్రాతృత్వ భావాలు పెంపొందించాలి.భారత జాతి సమిష్టి లేక ఉమ్మడి సంస్కృతిని పరిరక్షించాలి. స్త్రీల గౌరవ ప్రతిపత్తిని భంగం కలిగించే చర్యలను నిరసించి నిరోధించాలి, సహజ వాతావరణాన్ని పరిసరాలను పరిశుభ్రంగా, వాటిని పరిరక్షించాలి. భూతదయ చూపించాలి. శాస్త్రీయ విజ్ఞాన అభివృద్ధికి దోహదం చేయాలి. భూసంస్కరణల పట్ల ప్రోత్సాహ వైఖరి అవలంబించాలి. ప్రజల, ప్రభుత్వ ఆస్తి పాస్తులను కాపాడాలి. దౌర్జన్యాన్ని విడనాడాలి. వ్యక్తిగత సామాజిక వికాసానికి కృషి చేయాలి. వాతావరణ సమతౌల్యతను కాపాడాలి. |

# కస్టడీలో మరణాలు
## ( CUSTODIAL DEATHS )

నేరస్థులను అరెస్టు చేయడం పోలీసుల విధి. అందులో భాగంగా ప్రతి రోజు చాలా మందిని పోలీసు విభాగం అరెస్టు చేస్తూ ఉంటుంది. మన రాష్ట్రంలో ఒక సంవత్సరంలో దాదాపు 3 లక్షలకు పైగా వ్యక్తులు అరెస్టు కాబడుతున్నారు.

అరెస్టు చేసిన సమయం నుండి కోర్టులో హాజరుపరిచే వరకు నిందితుని జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత పోలీసులది. ఈ మధ్య కాలంలో అతన్ని ఇంటరాగేట్ చేయడం, కావలసిన సమాచారాన్ని రాబట్టడం చేయాలి. సమాచారాన్ని రాబట్టడానికి పోలీసులు శారీరకమైన ఒత్తిడిని తీసుకొనిరావడం కొన్ని సందర్భాల్లో జరుగుతుంటుంది.అలాంటప్పుడు, కస్టడీలో ఉన్న వ్యక్తి అవమానంగా భావించి, ఏదో ఒక విధంగా ఆత్మహత్య చేసుకోవడం లేదా పోలీసులు కొట్టిన దెబ్బలకే మరణించడం జరుగుతుంది. మన రాష్ట్రంలో సగటున 15 కస్టడీ మరణాలు ప్రతి సంవత్సరం జరుగుతుంటాయి.

కస్టడీ మరణం అనేది పోలీసుల వైఫల్యానికి చిహ్నం. దీని వల్ల పోలీసు యంత్రాంగంతో పాటు ప్రభుత్వం కూడా ఇరకాటంలో పడుతుంది. పోలీసులు క్రూరులు అనో, రాక్షసులు అనో చిత్రించే వారు ఉత్సాహంగా పోలీసుల్ని విమర్శిస్తారు. కావున, కస్టోడియల్ మరణాలు ఎలా జరుగుతాయి, వాటిని ఎలా నివారించాలి అనే విషయంపై విశ్లేషణ చేయడం అవసరం.

కస్టడీలో మృతులైన వారి సామాజిక నేపథ్యం (బ్యాక్ గ్రౌండ్) పరిశీలిస్తే, వాళ్ళలో ఎక్కువ మంది పేదలు, చిల్లర నేరస్థులై ఉంటారు. అంతేగాని పెద్ద కుంభకోణాల్లో ఉన్న వాళ్ళో, హర్షద్ మొహతాలాంటి వాళ్ళో ఉండరు. వారందరూ చట్టం ఇస్తున్న హక్కుల్ని వినియోగించుకొని తమ చుట్టూ భద్రతా వలయాన్ని నిర్మించుకుంటారు. జైలులో కూడా మర్యాదలు పొందుతూనే ఉంటారు. కావున చస్తున్న వారు దాదాపు పేదవాళ్ళే. వీరు ముఖ్యంగా మొదటి నేరస్థులు (first offenders) లేదా పోలీసులు కేవలం అనుమానంపైనో పొరపాటునో తెచ్చిన వ్యక్తులై ఉంటారు.వీరిలో కొందరు వ్యక్తులు అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకొనే వాళ్ళు కూడా ఉంటారు.

కస్టడీ మరణం అన్నది పోలీసులకు ఒక పెద్ద శాంతి భద్రతల సమస్య. ఇది జరిగిన వెంటనే ప్రజలు గుంపులుగా పోలీసు స్టేషన్‌పైకి రావడం, దాడి చేయడం చాలా సందర్భాల్లో జరుగుతుంటుంది. పోలీసుల ప్రతిష్ట ఇదివరకే దిగజారి ఉంటే, ఇలాంటి సందర్భాల్లో స్టేషన్‌పైన దాడి తీవ్రతరంగా ఉంటుంది. స్థానిక పోలీసుల ప్రతిష్ట బాగున్న సందర్భాల్లో దాడి తీవ్రతరంగా ఉండకపోవచ్చు.

కస్టడీ మరణం జరిగిన వెంటనే ఈ క్రింది వ్యక్తులు రంగంలోకి దిగుతారు. (1) స్థానిక ప్రజా నాయకులు (2) ప్రతిపక్ష నాయకులు, ముఖ్యంగా వామపక్షాల వాళ్ళు, (3) సివిల్ లిబర్టీస్ ప్రముఖులు (4) పత్రిక, టి.వి.ల ప్రతినిధులు (5) మృతుల బంధువులు (6) అవకాశవాదులు, పోలీసు వ్యతిరేక శక్తులు.

సంఘటన జరిగిన వెంటనే ఎస్.హెచ్.ఓ. కొన్ని చర్యలు తీసుకుంటాడు;

1 సమాచారాన్ని వెంటనే పై అధికారులకు తెలియచేయడం,ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌కు తెలియపరచడం.

2 హాస్పిటల్‌కు మెమో వ్రాసి పంపడం;

3 సమస్య తీవ్రతను ఊహించి కావలసిన బలగాల్ని రప్పించుకోవడం;

4 వీడియోగ్రాఫర్లను సిద్ధంగా ఉంచుకోవడం;

5 మైత్రి సంఘాల వాళ్ళ సహకారం తీసుకోవడం.

## ఆత్మహత్యల రకాలు.

1 అంగ వస్త్రాలతో గాని, త్రాడుతోకాని ఉరివేసుకొని చనిపోవడం, విషం తీసుకొని మరణించడం, చాకుతో గాని, పగిలిపోయిన గాజు ముక్కలతో గాని నరుక్కొని మరణించడం;

2 ఎస్కార్టులో ఉన్నపుడు జీపు నుంచి దూకి గాని, రైలు క్రింద పడి కాని మరణించడం .

3 పోలీస్‌స్టేషన్ పై నుండి దూకి మరణించడం.

కొన్ని సందర్భాల్లో పోలీసులను బెదిరించడం కోసం కాల్చుకోవడం, పొడుచుకోవడం చేసి అది వికటిస్తే మరణించడం.

## సంఘటన తర్వాత ఏం చేయాలి?

**జనసమూహం;-** జన సమూహం పోలీసు స్టేషన్ పైకి వచ్చినపుడు, వారి పైన కేవలం దండ ప్రయోగం చేయాలనే పద్ధతి పరిస్థితి విషమింప చేయవచ్చు. కాబట్టి, పోలీసులకు మిత్రులుగా ఉండే వ్యక్తులను రంగంలోకి దించాలి. మైత్రీ సంఘాల సభ్యుల సహాయాన్ని తీసుకోవాలి. ఈ విషయంలో ఎస్.హెచ్.ఓ.తో పాటు, కానిస్టేబుళ్ల బాధ్యత కూడా ఉంటుంది.

ప్రజలతో కలిసి తిరిగే వ్యక్తి కానిస్టేబులే కాబట్టి, అతను తనకు అనుకూలురైన వ్యక్తుల సహాయంతో పరిస్థితిని విషమించకుండా కాపాడాలి.

ప్రజలందరికీ పోలీసులపై చెడు అపోహలు లేకుండా చూడటానికి వారికి సరైన సమాచారం ఇవ్వాలి. చాలా సందర్భాల్లో పోలీసులు కొట్టనప్పటికీ, లాకప్ మరణాలు సంభవిస్తూ ఉంటాయి. జరిగిన విషయాన్ని ప్రజలకు, ప్రజాప్రతినిధులకు సరిగా తెలియ చెప్పాలి. కొన్ని సందర్భాల్లో, ప్రజాప్రతినిధులే ప్రజల్ని సముదాయించి వెనక్కి పంపగలరు. సాధ్యమైనంత తొందరగా ఇంక్వెస్టు పూర్తి చేసి , శవాన్ని మార్చురీకి పంపించాలి. దీంతో కొంత వరకు ఉద్రిక్తత సడలుతుంది. ఆర్.డి.ఓ. రంగంలోకి వచ్చి, ఎంక్వయిరీ చేస్తున్నారని తెలిస్తే, ఉద్రిక్తత తగ్గుతుంది.

**శవపరీక్ష;-** లోకల్ మెడికల్ ఆఫీసర్ కాకుండా, ఫోరెన్సిక్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ద్వారా శవ పరీక్ష చేయిస్తే, అనుమానాలకు దారితీయదు. ఈ విషయం ప్రజలకు తెలిసేటట్లు చెప్పాలి. ఈ శవ పరీక్ష జరిగేటప్పుడు, వీడియోగ్రాఫ్ తీయడానికి కూడ ఎస్.హెచ్.ఓ. చర్యలు తీసుకుంటాడు.

**మీడియా;-** మీడియాకు సరైన సమాచారం ఇవ్వకపోతే, వారు మనల్ని అపార్థం చేసుకొని, తమకు తోచింది వ్రాసుకునే పరిస్థితి ఏర్పడవచ్చు. కాబట్టి బాధ్యత కల్గిన పోలీసు ఆఫీసర్ మీడియాకు సరైన సమాధానం ఇస్తాడు. పలు సందర్భాల్లో మీడియా వారు కానిస్టేబుళ్ళను గుచ్చి,గుచ్చి ప్రశ్నించడం ద్వారా విషయాన్ని తెలుసుకొనడానికి ప్రయత్నిస్తారు. ఇలాంటి సందర్భాల్లో కూడా కానిస్టేబుళ్ళు సరైన నిగ్రహం పాటించి, ఎస్.హెచ్.ఓ.తో మట్లాడిన తరువాతనే సమాచారాన్ని ఇవ్వాలి. మీడియా వాళ్ళపై ఎట్టి పరిస్థితుల్లోనూ దౌర్జన్యం చేయకూడదు. అలా చేయడం వల్ల పరిస్థితి మరింత విషమించవచ్చు. పత్రికల వాళ్ళు కక్ష కట్టి, ఉన్నది, లేనిది వ్రాసే అవకాశం ఉంది.

**బంధువులు;-** మృతుని సమీప బంధువులను, సరైన ఓదార్పు చేయడం అవసరం. ఇది చాలా జాగరూకతతో, నిగ్రహంతో చేయవలసిన పని. వారికి తప్పక న్యాయం జరుగుతుందనే నమ్మకం కల్గించాలి. ఆ కుటుంబానికి దగ్గరైన వ్యక్తుల ద్వారా గాని, పెద్ద మనుష్యుల ద్వారా గాని వారికి విశ్వాసం కల్గించేటట్లు చేయాలి. వారు నక్సలైట్ల గ్రూపులు,పౌర హక్కుల గ్రూపులు యొక్క ప్రభావంలోకి పోకుండా జాగ్రత్త పడాలి.

**పౌరహక్కుల సంఘాలు;-** చాలా ప్రదేశాల్లో పౌర హక్కుల సంఘాలు అనే పేరిట వామపక్ష తీవ్రవాద సంస్థల యొక్క అనుబంధ సంస్థలు పనిచేస్తున్నాయి. పోలీసులు ఏ చిన్న తప్పు చేసినా దానిని ఆసరాగా తీసుకొని శాంతి భద్రతల సమస్యను సృష్టించడం వీరి పని. వీరితో చాలా మర్యాదగా , జాగ్రత్తగా మెలుగుతూ వారికి సరైన సమాచారాన్ని అందిస్తూ ఉండాలి. వీరిపైన అతిగా ప్రవర్తించడం కూడా అనవసరం.

కస్టడీ మరణాల్లో దర్యాప్తు ఇరుగు పొరుగు డి.ఎస్.పి. ద్వారా జరుగుతుంది. స్థానిక పోలీసులు దర్యాప్తు అధికారికి సహాయం చేస్తారు.

**శవ ఊరేగింపు;-** కొన్ని సందర్భాల్లో మృతుని శవ ఊరేగింపుకై కొన్ని వర్గాల వాళ్ళు పట్టుబట్ట వచ్చు. ఉదాహరణకు మృతుడు ప్రతిపక్షాలకు చెందిన వ్యక్తో,లేక మైనార్టీ/ నక్సలైట్ల వర్గాలకు సంబంధించిన వ్యక్తో అయితే , వారు ఊరేగింపు తీయడానికి ప్రయత్నించవచ్చు. ఊరేగింపును అనుమతించాలా, వద్దా అనే విషయాన్ని పై అధికారులు నిర్ణయిస్తారు. ఊరేగింపు ద్వారా శాంతి భద్రతల సమస్య చెలరేగేటట్లు ఉంటే, ఊరేగింపులు అనుమతించరాదు. ఊరేగింపు ఉన్న సందర్భాల్లో కానిస్టేబుళ్ళు ప్రజల్లో తిరుగుతూ, సంఘ వ్యతిరేక శక్తుల్ని విచ్ఛినకర శక్తుల్ని జాగ్రత్తగా గమనిస్తూ, వారిని అదుపు చేయాలి.

## లాకప్ మరణాల్ని నివారించడం ఎలా ?

1 అరెస్టు చేసిన వ్యక్తిని జాగ్రత్తగా తనిఖీ చేయాలి. ఈ పనిని సామాన్యంగా కానిస్టేబులే చేస్తాడు. నిందితుని .జేబులో ఎలాంటి మారణాయుధాలు లేకుండా గమనించాలి.

2 ఉరి వేసుకొనడానికి అనుకూలమైన పొడవైన అంగ వస్త్రాలు మొదలైనవి లేకుండా చూడాలి.

3 లాకప్‌లో నిందితులు తప్ప , మరెలాంటి వస్తువు ఉంచకుండా చూడాలి.

4 తాడు, కిరోసిన్ బాటిల్స్ , గాజు పాత్రలు మొదలైనవి ఉండకూడదు.

5 నీళ్ళు ఇచ్చేటప్పుడు గాజు పాత్రల్లో ఇవ్వకూడదు. ప్లాస్టిక్ గ్లాసుల్లో గాని , స్టీల్ గ్లాసుల్లో గాని ఇవ్వాలి.

6 నిందితుని లాకప్ నుండి బయటకు తీసుకొని వచ్చినపుడు అతన్ని జాగ్రత్తగా గమనిస్తూ, అతనికి ఆత్మహత్యకు సహకరించే ఎలాంటి సాధనం దొరకకుండా చూడాలి.

7 బంధువులు కలిసినపుడు , వారి ద్వారా ఎలాంటి సాధనం అందకుండా చూడాలి.

8 నిందితుడు ఎస్కార్టులో ఉన్నపుడు ఎస్కార్టు కానిస్టేబుళ్ళు చాలా జాగ్రత్తగా ఉండాలి. నిందితుని ప్రతి చర్యనూ గమనించాలి. ఎలాంటి ఆయుధం దొరికినా దానితో పొడుచుకోవడమో, పొడవడమో జరుగవచ్చు.

9 నిందితుని భయభ్రాంతున్ని చేయడం, అవమానించడం లాంటివి చేయకూడదు. నిందితుని అవమానించడం ద్వారా అతను ఆత్మహత్యకు పాల్పడే అవకాశం ఉంది. ఇలాంటి తప్పులు మానవ సహజమే అని అతనికి మానసికంగా భరోసా ఉవ్వాలి.

10 వీలైనంత తొందరగా కోర్టులో హాజరుపరుస్తామని, అతనికి నమ్మకం కల్గించాలి.

11 ఉద్యోగం పోతుందని కాని , మరో విధంగా గాని బెదిరించకూడదు. అలా చేయడం వల్ల అతను మరింత దిగాలుపడి ఆత్మహత్యకు పాల్పడే అవకాశం ఉంది.

12 ఆస్తి తగాదాలు , వరకట్నం కేసులు మొదలైన వాటిలో చాలా మర్యాదస్తులును , వయోవృద్ధులను కూడా పొరపాటున అరెస్టు చేయు సందర్భాలు ఉంటాయి. వారు అవమానం భరించలేక ఆత్మహత్యకు పాల్పడవచ్చు. గుండె రోగంతో మరణించినా అది లాకప్ డెత్ గానే మారుతుంది.

13 మెదటిసారి అరెస్ట్ కాబడిన వ్యక్తి మనసత్వం చాలా సున్నితంగా ఉంటుంది. వారితో చాలా జాగ్రత్తగా మెలగాలి.

14 తాగుబోతు వ్యక్తులపై చిన్నగా చేయిచేసుకున్నా వారు మరణించే అవకాశం ఉంది. ఒక్కొక్కసారి డీ-హైడ్రేషన్ వల్ల ,తాగడం వల్ల వచ్చే మిగతా కారణాల వల్ల వాళ్ళు మరణించే అవకాశం ఉంటుంది.

15 గుండె జబ్బులున్న వ్యక్తులు కూడా ఉండవచ్చు . కాబట్టి నిందితుని వయస్సు, ఆరోగ్య పరిస్థితి గమనించి, అతన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. వయస్సు పైబడిన వ్యక్తులను లాకప్‌లో వేయకుండా ఉండటం క్షేమం. అవసరమైతే డాక్టర్ ద్వారా చెకప్ చేయించి, జనరల్ డైరీలో నమోదు చేయించడం మంచిది.

16 లాకప్ ఆత్మహత్యలు సామాన్యంగా రాత్రిపూట జరుగుతుంటాయి. కాబట్టి రాత్రుల్లో సెంట్రీ డ్యూటీలో ఉన్న వాళ్ళు చాలా జాగ్రత్తగా ఉండాలి.

ఇటీవల హైదరాబాద్ నగరంలో ఒక కొత్త ప్రయోగం చేపట్టారు. పోలీసు స్టేషన్ పరిధుల్లో లాకప్ గదుల్ని మూసివేసి, ఎ.సి.పి. (డి.ఎస్.పి. స్థాయి అధికారి) పర్యవేక్షణలో ఎ.సి.పి. కార్యాలయంలో లాకప్ గది ఏర్పాటు చేశారు. దీని వల్ల పోలీసు స్టేషన్‌కు, అరెస్టు చేసిన వ్యక్తితో ఏ మాత్రం సంబంధం ఉండదు. ఇంటరాగేషన్ సమయంలో మాత్రం ఎ.సి.పి. పర్మిషన్ తీసుకొని, అక్కడ కస్టడీ ఆఫీసర్ ఎదురుగా అతనిని విచారించి, మళ్లీ లాకప్‌లో పెట్టడం జరుగుతుంది. ఈ పద్ధతి బ్రిటన్ నుండి తీసుకొనబడింది.

కొన్ని నగరాల్లో లాకప్ గదుల్లో వీడియో కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా, సెంట్రీ ఎక్కడ ఉన్నా, అతనికి లాకప్‌లోని వ్యక్తులు ఏమి చేస్తున్నారు అనేది స్పష్టంగా కనబడుతుంది. వీడియో కెమెరాల యొక్క మానిటరింగ్ సెంట్రీ వద్ద ఏర్పాటు చేయబడి ఉంటుంది. ఎలాంటి అనుమానపు కదలికలు ఉన్నా, దానిని సెంట్రీ గమనించి, అలాంటి వ్యక్తులను అదుపు చేయవచ్చు.

# మానవ హక్కులు - కస్టడీలో హింస
## ( HUMAN RIGHTS - CUSTODIAL VIOLENCE )

### పోలీసులచే జరుగు మానవ హక్కుల ఉల్లంఘన :

పోలీసులు తమ దైనందిన విధుల్లో మనవ హక్కులను అతిక్రమిస్తున్నారని తరుచుగా ఫిర్యాదులు వస్తూ ఉంటాయి.

**(1) చట్ట వ్యతిరేక నిర్బంధాలు:** రిజిస్టరు చేయబడిన ఏదో ఒక కేసులో అరెస్టు మాత్రమే చట్టబద్ధం. రికార్డుపై లేకుండా వ్యక్తుల్ని లాకప్‌లో ఉంచటం చట్ట వ్యతిరేక నిర్బంధం. చట్టబద్ధంగా అరెస్టు చేయబడిన వ్యక్తిని కూడ 24 గంటలకు మించి లాకప్‌లో ఉంచడం అక్రమమైన నిర్బంధం.

**(2) కస్టడీలో హింస :** అనుమానితుడి చేత/నిందితుడి చేత కేసుకు సంబంధించిన విషయాల్ని రాబట్టడం కోసం, హింసను ఉపయోగించడం లాఠీలతో కొట్టడం, కరెంట్ షాక్‌లు ఇవ్వడం, వేలాడదీయడం, నిద్ర లేకుండా చేయడం లాంటి చర్యలన్నీ హింసగా పరిగణింపబడతాయి. దీనినే ఆంగ్లంలో థర్డ్ డిగ్రీ అని అంటారు.

**(3) కస్టడీలో మానభంగాలు :** అరెస్టు చేయబడిన మహిళలపై లైంగికపరమైన అత్యాచారాలు చేస్తున్నారనే ఆరోపణలు అప్పుడప్పుడు వస్తూ ఉంటాయి. ఇది గర్హించదగిన విషయం.

**(4) ఎన్‌కౌంటర్లు :** పోలీసులు ఆత్మరక్షణార్థం అప్పుడప్పుడు కాల్పులు జరపవలసి వస్తుంది. ఆత్మరక్షణ అనే సందర్భం లేకుండా కాల్పులు జరపడం, అరెస్టు చేసే అవకాశం ఉన్నా కాల్పులు జరిగినపుడు అది నేరమవుతుంది.

**(5) నిందితుల బంధువుల్ని , మిత్రుల్ని నిర్బందించడం :** కొన్ని సందర్భాల్లో నిందితులు పరారీలో ఉన్నప్పుడు, వారి ఆచూకీ తెలుసుకొనడానికి గాను వారి సమీప బంధువుల్ని, మిత్రుల్ని స్టేషన్‌లో నిర్బంధించడం జరుగుతుంది. ఒత్తిడి చేయడం జరుగుతుంది. నిందితుల్ని/అనుమానితుల్ని తెచ్చేటప్పుడు సమీప బంధువులకు సమాచారం అందించకపోవడం ఈ కోవకే వస్తుంది. బంధువులు తీవ్ర మనోవేదనకు గురవుతారు.

**(6) నిందితుల్ని మానసికంగా హింసించడం, లేదా బెదిరించడం.**

### కస్టడీలో హింసకు కారణాలు :

1 అజ్ఞానం. శాస్త్రీయంగా దర్యాప్తు చేసే నైపుణ్యం లేకపోవడం;

2 చోరీ కాబడిన సొత్తును ఎలాగైనా స్వాధీనం చేసుకోవాలనే పట్టుదల;

3 ముద్దాయి నుండి సహకారం లేకపోవడం. కరడు గట్టిన నేరస్థులు నోరు విప్పని పరిస్థితుల్లో పోలీసులు చేయగల్గింది ఏమీ లేదు. అలాంటి వారితో మాట్లాడేటప్పుడు పోలీసులు సహనం కోల్పోయి, హింసించడం జరగవచ్చు.

4 సొమ్ము స్వాధీనం గురించి ఫిర్యాది నుండి, సంఘం నుండి, మీడియా నుండి వచ్చే ఒత్తిడి, ముఖ్యమైన కేసుల్లో పోలీసులు వైఫల్యం చెందుతున్నారని విమర్శలు రావడంతో , పోలీసులు తమ సంయమనాన్ని కోల్పోయి, ముద్దాయిని హింసించే అవకాశం ఉంది.

5 ఉన్నతాధికారుల నుండి వచ్చే ఒత్తిడి, లేక ప్రజా ప్రతినిధుల నుండి వచ్చే ఒత్తిడి;

6 వ్యతిగత ఉత్సాహం. దర్యాప్తు అధికారి తాను కేసుల్ని సమర్థవంతంగా పరిష్కరించాననే పేరు తెచ్చుకోవడానికి చేయవచ్చు.

7 దర్యాప్తు అధికారి యొక్క వ్యక్తిగత బలహీనతలు . అంటే అవనీతికి పాల్పడటమో , లేక ఒక పార్టీతో లాలూచీ పడి, మరొక పార్టీని హింసించడమో జరగవచ్చు.

## నిందితుని యొక్క హక్కులు :

మన న్యాయ వ్యవస్థలో కొన్ని మూల సూత్రాలున్నాయి.

కోర్టులో నేర నిర్ధారణ జరిగే వరకు, నిందితుడైన వ్యక్తిని అమాయకుడిగానే చట్టం పరిగణిస్తుంది. పోలీసులు కూడా అలాగే పరిగణించాలి.

నిందితుడి నేరాన్ని నిరూపించే భారం (Burden of Proof) పోలీసులపై ఉంది.

పోలీసులు లేక ప్రాసిక్యూషన్ నేరాన్ని అనుమానాలకు అతీతంగా, అంటే ఎలాంటి అనుమానం లేనట్లుగా నిరూపించాలి. ఎలాంటి అనుమానానికి అవకాశం ఉన్నా, సంశయ లాభం (Benefit of doubt) నిందితుడికి ఉంది. అంటే కోర్టువారు అతన్ని నిందారోపణ నుండి తొలగించవచ్చు.

టెర్రరిస్టు నిరోధక చట్టంలోని కొన్ని నిబంధనల కింద మాత్రమే తన అమాయకత్వాన్ని నిరూపించుకునే బాధ్యత నిందితుడి పైన ఉంది.

వంద మంది నిందితులు తప్పించుకున్నా పరవాలేదు కాని , ఒక్క అమాయకుడు మాత్రం శిక్షింపపడకూడదు అనేది న్యాయ వ్యవస్థలోని సూత్రం.

## నిందితుల మానవ హక్కులు :-

భారత రాజ్యాంగంలోని ఫండమెంటల్ రైట్స్ అనగా ప్రాథమిక హక్కులు నిందితులకు కూడ వర్తిస్తాయి. దాని ప్రకారం-

1 చట్టవ్యతిరేక అరెస్టు నుండి రక్షణ

2 చట్టవ్యతిరేక సోదాల నుండి రక్షణ

3 ఒక నేరానికి ఒకసారే శిక్ష

4 అరెస్టు చేయబడినపుడు, అరెస్టు కారణాలు తెలుసుకునే హక్కు (రాజ్యాంగంలోని 21 వ అధికరణ)

5 అరెస్టు కాబడిన తరువాత , తన లాయర్‌ను సంప్రదించే హక్కు (రాజ్యాంగం 22 వ అధికరణ)

6 24 గంటల్లోగా కోర్టు ముందు హాజరు పరచడానికి హక్కు (22 వ అధికరణ)

7 బెయిల్ హక్కు

8 స్వచ్ఛందంగా నేరాన్ని ఒప్పుకోవచ్చు కాని, ఎలాంటి బలాత్కారం ఉండకూడదు.

9 కోర్టులో తనకు తానుగా డిఫెండ్ చేసుకొనుటకు ప్రాసిక్యూషన్ వారి నేర అభియోగ పత్రం (Charge sheet) పొందే హక్కు

10 సాక్షులను క్రాస్ ఎగ్జామిన్ చేసే హక్కు

11 కోర్టులో నేరాన్ని గురించి తన వాదన వినిపించుకునే హక్కు

12 నేరారోపణ నుండి తొలగించుకొనుటకు గాను డాక్టర్‌చే పరీక్షింప చేయబడే హక్కు (ఉదాహరణకు రేప్ కేసుల్లో)

13 డిఫెన్స్ విట్‌నెస్‌ను ( ప్రతివాది సాక్షి ) కోర్టులో హాజరుపరిచే హక్కు

14 జడ్జిపై అనుమానం ఉన్నప్పుడు, నిష్పక్షపాతంగా వ్యవహరించే జడ్జి వద్ద నేరం విచారించుకునే హక్కు

15 సత్వరమైన కేసు దర్యాప్తు, కేసు విచారణ గురించి హక్కు (దర్యాప్తు అనే పేరిట చాల కాలం జైలులో ఉంచడానికి వీల్లేదు)

## బాధితుల యొక్క మానవ హక్కులు :

మన న్యాయ వ్యవస్థ నిందితుడి పట్ల ఎక్కువుగా మొగ్గి ఉంది. నేర పరిశోధన చేయడానికి, నేరాన్ని నిరూపించడానికి పోలీసులు ఎంతో నైపుణ్యం ప్రదర్శించి,ఎంతో శ్రద్ధగాసాక్షాన్ని పొందుపరచవలసి ఉంటుంది. వంద మంది నిందితులు తప్పించుకున్నా పరవాలేదు అనే మనస్తత్వం వల్ల పై పరిస్థితి ఏర్పడింది. ప్రతి నేరం కూడ బాధితుని పై జరిగిన ఏదో ఒక రూపమైన మానవ హక్కుల ఉల్లంఘన అనే చెప్పవచ్చు. సంఘంలో హాయిగా జీవించడానికి ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ ఉంది. అతనిపై జరిగిన ప్రతి నేరం కూడ ఈ హక్కును హరించినట్లే అవుతుంది. బాధితుడు శారీరకంగా , ఈ క్రింద ఉదహరించిన విధంగా బాధకు గురవుతాడు.

- శారీరక హాని , కుటుంబంపై ప్రభావం.
- ఆర్థికంగా నష్టం.
- సంఘంలో అతని ప్రతిష్టకు భంగం.
- మానసికమైన ఒత్తిడి (ఉదాహరణకు రేప్ మొదలైన కేసుల్లో)

## బాధితుని యొక్క ఈ క్రింది హక్కులను మనం గుర్తించాలి:

- భయభ్రాంతుల నుండి రక్షణ కలిగి ఉండటం
- ఆర్థిక లేక న్యాయ సహాయం గురించి తెలియచేయబడటం
- పోగొట్టుకున్న ఆస్తిని మరల పొందడం
- సత్వరమైన దర్యాప్తు , విచారణ జరిగి న్యాయం జరగడం

బాధితున్ని రక్షించే విషయంలో ఈ క్రింది విషయాలు గుర్తుంచుకోవాలి :

- బాధితున్ని మరింత బాధకు గురి చేయకూడదు . (దీనినే సెకండరీ విక్టిమైజేషన్ అంటారు)
- Justice delayed is justice denied అనే నానుడి ఉంది. త్వరగా దర్యాప్తు చేస్తే, బాధితుడికి త్వరగా సహాయం లభిస్తుంది.
- బాధితునికి అవసరమైన వైద్యం, మానసిక సహాయం అందచేయాలి.
- బాధితుని కుటుంబ సభ్యులకు అవసరమైన ధైర్యం కల్గించాలి.
- నిందితుని నుండి మరొకసారి బాధితుడిపై దౌర్జన్యం జరిగే అవకాశం ఉంటుంది. అలాంటి అవకాశాన్ని నిరోధించాలి.
- సరైన సాక్ష్యాన్ని సేకరించి ,బాధితునికి న్యాయం కలగచేయడం పోలీసుల బాధ్యత.

బాధితుడు తనకు జరిగిన నష్టం నుండి కోలుకొని మళ్ళీ సంఘంలో శాంతియుతంగా జీవించేలాగున చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.

బాధితునికి నష్టపరిహారం :

సిఆర్‌పిసి లోని సెక్షన్ 357 ప్రకారం కోర్టు జరిమానాను విధించినపుడు , ఆ కోర్టు సదరు జరిమానాను ఈ క్రింది విధంగా ఉపయోగించుటకు ఆదేశించవచ్చు.

(1) ప్రాసిక్యూషన్ ఖర్చులకు (2) బాధితునికి కల్గిన నష్టానికి పరిహారంగా

సిఆర్‌పిసి సెక్షన్ 357 (3) ప్రకారం జరిమానాను విధించని కేసుల్లో కూడ నష్టపరిహారం ఇచ్చుటకు ఆదేశించవచ్చు.

# బాలల గురించి చట్టాలు

## Laws Relating to Children

UN General Assembly బాలల హక్కుల గురించి 1989లో Convention on the rights of the Child (బాలల హక్కుల తీర్మానం) అనే పేరిట ఒక తీర్మానం చేసింది. సామాజిక వ్యవస్థలో బాలలకు సరైన రక్షణ కల్పించడం ఈ తీర్మానం యొక్క ముఖ్య ఉద్దేశం. సమాజంలోని వివిధ రకాల హింసల నుండి బాలుల్ని రక్షించడం, బాలురపై ఎలాంటి వివక్ష లేకుండా చూడటం వారు స్వతంత్రంగా, స్వేచ్ఛగా పెరిగేటట్లు చేయటం ఈ తీర్మానంలో అంశాలు.

UN తీర్మానం ప్రకారం బాలలు అంటే 18 సంవత్సరముల లోపు ఉన్న వ్యక్తులు. మన దేశంలో వివిధ చట్టాల్లో వివిధ వయోపరిమితులు విధించారు.

### కార్మిక చట్టాలు

1) Minimum Wages Act కనీస వేతనాల చట్ట -14 Years-

2) Factories Act -14Years -

3) Shops and Establishments Act -14 Years-

4) Motor Transport Workers Act. -14- Years-

5) Child Labor Act -14 Years-

6) Mines Act. -18 Years-

7) Constitution Article-23 -14 Years-

### క్రిమినల్ చట్టాలు

1) IPC Section 82 -7 Years-

2) IPC- Section 83 7-12 Years

3) Juvenile Justice Act Boys-16 Girls-18

### ఆస్తిపరమైన చట్టాలు

1) Hindu Marriage Act M-21Years F-18years

2) Child Marriage Act M-21Years F-Years

3) Hindu Maturity and Guardians Ship Act - 18 Years -

**బాలల హక్కుల తీర్మానం : (UN Convention) :** UN తీర్మానంలో మిగతా కొన్ని అంశాలు ఇలా ఉన్నాయి.

- బాలుల పై జాతి, మత, లింగ భేదంపై ఎలాంటి వివక్ష ఉండరాదు.
- కోర్టులు, చట్టాలు బాలుల భద్రత, బాలుల హక్కుల్ని కాపాడటం ముఖ్య అంశంగా పెట్టుకోవాలి.
- ప్రభుత్వాలు బాలుల ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవాలి. బాలుల right to life అనగా జీవించే హక్కుని సరిగా అమలు చేయాలి. (ఉదా: -317, పిల్లల్ని వదిలివేయడం, గర్భవిచ్ఛేదం కొరకు స్కానింగ్ చేసుకోవడం Prenatol Diagnostic Techniques Prevention Act 1994 మొదలైనవి.)
- ప్రతి శిశువు ఒక జాతీయత (Nationality) ఎంచుకోవడానికి హక్కుంది. తల్లితండ్రులచే పోషింపబడటానికి హక్కుంది.
- పిల్లల్ని అక్రమంగా విదేశాలకు దత్తత గురించి పంపడం మొదలైన వాటి నియంత్రణ
- తల్లితండ్రుల సంరక్షణలో ఉన్న బాలల పై కూడా తల్లితండ్రుల నుండి ఎలాంటి హింస, అశ్రద్ధ లేకుండా చేయటం ప్రభుత్వాల బాధ్యత.

**బాలుల గురించి మనదేశంలో చట్టాలు:**

- రాజ్యాంగం ఆర్టికల్ 24 :- 14 ఏళ్ల వయస్సులో ఉన్న బాలల్ని ఫ్యాక్టరీల్లో గాని మరెక్కడా గాని పనికి వినియోగించకూడదు.
- ఆర్టికల్ 39 (ఇ) :- ఎలాంటి దుర్భర ఆర్థిక పరిస్థితులున్నా బాలుర శ్రమశక్తి కర్మాగారాలలో వినియోగించకూడదు.
- ఆర్టికల్ 39(ఎఫ్) :- ఆరోగ్యకరమైన వాతావరణంలో ఆత్మగౌరవంతో పెరగడానికి బాలులకు అవకాశం కల్పించాలి.
- ఆర్టికల్ 45 :- ఉచిత, నిర్బంధ విద్యను బాలులకు కల్పించడం అన్ని రాష్ట్రప్రభుత్వాల బాధ్యత . 14 ఏళ్ల వయస్సు వచ్చే వరకు ఈ బాధ్యత ప్రభుత్వానిదే.
- బాల్య వివాహాల నియంత్రణ చట్టం **(Child Marriage Restriction Act)** :- 21 సంవత్సరముల లోపు పురుషులు, 18 సంవత్సరముల లోపు స్త్రీలు ఈ పరిధిలోకి వస్తారు. బాల్య వివాహానికి 3 నెలల జైలు శిక్ష మరియు జరిమానా.
- **Probation of Offenders Act 1958** :- వయోజనులు నేరం చేసినపుడు, బాలలు నేరం చేసినపుడు ఒకే విధమైన ప్రమాణాలు పాటించకూడదనేది ఇందులో ముఖ్యమైన అంశం. ఈ చట్టంలో ముఖ్య అంశాలు :-

  1 రెండు సంవత్సరములకు మించని శిక్ష ఉన్న కేసుల్లో ఇది వరకు ప్రథమ నేరస్థుడు అయి ఉంటే వార్నింగ్ ఇచ్చి వదిలి వేయాలి.

  2 శిక్ష విధించాల్సిందిగా మెజిస్ట్రేట్ భావించినపుడు అందుకు కారణాల్ని రికార్డు చేయాలి.

3 సెక్షన్-12 ప్రకారం బాలనేరస్థుడు పొందిన శిక్షలు అతని భావి జీవితానికి ఎలాంటి అనర్హత కలుగచేయకూడదు. అనగా ఉద్యోగం పొందే అవకాశాల్లో అది అనర్హత కాకూడదు.

4 సెక్షన్-13 ప్రకారం ప్రొబేషన్‌లో ఉన్న నిందితుల్ని చక్కదిద్దడానికి ప్రొబేషన్ ఆఫీసర్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.

**Prenatal Diagnostic Techniques Act 1994** అనే చట్టం ప్రసవానికి ముందు స్కానింగ్ మరియు గర్భవిచ్ఛేదనం లాంటి పరీక్షలను నిషేధిస్తుంది.

**Supression of Immoral Traffic in Women and Girls Act 1956** లో బాలిక అంటే 21 సంవత్సరముల లోపు అమ్మాయి. అలాంటి వారిని వ్యభిచార వృత్తిలో దింపడానికి ఎక్కువ శిక్ష చెప్పబడింది.

**Child Labor Prevention and Regulation Act 1986** :- 14 ఏళ్ల లోపు పిల్లలు కార్మిక రంగంలో ఉండటం ఈ చట్టం కింద నేరం. ఈ చట్టంలో ముఖ్య అంశాలు :-

ప్రయాణీకుల రవాణా, సరకుల రవాణా, రైల్వే యార్డులలో పనిచేయడం, రైల్వే కేటరింగ్‌లో పనిచేయడం, ఓడరేవులలో పని, బీడీ తయారీ, తివాచీల తయారీ, సిమెంట్ పరిశ్రమ, గుడ్డల అద్దకం, నేతపని, అగ్గిపెట్టెలు లేదా పేలుడు పదార్థాల తయారీ, సోప్ తయారీ, భవన నిర్మాణ పనులు, మొదలైనవి ఈ చట్టం కింద బాలులకు నిషేధించబడ్డాయి. కార్మిక శాఖలోని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఈ చట్టం అమలుకు బాధ్యులు.

**బాండెడ్ లేబర్ (Abolition Act 1976) (వెట్టిచాకిరీ నివారణ చట్టం)**:- దేశంలో అనేక ప్రాంతాల్లో ఈ వెట్టిచాకిరీ విధానం ఇంకా కనిపిస్తోంది. తాము తీసుకున్న అప్పులు కట్టలేని వారు అప్పు ఇచ్చిన వారి వద్ద పని చేయడం ఇందులో ముఖ్య విషయం. అప్పు తీసుకున్న వారే కాక వారి పిల్లలు, బాలలు కూడా వెట్టిచాకిరీ చేయడం వ్యవస్థగా ఏర్పడింది. ఈ చట్టంలో ప్రధాన అంశాలు:-

1 అప్పు తీర్చడం కోసం వెట్టిచాకిరీ చేయమనడం (వయోజనులైనా, బాలులైనా) నేరం

2 కనీసవేతనాల చట్టంలో చెప్పిన మొత్తం కంటే తక్కువ జీతం చెల్లించినచో అది బాండెడ్ లేబర్ లేదా వెట్టిచాకిరీ అనిపించుకుంటుంది.

3 అలాంటి కేసుల్లో అప్పు తిరిగి చెల్లించవలసిన పనిలేకుండానే తాకట్టు పెట్టిన ఆస్తి విడిపించబడుతుంది.

4 బాధితుడైనా, ఏ బాలుడైనా, వయోజనుడైనా M.R.O. మరియు R.D.O. వద్ద ఫిర్యాదు చేయవచ్చును.

5 సివిల్ కోర్టులకు (హైకోర్టు తప్ప) ఈ చట్టం కింద కేసులను విచారించే అధికారం లేదు.

6 ఒక వ్యక్తి వెట్టిచాకిరీ చేయడం లేదు అని నిరూపించాల్సిన బాధ్యత (Burden of Proof) అప్పిచ్చిన వాడిపై ఉంటుంది.

**Motor Transport Workers Act 1961**:- 15 సంవత్సరముల లోపు పిల్లల్ని మోటారు ట్రాన్స్‌పోర్టు కు సంబంధించిన ఎట్టి పనికి ఉపయోగించకూడదు.

**Factory Act 1948** :- 15 సంవత్సరములలోపు ఉన్న బాలుల్ని ఫ్యాక్టరీలలో ఎట్టి పనికి ఉపయోగించరాదు.

**The Minimum Wages Act** కనీస వేతనాల చట్టం 1948 :- ఈ చట్టం ప్రకారం వయోజనులైనా, బాలురైనా కనీస వేతనం సమానంగా ఇవ్వవలసి ఉంటుంది.

**బీడీ, సిగెరట్ కార్మికుల చట్టం 1966** :- దీని ప్రకారం 14 సంవత్సరముల లోపు వ్యక్తుల్ని కార్మికులుగా ఉపయోగించరాదు. 14-18 సంవత్సరముల వయస్సు పరిమితిలో ఉన్న వారిని రాత్రి 7 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు పనిలో ఉంచకూడదు.

**పాఠశాలల చట్టం 1955 (A.P. Borstal)** :- కౌమార దశలోని నేరస్థుల్ని/ Juvenile Delinquents మామూలు జైళ్లకి పంపకుండా బోస్టల్ స్కూల్స్ అనే ప్రత్యేక స్కూల్స్‌కి పంపాలి. మామూలు జైళ్ళలోని నేరస్థులతో సంపర్కం వల్ల బాలురు కూడా పెద్ద నేరస్థులుగా మారే అవకాశం ఉంది. దాన్ని నివారించడానికై ఈ వ్యవస్థ ఏర్పాటు చేయబడింది. ఈ చట్టం కింద గరిష్ఠ జైలు శిక్ష 5 సంవత్సరములు . జిల్లా జడ్జి, జిల్లా కలెక్టరు, D.E.O. మొదలైనా వారు ఈ స్కూళ్లను పర్యవేక్షిస్తూ ఉంటారు. ఈ బాల నేరస్థులకు తమ చదువును కొనసాగించే అవకాశం ఉంటుంది. ఈ చట్టంలో సెక్షన్ 22 ప్రకారం నేరస్థుడు అనుభవించిన శిక్ష అతని భావిజీవితంలో ఎలాంటి ప్రతిబంధకం /Disqualification కాదు. మన రాష్ట్రంలో ఈ బోస్టల్ స్కూల్స్ విశాఖపట్నం, నిజామాబాద్, అనంతపురంలలో ఉన్నాయి.

**యాచనా నిరోధన చట్టం A.P.Prevention of Begging Act 1977** :- ఈ చట్టం క్రింద బాలురే కాక వయోజనులు కూడా యాచించడం నిషేధించబడింది. (Social Welfare) సాంఘిక సంక్షేమ శాఖ వారు Children Homes ను బాల యాచకుల గురించి ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో 14 చోట్ల ఈ Children Homes ఉన్నాయి.

**A.P.Shops & Establishment Act 1998** :- వ్యాపార సంస్థల్లో వర్కర్ల పరిస్థితిని మెరుగుపరచడానికి ఏర్పడిన చట్టం ఇది. ఈ చట్టం యొక్క సెక్షన్ 20 ప్రకారం 14 ఏళ్ల లోపు పిల్లలతో ఎలాంటి పని చేయించకూడదు. 14-21 వయోపరిమితిలో ఉన్నవారిని ఉదయం 6 గంటల నుంచి రాత్రి 7 గంటలకు మించకుండా పని చేయించవచ్చు.

**ఐపిసిలో బాలలకు సంబంధించిన సెక్షన్లు :**

| Section | Offence | Punishment |
|---|---|---|
| ఐపిసి 82 | 7 సం,, లోపు బాలలు ఏపని చేసినా నేరం కాదు. | |
| ఐపిసి 83 | 7-12 సం,, మధ్య ఉండి మానసిక పరిపక్వత లేని బాలలు ఏపని చేసినా నేరం కాదు. | |
| ఐపిసి 293 | 21 సం,, లోపు వారికి అశ్లీల సాహిత్యం /అశ్లీల వస్తువుల్ని అమ్మడం | 3 సం,, జైలు శిక్ష మొదటి తప్పుకు<br>7 సం,,జైలు శిక్ష రెండవ తప్పుకు |
| ఐపిసి 305 | ఆత్మ హత్యకు పిల్లల్ని ప్రేరేపించుట | మరణ దండన / యావజ్జీవ కారాగార శిక్ష |

| | | |
|---|---|---|
| ఐపిసి 315/ 316 | పుట్టిన శిశువును చంపడం లేదా గర్భంలోనే చంపడం | 10 సం,, జైలు శిక్ష |
| ఐపిసి 317 | 12 సం,, లోపు పిల్లల్ని వదలివేయడం | 7 సం,, జైలు శిక్ష |
| ఐపిసి 318 | శవాన్ని రహస్యంగా పాతిపెట్టడం | 2 సం,, జైలు శిక్ష |
| ఐపిసి 361 | తల్లి తండ్రుల అనుమతి లేకుండా 16 సం,, లోపు బాలుని గాని 18 సం,, బాలికను గాని తల్లితండ్రుల రక్షణ నుండి తీసుకెళ్లుట | 7 సం,, జైలు శిక్ష |
| ఐపిసి 363 (ఎ) | మైనరు వ్యక్తిని యాచన వృత్తిలో పెట్టుటకై కిడ్నాప్ చేయుట | 10 సం,, జైలు శిక్ష |
| ఐపిసి 363(ఎII) | మైనరు వ్యక్తిని యాచన వృత్తికై అవిటివాడ్ని చేయడం | జీవితకారాగార శిక్ష |
| ఐపిసి 366(ఎ) | మైనరు అమ్మాయిని వ్యభిచార వృత్తికై సంపాదించుట | 10 సం,, జైలు శిక్ష |
| ఐపిసి 366(బి) | ఇతర దేశాల నుండి మైనరు వ్యక్తిని వ్యభిచార వృత్తికై తెచ్చుకొనుట | 10 సం,, జైలు శిక్ష |
| ఐపిసి 369 | 10 సం,, లోపు పిల్లల్ని వారి వద్ద సొమ్ము లాక్కొనుటకై కిడ్నాప్ చేయుట | 7 సం,, జైలు శిక్ష |
| ఐపిసి 372 | వ్యభిచార వృత్తికై మైనరు వ్యక్తిని అమ్మడం | 10 సం,, జైలు శిక్ష |
| ఐపిసి 373 | వ్యభిచార వృత్తికై మైనరు వ్యక్తిని కొనడం | 10 సం,, జైలు శిక్ష |
| ఐపిసి 376 | మానభంగం / 12 సం,, లోపు వయస్సు ఉన్న భార్యతో సంగమించుట | జీవిత శిక్ష/10 సం,, శిక్ష |
| ఐపిసి 376 | 12 సం,, పై బడిన మైనరు భార్యతో సంగమించుట | 2 సం,, జైలు శిక్ష |
| ఐపిసి 376 | 16 సం,,వయస్సు లో ఉన్న అమ్మాయితో అనుమతితో గాని అనుమతి లేక గాని సంగమించుట | జీవిత శిక్ష /10 సం,, శిక్ష |

# బాలనేరస్థులు
## (Juvenile Delinquents)

**సామాజిక నేపథ్యం** : మానవ వనరులు ఏ దేశంలోనైనా ఒక ముఖ్యమైన national asset లేదా జాతీయ సంపద. మనుషుల్లో ఆర్థిక ఉత్పాదక శక్తి (economic productivity) ఎంత ఉంటే దేశం అంత ప్రగతిని సాధిస్తుంది.

అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జనాభా పెరుగుదల తక్కువగా ఉంది. కొన్ని దేశాల్లో 0% కొన్ని దేశాల్లో negative growth rate అనగా జనాభా తగ్గుదల కూడా ఉండటం వల్ల యువకుల కంటే వృద్ధుల సంఖ్య పెరుగుతోంది.ఉదా: యూరప్‌లో కొన్ని దేశాల్లో zero growth rate అనగా జనాభా పెరుగుదల లేనేలేదు. ఇండియాలో పెరుగుదల 1.6%.100 కోట్ల జనాభా గల మన దేశం ప్రతి సంవత్సరం 1.6 కోట్ల బాలల్ని కనడం వల్ల అత్యధిక జనాభా పెరుగుదల మనదేశంలో కనిపిస్తుంది. ఆస్ట్రేలియా మొత్తం జనాభా 1.6 కోట్లు. అనగా ఆస్ట్రేలియా మొత్తం జనాభా ఎంతో అంతమంది బాలల్ని ఏటా మన దేశంలో కంటున్నాం.

ఆరోగ్య ప్రమాణాలు కూడా పెరగడం వల్ల అభివృద్ధి చెందిన దేశాల్లో వయస్సు మళ్ళిన వారి సంఖ్య పెరుగుతోంది. బాలలు, యువకుల సంఖ్య తక్కువుగా ఉంది. మనదేశంలో బాలలు, యువకుల శాతం 60% వరకు ఉంది.

నేటిబాలలే రేపటి పౌరులన్న విషయం మనకందరికీ తెలిసినదే.బాలలు సమాజానికిఉపయోగపడేలా పెరిగితే దేశ అభివృద్ధికి తోడ్పడుతారు. వారి పెంపకం సరిగా లేకుంటే వారు నేరస్థులు, నక్సలైట్లు, సంఘవ్యతిరేక శక్తులుగా మారే అవకాశం ఉంది. పరిసరాల ప్రభావం మనిషి వ్యక్తిత్వం పై అధికంగా ఉంటుంది. కావున బాలల్ని సంఘానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దడం అన్ని ప్రభుత్వాల బాధ్యత.

**బాలుర నేరాల గురించి చట్టాలు రెండు విధాలు.**

1)బాలురు చేసే నేరాలు (Crime by juveniles)

2)బాలురపై జరిగే నేరాలు (Crime against juveniles)

బాలురు చేసే నేరాలపై సానుభూతి చూపడం, బాలురపై జరిగే నేరాల్ని కఠినంగా నివారించడం అని రెండు విధాలుగ పోలీసు కర్తవ్యాన్ని వివరించవచ్చు.

**బాలురు చేసే నేరాలు, బాలుర నేర ప్రవృత్తి :-** ఈ విషయంపై సామాజిక శాస్త్రవేత్తలు చాలా పరిశోధనలు చేశారు. ఇంగ్లీషులో దీన్ని Juvenile Delinquency అంటారు. Juvenile అంటే సాధారణంగా పది నుండి పద్దెనిమిది ఏళ్ళ లోపు ఉన్న వ్యక్తి. 2000 జనాభా ప్రకారం మన దేశంలో 22.8% జనాభా అనగా 230 మిలియన్ల వ్యక్తులు ఈ

వయోపరిమితిలో ఉన్నారు. ఈ వయస్సులో వ్యక్తుల్లో శారీరక , మానసిక మార్పులు చాలా జరుగుతాయి. వాళ్ల భవిష్యత్తుకు పునాదుఃలు కూడా ఈ వయస్సులోనే ఏర్పడుతాయి. childhood అనగా శైశవదశ పూర్తయిన తర్వాత adolescent అనగా కౌమారదశలో ఉన్న వ్యక్తులు Juveniles అని పిలువబడుతారు. మనిషి వ్యక్తిత్వం, వ్యక్తిత్వ భావాలు ఏర్పడే సమయం ఇది Juveniles Delinquency (కౌమార నేరతత్వం) బాలురు చేసే నేరాల గురించి తెలుపుతుంది.

నేరం ఎవరు చేసినా ఒకటే అనేది మామూలు చట్టం. కానీ (Juvenile) కౌమారదశలో చేసిన నేరాన్ని ప్రత్యేకంగా చూడాలని న్యాయశాస్త్ర సిద్ధాంతం. వయోజనులు (Adults) మనసు పరిపక్వం చెందిన వారు. Juveniles (కౌమారదశలో ఉన్నవారు) మనసు పరిపక్వం చెందని వారు. కావున వీరు చేసే నేరాలను ప్రత్యేకమైన ప్రాతిపతిక పై విచారించాలని న్యాయశాస్త్ర సిద్ధాంతం.

Juveniles చేసిన నేరాలకి కారణాల్ని విచారించి వారిని సామాన్య జీవన ప్రవంతి (social mainstream) లోకి తీసుకురావడం అవసరం.

ఒక వ్యక్తిని నేరస్థుడిగా చూసి కఠినంగా వ్యవహరిస్తే అతను మరింత కరడుగట్టిన నేరస్థుడిగా మారే అవకాశం ఉంది. అలాగాక సానుభూతితో విచారించి అతన్ని సంస్కరించగలిగితే అతను సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా తయారవుతాడు.

### బాలల నేరప్రవృత్తికి కారణాలు :-

1) **కుటుంబ సమస్యలు :-** తల్లితండ్రుల మధ్య సంబంధాలు సరిగా లేకపోవడం లేదా వేరుపడి ఉండటం, పిల్లల్ని అశ్రద్ధ చేయడం లేదా క్రూరంగా దండించడం మొదలగునవి.

2) **పరిసరాల ప్రభావం :-** స్కూలుల్లో చెడు పిల్లల సహవాసం, మాదక ద్రవ్యాలకు అలవాటు పడటం. పేదరికం మొదలగునవి.

Tender twigs are bent with ease,
Aged trees do break with bending.

బాలల పెరుగుదల పై ప్రభావం చూపే అంశాలలో ప్రాథమిక, మాధ్యమిక విద్య ముఖ్యమైనది.మన జనాభా లెక్కల ప్రకారం కౌమారదశలో ఉన్న వ్యక్తుల్లో 50% బాలురు, 30% బాలికలు మాత్రమే middle school స్థాయి దాటి ముందుకు వెళుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో మాత్రం 65% వరకు బాలబాలికలు secondary స్థాయి విద్యను పొందుతున్నారు. చిన్నప్పుడే పనిలో చేరడం, ఆర్థిక ఇబ్బందులు, విద్యావ్యవస్థ ఆకర్షణీయంగా లేకపోవడం మొదలైన కారణాల వల్ల విద్యార్థులు చదువును విరమించుకోవడం జరుగుతోంది. ఈ dropout 70% వరకు కనిపిస్తోంది. semi literate స్థాయికి ఎదగడం వల్ల వీరు గ్రామీణ ఉద్యోగాల్లో ఇమడలేకుండా whitecollar ఉద్యోగాలు కావాలనే ఆలోచనలో ఉంటారు. శ్రమ ఔన్నత్యం గురించి (dignity of labor) వీరికి సరిగా చెప్పకపోవడం వల్ల వీరు నిరాశావాదులుగా మారి నిరుద్యోగులుగా మారే అవకాశం ఉంది.

కౌమారదశలో ఉన్న వ్యక్తులపై చేసిన ఒక అధ్యయనంలో ఈ క్రింది విషయాలు తెలిసాయి.

- 70 % వ్యక్తులు వారి సమస్యల గురించి తల్లితండ్రులతో నిస్సంకోచంగా మాట్లాడలేకపోవడం.
- 30 % వరకు పాఠశాలలలో వెనుకబడి ఉండటం.
- వీరి స్వభావానికి , ప్రవృత్తికి , వ్యతిరేకంగా ఇతర విద్యలు నేర్చుకోవడానికి కుటుంబపరంగా వత్తిడి ఉండటం.
- పరీక్షల్లో Fail అవ్వడం depression మానసిక ఆందోళనకు లోను కావడం
- ఈ ఆందోళన ద్వారా aggression అంటే ఎదిరింపు మనస్తత్వం, సంఘవ్యతిరేక కార్యక్రమాలకు చేరువకావడం.
- Drug abuse అనగా మాదకద్రవ్యాలకు అలవాటు పడటం.
- లైంగిక సంబంధాలకు అలవాటు పడటం, తద్వారా సంఘవ్యతిరేక కార్యక్రమాలకు దగ్గర కావడం.
- తమనుతాము రక్షించుకోలేని స్థితిలో ఉండటం వల్ల వీరిపై శారీరక దాడులు (rape) మొదలైనవి లైంగిక వేధింపులు మొదలైనవి లేదా మానసిక వత్తిడి జరిగే అవకాశం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి నేరాలు పెరుగుతున్నాయి. సామాజిక నిందలకు భయపడి కొన్ని కేసులు నమోదు కావడం లేదు.

పై విధమైన పరిశీలనల వల్ల కౌమార దశలోని వ్యక్తులతో చాల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలుస్తుంది. UN తీర్మానంలో కొన్ని ప్రతిపాదనలు ఇలా ఉన్నాయి.

- జువనైల్ వ్యక్తుల మానసిక స్థితిపై పోలీసులకు సరైన అవగాహన ఉండాలి.
- పోలీసుఆఫీసర్లు యువజన కార్యక్రమాలు నిర్వహిస్తూ లేదా ప్రోత్సహిస్తూ ఉండాలి.
- ఇదే రంగంలో పనిచేస్తున్న ప్రభుత్వేతర సంస్థలతో మంచి సంబంధాలు కలిగి , వారి కార్యక్రమాలలో పాల్గొంటూ ఉండాలి.
- పిల్లల మానసిక ప్రవృత్తి (Child Psychology), ఎదుగుదల గురించి బాలనేరస్థుల్ని విచారించే విధానాన్ని గురించి పోలీసులకు తగు శిక్షణ ఉండాలి.
- జువనైల్ నేరస్థులకు బేడీలు వేయడం, వారి పట్ల దురుసుగా ప్రవర్తించడం లాంటివి చేయకూడదు.
- జువనైల్ నేరస్థుల్ని సాధ్యమైనంత మేరకు బెయిల్‌పై విడుదల చేయాలి. బోస్టల్ హోమ్స్‌కు పంపడం ఆఖరి విధానంగా (last resort) పెట్టుకోవాలి.
- బాలనేరస్థుల గురించి సంబంధిత Probation Officers కు వెంటనే తెలియజేయాలి.
- జువనైల్స్ పై జరిగే నేరాలపై సత్వరమైన, కఠినమైన చర్యలు తీసుకోవాలి.
- బాలనేరస్థుల నేరాల్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన జువనైల్ కోర్టుల్లో విచారణ జరపాలి.
- జువనైల్ బోర్డు /కోర్టు 4 నెలల లోపుగా కేసును పరిష్కరించాలి.
- జువనైల్ కోర్టులో న్యాయమూర్తికి సహకరించేందుకు మనస్తత్వవేత్త, సోషల్ వర్కర్స్ సభ్యులుగా ఉండాలి.

## Juvenile Justice (Care and Protection of Children) Act 2000

**Juvenile Justice (care & protection of children) Act 2000.**

బాలల న్యాయవ్యవస్థ (బాలల రక్షణ చట్టం) 1.4.2003 న అమలులోకి వచ్చింది.

**ఉద్దేశాలు:**

- బాలుర సమగ్ర ఎదుగుదలకై కల్పించడం
- బాలనేరస్థుల విషయంలోchild friendly approach అనగా చట్టాన్ని వారికి సహాయపడేటట్లుగా అమలు చేయడం.
- రక్షణ అవసరమైన బాలలకి సరైన వ్యవస్థ కల్పించడం
- బాలకార్మికులు మొదలైన వారికి పునరావాస ఏర్పాట్లు చేయడం
- సత్వర న్యాయసహాయం కల్పించడం
- ప్రభుత్వేతర సంస్థల సహకారంతో బాలలకు పునరావాస సౌకర్యం కల్పించడం
- బాలల మానవ హక్కుల్ని కాపాడటం (యు.ఎన్.తీర్మానం మేరకు)

**ముఖ్యాంశాలు:**

- జువనైల్ అనగా 18 సం,, లోపు వ్యక్తి
- బాల నేరస్థులు అన్న పదానికి బదులు Juvenile in conflict with Law అంటే చట్టంతో ఘర్షణ పడిన బాలుడు అన్న పదాన్ని వాడతారు.
- బాలల్ని నేరస్థులుగా చూడకూడదు అని దీని ఉద్దేశం.

**ఈ చట్టంలో 3 అధ్యాయాలు ఉన్నాయి.**

- చట్టంతో ఘరణ పడిన జువనైల్స్ గురించి
- చట్టం రక్షణ ఇవ్వవలసిన బాలల గురించి
- పునరావాసం గురించి

### చట్టం రక్షణ ఇవ్వవలసిన జువనైల్స్

- neglected children - ఉపేక్షింపబడిన బాలబాలికలు
- abused- క్రూరప్రవర్తన ఎదుర్కొంటున్న జువనైల్స్
- abandoned- వదలివేయబడిన వారు.
- victim of crime- రేప్ మొదలైన చర్యలకు గురైన వారు

### అధ్యయం-1 చట్టంతో ఘర్షణ పడ్డ జువనైల్స్

- జువనైల్ జస్టిస్ బోర్డ్ ద్వారా న్యాయవిచారణ (కేసుల్ని మామూలు కోర్టుల్లో విచారించకూడదు)
- observation homes- కారాగారానికి బదులుగా పర్యవేక్షణ గృహాల్లో ఉంచడం
- సత్వర న్యాయం :4 నెలల లోపు కేసుల విచారణ
- జువనైల్ పై చేసే ప్రతి నేరం పట్టదగిన నేరం

### చట్టం రక్షణ కావాల్సిన జువనైల్స్
**children in need of care**

- child welfare కమిటీల ఏర్పాటు
- shelter homes రక్షణ గృహాల ఏర్పాటు

### పునరావాసం సమాజంలో ఏకీకరణ
**(social integration)**

- చట్టాన్ని వ్యతిరేకించిన బాలలకూ చట్టం రక్షణ ఇవ్వవలసిన బాలలకూ ఈ రెండు వర్గాలకూ కూడా పునరావాసం అవసరం
- పిల్లల్ని దత్తతకు ఇవ్వడం జువనైల్ జస్టిస్ బోర్డు పర్యవేక్షిస్తుంది

### ఈ చట్టం క్రింద నేరాలు

- సెక్షన్ 23: పిల్లల పట్ల క్రూరంగా ప్రవర్తించినందుకు 6 నెలల జైలు శిక్ష లేదా జరిమానా . పిల్లల సంరక్షణ బాధ్యత కలిగిన ఎవరికైనా ఇది వర్తిస్తుంది.
- సెక్షన్ 24: పిల్లల్ని బిక్షమెత్తుటకు ఉపయోగించుట. 3 సం,, జైలు శిక్ష మరియు జరిమానా
- సెక్షన్ 25: పిల్లలకు మాదకద్రవ్యాలు ఇచ్చువారికి శిక్ష. 3 సం,, జైలు శిక్ష మరియు జరిమానా
- సెక్షన్ 26: బాలల్ని ప్రమాదకర వృత్తుల్లో ఉంచి వారి శ్రమ ఫలితాన్ని అనుభవించడం (exploitation) 3 సం,, జైలు శిక్ష మరియు జరిమానా.

పై అంశాలన్నీ పట్టదగిన నేరాలు.

**మిగతా అంశాలు :**

- పోలీసు శాఖలో స్పెషల్ జువనైల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం, వారికి సరైన తర్ఫీదు ఇవ్వడం.
- కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా స్థాయిలో అడ్వైజరీ కమిటీలు అనగా సలహా సంఘాలు ఏర్పాటు చేసి బాలల సంరక్షణ గూర్చి చర్యలు తీసుకోవడం.

## మన రాష్ట్రంలో బాలల సంక్షేమ విభాగం :-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1990 లో Directorate for Juvenile Welfare అనే పేరిట బాలల సంక్షేమ విభాగం ఏర్పాటు చేసింది. అంతకు పూర్వం జైలు శాఖలో భాగంగా ఈ విభాగం నడిచేది. ప్రస్తుతం ఈ శాఖ ప్రత్యేక శాఖగా ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారి ఆధ్వర్యంలో సెక్రటేరియట్‌లో ఏర్పాటు చేయబడి ఉంది. Woman Development Child Welfare and Disabled Welfare Department అనే శాఖ క్రింద Juvenile Welfare Correctional Services and Welfare of Street Children Department అనే విభాగం బాలనేరస్థుల న్యాయవ్యవస్థను పర్యవేక్షిస్తుంది. వీరి అడ్రస్ Director,Woman Development Child Welfare and Disabled Welfare Department, Block.M-5, 1st floor, Manaranjan Complex, M.J.Road, Hyderabad-500 001.

రాష్ట్రంలో 17 చోట్ల ఈ పర్యవేక్షణ గృహాలు ఉన్నాయి. ఇవి హైదరాబాద్, వరంగల్, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంతకల్, నిజామాబాద్, తిరుపతి, కర్నూల్ లలో ఉన్నాయి. ఇవి బాల నేరస్థులను ఉద్దేశించి ఏర్పాటు చేయపడ్డవి.

హైదరాబాద్, ఏలూరు, విశాఖపట్నం, కడప లలో జువనైల్ గృహాలు ఏర్పాటు చేయబడ్డాయి. Neglected Juveniles అనగా సంరక్షకులచే వదలివేయబడ్డ పిల్లల గురించి ఇవి ఏర్పాటు చేయబడ్డాయి. వీటిలో వృత్తి ఉద్యోగాల గురించి ట్రైనింగ్ ఇవ్వబడుతుంది.

यदैव विद्यया करोति श्रध्दयोपनिषदा
तदैव वीर्यवत्तरं भवति

**Duty performed**
**with Knowledge, Faith and Devotion,**
**becomes really effective**

**Dr. MCR Human Resource Development Institute of Andhra Pradesh**
Road No. 25, Jubilee Hills, Hyderabad-500 033. Phone : 23548487, 23543727 Fax :(040) 23548887